Printed by
V. VENKATESWARA SASTRULU TRUST
For V. RAMASWAMY SASTRULU & SONS
AT THEIR 'VAVILLA' PRESS
MADRAS—1966. Copies—2000.

పీఠిక

శ్లో. ఇదమన్ధం తమః కృత్స్నం జాయేత భువనత్రయమ్,
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం న దీప్యతే.

అజ్ఞానగాఢాంధతమఃపటలంబుఁ బటాపంచలు సేసి ముల్లోకంబుల విశుద్ధదివ్యజ్ఞానతేజఃపుంజంబు వెలయించి సకలపదార్థస్వరూపంబు నిరూపింప నసాధారణం బగు సాధనంబు శబ్దజ్యోతి.

ఇయ్యది నిత్యమై దోషరహితమై పరమానందరసైకాస్పదమై పరబ్రహ్మాత్మకం బనఁదగి యున్నది.

ఋగాదిచతుర్వేదంబులును, శిక్షాదిషడంగంబులును, మన్వాద్యష్టాదశస్మృతులును, శాతాతపాద్యష్టాదశాగమములును, విష్ణ్వాద్యష్టాదశపురాణములును, నారదాద్యష్టాదశోపపురాణములును, భాట్టాది షడ్దర్శనంబులును, భారతాదీతిహాసంబులును, దక్కంగల సకల శాస్త్రంబులు నీశబ్దబ్రహ్మము దివ్యావతారంబులు. ఈ శబ్దబ్రహ్మము నుపాసించియే మన పూర్వాచార్యు లగు వ్యాసపరాశరాది మహర్షిసత్తములు నిత్యానందరసైకాశ్రయం బగు మోక్షమార్గము నెఱింగి కృతకృత్యులైరి.

ఇట్టి పరమోపకారకంబగు శబ్దం బిహపరసుఖానందకందం బని నొక్కి వక్కాణించుట సాహసంబు గాదు. కాని చో నివృత్తతృష్ణులై యరణ్యంబుల వాతాంబుపర్ణాశను లగు మహా

ర్షులు గూడ శ్రీరామాయణాదిదివ్యప్రబంధంబుల రచించి రేయియుం బవలు నా శబ్దసుధాప్రవాహమధ్యంబున మునుంగుచుం దేలుచు నేల యుందురు? దివ్యప్రబంధ కవితామృత రసానుభవంబువలనం దాము నిత్యానందంబు నొందుటయె కాక, భావివిబుధులు పఠితలును శ్రోతలును విషయవైలక్షణ్యము నెఱింగి యుత్కృష్టపదవి నొందు మార్గము గనుఁగొందురుగాత మనియె మహర్షుల ముఖ్యోద్దేశము.

అట్టి మహానుభావు లగు ఋషిపుంగవుల గ్రంథములు కేవలము భావగర్భములును, బరోక్షమోక్షానందమును బొందించునవియు నగుటచేఁ బ్రతిమనుజునకుఁ దొలుదొలుత సామాన్యముగా వానియందుఁ బ్రవృత్తి గలుగుట దుర్లభము. కాఁబట్టియే ప్రాచీనులగు మహర్షుల సంప్రదాయము నెఱింగిన వారు గావున నర్వాచీను లగు కాళిదాసాదిమహాకవులు పయి తము రామాయణాదికావ్యరత్నంబుల వెలుంగు దివ్యకవితా రసంబుం గ్రోలిక్రోలి మహానందంబు నొందుచుఁ దనివిసనక, యందఱు నిట్టి కావ్యానందంబు ననుభవింతురుగాత మని దయాపరవశు లై సులభముగ నా మహర్షికృతిరత్నంబుల రసానుభవంబుం జేయఁదగిన యోగ్యత నలవఱుచు నవియు, నించుమించుగఁ బ్రాచీనర్షికృతుల ననుకరించు రఘువంశశాకుంతలకాదంబర్యాదిప్రబంధంబుల లోకోపకారకంబులుగ రచించి, కవితారస మాధుర్యం బేకాంతంబున ననుభవించి, నిత్య తృప్తహృదయు లై కీర్తిశేషు లైరి.

సంస్కృతభాషావిలాస మిట్లుండ సంస్కృతజన్యము లగు కర్ణాట ద్రావిడాదిప్రాకృతదేశభాషలలోపల "దేశభాషలందుఁ

దెలుఁగు లెస్స” యను పండితవచనానుసరణిగ నుత్తమభాష నాఁబడు నాంధ్రభాషయందుఁగూడ ననేకులు నన్నయభట్ట తిక్కనాది మహాకవిసార్వభౌములు కావ్యరత్నంబుల లోకం బున వెలయించి యభిరూపశిఖామణుల హృదయంబుల నలరించి కీర్తిశేషులై నెలకొనియున్నారు. కాఁబట్టి యిట్టి యాంధ్ర భాషాకవుల దివ్యచారిత్రసుధారసమును గ్రోలి యానందాను భవముసేయుట యవశ్యకర్తవ్యమయినందునఁ, బ్రకృత మీ హరవిలాస ప్రబంధనిర్మాత యగు శ్రీనాథుని చారిత్రామృత మించుక చవిచూతము.

శ్రీ నా థుఁ డు

అనవద్యహృద్యకావ్యకల్పనాధురీణుం డగు మహాకవి సార్వభౌముఁడు. ఈ మహాకవి జన్మస్థానమును గుఱించి

కాశీఖండములో—

సీ. “చిన్నారిపొన్నారిచిఱుతకూఁకటినాఁడు
రచియించితి మరుత్తరాట్చరిత్ర
నూనూఁగుమీసాలనూత్నయౌవనమున
శాలివాహనసప్తశతి నొడివితి
సంతరించితి నిండుజవ్వనంబునయందు
హర్షనైషధకావ్యమాంధ్రభాషఁ
బ్రౌఢనిర్భరవయఃపరిపాకమునఁ గొని
యాడితి భీమనాయకునిమహిమఁ

తే. బ్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండఁ
గాశికాఖండ మనుమహాగ్రంథమేను
దెనుఁగుఁ జేసెద గర్ణాటదేశకటక
పద్మవనహేళి శ్రీనాథభట్టకవిని."

అను పద్యమునందు "కర్ణాటదేశకటక పద్మవనహేళి" (కర్ణాట దేశపట్టణము లను కమలములకు సూర్యుఁడు) అను విశేషణ మును శ్రీనాథుఁడు దనకుఁ గూర్చుకొనియున్నందునను,

భీమేశ్వరఖండములో—

గీ. "ప్రౌఢిఁ బరికింప సంస్కృతభాష యండ్రు
పలుకునుడికారమున నాంధ్రభాష యందు
రెవ్వరేమన్న నండ్రు నా కేమి కొఱంత
నాకవిత్వంబు నిజము కర్ణాటభాష."

అను పద్యములో "నాకవిత్వంబు నిజము కర్ణాటభాష" యని తనకుఁ గర్ణాటభాషయందుఁ గల ప్రేమను సూచించి యున్నందునను,

ఆ భీమఖండములోనే—

మ. "కనకక్ష్మాధరధీరు వారిధితటీకాల్పట్టణాధీశ్వరుఁ
ఘనునిం బద్మపురాణసంగ్రహకళాకావ్యప్రబంధాధిపుఁ
వినమజ్జ్యాంతరసార్వభౌముఁ గవితావిద్యాధరుం గొల్తు నా
యనుఁగుం దాతఁ బ్రదాత శ్రీకమలనాభామాత్యచూడామణిన్."

అను పద్యమునందు శ్రీనాథుని పితామహుఁడును పద్మపురాణ గ్రంథ నిర్మాణాలంకర్మీణుఁడును కవితావిద్యాధురంధరుండును నగు కమలనాభామాత్యగ్రామణి పశ్చిమసముద్రతీరమునఁ

గర్ణాటదేశములోఁ జేరిన *కాల్పట్టణమునకుఁ బ్రభువుగా నున్నట్లు చెప్పియున్నందునను,

శ్రీనాథుని వీథినాటకములో—

శా. "కుల్లా యుంచితిఁ గోక సుట్టితి మహాకూర్పాసముం దొడ్గితిన్
వెల్లుల్లిన్ దిలపిష్టముగ్ బిసికితిన్ విశ్వస్త వడ్డింపఁగాఁ
జల్లాయంబలి త్రావితిన్ రుచులు దోసం బంచుఁ బోనాడితిన్
దల్లీ! కన్నడరాజ్యలక్ష్మి! దయ లేదా నేను శ్రీనాథుఁడన్."

అను పద్యమునఁ "దల్లీ!" యని కర్ణాటదేశమును సంబోధించి నందునను, ఈతని కవిత్వమునం బ్రాయికముగాఁ గన్నడపద పదములు గనఁబడుచున్నందునను,

శ్రీనాథుని జన్మస్థానము కర్ణాటదేశ మనుట సమంజస మనియు, నీతఁడు కర్ణాటదేశమున జన్మించినను శైశవముననే యీతని తల్లిదండ్రు లుద్యోగవశముననో మఱి యేకారణము ననో కొండవీటిసీమకు వచ్చియుండు రనియు, నింటిలోఁ దలి దండ్రులతో మిశ్రకర్ణాటము మాట్లాడుచున్నను బాల్యము నుండి తెలుఁగుదేశములోఁ దెలుఁగువారితోఁ గలసి మెలసి యున్నందునఁ దెలుఁగువానివలెఁ దోఁచుచున్నాఁ డనియుఁ బల్నాటివీరచరిత్ర పీఠికాకారుల వాదము.

ఈ వాదమునకుఁ బ్రతికోటి ననుసరించి యాంధ్రుల చరిత్ర మూఁడవభాగములో— "కర్ణాటకటకపద్మవనహేళి" అను విశేషణము కర్ణాటదేశాధీశుని (దేవరాయల) నిండోల

* శ్రీనాథుఁడు కర్ణాటదేశస్థుఁడు కాఁడు. కాల్పట్టణము తూర్పు తీరమునందలి కాళీపట్టణ మని వెక్కంద్ర యాశయము.

గంబునఁ బాండిత్యశౌండీర్యంబున నుద్దండుఁ డగు డిండిమభట్టారకు నోడించి ప్రభుపండితసమ్మానపూర్వకంబుగఁ గవిసార్వభౌమబిరుదమున నలరారుటయ కాక, యక్కవిసూర్యుఁడు కర్ణాటరాజధాని (యందలి విబుధరాజి) యను కమలవనమునకు సూర్యుఁడై యుండె నను నభిప్రాయమును దనకుఁ గూర్చుకొనియెఁ గాని కర్ణాటదేశాభిమానమునం గా దనియు,

"నాకవిత్వంబు నిజము కర్ణాటభాష" అను పద్యము రాజమహేంద్రవరాధీశుమంత్రి బెండపూడి యన్నయామాత్యునకుఁ గృతి యిచ్చిన భీమఖండములోనిది గాన, కోమటి వేమభూపాలు మరణానంతరము కొండవీటిరాజ్యము కర్ణాటాధీనము కాఁగా, శ్రీనాథుఁ డన్నామాత్యుబాంధవ్యమునుబట్టి రాజమహేంద్రవరమున కేతెంచి తద్రాజాస్థానకవీశ్వరుఁడుగ నున్నకాల మగుటచేఁ గాకతీయరాజ్యమంతరించినపిదప నాంధ్రదేశమున దక్షిణభాగము (పాకనాటిసీమవఱకుఁ గలదేశము) కర్ణాటరాజ్య మనఁ బరఁగుచున్నందున నచ్చటివాఁ డగు శ్రీనాథుని గుఱించి రాజమహేంద్రవరపుఁగవులు కొందఱతని కవిత్వము సంస్కృతమనియుఁ గొందఱు కన్నడమనియు వంకలు పెట్ట "నెవ్వ రేమన్న నండ్రు నా కేమి కొఱఁత, నాకవిత్వంబు నిజము కర్ణాటభాష" యని యుత్తరము చెప్పియుండు ననియు,

"తల్లి! కన్నడరాజ్యలక్ష్మి" యను కర్ణాటదేశ మాతృసంబోధనము తన కాశ్రయు లగు కొండవీటిరెడ్లు, రాజమహేంద్రవరపురెడ్లు, తెలుఁగురాయఁడు, మైలారెడ్డిమున్నగు వారు స్వర్గస్థు లయినపిదప వార్ధక్యములోఁ గన్నడరాజ్యమున కేఁగినపు డాకాలస్థితిని బట్టి వారు తన్నాదరింపకుండఁగ, "తల్లి!

దయలేదా? నేను డిండిమభట్టారకు నోడించిన శ్రీనాథుఁడ" నని తన్నెఱుకపఱచుకొని యుండవచ్చు ననియు,

"కాల్పట్టణాధీశ్వరుఁ" అనుచో నా కాల్పట్టణము కర్ణాటరాజ్యములోనిదై నట్లు నిదర్శనములు లేనందున నాయుక్తి విశ్వాసపాత్రము గా దనియు, నిట్లు పైకారణముల ఖండించి శ్రీనాథుఁడు పాకనాఁడు జన్మస్థానముగాఁ గల యాంధ్రుఁడనియుఁ జెప్పఁబడి యున్నది.

ఈయుభయవాదహేతువులందును బలవత్తర మగు వినిగమనము కనఁబడక పోయినను మఱికొన్ని కారణములవలనను, జనశ్రుతివలనను నాంధ్రచరిత్రకారుల యభిప్రాయమే సమంజసమని తోఁచుచున్నది.

ఇద్దాని కుపబలముగా శ్రీనాథుని బంధువు లందఱు నాంధ్రదేశములోని యాంధ్రులుగనే యున్నారు కాని, కర్ణాటకుఁ డొక్కరుఁడైన నున్నట్లు తెలియఁబడదు.

నాచికేతోపాఖ్యానమును రచించి యుదయగిరిదుర్గాధీశుఁడగు చిట్టి గంగామాత్యునకుఁ గృతియిచ్చిన దగ్గుపల్లి దుగ్గయామాత్యుఁడు శ్రీనాథునిభార్యకుఁ దోఁబుట్టువు. శ్రీనాథునకు శిష్యుఁడు. ఈగ్రంథమును ఓరియంటల్ లైబ్రరిలో నేఁ జదివి యున్నాఁడను. ప్రౌఢముగా రసవంతముగానే యున్నది.

రాజమహేంద్రవరాధిపతి యగు వీరభద్రభూపాలుని మంత్రి బెండపూడి యన్నామాత్యుఁడు—

"వినిపించినాఁడవు వేమభూపాలున, కఖిలపురాణవిద్యాగమములు

. . .   .

తే. "పాకనాటింటివాఁడవు బాంధువుఁడవు
కమలనాభునిమనుమఁడ వమలమతివి
నాకుఁ గృపసేయు మొకప్రబంధంబు నీవు
కలితగుణధన్య శ్రీనాథకవివరేణ్య."

అని పలికె నని భీమఖండమున శ్రీనాథుఁడే వచించి యున్నాఁడు. ఇందు "కమలనాభుని మనుమఁడ" వనియుఁ జెప్పినందున, శ్రీనాథుఁడే కాక యితని తాత యగు కమలనాభుఁడు గూడ నన్నయమంత్రికిఁ జుట్ట మని తేటపడుచున్నది.

మఱియు నాంధ్రభాగవతము రచించి శ్రీరామున కర్పణము సేసిన భాగవతోత్తముఁ డగు బమ్మెర పోతరాజునకును శ్రీనాథునకును సంబంధించిన శిష్టపరంపరాగతము లగు గాథలను బట్టి చూడఁ గొన్ని గాథలు సత్యాసత్యములుగ నున్నను, వేంకటగిరివంశావళివలన సర్వజ్ఞ సింగమనాయనికాలములో నీకవులు సమకాలికులుగ నున్నట్లు తెలియుచున్నందునఁ గింవదంతి కనుకూలముగ నుభయులు బావమఱఁదులు నై యుండ వచ్చును గదా !

ఇఁకఁ గవిత్వములోఁ గన్నడపదములు ప్రాయికములుగాఁ గనఁబడుచున్న వనుటకు దిక్కన సోమన మున్నగు వారి కవిత్వమునఁ గూడఁ గలవు. కావున వారిం గర్ణాటు లని యనఁదగదు గదా! ఒకవేళ శ్రీనాథుఁడు కర్ణాటదేశీయుఁడై యా దేశభాషయందుఁ బ్రేమగలిగిన వాఁడైన నెన్నియో కర్ణాటగ్రంథముల రచింప కుండునా! ఏవి యొక పద్యమయినం గానరాదే ?

ఇంతియకాక యీతని తాత కమలనాభుఁడు పద్మపురా ణము దెలిఁగించె ననుటవలన నీతనివంశ మాంధ్రవంశ మనియు, నితని దేశభాష లాంధ్ర దేశభాష లనియును దృఢపడుచున్నవి. తద్‌జ్ఞులు ప్రమాణము. శ్రీనాథుఁ డాంధ్రకర్ణాటులలో నెవ్వాం డైనను గవితామాధురికి లోపము గల్గదు గదా!

శ్రీనాథుఁడు పాకనాటి నియోగిబ్రాహ్మణుఁడు, భార ద్వాజసగోత్రుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, కమలనాభుని పౌత్రుఁడు, మారనకు భీమనకుఁ బుత్రుఁడు. ఈ విషయము హరవిలాసము. పీఠికలోని "కమలనాభునిపౌత్రు" అను 8-వ పద్యమువలన స్పష్టము.

ఇక్కవి సార్వభౌమునివలననే కొండవీటిరెడ్లు, రాజ మహేంద్రవరపు రెడ్లు వన్నె కెక్కిరి. ఈ కవీంద్రుఁడు జీవించి యుండుకాలముంగుఱించి విచారణీయాంశము లనేకము లున్నను విస్తరభీతిచే సంగ్రహముగ వివరించెద.

శ్రీనాథుఁడు క్రీ. శ. 1397 సం. మొ. 1412 సం. వఱకు రాజ్యముచేసిన ఫిరోజిషాకాలమునను, 1382 సం. మొ. 1399 సం. వఱకు రాజ్య మొనర్చిన కుమారగిరి వసంతభూపాలు కాలమునను, 1379 సం. మొ. 1401 సం. వఱకు కర్ణాటసింహా సనాధిష్ఠితుఁ డైన హరిహరరాయల కాలమునను, 1422 సం. మొ. 1435 సం. వఱకు కల్బురిగి రాజ్యమును బాలించిన యహ మ్మదుషా కాలమునను, అల్లాడభూపతి పుత్రులును, 1426 సం. మొ. 1430 సం. వఱకు రాజ్యముఁ బాలించిన వేమారెడ్డి వీర భద్రారెడ్లకాలమునను నున్న ట్లీకవి గ్రంథములవలనఁ దెలియు చున్నది. ఈవీరభద్రారెడ్డియు వేమారెడ్డియు మరణించిన పిదపఁ

గొంతకాలమునకుఁ గృష్ణాతీరములోని బొడ్డుపల్లె యను నొక గ్రామమును గుత్తచేసి నదీప్రవాహమునఁ బైరు గొట్టుకొని పోఁగా, రాజునకు గుత్తధనముఁ జెల్లింపలేక వారిచేఁ బలు బాధల నొంది యవసానకాలమున మిక్కిలి బీదతన మనుభవించె నని, మెకన్జీదొర యుదాహరించిన స్థానికచరిత్రలోని శ్రీనాథ కృతము లగు నీరెండు పద్యములవలనఁ దెల్లమగుచున్నది.

సీ. "కవిరాజుకంఠంబుఁ గౌఁగిలించెను గదా
పురవీథి నెదురెండ బొగడదండ
సార్వభౌమునిభుజాస్తంభ మెక్కెను గదా
నగరివాకిట నుండు నల్లగుండు
ఆంధ్రనైషధకర్త యంఘ్రియుగ్మమునఁ దగిలి
యుండెను గదా నిగళయుగము
వీరభద్రారెడ్డివిద్వాంసుముంజేత
వియ్యమందెను గదా వెదురుగొడియ
తే. కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిల బిలాక్షులు దినిపోయెఁ దిలలు పెసలు
బొడ్డుపల్లెను గొడ్డేటి మోసపోతి
నెట్లు చెల్లింతుఁ డంకంబు లేదు నూర్లు.
సీ. కాశికావిశ్వేశుఁ గలిసె వీరారెడ్డి
రత్నాంబరంబు లేరాయఁ డిచ్చుఁ
గైలాసగిరిఁ బండె మైలారువిభుఁ డేఁగి
దిన వెచ్చ మేరాజు తీర్పఁగలఁడు
రంభఁ గూడెఁ దెనుంగురాయరాహుత్తుండు
కస్తురి కేరాజుఁ బ్రస్తుతింతు

స్వర్గస్థుఁ డయ్యె విస్సనమంత్రి మఱిహేమ
ప్రాతాన్న మెవ్వనిపంక్తిఁ గలదు
తే. భాస్కరుఁడు మున్నె దేవునిపాలి కరిగెఁ
గలియుగంబున నిఁక నుండఁ గష్ట మనుచు
దివిజకవివరుగుండియల్ దిగ్గు రనఁగ
నరుగుచున్నాఁడు శ్రీనాథుఁ డమరపురికి."

పై కారణములఁబట్టి శ్రీనాథుఁడు క్రీ. శ. 1384 సం. ప్రాంతమున జన్మించి 1455 సం. ప్రాంతమువఱకు 70 సంవత్సరములు జీవించియుండవచ్చు నని యూహింపవలసియున్నది.

మహారాజాస్థానములఁ గవిసార్వభౌముఁడై మహాభోగముల ననుభవించినవాఁడయ్యును నవసానదశయందుఁ బలుకష్టములపా లగుట యౌవనదశలో శృంగారనాయకుఁ డయి స్త్రీలోలుఁ డై విశృంఖలప్రవృత్తిచే ధన మెల్ల వెచ్చపెట్టి దేహమును సైతము చెఱుచుకొన్న పాపఫలముగాని యన్యముగా దని కొంద ఱందురు.

శ్రీనాథుఁడు లాక్షణికోత్తముఁ డగుమహాకవి. ఈ కవిబ్రహ్మ కావ్యప్రపంచకల్పనాచాతుర్య మవాఙ్మానసగోచరము. వర్ణనాసంరంభముల నర్థగంభీరము లగు మృదుపదములఁ బొందుపఱచి రసమును విడనాడక మనోహరంబుగఁ గవనమల్లు ననల్పకౌశల మీతని కలవడినట్లు మఱియొక్కకవి కలవడ లేదు. 'కాశీఖండ మయఃపిండం నైషధం విద్వదౌషధమ్' అని కొనియాడఁబడు నీ రెండుగ్రంథముల భాషాంతరీకరణమువలననే యీకవిపాండిత్య మనర్గళ మని తెల్లము కాఁగలదు. ఈతని కవిత్వముమొత్తముమీఁద సంస్కృతపదభూయిష్ఠ మై మనోహర మై

యుండును. లోకములో నాంధ్రభాషాసాహితిఁ బడయఁగోరు విద్యార్థులు శ్రీనాథునిగ్రంథములఁ జక్కఁగఁ జదివిన మఱియొకగ్రంథముఁ జదువవలసిన పని యుండ దనియే నా నమ్మకము.

ఇతఁడు మహాకవి యై యుండియుఁ బారలౌకికచింతమై భగవంతున కొక కృతియైన నీయక, తనగ్రంథము లన్నియు నర్థలోభమున మనుజుల కిచ్చుట చూడ నెంతయు విచిత్రముగ నున్నది.

ఈయన పండితారాధ్యచరిత్ర, మరుత్తరాట్చరిత్ర, శాలివాహనసప్తశతి, శృంగారనైషధము, భీమఖండము, కాశీఖండము, హరవిలాసము, నందనందనశతకము—అను గ్రంథముల రచించి జగద్విఖ్యాతిఁ బడసెను. ఇతఁడు పల్నాటివీరచరిత్రము కూడ రచించినట్లు చెప్పఁబడియున్నది. కాని ప్రాసము లేని యట్టి తక్కిటిబిక్కిటి ద్విపదకవిత్వ మల్లియుండునా యని సంశయము. ఉండిన నుండుఁగాక. వీథినాటకము కూడ నీ కవిత్వలోనిదే.

ఈగ్రంథములలోఁ బండితారాధ్యచరిత్రమును వేమారెడ్డిసేనానాయకుఁ డగు మామిడి ప్రెగడయ్యకును, నైషధము నాతని తమ్ముఁడగు సింగనమంత్రికిని, భీమేశ్వరఖండమును వీరభద్రారెడ్డిమంత్రి యగు బెండపూఁడి యన్నయ్యకును, కాశీఖండములు వీరభద్రారెడ్డికి నంకితము జేసెను. ఈగ్రంథముల పౌర్వాపర్యమును విచారించి కాశీఖండములోని

'చిన్నారి పొన్నారి చిఱుతకూకటినాఁడు
రచియించితి మరుత్తరాట్చరిత్ర'

అను పద్యమువలనను, శృంగారనైషధములోని—

క. "జగము పతింపఁగఁ జెప్పితి
ప్రెగడయ్యకు నాయనుంగుఁ బెద్దనకుఁ గృతుల్
నిగమార్థ సారసంగ్రహ
మగు నాయారాధ్యచరితమాదిగఁ బెక్కుల్."

అను పద్యమువలనను జిన్ననాఁటినుండి మహాకవి యై 18 సం. వయస్సున మరుత్తరాట్చరిత్రయు, 20 సం. న శాలివాహనసప్తశతియు, 24 సం. న పండితారాధ్యచరిత్రయు, 30-35 సం. ల శృంగారనైషధమును, 40 సం. న భీమఖండమును, 44 సం. న కాశీఖండమును రచించియుండు నని తోఁచుచున్నది.

హ ర వి లా స ము

ఇది 7 ఆశ్వాసముల ప్రబంధము. పై గ్రంథములలో నెయ్యెడ నిది పేర్కొనఁబడనందునఁ గాశీకాఖండమునకుఁ బిదప రచింపఁబడె ననవలసియున్నది. అన్నిగ్రంథములకన్న స్వాభావిక మగు కవితాశైలియు నీ విషయమునే బలపఱుచుచున్నది. ఇయ్యది క్రీ. శ. 1370 సం. మొ. 1391 సం. వఱకుఁ గొండవీటిసీమఁ బాలించిన వేమారెడ్డి కాలములో బాలుఁడై వేమారెడ్డిపుత్త్రుం డనపోతరెడ్డి సేనాధిపతియై యుద్ధములో మడియుటచే నాతని యనంతరముననే రాజ్యమునకు వచ్చిన కొమరగిరి భూపాలుని సుగంధద్రవ్యభాండాగారాధ్యక్షుఁడైన యవచి తిప్పసెట్టి కంకిత మీయఁబడినది. హరవిలాసములో నీతఁడు 'మంత్రి బహువత్సరంబులు' అని చెప్పుకొనుటచేఁ గృతినందునాఁటికి 56 సం. వయసువాఁడై యుండును. ఇతనికి బాల్యసఖుఁ డగు శ్రీనాథుఁడును 50 సం. వయసువాఁడై యుండును.

తిప్పసెట్టి వైశ్యుఁడు. పేరిసెట్టి; తండ్రి దేవయసెట్టి; తల్లి మాచమ్మ. జామిసెట్టి, తిరుమలనాథసెట్టియుఁ దమ్ములు. భార్య అన్నమ్మ. మాచన, విశ్వనాథుఁడు, చినమల్లన కుమారులు. ఇతనికిఁ త్రిపురారి యను సంస్కృతనామము గలదు. ఈతని వంశచరిత్రమంతయు హరవిలాస పీఠికవలనం దేటపడుచున్నది.

ఈ కావ్యమునందు 1, 2 ఆశ్వాసముల సిరియాళచరిత్రము, 3, 4 ఆ. గౌరీకల్యాణమును, 5-వ ఆ. పార్వతీపరమేశ్వరుల దారుకా విహారంబును, 6-వ ఆ. హాలాహలభక్షణంబును, 7-వ ఆ. కిరాతార్జునీయమును వర్ణింపఁబడినవి. 5-వ యాశ్వాసము తుదిఁ గొన్నిపద్యము లశ్లీలములుగ నుండుటచే విడువంబడినవి. పూర్వకవిసంప్రదాయానుసారముగ నితరగ్రంథముల నుభయభాషాకవిస్తుతి చేయఁబడియున్నను నిందుఁ గవిస్తుతి కాని కుకవినింద గాని చేయఁబడమికి కారణము తెలియదు. ఇయ్యది నైషధాదులవలె సంస్కృతపదప్రచురము గాక సమసంస్కృతాంధ్రపదవిలసితమై రసభావాలంకృతమై యలరారుచున్నది. నైషధ, కాశీఖండములవలె సంపూర్ణసంస్కృత గ్రంథ భాషాంతరీకరణముగాదు కాని యిందలి గౌరీకల్యాణము కాళిదాస కుమారసంభవమున కాంధ్రీకరణముగానే యున్నది. స్థాలీపులాకన్యాయంబుగ నుదాహరించెద.

శ్లో. "కా మేకపత్నీవ్రతదుఃఖశీలాం
లోలం మనశ్చారుతయా ప్రవిష్టామ్,
నితంబినీ మిచ్ఛసి ముక్తలజ్జాం
కంఠేస్వయంగ్రాహనిషక్తబాహుమ్. కుమా. సర్గ-3-శ్లో. 7.

తే. ఏకభర్తృవ్రతస్థయై యేలతాంగి
నీకుఁ జేయాఁడుధర్మంబు నిలువరించె
ఎవి వినిర్ముక్తలజ్జయై యమరరాజుఁ
జేయుఁ గాత స్వయంగ్రహాశ్లేషణంబ. హార. ఆ-3. ప-45.

శ్లో. కయాఽపి కామిన్ సురతాపరాధా
త్పాదానతః కోపనయాఽవధూతః
తస్యాః కరిష్యామి దృఢానుతాపం
ప్రవాళశయ్యాశరణం శరీరమ్. కుమార. సర్గ-3. శ్లో-8.

తే. ప్రణయకోపప్రశాంతికై పాదపతితు
నిన్ను నేపువుఁబోఁడి మన్నింపదయ్యె
నాలతాంగిఁ బ్రవాళశయ్యా శరణ్య
దేహఁ గావింతు విడువు సందేహ మింద్ర. హార. ఆ-3. ప-46.

శ్లో. "స్థితాః క్షణం పక్ష్మసు తాడితాధరాః
పయోధరోత్సేధనిపాతచూర్ణితాః
వలీషు తస్యాః స్ఖలితాః ప్రపేదిరే
చిరేణ నాభిం ప్రథమోదబిందవః. కుమార. సర్గ-5. శ్లో-24.

వ. వర్షాకాలంబునఁ బక్ష్మపాలీక్షణస్థితంబులును దాడితాధరంబులును
బయోధరోత్సేధనిపాతచూర్ణితంబులును త్రివళీవలయస్ఖలితంబులును
నాభీగహ్వర ప్రణష్టంబులునగు జలధరజలబిందుధారలం దోఁగియు.
హార. ఆ-4. ప-14.

శ్లో. దివం యది ప్రార్థయసే వృథా శ్రమః
పితుః ప్రదేశాస్తవ దేవభూమయః
అథోపయంతార మలం సమాధినా
న రత్నమన్విష్యతి మృగ్యతే హి తత్. కుమార. సర్గ-5. శ్లో-45.

వ. దేవలోకనివాసంబున కాసపడెదేని వృథాశ్రమంబు. నీ పుట్టినిల్లు దేవ భూమియ కదా! తగినవరునిం గామించి సమాధివహించితి వేని నదియు నీకుం దగదు. రత్నంబొరునిచే నన్వేషింపబడుఁగాని యొరు నన్వేషించునే." హర. ఆ. 5. ప-25.

ఇట్లే దాసకావననిహారము, హాలాహలభక్షణము; కిరాతార్జునీయము ప్రాయికముగా భారవికృతినుండియుఁ దక్కిన కథలు పురాణములనుండియు గ్రహింపఁబడినవి. అచ్చటచ్చట నౌచితికిఁ దగినట్లు 'చంకదుడ్డును శరణార్థి,' (ఆ-6. ప-19.) మున్నగులోకోక్తుల నిమిడ్చియున్నాఁడు. చాగు, ఉక్కెవడి, గగ్గోలుపడు, చాయగోసులు, కుండ వర్ధనములు; తోరహత్తము, గజ్జలాడు మున్నగు క్రొత్త పదములఁ బెక్కింటిఁ బ్రయోగించియున్నాఁడు. 'వాగ్వివాదము (ఆ. 4. ప-10.) అంతర్వాణి సంస్తూయమాన, (పీఠిక ప. 31), యను ప్రామాదికప్రయోగములు కనఁబడుచున్నవి. 6-వ ఆశ్వాసము 5, 6 పద్యము లేకార్థ బోధకములై పునరుక్తములుగ నున్నవి.

ఇట్టి దోషము లున్నను నల్పజ్ఞు లగు లేఖకులవియై యుండును గాని, సకలశాస్త్రపారంగతుఁడును మహాకవిసార్వభౌముఁ డగు శ్రీనాథునివై యుండవు. ఇట్టి జగత్ప్రసిద్ధం బగు ప్రౌఢపండితకవికవితామతల్లిం గుఱించి శాఖాచంక్రమణ మనవసరంబ కాఁ దలంచి యింతటితో విరమించుచున్నాఁడను.

శ్రీమాన్ ఉత్పల వేంకటనరసింహాచార్యులు.

విజ్ఞప్తి

ఈప్రబంధ మిదివఱకు పలువురిచేఁ బలుసార్లు ప్రకటింపఁబడినది. మేమును రెండుసార్లు ప్రకటించితిమి. ఈసారి ప్రకటించునపుడు పాఠకుల సౌకర్యమునకై సుప్రసిద్ధవిద్వాంసులు శ్రీబులుసు-వేంకటరమణయ్యగారి లఘుటీకతోఁ గూడ ప్రకటించుచున్నాము. భాషాభిమానుల ప్రోత్సాహమున్నచో నిఁకముందు నిట్లు టీకలతోఁ బ్రబంధములను ప్రకటింపఁగల మని మనవిచేయుచున్నాము.

ప్రకాశకులు.

అనుకరణములు

ప్రథమాశ్వాసము

క. కరుణింపు సమాశ్రితభయహరణ!" కథాప్రారంభము. (1-6)

క. కరుణింపుము సంశ్రయభయ, హరణధురీణా...

భార. ఉద్యోగ. (3-408)

తృతీయాశ్వాసము

మారేడుపండ్ల గారాముఁ జెఱుచు
మెఱుఁగు గుబ్బయిఱుచన్నులును. (3-23)

మారేడుపండుల గారాము సెఱచు నీ
యొలచన్నుఁగవ వేడుకల నొనర్చె. భార. అనుశా. (1-50)

ఆమని మేడ్చె నా వఱచినట్లు. (3-83)

ఆ వఱచిన ట్లఱచెన్... భార. ఆది. (6-168)

ఐరావణకుంభికుంభస్ఫాలనకర్కశం బగుకరంబున. (3-53)

పీనైరావణకుంభాస్ఫాలనకర్కశకరముల. ఆరణ్య. (1-356)

ఉ. భాగ్యముగాదె యశ్రమమ పన్నగకంకణుచేఁ దపఃక్రియా
యోగ్యతఁ జేసి విశ్వభువనోపకృతి ప్రతిపాదనైక సౌ
భాగ్యధురంధరం బయిన పాశుపతాస్త్రము గాంచి తింక వై
రాగ్యము పుట్టుఁగాక కురురాజుపయి న్నిజరాజ్యలక్ష్మికిన్. (7-106)

ఉ. భాగ్యము గాదె కౌరవనృపాలభవన్మఖమిష్టసత్క్రియా
యోగ్యత నిర్వికల్పముగ నొందె సమాప్తినశేషధాత్రియుఁ
భోగ్యము నీకు నింక రణభూమిఁ బృథాసుతులన్ జయించి స
మ్యగ్యమశాలి వై భువనమాన్య యొనర్పుము రాజసూయమున్.

ఎఱ్ఱాప్రెగడ భా. ఆ. (6-92)

ఉ. ఏమను బ్రహ్మచారిఁ దరలేక్షణ ! నీవును గన్య వింతకా
లానకు నీకుఁ బెండ్లియ ఫలం బగునేని విచార మేల స
న్మానముతోడ నన్ను మునిమాన్య వివాహము గమ్ము లెమ్ము కా
దేనిఁ దపంబులోని సగ మిచ్చెద మాను తపోభిమానమున్. (4-25)

ఉ. నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేను కన్యకక్ మహా
దేవకులావతంస రవితేజ వివాహము నీకు నాకు ముక్
భావజశక్తి నైనయది పన్నుగ నన్నుఁ బరిగ్రహింపు సం
జీవనితోడ శుక్రు దయఁ జేయుము నాకుఁ బ్రియంబు నావుడున్.
(ఆది. 3-ఆ. 129 ప.)

పంచమాశ్వాసము

ఉ. ఎంచి నుతింప శక్యమె...శీతశైలమున్. (22 ప.)

ఈపద్యము పినవీరన శృంగారశాకుంతలమున మార్పు లేక యున్నది.

సీ. తని పండ్లరసమాని తమలోనఁ జెలఁగుచుఁ
బలికెడురాచిల్క పదువురంగు. భార. అను. (1-181)

[తనిపండ్లు=బాగుగాపండిన పండ్లు.] (47 ప.)

వ్రాతప్రతిలో నాశ్వాసాంతభాగ మి ట్లున్నది.

వ. ఇట్లు పరమధూర్తవర్తనంబునం బ్రవర్తిల్లు నయ్యష్టమూర్తి యిష్టాపూర్త ధర్మకర్మాఢ్యు లగుసమ్మతపతులు......కట్టినకౌపీనంబు దలంగ వైచి ప్రాచీనబర్హిశుంభిశుండాదండసన్నిభం బైన మదనధ్వజదండంబు నిగుడించి, యమ్మహనీయ సాధనంబున నమ్మహీసురోత్తముల యుత్తమాంగంబు......మెడకడఁత లడంచియుఁ, జెవుల కొడంకలొత్తియు మొగంబులు......ముక్కులు నొక్కియు, బరులువ్రేసియు వీపులు చఱచియుఁ, బండ్లు రాల్చియు, నురంబులు దాచియుఁ,ద్రికంబులు దాఁకించియు,

జంఘలు పొడిచియు, జానువులు తాటించియు, బడలువఱచియుఁ దోర్వి
తొప్పఱం బెట్టి యార్చి, పేర్చి యమ్మహాలింగంబు నింగి దాఁకఁ
బెరిగించి నక్షత్రమండలం బను ముత్యాలగొడుగునకుం బసిఁడికామభంగి
నంగీకరింపఁజేసి సోమార్కమయమహాసోపానంబుల డిగ్గువియద్గంగా
ప్రవాహంబున నభిషేకం బాపాదించి, బ్రహ్మాండకర్పరం బప్పళింపఁజేసిన.

క. సురగరుడఖచరవిద్యా, ధరకిన్నరసిద్ధసాధ్యదానవముఖ్యుల్
పురహరుఁడు చాఁచిపట్టిన, యురులింగంబునకు మ్రొక్కి యుపచితభక్తిన్.

వ. సంస్తుతింపఁ దొడఁగి రప్పుడు, బ్రహ్మ బ్రహ్మలోకంబునకు నిగిడిన యమ్మహాలింగంబునకుం గరకమండలంబు తీర్థంబు వారిధారాసహస్రంబుల నభిషేకం బాపాదించి గంధపుష్పధూపదీపనైవేద్య......ద్యుపచారంబుల నుపాసించి......కంబుగా నిట్లని స్తుతియించె.

జయ జయ శివలింగ జ్యోతిర్మహాలింగ లింగోద్భవ శ్రీమహాలింగ వేదత్రయీలింగ నిర్లింగ సంస్ప...గ క్షమాలింగ సద్భావలింగ స్వభావైకలింగ...కాలవ్యవచ్ఛేదరాహిత్యలింగ స్వయంభూమహాలింగ పాతాళలింగ క్రియాలింగ పంచాక్షరీలింగ పంచప్రకారోపదీపక్రియాలింగ వారాణసీక్షేత్రసింఘా గయా......న శోణాచల వ్యాఘ్రపుర్యాది నానావిధస్థానసంసిద్ధిలింగ ప్రమాణాప్రమేయప్రథాలింగ విద్యాకళాలింగ షట్తర్కలింగాగమామ్నాయలింగా ప్రతిష్ఠాకళాలింగమూ...కోణత్రయీగేహరోహప్రథాలేఖికాస్ఫూర్తి నిధ్యానషట్పుష్కరీ నిమ్నటంక్రోడవిష్కంభనిష్కంపశంపాలతా లంఘిత బ్రహ్మరంధ్రస్రవచ్చాంద్రసాంద్రామృత స్యందనస్పందితానంద లింగాది మధ్యాంత శూన్యస్వరూపాభిధాలింగ ఖట్వాంగలిం గాహిలింగాభ్రగంగా సరిల్లింగ సారంగలింగాత్మభూలింగ, ఐంలింగ ఈంలింగ ఓంలింగ దివ్యాత్మ నానావిరూపాక్షలింగ నమస్తే నమస్తే నమః.

క. అని-సంస్తుతించె వెండియు, వనరుహసంభవుండు దాను వాగ్భామినియున్
గన కారవిందముల నర్చన సేసిరి నీలగళుని సాధనమునకున్.

వ. ఇట్లు పూజించి విరించి కరకమలంబులు మొగిడ్చి యిట్లనియె.

సీ. ఉపసంహరింపుము త్రిపురదైత్యధ్వంస!
యూర్ధ్వాండకర్పరం బొలయకుండ
బింకం బడంపుము సంకల్పసంసిద్ధ!
యుడువీథి గగ్గోడుపడకయుండ
బిరుసు మాన్పుము జలంధరదైత్యమర్దన!
యేడుగాడుపులు బిట్టెరియకుండ
దర్పంబు సడలింపు తరుణేందుశేఖర!
యొరసి యాశాభిత్తు లురలకుండ

తే. తివియు శర్వ! మహాదేవ! ధిక్కరింపు
ముడుపమహీరాజకంకణ! యడఁపు రుద్ర!
వాల్పు ఖట్వాంగపాణి! వదల్పు మభవ!
మోహనం బైన నీమహామోహనంబు

చ. అనినఁ బ్రసన్నుఁడై కహకహాధ్వని నవ్వి లలాటనేత్రుఁ డి
ట్లని భువనంబులెల్ల వినునట్లుగ నోపరమర్షులార! యో
యనిమిషులార! తక్కఁగల యట్టిసురాసురులార! మీకు నా
యనుపమదివ్యలింగ మిది యర్చన కర్హము నేఁట నుండియున్.

క. లింగార్చనాపరుం డగు, మంగళహృదయునకు నేను మక్కువతోడన్
సాంగత్యముఁ గృపసేయుదు, నంగీకృత...తి...తోన్.

వ. అని శంభుండు నిఖిలబ్రహ్మాండసంభారకుక్షింభరి యగునిజమహాలింగస్తంభంబు స్తంభింపఁజేసె నప్పుడు ముకుళితహస్తారవిందులై దేవదారువనదివ్యాశ్రమస్థులగుగృహస్థు లీర్ష్యాదోషంబు లుజ్జగించి యాశేషాహిభూషణుని బహువిధంబుల భక్తివిశేషంబుల భజియించిరి. భోగమోక్షంబులు గాంచిరి. ఇద్దేవదారు వనవిహారంబు వ్రాసినఁ బఠియించిన విన్నను వక్కాణించినను నభినందించినను జనులకు నభీప్సితార్థసిద్ధి యగు.

షష్ఠాశ్వాసము

వికటభ్రూకుటిఫాలభాగుఁడును బ్రస్వే
తాంబుపూర్ణాఖిలాంగకుఁడున్. (6-16)

వికటభ్రూకుటి ఘోరఫాలఘటితస్వేదోద్భవుండున్.
భార. విరా. (3-24)

సప్తమాశ్వాసము

క. వైరిమదకుంభికుంభవి, దారణదారుణకృపాణధారలు. (7-18)

క. ఘో,రారిమదకుంభికుంభవి, దారణదారుణకృపాణదక్షిణహస్తా.
భా. ఆరణ్య. (2-1)

క. మండెడు బలునారసమున, గుండియపగులంగ... (7-54)

క. మండెడు బలునారసమున, వెండియు నారజ్జులాని...
భార. ద్రోణ. (4-245)

ఆ. తాటి యంతవిల్లు ధరియించి నాఁడవు. (7-62)
తాటి యంతవిల్లు... భార. కర్ణ. (3-61)

క. శరధులు యుగాంతవేళా, శరధులుఁబోలె నయ్యు... (7-74)

క. నా కిచ్చిన యక్షయశరధు లిప్పుడు యుగాంతకాలరిక్తంబు లైన
శరధులుంబోలె నున్నయవి. భార. ఆరణ్య. (1-35)

వ. విశాలలవలీలవంగలుంగలతాలాస్యవిభవంబును. (7-155)

మ. లవలీలుంగలవంగసంగతలతాలాస్యంబు వీక్షించుచున్.
భార. ఆది. (1-30)

ఉ. ద్రోణుఁడు, భీష్ముఁడున్ గృపుఁడు ద్రోణసుతుండును గర్ణుఁడున్
రణక్షోణి. (7-191)

ఉ. ద్రోణుఁడు కర్ణుఁడున్ గృపుఁడు ద్రోణసుతుండును.
భార. ద్రోణ. (5-23)

శ్రీరస్తు

హరవిలాసము

పీఠిక

శ్రీమహిళాపయోధరహా
రిన్మణిహారము హస్తిభూధర
స్వామి పయోజసంభవుని
జన్మముఁ గాచినవేల్పు దేవతా
గ్రామణి కంచిశ్రీవరద
రాజు మనోహరపుణ్యకోటివి
ధీమణిమండితుం డవచి
దేవయతిప్పఁ గృతార్థుఁ జేయుతన్. 1

ఉ. మావిడిమాకక్రింద నిగమత్రితయార్థ సమృద్ధి పార్వతీ
దేవికుచంబులం బదనుదీర్పని కస్తురిముద్రగా జగ
జ్జీవనకారణం బయినశ్రీనిధి కంచిపురీశ్వరుండు మా
దేవయసెట్టినందనునిఁ దిప్పఁ గృతార్థునిఁ జేయుఁ గావుతన్.

సీ. ఏదేవితుఱుముపై నేఁడుగాలముదాఁకఁ
గనుగంటకుండఁ జెంగలువదండ
యేదేవి సేవింతు రేకామ్రనాథుండుఁ
గరిగిరీశ్వరుఁడు కింకరులువోలె

సర్వ ల. తి. పా. (శబ్దప్రకరణము)

నేదేవిమణిదివ్యపాదుకాయుగళంబుఁ
బాతాళపతిమోముఁబడగలందు
నేదేవిఁ గొల్చి మత్స్యేంద్రనాథాదులు
యోగసంసిద్ధికి నొడయు లైరి
తే. యమ్మహాదేవి కామాక్షి యఖిలవంద్య
దేవతాదిమశక్తి సందీప్తమూర్తి
యఁనచిదేవయత్రిపురారి కర్థి నొసఁగు
భాగ్యసౌభాగ్యవైభవప్రాభవములు.
క. వాణికిఁ జరణానతగీ
ర్వాణికి నేణాంక శకలరత్నశలాకా
వేణికిఁ బుస్తకవీణా
పాణికి సద్భక్తితో నుపాస్తి యొనర్తున్.
సీ. కలితశుండాదండగండూషితోన్మత్త
సప్తసాగరమహాజలధరములు
వప్రక్రియాకేళివశవిశీర్ణసువర్ణ
మేదినీధరరత్న మేఖలములు
పక్వజంబూఫలప్రకటసంభావనా
చుంబితభూభృత్కదంబకములు
వికటకంఠాలగండకదేహమండలీ
ఘట్టితబ్రహ్మాండకర్పరములు
తే. శాంభవీశంభులోచనోత్సవకరములు
వాసవాద్యమృతాశనవందితములు
విఘ్నరాజమదోల్లాసవిభ్రమములు
మించి విఘ్నోపశాంతిఁ గావించుఁ గాత.

సీ. వేదండవదనశుండాదండగండూష
కాండసిక్తాప్సరోమండలములు
కంఠావలంబితకనకసౌగంధిక
మాలికాలగ్నషాణ్మాతురములు
నందీశ్వరక్షుప్తనారంగఫలపాక
తరళవిద్యాధరీస్తనభరములు
గరుడలీలావతీకస్తూరికాపంక
పిహితనిశ్శేషాంగభృంగిరిటులు
తే. వీరభద్రవికీర్ణకర్పూరచూర్ణ
ధవళితాకాశచరవనితాముఖములు
శాంభవీశంభుమధుకేళిసంభ్రమములు
పావలి వాసించుఁగాత నాహృదయవీథి. 6

వ. అని ప్రార్థించి త్రిపురాంతకదేవదివ్యశ్రీపాదపద్మారాధకుండును బరమసాధకుండును గమలభవోరుసంభవవిమలవంశావతారుండును ధర్మద్రావిడబిరుదాధారుండును సుజనవిధేయుండును గర్పూరవసంతరాయుండును గీర్తివనితావల్లభుండును బ్రతిదినసమారాధితపరమేశ్వరుండును మాణిక్యసింహాసనాధీశ్వరుండును నంగీకృతభూసురాశీర్వాదుండును దానధర్మపరాయణుండును నిమ్మడి గరుడనారాయణుండును నిజకీర్తిశాసనస్తంభాయమానదిగంతదంతావళదంతుండును నభయద్రావిళుండును గిష్కింధాచలక్రీడావినోదుండును వశీకృతనిఖిలభూభుజుండును సతతత్యాగధ్వజుండును వినిర్మలకులశీలుండును బాండ్యరాయకందుకక్రీడాపిలోలుండును గవిజనస్తోత్రపాత్రుండును గౌండిన్యగోత్రపవిత్రుం

డును జతుష్షష్టివిద్యాజన్మభూమియు నయోధ్యానగర
స్వామియో యనఁ బరఁగి జంబూద్వీపభూభువనమండలీ
మకుటమండనాయమానం బగు కొండవీడుపురంబు రాజ
ధానిగాఁ గీర్తిలతాధిష్ఠితాష్టాదశద్వీపాంతరాళుండు నగు
కొమరగిరివసంతనృపాలువలన నాందోళికాఛత్త్రచామరతు
రంగాది రాజ్యచిహ్నములు వడసి యమ్మహారాజునకుం బ్రతి
సంవత్సరోత్సవంబునకుం దగిన కస్తూరికుంకుమఘనసార సంకు
మద హిమాంబు కాలాగురు గంధసార ప్రభృతి సుగంధ
ద్రవ్యంబు లొడఁగూర్చియుఁ జీని సింహళ తవాయి హురు
మంజి జోణంగి ప్రభృతి నానాద్వీపనగరాకరంబులగు ఘనకనక
వస్తువాహనమాణిక్యగాణిక్యంబులు తెప్పించియుఁ గవిగమ
కివాదివాగ్మివైతాళికాదు లగునర్థి జనంబులకు నర్థంబులు
గుప్పించియు ధీరుండును నుదారుండును గంభీరుండును
సదాచారుండును నన విఖ్యాతి గాంచిన యవచిదేవయతిప్ప
ప్రభుం డొక్కనాఁ డాస్థానమంటపంబున సుఖోపవిష్టుం డై. 7

సీ. కమలనాభునిపౌత్త్రుఁ గవితామహారాజ్య
భద్రాసనారూఢుఁ బరమపుణ్యుఁ
బౌత్త్రు నాపస్తంబసూత్త్రు భారద్వాజ
గోత్త్రు సజ్జనమిత్త్రుఁ గులపవిత్త్రు
భీమాంబికామారనామాత్యనందను
నఖిలపురాణవిద్యాప్రవీణు
నధ్వర్యు వేదశాఖాతిథినిష్ణాతు
నంధ్రభాషానైషధాబ్జభవుని

తే. నుభయభాషాకవిత్వప్రయోగకుశలు
బాలసఖు గారవించి తాత్పర్య మొప్ప
నవచిదేవయత్రిపురారి యక్షరాజు
హితమితోక్తులు వెలయఁగ నిట్టు లనియె. 8

క. కంటిని విశుద్ధసంతతి
వింటిఁ బురాణములు పెక్కు విశ్వము వొగడన్
మంటి బహువత్సరంబులు
గొంటియశోధనము సుకవికోటి నుతింపన్. 9

సీ. కట్టించె నొకతాత కంచి హర్మ్యంబులు
హరిణాంకమౌళి కేకామ్రపతికి
బాలార్క మనియెడి పద్మరాగముఁ దాఁచె
నొకతాత కంచినాయకునినాభి
నొకతాత గట్టించె యోజనత్రయదీర్ఘ
తరతటాకాంభోధి తిరువళూరఁ
గావేరిఁ గట్టించెఁ గార్పాసరాసుల
నుబ్బి చోడఁడు మెచ్చ నొక్కతాత

తే. ప్రతిదినమ్ముఁ గపురపుదీపములు వేయు
వ్రతముగా నొక్క తాతయీశ్వరున కొసఁగె
నిఖిలలోకప్రసిద్ధవాణిజ్యవంశ
ధరులు మాతాత లుభయగోత్రములయందు. 10

తే. శైవవైష్ణవసమయదీక్షావిశేష
ధన్యమానసు లుభయగోత్రములవారు
నాయభీష్టం బొకఁడు పిన్ననాఁటనుండి
పరమమాహేశ్వరాచారభక్తిపరత. 11

తే. ఆగమజ్ఞాననిధివి తత్త్వార్థఖనివి
బహుపురాణజ్ఞుఁడవు శుభభవ్యమతివి
బాలసఖుఁడవు శైవప్రబంధ మొకటి
యవధరింపుము నాపేర నంకితముగ. 12

వ. అనిన నేనును శుభముహూర్తమున నిజాంతరంగమంగళాయ
తన కుమారాచల త్రిపురాంతకుం డవచిదేవయ త్రిపురారి
కృతిస్వామిగా హారవిలాసం బను ప్రబంధంబు సెప్పం దొడంగి
యస్మహాప్రబంధముఖతిలకాయమానం బగు తదీయవంశం
బభివర్ణించెద. 13

సీ. ముయ్యేడువాసరంబు లకాలవర్షంబు
జడివట్టి కురియఁ బర్జన్యుఁ బనిచి
[1]శివుఁడు తా నొకవృద్ధశివయోగి యై గ్రుడ్డి
యవ్వైన తనజలజాక్షితోడఁ
గడువేడ్కఁ జనుదెంచి కొడుకుమాంసముతోడి
భోజనంబునకు విభూతి యొసఁగి
పుత్త్రుఁ బాకముఁ జేసి బోనము వెట్టినఁ
గుడువంగ నొల్లక పెడము వెట్టి
తే. వీరమాహేశ్వరాచారవీథియందు
[2]నిజము గనిపించె నెవ్వాని నీలగళుఁడు
వాఁడు పాత్త్రుండు కాఁడె కైవారమునకు
దురితదూరుండు శ్రీచిరుతొండనంబి. 14

---

1. తా నొక్కరుఁడు దక్కఁ దక్కొక్క శివయోగి, యూరలేకుం డంగ మేరవెట్టి. అని (కొన్ని ప్రతులు.) 2. నిజముగా నిల్పె నెవ్వాని నియతిపరుఁడు.

సీ. అర్ధరాత్రంబున నల్లాడనాథుండు
దానెయెవ్వనికిఁ గైదండ యిచ్చెఁ
బదకంపుఁబచ్చను బైవేయవచ్చిన
దనుజారి నిల్పె నెవ్వని నిజంబు
అలిగి పోయిన వేంకటాచలంబున కేఁగి
కొనివచ్చె నెవ్వని కుధరధరుఁడు
వైకుంఠనాథుఁ డెవ్వనిసేవకును మెచ్చి
యాత్మసత్కారకళ్యాణ మొసఁగె
తే. నతఁడు భాగవతోత్తముం డతఁడు శుద్ధుఁ
డతఁడు వైరాగ్యసంపన్నుఁ డతఁడు ఘనుఁడు
పరమవైష్ణవసభ నుతింపంగఁ దగఁడె
కాంచినగరికుటుంబి శ్రీకంచినంబి. 15

వ. అందు. 16

తే. సింహావిక్రమపట్టణశ్రేష్ఠుఁ డైన
సెట్టి జగజెట్టి పావాణిసెట్టివిభుఁడు
ఘనుఁడు నగరేశచంద్రశేఖరపదాబ్జ
వందనానందితాత్ముండు వంశకరుఁడు. 17

క. శ్రీపర్వతసోపాన
స్థాపకుఁ డగు రెడ్డివేమజగతీపతికిన్
బ్రాపై నయవచిదేవయ
యాపావాణికి జనించె నభ్యుదయముతోన్. 18

ఉ. విశ్వజగత్ప్రసిద్ధుని వివేక నిరంజన రామనాథ యో
గీశ్వరపాదసేవకు నహీనదయాగుణశాలి వీరమా

హేశ్వరచక్రవర్తిఁ దరుణేందుకళాధరభక్తిభావనా
శాశ్వతచిత్తు మాయవచిసెట్టిలు దేవయ నెన్న శక్యమే. 19

ఉ. ఆతతభక్తిసంపద నహర్నిశముం ఘృతఖండశర్కరా
పాతముతో నపూపములు పాయసముం గదళీఫలంబులుం
స్ఫీతము గాఁగ నన్నములు పెట్టును శంకరభక్తకోటి కా
సేతుహిమాచలం బవచిసెట్టికి నెవ్వరు సాటి యిమ్మహిన్. 20

వ. ఆయవచిదేవయకు మాచాంబయందుఁ ద్రిపురారియు తిరుమలనాథుండు జామిసెట్టియు నను మువ్వురు తనయులు పుట్టిరందు. 21

మ. ఖుసి మీఱం [1]సురథాణ నిందుకొలువై కూర్చున్నచో నీకరా,భ్యసనంబు న్నుతియించురా యవచితిప్పా చంద్రసారంగనా,భిసముత్పాదితతాళవృంతపవనప్రేంఖోలనప్రక్రియా
వసరోదంచితసారసౌరభరసవ్యాలోలరోలంబముల్. 22

క. తిమ్ము ధనార్థులపట్టుం
గొమ్ము వివేకాది సకలగుణరత్ననిధా
నమ్ముఁ ద్రిపురారి యనుఁగుం
దమ్మును బుధజనము సంతతమ్ము నుతించున్. 23

చ. హరిహరరాయ ఫేరొజపహా సురథాణగజాధిపాదిభూ
వరులు నిజప్రభావ మభివర్ణన సేయఁ గుమారగిర్యధీ
శ్వరుని వసంతవైభవము సర్వము నొక్కఁడ నిర్వహించు మా
తిరుమలనాథసెట్టికిని ధీగుణభట్టికి నెవ్వ రీడగున్. 24

శా. చాముం వైశ్యకులాబ్ధిసోము విలసత్సౌందర్యలీలాకళా
కాముం దానకళాభిరాము సుమనఃకల్హారవాటిసుధా

1. సురధాణి.

ధామున్ కోమలయామినీశధవళోత్తంసప్రశంసారుచి
శ్రీమన్మానసశైవయోగివిహితక్షేము న్నుతింపం దగున్. 25

సీ. పంజారఁ గర్పూరపాదపంబులు తెచ్చె
జలనోగి బంగారుమొలక దెచ్చె
సింహళంబున గంధసింధురంబులు దెచ్చె
హురుమంజి బలుతేజిహయలు దెచ్చె
గోవ సంశుద్ధసంకుమదద్రవము దెచ్చె
[1]యాంప నాణిముత్యాలు దెచ్చె
[2]భోటఁ గస్తూరికాటంకములు దెచ్చెఁ
జీని చీనాంబరశ్రేణి దెచ్చె
తే. జగదగోపాలరాయవేశ్యాభుజంగ
పల్లవాదిత్యభూదానపరశురామ
కొమరగిరిరాజదేవేంద్రకూర్మిహితుఁడు
జాణ జగజెట్టి దేవయచామిసెట్టి. 26

తే. తమ్ము లిద్దఱుఁ దనయాజ్ఞ దల ధరించి
యన్నిదీవులఁ దెచ్చులాభార్థకోటి
యర్థులకు నిచ్చి కీర్తి చేకొర మాడు
నవచిత్రిపురాంతకుండు వంశాబ్ధివిధుఁడు. 27

మ. తరుణా[3]సీరితవాయిగోవరమణాస్థానంబులం జందనా
గరుకర్పూరహిమాంబుకుంకుమరజఃకస్తూరికాద్రవ్యముల్

1. యాపన. 2. చోటంగి. 3. చీని.

శరధిం గప్పలిజోగుల౯ విరివిగా సామాన్లఁ దెప్పించు నే
ర్పరి యావైశ్యకులోత్తముం డవచితిప్పం డల్పుఁడే
యిమ్మహిన్. 28

తే. పండువాఢిల్లి రాడాదిపట్టణముల
యధిపతులు మౌళిఁ దాల్చురత్నాంకురంబు
లవచిత్రిపురాంతకానీతయానపాత్ర
సింహళద్వీపమండితక్షేత్రజములు. 29

ఉ. పిన్నటనాఁడు సత్కరుణఁ బిల్లలమఱ్ఱిమహాప్రధాని పె
ద్దన్నగురూత్తముండు తగనక్షరశిక్షయ దైవమార్గసం
పన్నతయు౯ వివేకపరిపాటియునుం గృపసేసె నర్థి నే
యన్నకు నట్టిసెట్టి త్రిపురాంతకునిం దగుఁ బ్రస్తుతింపఁగన్.

ఉ. ధీచతురు ల్సహోదరులు తిర్మలసెట్టియుఁ జామిసెట్టియు౯
మాచన విశ్వనాథ చెనమల్లకుమారులు వీర లాత్మజుల్
శ్రీ చెలువంబుఁ గైకొనినచేడియ యన్నమదేవి భార్యగా
గోచరమే నుతింప నయకోవిదునిం ద్రిపురాంతకాధిపుల్. 31

షష్ఠ్యంతములు

క. ఆపుణ్యశ్లోకునకు ను
మాపతిపాదారవిందమధుకరమునకు౯
ద్వీపాంతరమండలికా
భూపాలకమాననీయపురుషార్థునకున్. 32

క. సంధాభార్గవునకుఁ గి
కింధాచలపతికి దానకేళీభరధౌ
రంధర్యనియతమతికి యు
గంధరచాణక్యనీతిగతినిపుణునకున్. 33

క. మాచాంబానందనునకు
వాచాగోచరవివేకపై యాత్యునకుఁ
వాచాలవిబుధగంగా
వీచీగంభీరవాక్యవిన్యాసునకున్. 34

క. వాణిజ్య [1]చణున కంత
ర్వాణిసంస్తూయమానభాసురమతికిఁ
వాణీనఖముఖముఖరిత
వీణానిక్వాణనిభకసత్వఫణితికిన్. 35

క. త్రిపురాంతకదేవమనో
విపులకృపావర్ధితాభివృద్ధికిఁ బాండ్యా
ధిపసఖున కవచిదేవయ
త్రిపురాంతకునకు [2]వితీర్ణిదీక్షావిధికిన్. 36

1. చణునకుం గ్రియ,మాణామితసుకృతికర్ధిమందారునకుకా. 2. వితీర్ణ.

ప్రథమాశ్వాసము

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా చెప్పం బూనిన హార
విలాసం బను ప్రబంధంబునకుఁ బ్రథమవిలాసం బైన కృతి
నాయకుని వాణిజ్యవంశంబునకుఁ గూటస్థుం డైన కిరాటకుల
శ్రేష్ఠుం డగు చిఱుతొండనంబిచరిత్రంబుఁ జెప్పెద నది యెట్టి
దనిన. 1

కథాప్రారంభము

తే. బదరికాశ్రమభూమిఁ దాత్పర్యనిష్ఠఁ
దపము సేయుచు నుండె శాంతత వహించి
క్రోధసంవర్ధమానతపోధనుండు
ఘనుఁడు దూర్వాసుఁ డను మహామునివరుండు. 2

వ. ఒకనాఁ డమ్మునీంద్రుండు మధ్యాహ్నకాలంబునఁ గృత
స్నానుం డై పితృతర్పణంబుఁ జేసి సంధ్యావందనం బొనర్చి
వైశ్వదేవబలిహరణంబులు దీర్చి దేవతార్చనం బనుష్ఠించి
పర్ణశాలవాఁకిట హవిశ్శేషం బైన హవిష్యనీవారపాయ
సాన్నం బల్లనల్లన లేడిపిల్లలకు మేఁపుచుండె నయ్యవసరం
బున నంబరమార్గంబున దుంబురుం డను ప్రమథుండు దననితం
బినియుం దానును విమానం బెక్కి హేమకూటంబుననుండి
గోకర్ణవాసి యగు వృక్కర్ణభూషణు సేవింపం బోవువాఁ
డయ్యాశ్రమంబు నడుచక్కినుండి యమ్మునీంద్రుండు హరిణ

వత్సంబులకుం జేయువాత్సల్యంబునకు నద్భుతంపడి యంగుళి
స్ఫోటనంబు సేసె నచ్చిట్టమిడికి నాలేడిపిల్లలు బిట్టు చెదరి
చేయాఁక పఱచిన నిది యేమి చప్పుడొకో యని గగన
మార్గంబునకు దృష్టిపఱపి[1] యా నీవారముష్టింపచుండు. 3

శా. హుంకారం బొనరించి తుంబురునితో నోరీ! దురాచార! నా
జింక ల్భక్తి గొనంగ నేమిటికిరా చేచిట్ట మ్రోయించి యా
తంకంబుం ఘటియించి తిట్టియపరాధం బేను సైరింతునే?
యింక న్మర్త్యుఁడవై జనింపు మహిలో నింకంగ నీగర్వమున్.

తే. అని శపించినఁ దుంబురుం డతిభయమున
డిగ్గనంగ విమానంబు డిగ్గ నుఱికి
యతనిపాదాబ్జములకు సాష్టాంగ మెఱఁగి
యెంతయును భక్తినమ్రుఁడై యిట్టు లనియె. 5

క. కరుణింపు సమాశ్రితభయ
హరణ! సురాసురకిరీటహారిహాయరత్న
స్ఫురణామధుకరపరివృత
చరణా! యత్యంతదాంతిశాంత్యాభరణా! 6

తే. హరిణవత్సంబులకు మీరు కరుణతోడఁ
బాయసాన్నంబు గుడిపింప [2]భక్తిఁ జూచి
సర్వభూతానుకంపకు సంతసిల్లి
చిట్టమిడిచితి నిది నాకుఁ జెట్ట యయ్యె. 7

వ. నీవచనం బమోఘంబు గావున నాకు మర్త్యత్వం బవశ్య
భోగ్యంబుగాఁ బురాకృతఫలం బనుభవింపక పోవచ్చునే

1. నిరాహారముష్టింపచుండు : దూర్వాసుండు. 2. భార్య.

నాయపరాధం బల్పంబ దీనికిం దగ శివభక్తగృహంబున
జన్మించునట్టుగా ననుగ్రహించి శాపాంతంబు కృప సేయు నీ
కృపావిశేషంబునం గ్రమ్మరం బారిషదపదవి కలుగునందాక
మద్భార్య నీకుం గోడలు నీపాదచర్య సేయుచు నీయాశ్ర
మంబున నుండఁగలయది యని పల్కిన దాక్షిణ్యంబు
వహించి యవ్విరూపాక్షుదివ్యాంశభవుం డగుదుర్వాసుండు.

ఉ. ఇద్దురవస్థ రాఁదగినయింతటి తప్పొనరించి[1]తప్పె యీ
ప్రొద్దు గుణంబున న్నెగులు వొందిన నేమి యనంగ వచ్చు నీ
ముద్దియ నాదుకోడ లిటముంగట నావగ [2]నెమ్మి నుండనీ
నిద్దుర మేలుకొన్నగతి నీవును గ్రమ్మరి రమ్ము పొమ్మికన్. 9

వ. అనియె ననంతరంబ తుంబురుండు దూర్వాసుశాపాక్షరం
బులు ప్రేరేపఁ దత్క్షణంబ జంబూద్వీపంబున ద్రవిడభూమం
డలమండలాయమానంబును గంపాతరంగిణీప్రవాహనదీ
మాతృకాయమాన విశ్వంభరాభరిత కలమశాలి శిరాముఖ
షష్టికపతంగహాయన ప్రముఖ బహువిధవ్రీహిభేదసంపత్సంప
న్నంబును బంకజాసనహయమేధయాగస్థానంబును హస్తిగిరి
శిఖరశృంగాటకాఘాటకహాటక ఘటనావాస వరదరాజాభి
ధాన వైకుంఠవిహారప్రదేశంబును గామాక్షీకౌతుకాగారం
బును నేకామ్రనాథదేవదివ్యావసథంబును నైన కాంచీనగ
రంబున వణిగ్వంశంబున నుద్భవించి. 10

మ. చిఱుతొండం డనుపేర వైశ్యకుల మార్జిత్యంబునం [3]బొంగఁ
గాఁ, గఱకంఠుం దరుణేందుశేఖరునిపట్కాలంబు పూజించు

1. నాఁడవే. 2. నిండు. 3. బొందఁగా.

నెం, దఱుభక్తు ల్దను వేఁడిన న్బ్రీమదముఁ దాత్పర్యమున్భక్తి
యు, న్వైఱపుం గల్గి తదీప్సితార్థములు గావించు న్నిరాల
స్యతన్. 11

వ. అతని పురంధ్రి తిరువెంగనాంచి తుంబురునిభార్య యగునప్స
రోంగన నిజాంశంబునం గాంచీనగరంబునందు వణిగ్వంశం
బునఁ గౌశికగోత్రంబున నవతరించి చిఱుతొండనంబికి భార్య
యై సిరియాలుం డను కుమారునిం గనియె నాపుణ్యదంపతు
లిరువురు షట్కాలలింగార్చనంబులను సంతతజంగమారాధ
నంబులను గాలంబు గడపుచుండిరి. 12

తే. కంచిలో నేసువాడల గలసియుండ్రు
ప్రకృతిబంధులు సంబంధబంధులు నయి
పాఁడి[1]పంటయు వైభవప్రాభవములు
తగవు ధర్మంబు గలిగి యుత్తమవణిజులు. 13

వ. చిఱుతొండండును బూర్వజన్మవాసనావిశేషంబునఁ దుషార
గిరికన్యకాకరకమల కిణాంకితుం డగుటం జేసి వలయాంకుం
డనం బ్రసిద్ధి వహించి యేకామ్రనాథు నారాధించుచు శుద్ధ
వీరశైవాచారపరాయణుండై జంగమప్రమథులకుఁ దన
మనోవంచనంబు లేక యేవేళ నేపదార్థంబు వేఁడిన లే దన
కిచ్చుట వ్రతంబుగాఁ బట్టి పట్టిన వ్రతంబు చెల్లకుండినం
దిరుబాసగా వర్తిల్లుచుండె నంత నొక్కనాఁడు. 14

చ. తమలము కెంపున న్మెఱుఁగుదాఁకిన చెందిరకావికోకలుం
దుమికిఫలంబుచందమున నున్ననియావలమీఁదిపచ్చిగం

---

1. పంతంబు.

దముఁగరసంపుటంబునసదాశివలింగము నొప్పుమిండజంగము
చనుదెంచె నొక్కరుఁడు గర్వమునం జిఱుతొండనింటికిన్.

వ. వచ్చి యయ్యుసపరిన్మథుండు మన్మథమథనసేవాహేవాక
సావధానమానసుండైన యాజగజెట్టిసెట్టికి శివునికారుణ్యం
బని దీవించి పాదార్చనాద్యుపచారంబులు గైకొని సుఖా
సీనుండై యిట్లనియె. 16

ఆ. [1]కంచినగరిపాటిగట్టుతూమున తూమెఁ
డిక్షురసము మాకు నిపుడు తెమ్ము
హాయని నేఁడు మాకు నభిషిక్తు నొనరింప
వలయు నిత్యమైన వ్రతము గాన. 17

క. చేగానుఁగాడు చెఱకుం
దీగెరసంబునఁ బురాకిఁ దేల్పక కుడువ
న్నాగురు పుపదేశించిన
యాగమ మిది గాన నిన్ను నభ్యర్థింతున్. 18

వ. అని కక్షంబునం ధరియించినయాలాబుం[2]గాయలోనిభస్మం
బిచ్చిన వల్లె యని యందుకొని యావైశ్యబృందారకుండు
పరమానందకందళితమందస్మితస్మేర వదనారవిందుండై యిందు
ధరుండు మన మందిరంబునకు విందు వచ్చినాఁడు గరగరగా
వంటకమ్ములు గావలయు నని తిరువెంగనాంచి కప్పగించి
యప్పు డప్పరమభక్తునియందలి భక్తి చిత్తంబునం జొత్తిల్ల
నత్యుత్తమవ్యవహారోదాత్తం బగువిత్తంబు చెఱంగున
ముడుచుకొని కంపాతరంగిణీసేకసంవర్ధితంబులైన చెఱకుం
గోలలు గొని. 19

---

1. కంచిపురము. 2. సొఱపుంగాయ.

సీ. కాంచిపురముపాటిగట్టుతూమునఁదూమెఁ
డిక్షురసమ్మున కెన్నివలయుఁ
జేగానుఁగాడంగఁ జెఱుకువంశము లని
గుఱుతింపఁగా నూఱుకోల లైనఁ
జాలుఁ బొమ్మనుబుద్ధి సంభవించెను మదిఁ
జిఱుతొండనంబికి సెట్టిపతికి
నన్నికోలలు జట్టి యాడక కొసరక
ద్రవిణంబుమూట వారలకు నిచ్చి
తే. ముదురుఁదీవెల బిగువుగా మోపు గట్టి
వాఁడిపండ్లు బిగించి చేవలఁతి యెగిరి
యెత్త మోపెత్తరావయ్యె నెంతయేని
నెత్తవచ్చునె నూఱుపుండ్రేక్షుఘటలు. 20

ఉ. వెగ్గల మైనమోపుఁ గఱువీఁకన యెత్తఁగఁబోయి ముందటన్
మ్రొగ్గతిలంబడెం జెమట మోమునఁ గ్రమ్మగఁ ద్రావిడోత్తముం
డగ్గణముఖ్యుతోడ నొకఁడై సరి నాచెఱకు ల్భరించి తా
డిగ్గన వచ్చె శంకరుఁడు దెప్పర మైనపడిం జెమర్చుచున్. 21

ఆ. చెఱకుమోపు పైది శ్రీమహాదేవుండు
చాయఁ జూచునంత మాయమయ్యె
నద్భుతంబుఁ జెంది యతఁడు చేజంత్రానఁ
జెఱకుఁగోలలాడి చేసె రసము. 22

తే. పాటితూమున రసము దై వాఱఁ గొలిచి
కొమరుజంగంబునకు నిచ్చెఁ గోర్కె దీఱ
నాతఁ డఱచేత నున్నచంద్రార్ధమౌళి
కారసంబున నభిషేక మాచరించె. 23

మ. ఇటు శైత్యోత్తముఁ గూడి మోచుకొని పుండ్రేక్షుప్రతా
నంబు దెచ్చుట నవ్వాటను వెండికొండపయి నస్తోకాప్సరో
భామినీ, నటనాలోకనవేళ మై చెమరిచె న్మందాకినీ మౌళి
కిఁ, ఘటియిల్ల న్గిరిరాజనందనకుఁ దత్కాలంబ యీర్ష్యో
ద్ధతుల్. 24

చ. అమరవరేణ్య! క్రేంకణము లాడెను వేలుపు లేమఁ జూచి యే
చెమరిచె తంచుఁ గేళిసరసీరుహ మెత్తి ప్రతాప మొప్పఁగా
హిమగిరిరాజనందన మహేశ్వరు మొత్తె మధూళికాపరా
గములు శశాంకశేఖరునికన్నులఁ మూఁటను జిందు నట్లుగన్.

వ. ఇట్లు లీలారసంబున హిమశైలనందనచేత బ్రేటువడి
యిందుధరుండు సురసుందరీసందర్శనంబున నైనకందర్పవికా
రంబు కామి తేటపడ గోవిందశతానందపురందరాదు లగు
బృందారకులు వినుచుండ మందస్మితస్మేరవదనారవిందుండై
మంద్రగంభీరస్వరంబున ని ట్లానతిచ్చె. 26

సీ. కమలాక్షి యిది యేమిగాఁ దలంచితి విప్పు
డర్ధదేహంబు నీయదియ కాదె
హృదయంబుపొందుపున హృదయము ముందుకు లేదె
యేకీభవించిన యిరువురకును
నేభావ మైన నీహృదయంబునకు దాప
నేభంగి వచ్చు నాహృదయమునకు
నపరాధశంక యావంత యైనను లేదు
నీచిత్తమున కెక్క నిక్కవంబు

తే. తప్పులేకుండ నేల నెత్తమ్మిమొగడ
విసరి వక్షఃప్రదేశంబు వ్రేటుకొంటి
కేసరంబులరజముఁ బుష్పాసవంబు
నెఱసె నిది చూడు కన్నుల నీరు గ్రమ్మె. 27

వ. నాపై సెమఱ్పుటకుం గారణంబు సెప్పెద నాకర్ణింపుము. 28

ఆశ్వాసాంతము

ఉ. హాటకగోత్రధీర! సిరియాలకులోద్వహా! చంద్రమఃకలా
జూటపదారవిందపరిచుంబనమానస! ధర్మశీల! క
ర్ణాటకరాటఘూర్జరపహాళ! కళింగకుళింగమండలా
ఘాటవిజృంభమాణశశికాంతివినిర్మలకీర్తిపూరితా. 29

క. కొమరగిరివసంతనృపా
గమకేళీగంధసారకస్తూరికుం
కుమకర్పూరహిమాంభ
స్సముదంచితబహుసుగంధిశాలాధ్యక్షా! 30

మాలిని. తిరుమలవిభుచామాధీశ్వరైకాగ్రజన్మా!
పరమగురుసపర్యాప్రౌఢరామానుజన్మా!
చిరపరిచితలంకాసింహళద్వీపభూమీ!
సరసిరుహభవోరుస్తంభగోత్రాగ్రగామీ! 31

గద్యము. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య
వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బైన హారవిలా
సంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

హరవిలాసము

ద్వితీయాశ్వాసము.

శ్రీరాజరాజ! శీలిత
భారతరామాయణాదిభవ్యపురాణా!
యారాధితపరమేశ్వర!
ధీరగుణాభరణ! యవచిదేవయతిప్పా! 1

వ. అవధరింపు మనంతరంబ పార్వతితోఁ బరమేశ్వరుం డిట్లు చెప్పం దొడంగె. 2

తే. దీవులం దెల్ల నేరేడుదీవి లెస్స
భరతఖండంబు మే ల్తదంతరమునందు
ద్రవిడదేశంబు కడు నొప్పు దానియందుఁ
[1]కాంచిధామ మాభూమికిఁ గాంచిపురము. 3

శా. ఆకాంచీనగరంబునందు శివభక్త్యాచారసామ్రాజ్యల
క్ష్మీకంఠాభరణంబు నిర్మలవణిక్శ్రేష్ఠాన్వయాంభోధికిన్
రాకాపూర్ణనిశాకరుండు చిఱుతొండశ్రేష్ఠుఁ డయ్యుత్తముం
డేకాలంబును [2]బాయకుండు గిరిపుత్రీ! జంగమారాధనల్. 4

---

1. కాంచికామండలంబుదుఁ గాంచిపురము; కాంచిదామమా భూమికిఁ గాంచిపురము. 2. నేమఱండు.

ఉ. ఎందఱు జంగమప్రమథు లెత్తఱి నేమిపదార్థ మెంత యే
[1]కందువ వేఁడినం దిరముగా నతఁ డందఱి కాపదార్థ మా
కందువ యేపు ప్రాణ మెడఁగా నిడియైన ఘటించి పెట్టుఁ బూ
ర్ణేందునిభాస్య వానిసరి యెవ్వఁడు లేఁడు వసుంధరాస్థలిన్. 5.

తే. కలియుగంబునఁ గళ్యాణకటకనగరి
నాకు భక్తుండు బసువరనాథుఁ డొకఁడు
కాంచినగరంబులో వణిగ్వంశకరుఁడు
నాదుభక్తుండు చిఱుతొండనంబి యొకఁడు. 6.

శా. అయ్యార్యాద్భవవంశసంభవుని నేకామ్రాధినాథాంబికా
శయ్యామందిరనిర్మలాత్మకుని భిక్షావృత్తి జంగం బొకం
డొయ్యం జేరఁగ వచ్చి మాశివుని నేఁ డోలార్చెదం గానఁ దే
వయ్యా యిక్షురసంబు తూమెఁ డనుచుం బ్రార్థించి నేమిం
చినన్. 7

శా. అట్టే కా కని భూతి యందుకొని శైవాచారసంపన్నుఁ డా
సెట్టిశ్రేష్ఠుఁడు తోటకుం జని రసశ్రీమాధురీలక్ష్మికిఁ
[2]బట్టుంగొమ్ముల మంచినల్ల చెఱకుల్ [3]బారాదిగా విర్చి వే
కట్టైన్మోపు వసికరోరలతికా కాండప్రకాండంబులన్. 8.

క. తూమెఁడురసమునకుం దగఁ
బ్రామెడుపుండ్రేక్షులతలు వట్రువగ లతా
దామములఁ గట్టిపెట్టిన
యామోపుఁ గదల్పలేక యవశుం డయ్యెన్. 9.

క. పరఁ బెడురసంబుగలుగం
గరయంత్రం బాడ నెన్నిఘటలు వలయు న

---

1. కందువ వేఁడి రద్భుతముగా. 2. బట్టాయిమ్ముల. 3. భారంబుగా.

న్నిరసాలకాండకంబు
ల్పికియాలునితంద్రి యెత్త లేకున్నయెడన్. 10

తే. ఏ నొకండఁ బోయి యొకవంక నెత్తికొంటి
నాతఁ డొకవంక నెత్తె మో పద్రితనయ!
భారమున డస్సి యవ్వాఁడిక్ప్రతి చెమర్చె
నేను నపుడు చెమర్చితి నేమి చెప్ప. 11

క. ఆచెమరించుట సుమ్మీ
యీచెమరించుట భవాని యిది యన్యముగా
నీచిత్తమునఁ దలంపకు
మీచనవులు భక్తకోటి కేను ఘటింతున్. 12

తే. వలతు నే భక్తకోటికి వారిజాక్షి
లలన యాభక్తకోటియు వలచు నాకు
"భక్తిగతి లింగపతి" యను ప్రాఁతమాట
నేఁడుగాఁ గల్గెనే యలినీలవేణి. 13

వ. అనినం బార్వతి యాశ్చర్యం బంది యాసర్వజ్ఞుతోడ దేవా! యపూర్వమాహాత్మ్యపు నాకుం జూడవలయుఁ గంచికిం దోడ్కొని పోవే యని ప్రార్థించిన నప్పంచవదనుండు సమీపంబునం గాంచి యున్నపాకశాసనుం గాంచి యిట్లని యానతిచ్చె. 14

సీ. పాకశాసన! కంచిపట్టణమునయందు
నాల్గుదిక్కుల యోజనములు మూఁడు
ముయ్యేడువాసరంబు లకాలవర్షంబు
గురియింపఁ బంపు మొగిఁగల్లగములఁ

పగళులు రేలు కుంభద్రోణములు గాఁగఁ
గలదు మాకు రహస్యకార్యమొకటి
యనినఁ దత్క్షణమాత్ర నైరావణము నెక్కి
యమరావతికి నేఁగి యమరవిభుఁడు

తే. పుష్కలావర్తకాదికాంభోధరముల
సంకిలియ లూడ్చి తెప్పించి సత్వరమునఁ
బంచెఁ గాంచీపురంబునఁ బడియుఁ బడునో
కొండుదినములు వర్షించుచుండుఁ డనుచు. 15

వ. అంత. 16

తే. పశ్చిమంబున నింద్రచాపంబు వొడిచె
నిండునెలఁ జుట్టెఁ బరివేషమండలంబు
గగనమార్గంబునందు నాగడప లెగసె
నంబుధరమాలికలు దక్షిణంబు నడచె. 17

క. ఉఱుము ముఱిమి మూలగాడ్పులు
సఱచి విసరఁ జొచ్చె మదనసంహారుదెసఁ గ్రొ
మ్మెఱుఁ గుద్భవించెఁ గప్పలు
[1]గఱరవరట్కురరవరరగ ట్టని యఱచెన్. 18

ఉ. తూనిఁగ లాడఁజొచ్చెఁ[2]దివిఁదూఁటి భ్రమింపఁగఁ జొచ్చెఁ
బిచ్చుకల్, మానక [3]యుబ్బి గబ్బులుఁగు మాటికిమాటికిఁ
[4]గ్రోల్చెఁ గొమ్మపై, వాన యవశ్య మింక బహువాసరముల్
జడి వట్టునం చొగిన్, వానికి వాని కాడిరి యవారణఁ
బౌరులు కంచిలోపలన్. 19

---

1. గఱవఱగఱవఱగ యనుచు గట్టున నఱచెన్. 2. దివిధూళి; దివిదూలి. 3. యుబ్బె. 4. గొల్చె.

మ. గ్రహదిగ్ధాంతకళావిదుల్ సలిలనక్షత్రంబు నీహారరు
క్సహవాసంబును నభ్రవీథిఁ బరివేషస్థాయియైయుండుటన్, బ
హు[1]వర్షం బటఁ గల్గు నంచుఁ దమలోఁ భాషింపఁగాఁ గంచిలో
గృహమేధుల్ భయమంది రింధనతృణక్లేశంబు చింతించుచున్.

వ. అనంతరంబ విగళితశృంఖలాబంధంబులై పుంఖానుపుంఖంబులం బుష్కరావర్తకాదికంధరంబులు సలిలనిధి కబంధంబులు పారణలు సేసి కాంచకొని చటులతటిద్దండ తాడనంబులం జేసి యోహరేచినయుపియుంబోలె గర్జిల్లుచుఁ బర్జన్యశిఖాడంబరంబున నంబరంబుఁ దోరకట్టుచుఁ గొక్కెరలు కెరలి యిరుచక్కియల నుక్కడంబు నడువం బౌరస్త్యంబులై ధారాకదంబంబులఁ గోరగింపఁజేయుఁ దలతలం దొరఁగు చినుకులం బుట్టుకట్టావితోడం గూడి పుడమిం బొడము కమ్మనెత్తావి చిత్తంబుల కాహ్లాదం బాపాదింప విద్యున్నటీనటనారంభసంభ్రమోచితంబు లగుపుష్పాంజలివిక్షేపంబులం బురుడించుచుండ జలుకొనంబడు వడగండ్లగములు గిరికటకశిలావిటంకంబులం గ్రేంకారంబు లంకురింప నొండొండ మెండుకొన ఖండపరశుకంఠమూలకఠోరకాలకూటమషీకలంక పంకచ్ఛాయాచ్ఛటాపటలంబుభంగి నంగీకరించుచు నిశ్శేషశిలీంధ్రబాంధవంబును నిష్కిన్న[2]పథికమార్గంబును నిరవధికలాంగలిప్రసూనధూళీధూసరదిఙ్ముఖంబును నిరుజ్ఝితగిరి నిర్ఝరప్రవాహంబును [3]నిబిడితకుసుమకేసరకరికరాభధారాకదంబడంబరంబును నై వర్షారంభంబు విజృంభించి కుంభద్రోణం

1. బాధల్వడ. 2. విటంకమార్గంబు. 3. సమస్తకుసుమ...కరాళ ధారా...

బులుగ విశ్వంభరామండలం బేకార్ణవంబుగా ధారా
పాతంబు గురియం బోడంగె వెండియు. 21

చ. తఱిఁపభిఘాతవేగమున ధారలు [1]జోఁ అనికుర్యుచుండఁగాఁ
బిఱిలు పిఱిల్ల నం బ్రిదిలి ప్రేలిపడం దొడఁగెం జతుర్దిశా
తటముల మందుచుం బిడుగుతండము కాంచిపురీజనంబుహృ
త్పుటములు జల్లన న్మఘువపుత్రు నివేళ్లు పదిం జపింపఁగన్.

తే. [2]ఊలవడి చొచ్చి కామాక్షి నుత్తరించె
నగరితోఁగూడ నేకామ్రనాథు ముంచె
హస్తిగిరినాథుశ్రీపాద మప్పళించెఁ
గంచిఁ దెప్పలఁ దేల్చె నకాలవృష్టి. 23

వ. ఇవ్విధంబున నిరువదియొక్క వాసరంబులు [3]నిలుపులేక పాము
ప్రేలం గట్టినభంగి నింగి యవిసి కాఱినచందంబున సముద్రంబు
వెల్లివిరిసినలీలం బిలంబు తెఱచిన వడుపునఁ బురందరకీటకా
టోపంబును గండూపదవిహారారంభసంరంభంబును మండూక
ప్రకాండడిండిమధ్వానచండిమంబును గచ్ఛపోత్సేకహేవా
కంబును మీనమానసోల్లాసంబును నక్రప్రక్రీడనంబును
గర్కటకనటనపరిధాటీపాటవంబును ఘటియిల్ల మిఱ్ఱుపల్లం
బులు సరిగా నంపజాలంబుపగిదిఁ గురిసి యిరువది రెండవ
దినంబునందు. 24

ఉ. ఒయ్యన వెల్వు సూపి జడి నుబ్బరవోయెడుప్రాణికోటికిఁ
దయ్యము నెత్తికోలు తుది దాఁకఁగఁ దూపు తెల్లవాఱె తె

1. జోరునజాఱు. 2. ఊలవడఁజొచ్చెఁగామాక్షి. 3. వెలుపు.

ల్పయ్యెను నీరు వీథిఁ బడి యంబుధి కేఁగె నదీముఖంబునం
[1]బయ్యెరవట్టె మేఘములు వచ్చుగఁ బాఱె నుదఙ్ముఖంబులై.

మ. ఎడపెల్పైనను లేక పెక్కుదినముల్ హేరాళమై వర్షముల్
జడిగాఁ బట్టి తటాలనంగ వెలిసెన్ ఝంఝాసమీరంబుతో
నుడుమార్గం బఖిలంబు నున్ననయి శాణోత్తేజనం బొందిపు
ల్కడుగంబడ్డనిశాతఖడ్గముక్రియం గన్పట్టె నప్పట్టునన్. 26

తే. కడు మహోత్పాత మగుచు నకాలవృష్టి
కంచి ముయ్యేడునాళ్లు వర్షించినపుడు
వెలిచినప్పుడె యీవీడు విడుచువార
మనుచుఁ బట్టిరి ప్రతిన బౌద్ధాదిజనులు. 27

వ. బౌద్ధ జైన పాషండ లోకాయతిక చార్వాక కాపాలిక కాహితుండిక వానప్రస్థ పాశుపత జంగమయోగిప్రముఖు లగు వైదేశికులలోఁ బట్టణంబునం గాపురం బున్నవా రంతయుం దక్కఁ దక్కినవా రంతయు [2]గుంపులు గట్టి కోలం గొట్టిన తెఱంగున [3]జలోపద్రవంబునం దట్టువడి, మూఁడామడమేర [4]యంతయుం బుక్కిటిబంటి యైనఁ దత్ప్రదేశంబు వెడలి గండంబులం గడచితి మని గుండియలు నిగిడికొనుచుం జనిరి.

శా. ఆముయ్యేడుదినంబులందు శివభక్త్యాచారసంపత్తికిన్
సీమాభూమి యనం బ్రసిద్ధుఁ డగునాచిర్తొండనంబీశ్వరుం
డేమీ కొంకక పెట్టుజంగములకున్ హేరాలమిష్టాన్నముల్
నేమం బొప్పఁగ రేలునుం బగలునున్ విశ్వాసపూర్వంబుగన్.

---

1. బయ్యెర వట్టె (పెట్టు) మేఘములు వంచుగఁ బాఱె. 2. కత్తులు గట్టి. 3. జలోపద్రవంబు పెట్టువారై. 4. యాఁతయుం.

చ. అనిశమునుం గుమారసిరియాళుఁడు నాతనిదాది యైనచం
దనికయు ధన్యు లప్పరమదంపతులుం శివభక్తికోటికై [లఁ
యనుపమవృష్టి వేగ కొనియాడుదు రెన్నియునుం దెఱంగు
[1]దినములు రేఁబవల్ దధిమధుప్రచురాన్నసమర్పణంబునన్.

తే. వంటచెఱకులు లేకున్న వాము లైన
వస్త్రములు తైలమున ముంచి వహ్నిఁ గూర్చి
వంటకంబులు వండి యవ్వారి కాఁగఁ
బెట్టు శివభక్తతతికి నంబిప్రభుండు. 31

ఉ. జోఱున వర్షము ల్గురియ సువ్రతుఁ డాచిఱుతొండనంబి దై
వారెడుభక్తిఁ బెట్టు శివభక్తుల కర్థిఁ జతుర్విధాన్నముల్
గాఱనియొల్పుఁబప్పునుఘృతంబును దియ్యని పాయసంబులుం
జాఱలు బిండివంటలును శర్కరయుం దధియుం యథేచ్ఛ
గన్. 32

క. కఱకంఠునిభక్తులకుం
జిఱుతొండఁడు మిగుల భక్తి సేయుచును గడుం
దఱచగు పెనువానలలో
నుఱవగుకూటముల మడుఁగు లోరెము లిడుచున్. 33

వ. శతైకవృద్ధిలబ్ధంబు లైనధనంబులఁ గోటికిం బడగ యెత్తిన యక్కిరాటవంశకిరీటాలంకారంబు వీరశైవాచారం [2]బాధారంబుగా శరీరార్థప్రాణవంచనంబు సేయక జంగమప్రముఖుల నారాధించుచుఁ గల్పాంతకాలకల్పంబు లైనయామదుర్దినంబుల

1. దినములు రేల్ పయోఘృతదధిప్రచురాన్నసమర్పణంబునన్.
2. తోరంబుగాఁ (=అధికముగా నని యర్థము.)

నియమం బుపద్రవంబు నొందకుండం గాపాడుకొనుచు
నుండె నిట్లుండ నవ్వాని వెలయుదినంబు సంప్రాప్తించె. 34

తే. ప్రతిదినంబును జంగమప్రమథముఖ్యుఁ
డొకఁడు మొదలుగ మఱి యొంద ఱోదవ కున్న
నారగింపనిబాసవాఁ డగుటఁజేసి
నాఁడు పుణ్యుండు చిఱుతొండనంబివిభుఁడు. 35

వ. మధ్యాహ్నకాలంబున వీరమాహేశ్వర సమయసిద్ధాంత
మార్గానుసారంబున. 36

ఉ. ధీనిధి సెట్టినంబి తన [1]దేహమునిండ విభూతి మంగళ
స్నానముఁ జేసి ధౌతపరిధానముఁ గట్టి త్రిపుండ్రధారి యై
[2]చే నమృతాంశుమౌళిని వశీకృతభక్తు ధరించి సంతత, ధ్యా
నముఁ జేసి యెంతయును దత్పరభావము ప్రస్ఫుటంబుగన్.

సీ. జలక మార్చె నవీనచంద్రార్ధమౌళికిఁ
వడి యొత్తె భక్తమందారమునకుఁ
జందనం బర్పించె జగదేకభర్తకుఁ
బుష్పమాలిక లిచ్చె భూతపతికి
ధూపంబు సంధించె దురితసంహారునకు
దీప మిచ్చెను మహాదేవునకును
దాంబూల [3]మొసఁగూర్చె నంబికాధవునకుఁ
బ్రణమిల్లె గజదైత్యభంజనునకు

తే. జంగమారాధనక్రియాసమయమునను
గాని యుపహార మీరానిగారణమున

1. దేహరమింటి. 2. చేనమృతాశనార్చితుని శీతమయూఖధరుఁ ధరించి. 3. మొనరించె.

దేవదేవుని నుపసజ్జఁ దిరము సేసి
వాకిటికి వచ్చె శివయోగివరుల నరయ. 38

క. ఏవేళఁ జూచినం దన
శ్రీవాకిటఁ బగటివేళ శివయోగివరుల్
వేవేలసంఖ్య లుండెడ
రావేళ [1]నొకండు లే మియద్భుత మయ్యెన్. 39

తే. అప్పు డాశ్చర్య మంది వైశ్యప్రభుండు
మగుడి లోనికిఁ జనుదెంచి మంత్రఫణితి
నోలతాతన్వి! శివయోగి యొకఁడు లేఁడు
నేఁడు మొగసాల నిది యేమి మూఁడెనొక్కొ. 40

చ. మునుపటిదినంబులందు మనమోసలఁ బంచటరుంగుమీఁదటన్
భసితవిభూషణుల్ పరమపావనమూర్తులు శైవసంహితా
భ్యసనపరాయణుల్ గిరిశభక్తు లనేకులు నిండియుంద్రు నేఁ
డసితసరోరుహాక్షి! యొకఁడైనను లేఁ డిది యేమి చోద్యమో.

తే. వీథికై యేఁగి వత్తునా వేగవేగ
నేఁడుమాత్రము కొందఱు నియమపరులు
పాదసరసిజయుగళ ప్రసాదమాత్ర
మబ్బెదరుగ క మనభాగ్య మల్ప మగునె. 42

వ. అని పల్కి తిరువెంగనాంచితో నేను జంగమప్రమథులం బురంబువీథుల వెదకి తేరం బోవుదుఁ గాన లింగార్చనములకుం దగినపదార్థంబు కూడం గూర్చుకొని యుండుమా! యని [2]చందననంగ యందియా జందియంబు దుప్పటంబును బుచ్చి

1. నొకళ్లులేమి. 2. చందనంబును భూతియుఁ జెందిరయుఁ బుచ్చి కొని దుప్పటంబు ధరించి.

కొని ధరియించి చిఱుతొండనంబి నిజగృహంబు వెలువడి
యక్కాంచీనగరమ్మునందు. 43

ఉ. అంగడి వేల్పుటిండ్ల సురావసథంబుల రచ్చపట్టులన్
జంగిలిసాలలం గణికశాలల వేశ్యలవాసవాటికా
ప్రాంగణభూములందు శివభక్తిపరాయణుఁ డర్థితోడుతన్
జంగమముఖ్యులన్ వెదకుసంభ్రమముం భయముం దలిర్పఁగన్.

తే. [1] భ్రమసి తప్పిన పసరంబు నెమకినట్లు
చెరసి చేఁదప్పిపడ్డసొమ్మరసినట్లు
పురములో వాడవాడలఁ దిరుగఁ జొచ్చె
జంగమాన్వేషణార్థియై శైవవరుఁడు. 45

క. వచ్చినవాడకు వచ్చుం
జొచ్చినవాసంబుఁ జొచ్చుఁ జొచ్చినచోటే
యచ్చుగఁ గ్రమ్మఱఁ జొచ్చుం
బచ్చు శివార్చనకు శంభుశక్తుల వెదకన్. 46

వ. ఇవ్విధంబునఁ గంచియెల్లనుం బరికించి యెందునుం గానక
కోట వదలి యక్కురాటకులశ్రేష్ఠుండు తప్పుగా నరిగి
బాహ్యాళిప్రదేశంబునఁ బుష్పందోఁటచేరువ నొక్క పాడు
గుడిగర్భమంటపంబున నశీతివర్ష దేశీయుండును జరాజర్ఝరిత
దేహుండును బలితపాండుజటామండలుండును రుద్రాక్ష
మాలికాభసితత్రిపుండ్రాలంకృతుండు నై నిజవయోనురూప
యగు గ్రుడ్డియవ్వ పాదంబు లొత్తుచుండఁ బులికలాసంబు
మీఁదం బవళించి యున్నయయ్యవారికి శరణార్థి యగుచు
మ్రొక్కె. 47

1. భ్రమసి తప్పినపసరంబు వెదకినట్లు.

ఉ. మ్రొక్కి కరాంబుజద్వయము మోడ్చి లలాటమునన్ ఘటించి
మా, యక్కడ మీరు నీముసలియవ్వయు నేఁడు శివార్చ
నంబు సమ్యక్కృతిఁ జేసి నన్నుఁ జరితార్థునిఁ జేయుట
యుక్తమంచు నా, టక్కరిమాయజోగికిఁ దటాలు మనం
బ్రణమిల్లినంతటన్. 48

తే. [1]నరసి వ్రాలినబొమ లెత్తి పరమవృద్ధు
తల వడంకఁగ నొయ్య నీ రెలుఁగుపడుచు
నంబిసెమ్మోముఁ దేరకొనంగఁ జూచి
శివునికారుణ్య మనుచు నాశీర్వదించె. 49

క. దీవించి యతనివచనముఁ
జేవెలు గిడి చూచి యేమి చెప్పెదు చెప్పుమా
యే వీనుల వినఁ గావున
నీ వొత్తుచుఁ జెప్పఁ జెప్పెదేని మహాత్మా. 50

వ. అనినం జిఱుతొండఁడు కృతాంజలియై యుచ్చైస్స్వరంబున
దేవా మాయింటికి శివార్చనంబు సేయ దేవియు నీవును
విజయముచేసి మమ్ముం గృతార్థులఁ జేయ విభూతి యందు
మనుటయు. 51

సీ. నీవంశ మెయ్యది నీనామ మెఱిఁగింపు
శివభక్తిసమయదీక్షితుఁడ వౌదె
పెండ్లాము నీకుఁ జెప్పినయట్లు సేయునే
కులము సంతానంబు గలిగి యున్నె

---

1. తలవడంకఁగనొయ్యనీరెలుఁగుపడుచు,నంబిసెమ్మోముదేరకొనంగఁ జూచి, బొక్కణములోన నున్నవిభూతి యిచ్చి, శివుని...

కూడుంజీరకు నింటఁ గొదవ లేకయుండు నె
యడిగినయర్థ మీ ననువ్రతము నె
యెదిరివా ఖండించు టిది దెప్పరముసుమ్మి
చల్లజంపులు జోగిజంగ కోలము
తే. యడిగితిమి గాని యెవ్వండ నైన నేమి
యొక్కభిక్షుకుగా నిన్ను నోరయ నేల
శైవవీరవ్రతాచారసాహ[1]సంబు
పదిలమగునేని యిప్పుడు నాపనికిఁ జాలు. 52

వ. ఈవృథాలాపంబులఁ బనియేమి నామనోరథంబు వినుము. 53

సీ. ఏఁడుకాలం బయ్యె నేను నిరాహార
ఘోరవ్రతంబుఁ గైకొన్నవాఁడ
హరుని నుద్దేశించి యమ్మహావ్రతమున
కుద్యాపనంబు పశూపహార
మయ్యాగపశువు నన్యం బేదియును గాదు
నరుఁడు కావలయు నన్నరుఁడు బ్రాహ్మ
ణక్షత్రవైశ్యసంతతులలో నొక్కఁ డౌ
వాఁడును గడుఁ బిన్నవయసువాఁడు
తే. రోగశంకావిహీనుఁడు రూపసియును
వానితల్లియుఁ దండ్రియు వడుగు సేసి
పాక మొనరించి వడ్డింప భవున కొసఁగి
కుడుతు నాపఙ్క్తి నీవు నీకొడుకుఁ గుడువ. 54

వ. అనినం జిఱుతొండనంబి మహాప్రసాదం బయిన వైశ్యకుల
సంభవుండఁ దిరు కచ్చినంబి సంబంధబాంధవుండ నాపేరు

1. సుండు, తనయుఁ డొక్కఁడు కల్గ నాపనికిఁ జాలు.

చిఱుతొండనంబి యండ్రు. శివభక్తులకుం బాదచర్య సేయు
చుందు. 55

ఆ. భక్తుఁ డే వ్రతంబు పట్టె నా వ్రతము పా
రంబుఁ బొందఁ జేయు వ్రతము నాది
యీ వ్రతంబు నాకు నెప్పుడు నొడఁగూడ
దప్పుడు తిరుబాస యనఘచరిత. 56

వ. నీయానతిచ్చిన ప్రకారంబున నయ్యుపహారంబు సేయించెద విభూతి యందు కొనుము. మాయింటికి విచ్చేయు మభ్యంజనస్నానం బవధరించిన యంతలోన వంటకంబు లాయితంబు లగు నని ప్రార్థించిన. 57

శా. మోమడ్డంబుఁ గదల్చి మాఱకుఁడునుంబోలెన్ శివారాధ
కుం, డామానాధికుతోడ నిట్లనియె నయ్యా! వృద్ధ నే
నీవచః, ప్రామాణ్యంబులు విశ్వసింప నతిదూరం బానతీవచ్చె
నీ, రామారత్నము కాదు కూడ దనినన్ రాఁ జాల
నీచోటికిన్. 58

చ. ఉదరమునన్ భరించి ప్రసవోద్భవవేదనఁ బొంది పిమ్మటన్
ముదిముది యైనపిత్తఁ బడి మూత్రమునం బడి లజ్జ వందుగా
నదవద యైనతల్లికిఁ బ్రియంబొ సుతుండు వృథాభిమానదు
ర్మదుఁ డగుతండ్రికిం బ్రియుఁడొ మానసవీథిఁ దలంచి
చూడుమా. 59

వ. [1]ఇంతకుఁ గతం బింత లేసి వీరమాహేశ్వరఘోరవ్రతంబులు నీవు చేసినయవి లేవు; పుత్త్రస్నేహంబు సామాన్యంబు కాదు;

---

1. ఇటకృతం.

నీవును నీభార్యయును విచారించుకొనునది; యిక్కార్యంబు
మీ కిద్దఱకును సమ్మతం బగు నేని. 60

తే. అంటునది భూతిఁ బొలుత నీయనుఁగుభార్య
యందుకొనువాఁడ వీవు ననంతరమున
నాలు మగఁడును నొక కుత్తుకైనఁ గాక
యిట్టిధర్మంబు మిన్నక యేల కలుగు. 61

వ. మీ రిద్దఱు సమ్మతించితిర యేనియు హంతవ్యుం డగు నక్కా
మాసుం డిక్కార్యంబునకు నెవ్విధంబున నొడంబడువాఁడు.

తే. నీకుఁ జంపఁగవచ్చుఁ బో నియమనిష్ఠఁ
దక్కఁ గోర్వంగవచ్చుఁ బో ధైర్యగరిమ
మాకు భజియింపవచ్చుఁ బో మనసుతివుటఁ
జిఱుతవానికిఁ [1]జావంగ నఱేదిగాని. 62

ఉ. పాడయినట్టిచిత్త మొకపాటున [2]నిల్పఁగ మాటిమాటి [3]క
ట్టాకును నుండఁగానఁ దనయాత్మయునుం దన కిట్టి దా ననం
గూడునొకూడదో యెదిరికోర్కె యెఱుంగుటయెట్టు కుట్టియా
చూడఁగ దోసకాయ లె విశుద్ధయశోధన యన్యచిత్తముల్.

క. [4]శివభక్తుఁడ యిదెగైకొను
మువిదకును విభూతి యీప్రయోజనమునకై
యవుఁ గాకన నిచటికి రా
యవంతియే కంచి నీకు నడుగామడయే. 65

---

1. చావు దుస్తరముగాని. 2. నిల్వక. 3. కూ, టాడుచు.

4క. శివభక్తుఁడ యిదికొని య, య్యువిదకును విభూతి యీప్రయోజనమునకై
యవుఁగాక టొంకి కేఁగు మ, నవలంతియె కంచి నీకు నడు గామడమే.

వ. అనినం జిఱుతొండండు నిజాంతర్గతంబునఁ దన భార్యకుం గల
శివభక్తివిశ్వాసంబులును జంగమారాధన నియమనిష్ఠయుఁ
దన యానతి దాఁటమియునుం గుమారసిరియాళుండు నట్టి
వాఁడగుటయు నెఱింగియు నాశివయోగితో నవ్వుఁ గా దని.
యుత్తరప్రత్యుత్తరంబులకు నెట్టుకొనం జాలక ఛందోను.
వర్తనంబ మహాప్రసాదం బని యతం డిచ్చు విభూతి యందు
కొని నిజమందిరమునకు వచ్చినంత. 66

తే. ఇంటిలోనుండి వెలుపలి కేఁగుదెంచి
యంగనారత్న మగుతిరువెంగనాంచి
భర్తముఖరాగమీక్షించి ప్రమద మొందె
గాలమున నెంద శివయోగి గలిగె ననుచు. 67

వ. చిఱుతొండనంబియు నాబింబాధరకు శివయోగి సంభ్రమించు
టయుఁ దద్వ్రతచర్యా ప్రకారంబును నాదిమధ్యావసానం
బుఁ దెలియం జెప్పుటయు నయ్యింతి యింతయు మిసిమింతు
రాలు గాక ముసిముసినవ్వు నవ్వి మన శరీరార్థప్రాణంబు
లకుం గర్తలు శివయోగీశ్వరులే కాక మఱి యెవ్వరు?
వారి సొమ్ములు వారికే సమర్పించు టదియును నొక దొడ్డ
పనియె యెటు విశేషించి. 68

చ. వలచినయేని నబ్భువనవంద్యునకుఁ [1]శివయోగినేతకుఁ
బాలకయి గారవం బయిన[2]పుత్రుఁ డొకండన నేల నేను న
వ్వాలమఱినీవుఁ బ్రాపులగు వారమె కామె విభూతిఁ దెం డికం
బలుకులు వేయు నేటి కలభక్తుని నేమమ పార మొందుతన్.

1. శివయోగిరాజునకున్. 2. ...పుత్రుఁ డొక్కఁడ యేల మాంసమున్
వలముగ మీరు నేచ నగువారమె కామె...

వ. అనినఁ బదర్థంబు నిశ్చయించి చందనికకు నవ్వృత్తాంతం
బంతయు నెఱింగించి ముప్పూట నేకోద్యోగంబున శివయో
గికిం బరిచర్య సేయువారైరి. చిఱుతొండఁడును శివయోగిం
దోడ్తేరం జనియె నటకుఁ బూర్వంబునందు. 70

చ. కపటపుమాయజోగి యగుఖండశశాంకధరుండు వృద్ధవే
షపుఁ బనరూపువీడి వెలిచక్కిన యుండఁగ నొండురూపుతో
నపగతదోషుఁడై నసిరియాళకుమారకుఁ డొజ్జయింటిలో
లిపి పఠియింపఁగా మది జలింపఁగఁ జేయుకుతూహలంబునన్.

వ. [1]వచ్చి చూచినంత. 72

ఉ. హస్తగృహీతపుస్తకమునందు లిఖించిన యిట్టి నీలకం
ఠస్తవముల్ పఠించుచు ఘనంబుగ ధీగుణవైభవోన్నతుల్
విస్తరిలంగ బాలకులు వేవురిలో సిరియాళుఁ డుండెన
భ్యస్తలిపిప్రపంచుఁడు గ్రహంబులలో నుడురాజుకైవడిన్.

తే. ఆజటాధారి చేరంగ నరుగుదెంచి
తనకు సాష్టాంగ మెరఁగి తాత్పర్య మెసఁగఁ
గేలుదమ్ములు మొగిడించి కెలన నున్న
చిన్నిముద్దులసిరియాళశెట్టి కనియె. 74

శా. అన్నా! యీచిఱుతొండనంబి యనుపాపాత్ముండు మీతం
డ్రీ యే; యన్నిర్భాగ్యుఁడు జోగి కొక్కరునికిన్ హాలామ
దోన్మాదికిన్, నిన్నుం జంపి మహోపహారముగ వండింపంగ
నున్నాఁడు సం, పన్నస్నేహముతోడ నీకు నెఱిఁగింపన్
వచ్చితిం జెచ్చెరన్. 75

---

1. వ. జటాధారియై జంగమరూపంబున లలాటలోచనుండు వచ్చె నప్పుడు. అని కొన్ని ప్రతులలో గలదు.

క. కడుపునఁ బుట్టినకూఁకిమి
కొడుకున్ సుకుమారమూర్తిఁ గులవర్ధనునిన్
మెడఁ గోసి చంపి నంజుడు
గుడుపులజోగులకుఁ బెట్టుక్రూరులు గలరే. 76

తే. దానవుఁడు గాక వాఁ డేటితండ్రి చెపుమ
చెక్కునిండినవస వల్కు చిఱుతవాని
బత్తుఁ డొక్కఁడు మధుపానమత్తుఁ డగుచు
నిన్ను వేఁడినఁ జంపఁగ నిశ్చయించె. 77

వ. "జీవన్ భద్రాణి పశ్యతి" యను వేదవచనం బవలంబించి యెక్కడికేనిం బోయి యీబారి తప్పించుకొనుట నీకుం గర్తవ్యంబు. 78

చ. అనవుడునుం గుమారసిరియాళుఁడు వీనులు మూసికొంచు నో
యనఘచరిత్ర నీకు నిటులానతియీఁ దగు నయ్య నీకుఁ గాఁ
దని పలుకంగ నాకు భయ మయ్యెడుఁ గాక పరార్థమై తనూ
ధనము వ్యయింపఁ గల్గుట కదా జననైకఫలం బెఱింగినన్.

తే. ఎఱుక చాలనివాఁ డంద మే దధీచి
నల్పబుద్ధులె మేఘవాహనుఁడు శిబియు
ధరఁ "బరోపకారార్థ మిదం శరీర"
మనెడువాక్యంబు వినవె సంయమివరేణ్య. 80

తే. అధ్రువం బైనమలభాండ మైనదేహ
మనఘ యన్యోపకారార్థమై వ్యయించి
ప్రవిమలంబుఁ గల్పాంతరధ్రువము నైన
కీర్తికాయంబుఁ గైకొంట కార్తి యేల. 81

వ. అనిన జటాధారి జంగమప్రమథుండు వీఁడు చిఱుతొండనంబి
కంటె నధికుండు పొమ్మనుచు మరలి పోవువాఁడు వెండియు.

తే. కపటమాయామహానాటకప్రపంచ
సూత్రధారుండు చిఱుతొండసుతున కపుడు
మూర్ఛ రప్పించె హరుఁ డంత మోసపోయి
యక్కరాచార్యుఁ డనుభయమంద నలసి. 83

శా. నోర న్నుచ్చిలు గ్రమ్మ పై వడకఁ గన్నుల్ తారకాబింబసం
చారవ్యాప్తి నధఃకరింప హృదయస్థానంబు కంపింప శ్రీ
నారంధ్రంబున ఘుర్ఘురధ్వనులు తీవ్రస్ఫూర్తి వర్తింపఁగా
సిరాలుండు ధరిత్రి మీఁదఁ బడి మూర్ఛిల్లె [1]న్నిరాలస్యతన్.

క. మోహాంధకారధారా
వ్యూహమున సిరాలుసెట్టి యుసు ఱుడుగుటయున్
హాహాకారధ్వనికో
లాహల మచ్చోట గుసకులంబునఁ జెలఁగన్. 85

తే. ప్రణుతపంచాక్షరీమంత్ర పారశక్తి
ఫాలమున దేశికుఁడు భూతిఁ బ్రాముటయును
గ్రమ్మఱను మూర్ఛ దెలిసె సిరాల సెట్టి
భక్తులకు భస్మమే కదా ప్రాణరక్ష. 86

వ. అంత నక్కడ. 87

సీ. చిఱుతొండఁ డావృద్ధశివయోగిపుంగవుఁ
బ్రబలకుష్ఠవ్యాధిబాధితాంగు
వీఁపుమీఁద ధరించి వెనువెంట గ్రుడ్డవ్వ
కోలూఁదికొని రాఁగఁ గూర్చుకొనుచు

1. నిమేషంబునన్.

బూది బొక్కణ లాతమును కమండలువును
బులికళాసముఁ గరంబున వహించి
శరణీయు లెదురుగా శరణార్థి సేయుచు
నొయ్యొయ్య సందడి కోసరిలుచు

తే. చంద్రశేఖర భూతేశ శర్వ రుద్ర
పార్వతీనాథ శంకర భవ గిరీశ
కాలకంధర హర కాలకాల యనుచు
వచ్చె నింటికి జనకోటి [1]యిచ్చగింప. 88

మ. మహి నూహింపఁగ నెంతభాగ్యమొకొ యామ్నాయాంత
సిద్ధాంతవ్యాఖ్యాహేళాకుంతలమౌక్తికాభరణముఁ మందా
కినీశేఖరుం, గుహానాభైరవు యోగిపుంగవుని భర్గుఁ రాజ
మార్గంబునఁ, వహియించెం దనవీఁపునం దిరముగా వైశ్యుం
డనాలస్యతన్. 89

ఉ. ఇంటికిఁ దెచ్చి యోగిపరమేశునకుఁ వణిజుండు తాను వా
ల్గంటియు భక్తియుఁ భయము గౌరవముఁ వినయంబు
నాత్మలో,నంటుకొనంగ నప్డు ముసలమ్మకు సైతము కమ్మనూనె
మై, నంటి నలుంగుతో జలక మార్చి [2]యొసంగిరి ధౌత
వస్త్రముల్. 90

వ. అనంతరంబ యేకాంతగృహంబున సర్వోపచారసంభారభరితం
బుగా దేవతార్చనకుం బెట్టిన నయ్యాదిమదంపతు లిరువురు
శివపూజావ్యాపారంబునం బ్రవర్తిల్లుచుండి రప్పుడు శివా
జ్ఞావశంబునం జేసి. 91

1. పిచ్చగింప. 2. రి యిచ్చిరి.

ఉ. పల్లియచోటనుండి మొలఁ [1]బ్రాఁ గుటుక్కలు జక్కిలంబు
లుఁ, బెల్లపుటచ్చులుఁ సెనగబేడలుఁ జిమ్మిలి నువ్వుటుం
డలుఁ, బెల్లుగ నంచివియ్యములు పెద్దఱికంబు బ్రియంబు
నొప్ప మేనల్లునకుం గుమారికిరియాలునకుం గొనితెచ్చి
రక్మలిన్. 92

వ. అంత. 93

సీ. ఫాలపట్టికయందు భస్మత్రిపుండ్రంబుఁ
గర్ణంబులను రాగికమ్మదోయి
కరమునం దిత్తడికంబంపుఁగంకెయు
ఘనకుచంబులమీఁదఁ గావిగంత
కటిమండలంబునఁ గరకంచుబట్టంబు
మడఁచి కట్టినమేలినడిమికట్టు
కేలుఁదామరయందుఁ గేదారవల్లియంబు
గడకుచ్చుమీఁదఁ బచ్చడపుఁగండ ?

తే. సంతరించి పదాఱువర్షములవయసుఁ
బచ్చిబాలెంతరాలు తాపసపురంధ్రి
నంపిభామినిఁ దెసవెంగనాంచిఁ జేరి
పాలువోయింపుఁ డమ్మ పాపనికి ననియె. 94

ఉ. మక్కువ రేఁగి నెయ్యపుఁగుమారునిఁ జంపుట కంతరాయ
మై, యక్కటికంబు పుట్టుటకు నల్లన వచ్చి భవాని యత్తఱిం
దక్కటిమాయజోగితవిశేషంబున బిడ్డకుఁ బాలు వేఁడ నా
యక్కయుఁ బోసె నెల్లసమయంబులఁబోలె నిరాకులాత్మయై.

1. పాసెము సద్యులు.

తే. పాలువోయించుకొని యాకృపాళుమూర్తి
శూలినాంచారిపాలిండ్లచూచుకములు
పాలచేపున గిలిగింతవాఱుటయును
మెత్తమెత్తన నఱచేత నొత్తుకొనుచు. 96

వ. తిరువెంగనాంచితో ని ట్లనియె. 97

మ. ప్రజలెల్లం బురిఁ గ్రంతక్రంతల మహాపాపంబుగాఁ బల్కె-
డున్, నిజమో కల్లయో కాని మీ రంట కదున్ నిస్త్రింశ
భావంబునన్, నిజపుత్త్రున్ సుకుమారుఁ జంపి యొక దుర్ని
ర్వాణికిం జోగికి, నబ్బిజియింపంగ నొనర్చువార టిది యెం
దుం గల్గునే యిద్ధరన్. 98

క. జోగులు కపటోపాయ
ప్రాగల్భ్యంబున నిధాననవసిద్ధులకై
యేగతుల నైనఁ దిరుగుదు
రోగిరముగ సుతునిఁ జంపు టుచితమె మీకున్. 99

తే. ఆవగింజంత భూతి మై నలఁదికొనిన
వెలఁది గుమ్మడికాయంత వెఱ్ఱి పుట్టుఁ
గటకటా యెట్లు తనబుద్ధి కాటఁ గలియ
నిసువుఁ జంపంగఁ దలఁచెనో నీమగండు. 100

క. కానందు గాక కన్నులు
దానేమిటివాఁడు నీడుతనయునిఁ జంపన్
మానవతీ "మగవాఁడో
మ్రానో" యనుమాట నేఁటిమాటయె చెపుమా. 101

వ. అనినం దిరువెంగనాంచి యక్కపటపుంజంగమదేవిమాటలు
వినక నిర్వికారం బైన యాకారంబుతో నమ్మా శివుఁ డన

శివయోగి యన భేదంబు గలదే? శరణార్థుల యర్థప్రాణం
బులు శివాధీనంబులు, శివుండు కర్త, శివుండు భోక్త, యీ
యర్థంబునకుం జింతింప నేల? నీకుం బడవయ్యెడు. బాలెంతరా
లవు చన్నులు చేఁపుచున్నవి బిడ్డ యింత కెంత యలమటం
జెందునో పాలు చాలుగదా! యెప్పుడు మాయింటికి వచ్చు
చుం బోవుచుండునది నిందుకొని యుండు మని కేలుదోయి
ఫాలంబునం గీలుకొల్పి సముచితవ్యాపారంబులం బ్రవర్తించు
చుండం జంకు గానరాక పార్వతీదేవియు నటనుండి చని
యంతర్ధానంబు సేసె నాసమయంబున. 102

తే. చేర నేతెంచి చిఱుతొండ సెట్టి యంత
యింతి తిరువెంగనాంచితో నిట్టు లనియె
[1]నొజ్జలగృహంబునకుఁ బోయి యుత్పలాక్షి
వడుగు సేయఁగవలెఁ జిన్నవానిఁ జెమ్ము. 103

చ. చెలువ కుమారుని న్వడుగు సేసినచేతఁడి యాఱకుండఁగాఁ
జోలుపెసలారఁగా నిసుగుపోస్థలవారల భాగ్యసంపదల్
కుల మభివృద్ధిఁ జెంద మనకూరిమినందనుఁ బెండ్లి సేయఁగా
వలయు ననంతరక్షణము వైభవ మొప్పఁగ ముక్తికన్యతోన్.

వ. అనిన నామెయు నట్ల కాక యని యాచార్యగృహంబున
విద్యాభ్యాసముఁ జేయుచున్న కుమారునిం దోడ్కొని
వచ్చినంత. 105

ఉ. మంచిగ మేనమత్తలు సమాదరణం బడరంగఁ బెట్టి పు
త్తెంచిన మంచిభక్ష్యములు తేనియ నేతను [2]ముంచిముంచి భ

1. నొజ్జలవారింటికేఁగి. 2. దోఁచితోఁచి.

క్షించుచుఁ దల్లిఁ దండ్రిఁ దనచిన్నికరాంగుళి వంచివంచి యూ
[1]రించుచు నిచ్చ మీఱఁగఁ జరించెఁ గుమారకుఁ డింటిముంగి
టన్. 106

వ. అనంతరంబ. 107

సీ. జడలయల్లిక యూడ్చి సంపంగినూనియఁ
బిన్నకూఁకట్లఁ జొబ్బిలఁగ నంటి
గోప్య దేశంబు సంకుమద ద్రవంబున
నయమార నుద్వర్తనంబు సలిపి
గీసి గొజ్జఁగ నీరుపోసి నూతనక్రొత్త
[2]చిరుబంతి పసుపులోఁ జెవపు నలఁది
కస్తూరిఁ బొరపినగంధసారంబుతో
సీకాయయెరుపున జిడ్డు పఱపి

తే. తేట నులివెచ్చనీరునఁ దీర్థమాడి
వేణి యొటార్చి సురపొన్న విరులు ముడిచి
మడుఁగుకట్టి కాటుక యిడి తొడివి పూసి
భసితరేఖాత్రిపుండ్రంబు నొసటఁ దీర్చి. 108

వ. కయిసేసి కుమారునిం గనుఁగొని జననీజనకు లిట్లనిరి. 109

ఉ. భైరవయోగి కొక్కనికిఁ బాశుపతవ్రతచర్యతీరునం
బారణకై నినుం బలలపాకము గా నొనరించి పెట్టుచు
న్నారము భోజనంబు ప్రియనందన! నీహృదయంబునందు సం
సారముఁ బాయఁజాలనివిచారము లేదుగదా యొకింతయున్.

వ. అనినం గుమారసిరియాళుండు. 111

---

1. ఱించుచు నాడెమిన్నగమి ఱేని కుమారకుఁ డింటిముంగిటన్.
తి. పా. 2. చిఱుబంతి బసపుతోఁ జెవపునలదిఁ... జేవనలఁది.

శా. సంసారభ్రమ మించుకేనియును మత్స్వాంతంబునన్ లేదుమీ
వంశం బీపరిపాటిదే యుడుగుడీ వైక్లబ్యసంభావనల్
మాంసాహారము నయ్యెడన్ శివునకున్ మాయామహాయో
గికిన్, హింసాక్లేశము మానుఁడీ గురులు మీరే మిమ్ముఁ
బ్రార్థించెదన్. 112

వ. అని పల్కె నప్పుడు. 113

ఆ. చావ నియ్యకొనిన సత్పుత్రకుననును
జంప నియ్యకొనినదంపతులకుఁ
దారతమ్య మెద్ది వీరమాహేశ్వరా
చారపరమమార్గ గౌరవమున. 114

వ. ఇవ్విధంబున ముప్పురును జందనికాపురస్సరంబుగా నేక
నిశ్చయు లయిరి. తదనంతరమున. 115

సీ. చన్నిచ్చు[1]బాగున జనయిత్రి తొడలపైఁ
బసిబిడ్డఁ బవ్వళింపంగఁ బెట్టఁ
జందనిక తనహస్తప్రణాళంబులఁ
గ్రిందనంటుక సంతరించుకొనియెఁ
జిన్నిబుగ్గల లేఁత చిఱుతనవ్వు వెలర్ప
సిరియాళుఁడు మొగిడ్చెఁ జేయిదోయి
చిఱుతొండనంబి క్రొమ్మెఱుఁగారు [2]చురకత్తి
కరవాఁడిగా నూరి గంటిదీఁడె

తే. నేకమై యట్లు ముప్పురిహృదయములును
గుంద కానందవారిధియందుఁ దేలె
గురులు ముప్పురను గుమారవరునితోడ
నేకవాక్యంబుగాఁ బ్రీతి నిట్టు లనిరి. 116

1. బాగున. 2. గూరకత్తి వాఁడిగా నూరుచు వంక దీర్చె.

మ. మది శంకింపకు మన్న! మావలనిప్రేమస్నేహవాత్సల్యసం
పద పాటింపకు మన్న! నాలుకతుదిం బంచాక్షరీమంత్రముం
బదిలం బొప్పఁ బఠింపు మన్న; పరమబ్రహ్మార్థసంసిద్ధి యి
య్యది సుమ్మన్న! యనుంగునందన! సిరాలా! వీరశైవవ్రతా.

ఉ. నంబి శివార్థమన్మనసునమ్మిక [1]శంక యొకింతయేని చి
త్తంబునయందు లేక వనితామణి యూచలు దాపుఁ జేసి తీ
క్ష్ణం బగుకత్తి మోప మెడ గ్రక్కునఁ ద్రెవ్వి నమశ్శివాయమం
త్రంబుఁ బఠించుచుండెను సిరాలుశిరంబు వసుంధరాస్థలిన్.

ఉ. కందక గాజువాఱక వికారము దప్పక మందహాసని
ష్యందము చెక్కుటద్దముల [2]జాఱక నెమ్మది నిద్రవోవున
ట్లందము నొందె ధాత్రి సిరియాలకుమారునివక్త్రచంద్రుఁడా
నందము నొందె నప్పు డెలనాఁగమనంబును భర్తచిత్తమున్.

తే. పన్నిదం బాడి గెలిచినభావ మొప్ప
నప్పు చక్కఁగఁ దీర్చినయనువు మెఱయ
సతియుఁ బతియును గారంపుసుతు వధించి
వరుస నడపిరి వీరశైవవ్రతంబు. 120

మ. మిరియము నుల్లియుం బసుపు మెంతియు నింగువ జీరకంబుశ
ర్కరయును జింతపండును గరాంబువు గమ్మనినేయి తైలముం
బెరుఁగును మేళవించి కడుఁ బెక్కువిధంబులఁ బాకశుద్ధి వం
డిరి సిరియాలునిం గటికిడెందమునం దరళాక్షు లిద్దఱున్. 121

సీ. కమ్మగాఁ గాఁచినకట్టునంజుళ్లను
నీరు వెళ్లఁగ నొత్తి నేత వేఁచి

1. చింత. 2. నాఱక.

చక్కఁగాఁ దఱిగిన సన్నమాంసంబులు
పరిపాటిమై జుఱ్ఱుఁబడను వండి
మూల్గుటెమ్ములతోడ ముదక గా కుండఁగ
జాఁదుచేసిననల్లచారు గాఁచి
వలయుసంబారాలు వడియాలు బలియించి
దళమైనక్రొవ్వుతోఁ దాలఁబోసి
తే. షడ్రసోపేతములు గాఁగఁ జతురభంగి
నమృతపాకంబులుగఁ జేసి రాక్షణంబ
సెట్టి సిరియాలు వంశాబ్ధి శీతకరుని
సతులు తిరువెంగనాంచియుఁ జందనికయు. 122

క. నానావిధపాకములుగ
నానాలుగఁ జేసి యపుడు నాల్గువిధములన్
బోనామువొంతిఁ జేర్చిరి
సూనాస్త్రసమానుఁ డైన సుతు సిరియాలున్. 123

సీ. నిగనిగం గాఁ దోమి నిండుబోనమువొంతి
భోజనశాలలోఁ బొసఁగఁ జేర్చి
చెలువ గొజ్జఁగనీటిచేపట్టు గావించి
పాటించి రత్నకంబళము పఱచి
దేవతార్చకు ధూపదీపాదు లొడఁగూర్చి
కప్పురంబున మ్రుగ్గు గలయఁ బెట్టి
యెడమదిక్కున రాగిపడిగెంబు ఘటియించి
గరగతో విమలోదకములు డించి
తే. యతివ సర్వాయితం బయ్యె నయ్యగారి
కారగింపఁగ నవసరం బనుచుఁ బలుక

[1]సెట్టి తోడ్తెచ్చె జంగమసిద్ధవృద్ధ
నంధురా లగుముసలియవ్వతోడ. 124

క. శ్రీపాదంబులు గడిగెను
శ్రీపాదోదకముఁ గొనియెఁ జెలువయుఁ దానుం
వ్యాపారిసార్వభౌముం
డాపరమతపస్వి నునిచి యర్చించెఁ దగన్. 125

వ. అనంతరంబ చిగురు ముదురునుం గాని నిడుపు వెడల్పుం
గలకదళీపలాశంబు నడిమి యీనియఁ బుచ్చి పఱచి యుద
కంబునం బ్రక్షాళించి యుపస్తరించి పాయసాపూప సూప
పుండ్రేక్షుద్రాక్షాగోక్షీరమధుశర్కరాఘృతదధిరసావళీ శాక
పాక శిఖరిపానకంబులతోడ గారాపుంగొడుకుపాల మేలో
గిరంబుతోడంగూడ భరితభోజనంబుగా వడ్డించి గ్రుడ్డి
యవ్వకు సైత మట్లనే సమర్పించి, దేవ! భక్తవత్సల! శివ
యోగీశ్వరరూప! విరూపాక్ష! యమృతాహారం బార
గించి రక్షింపు మని చిఱుతొండఁడు భార్యయుం దానును
భక్తితాత్పర్య విశ్వాసపురస్సరంబుగా నమస్కరించిన. 126

ఉ. భైరవయోగిరాజు పసిపాపనినంజుడుఁగూరలందు లో
నారసి చూచి మస్తకమునందలిమాంసము లేమి గాంచి మీ
నీరసమాంస మేటికి వణిగ్వర! పుత్రునియుత్తమాంగముం
గూరలు సేయ వైతి వివిగో నిజపుత్రనిసర్గమోహముల్.

తే. కటకటా! మావ్రతంబు భగ్నంబుఁ జెందె
నేటిపారణ మిది మాకు నేటి కింక

---

1. సెట్టి తోడ్తెచ్చెఁ దగ నయ్యశీతివృద్ధుఁ, దోడగుడ్డైన గ్రుడ్డవ్వ
తోడఁగూడ. (అశీతివృద్ధుఁడు=ఎనుఁబదేండ్ల ముసలివాఁడు.)

నుత్తమాంగపుమాంసము నుజ్జగించి
యేల యధమాంగమాంస మే నెటు భుజింతు. 128

వ. అనిన విని చిఱుతొండండు భయంపడి వెలవెలంబాఱుచుఁ
దిరువెంగనాంచివదనం బాలోకించి యింక నెట్లనినం [1]జిట్టి
మిఱుచు నంతఁ దలకాయపా(ప్రా)ల మేలోగిరంబు ముంద
టం బెట్టి చందనిక యిది యేను మొదలన బెడందకాంద్రగు
యోగిబృందారకులచందం బెఱింగినదాన నగుటం జేసి
పాకంబుఁ జేసికొనియున్నదానఁ దపస్వి చిత్తం బేపాకంబు
నుం బొందకుండ వర్ధించెదం గా కని యట్లు చేసిన నక్కు
హానాభైరవుండు పెండియు. 129

తే. బంతి నీ వారగింపక పరమపుణ్య!
నాకుఁ జేయాడునే భోజనంబు సేయ
[2]నొకఁడు భుజియించు నెన్నఁడు నొప్ప దనెడు
వేదవాక్యార్థ మన్నది వినవె చెప్పుమ. 130

వ. మఱియు నొక్కభోజననియమంబు కలదు పిన్నవాఁడు బంతి
భోజనంబునేయక కూడు నోటికిం బోదు; మగబిడ్డండు లేని
నిర్భాగ్యునింట భోజనంబునేయఁ గూడదు. నీకుమారు నా
బంతికి రప్పింపు మారగించెద మనవుడు. 131

మ. మొదలం దేవర యానతిచ్చితిర యేముం [3]జిత్తవృత్తిక్ష
మఱ్ఱా,మది నాకుం గొడు కింకనుం [4]గలఁడు వాఁ డాడంగ

1. చట్టువంబునం దలకాయయొఱచి. (చట్టువము = తెడ్డు, ఎఱచి = మాంసము.) 2. అఘము భుజియించుఁబో ‘కేవలాది’ యనుచు, వేదవాక్యంబు బుధు లనవినమె చెపుమ. 3. జిత్తమం చెంతు తు, య్యది 4. గలఁడె.

[1]నెండెగనో?, చదువం బోయెనో? పిల్వఁ [2]బంచెద నవశ్యం
బుం బ్రతీక్షించు నీ, యదనం గూరలు చల్లనారవె మహాత్మా!
యోగిచూడామణీ ! 132

వ. అనిన నత్తపోధనుఁ డి ట్లనియె. నీయుత్తమాంగన యెలుం గెత్తి నలుదిక్కులం బిలుచునది. కుమారుండు వచ్చెనేని బంతిం బెట్టుకొని భుజింతము. రాకుండెనేని నేమును నీ ముసలియవ్వయుం గుడుత మటుగాక యొజ్జగోడ్డెంబులు వలికి నీవడ్డపాటు గోడ్డేముఁగా జిడ్డుపఱపం గలవారమె! యనినం బ్రసాదం బని పతియనుమతిం బురంధ్రిరత్నంబు. 133

సీ. రారా వణిగ్వంశవారాశిహిమధామ !
రారా వికస్వరాంభోరుహాక్ష !
రారా మహాఘోరవీరశైవాచార !
రారా ఘనోదార్యరాజరాజ !
రారా కుమారకంఠీరవేంద్రకిశోర !
రారా సముగ్రధీరోహిణేయ !
రారా మనోభవాకారరూపవిలాస !
రారా యసారసంసారదూర !

తే. రార నావన్నెవడుగ! రారా తనూజ !
రార సిరియాల! రార నాప్రాణపదమ !
రార నాకుఱ్ఱ! నాజియ్య! రార యనుచుఁ
జీరుఁ గారాపుఁగొడుకు రాజీవనయన. 134

శా. అత్తన్వంగి సమస్తదిక్కులను పర్యాయక్రమం బొప్పఁగా
నొత్తెం జిన్నికుమార రార యని యత్యుచ్చైశ్శ్రుతిం జీరినం

1. వేంచేసెనే; నేతెంచెనో. 2. బంతునెటునేజాడం బ్రతీక్షింతు.

చిత్తంబుం గనవచ్చె బాలుఁడు మహాశీఘ్రప్రచారంబునన్
దత్తవ్యంజనపాకగంధ్యవయవస్థానప్రతానంబుతోన్. 135

శా. రక్షాపాండుర మైనదేహము నహిగ్రైవేయముం గంధరా
కుక్షిం గప్పును బ్రస్ఫురద్ఘనజటాకోటిన్ శశాంకార్ధముం
జక్షుఃపద్మముతోడ ఫాలతలమున్ సంధిల్ల శంభుండు ప్ర
త్యక్షం బయ్యె సిరాలుతండ్రికిహృదాహ్లాదంబు సంధిల్లఁగన్.

వ. అప్పుడు భయభక్తితాత్పర్యంబులు మనంబున ముప్పిరిగొన
నప్పరమమాహేశ్వరుం డిట్లని స్తుతియించె. 137

మ. జయ హాలాహలనీలకంధర! మహేశా! భక్తచింతామణీ!
జయ గంగాధర! చంద్రశేఖర! జగత్స్వామీ! కృపాంభో
నిధీ!, జయనీహారధరాధరేంద్రతనయాచారుస్తనద్వంద్వసం
శ్రయ సంలగ్నపటీరకుంకుమరజస్సంపన్న బాహాంతరా! 138

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించె నిట్లు ప్రత్యక్షం
బైనవిరూపాక్షుండు చిఱుతొండనంబీ! నీవు తుంబురుండవు
సిరియాలుండు కుమారస్వామి తిరువెంగనాంచి యచ్చర.
మీరిద్దఱొక్కకారణంబున మర్త్యయోనిం జనించితిరి.
మీమీస్థానంబులనుండి తొంటిచందంబున నన్నుం గొలు
వుండు. శరీరంబులతోడం గైలాసంబునకు రం డని యను
గ్రహించిన. 139

సీ. వైశ్యాన్వయంబున వసుధ వర్ణనకెక్కి
వేయిగోత్రంబుల వినుతిఁ గాంచి
వీరమాహేశ్వరాచారంబు వదలక
యేడువాడలవార మేము గలసి

వ_ర్తిల్లుదుము వాసి వట్ట మేమియు లేక
యిట్టిబంధులఁ బాసి యే నొకండ
రా బుద్ధి రాదు తారకరాజశేఖర !
యిందఱఁ గొనిపోయితేని వత్తుఁ

తే. గూర్చుకొని పోవు నీకొడఁగూడె నేని
నట్లు గా కున్న విచ్చేయు మభవ మరలి
ప్రమథసన్నిధి కేమియు బాధ లేదు
కొలిచెదము నిన్ను మే మెల్లఁ గూడిమాడి. 140

వ. అనిన శంభుండు కరుణించి యేడువాడలుఁ గదలివచ్చునది. నీకుం బ్రియం బగు నివ్వరం బిచ్చితి నని యానతిచ్చిన తత్క్షణంబ. 141

తే. కంచిలో నేడువాడలఁ గలిగినట్టి
[1]నాణెపుంగోమటులతోడ నంబి సెట్టి
[2]యఖిలజీవరాసులఁ గూడి యభ్రవీథి
భాసురస్ఫూర్తి నేఁగెఁ గైలాసమునకు. 142

వ. ఇది కావేరీవల్లభులును నుభయరావలులును గిష్కింధాచల క్రీడావినోదులు నయోధ్యాపురాధీశ్వరులును నగు వైశ్య కులంబులవారలకుం గూటస్థుం డయిన చిఱుతొండనంబి యుపాఖ్యానము వినినను జదివినను వ్రాసినను బుత్ర పౌత్రాభివృద్ధియును ధనకనకవస్తువాహన సమృద్ధియు నిష్టార్థసిద్ధియు నగును. 143

---

1. వాణె కోమటి పిళ్లయర్వలకు కూడి (వానెవైశ్యుల పిల్ల యువ్వ లనుగూడి); 2. జంతువులను నభ్ర వీథి.

ఆశ్వాసాంతము

శా. చాముండాపరమేశ్వరీవరకృపాసంవర్ధితైశ్వర్య! ని
స్సీమప్రాభవ! లక్ష్మణాగ్రజ! సుధాసిక్తాక్షరాలాప! య
ఛ్ఛామధ్యార్జునవీరశైవసమయవ్యాపారపారీణతా
సామాన్యప్రతిభావనిర్వహణదీక్షా! శర్వరాధీశ్వరా! 144

క. కర్వకటకాంఘ్రిసేవక
కర్పూరవసంతరాయ! కావేరీశా
దర్పితరిపుగర్వతమో
హర్పతిసౌందర్యరతీ! యంబుజహాక్షా. 145

తోటకవృత్తము.

అలకాధిపతీ! సుగుణాభిరతీ!
మలయోద్భవచంద్రసమానయశా!
కులపావన! యూరుజగోత్రవరా!
లలనాజనతారుషలక్ష్మనిభా. 146

గద్యము. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య
పుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బైన హర
విలాసంబునందుఁ ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

హరవిలాసము

తృతీయాశ్వాసము.

శ్రీపర్వతసోపాన
స్థాపక! వేమక్షితీశసామ్రాజ్యశ్రీ
వ్యాపారిముఖ్య! యన్వయ
దీపక! యలకాధిరాజ! దేవయతిప్పా! 1

వ. ద్వితీయవిలాసం బైన గౌరీకల్యాణం బాకర్ణింపుము. 2

ఉ. తారకుఁ డన్ మహాసురుఁడు తామరసాసనదత్త మైన దు
ర్వారవరానుభావమున వ్రాలి త్రిలోకము నేలుచుండు ని
ష్కారణతీవ్రబాధ ననిశంబును ముప్పదిమూఁడుకోట్లబృం
దారకులన్ మహర్షులఁ బ్రతాపగుణంబున నెచ్చి పాఁతుచున్.

తే. నిరపరాధబాధితు లగు నిర్జరులకు
బంధమోక్షంబుఁ గావించు గంధవహుఁడు
సతులపయ్యెద వెడలించి చన్నుఁగవకుఁ
దప్పు నేసియు దైత్యుచిత్తంబు వడసి. 4

మ. ప్రకటస్నేహదశాధురంధరత పర్వంగా నిశీథంబులన్
సకలాంగంబులు నిక్కి దీపకలికాస్తంభంబులై యుండ్రు పా
యక చూడామణు లొప్ప రాక్షసుని శుద్ధాంతంబులన్ శేష
వా,సుకి కర్కోటక తక్షక ప్రముఖచక్షుశ్శ్రోత్రబృందారకుల్.

తే. దానవునివీటిలోన మార్తాండుఁ డెండ
యంతమాత్రంబ కాని కాయంగ వెఱచు
నెంతమాత్రము కాసిన నెలమిఁ లొందుఁ
గేళిదీర్ఘికలందుఁ బంకేరుహములు. 6

మ. [1]పటుదిగ్వారణగండమండలలసత్ప్రత్యగ్రదానచ్ఛటా
కటుగంధం బగునీరు చిక్కనివియద్గంగాప్రవాహంబులో
పటిష్ఠహైమాంబుజనాళముల్ పెఱికి యుద్వాం జేయు దేవా
ళిచే, నిటు దైతేయుఁడు కేళిదీర్ఘికలలో నిచ్ఛావినోదంబు
గన్. 7

తే. ఇంద్రమాసుర మాగ్నేయ మైలబిలము
వాయవీయ మైశానంబు వారుణంబు
యామ్యమును మున్నుగాఁ గల యష్టదిశలు
తాన కైకొని కైకోఁ డతండు సురల. 8

వ. ఇవ్విధంబునఁ దారకాసురుండు కాసరాక్షు తామ్రాక్ష ధూమ్రాక్ష చతురోదగ్ర ఖడ్గరోమ బాలబిడాల కాలనేమి ప్రధాననానాబంధుసహాయుండై పాకశాసనపావక పరేతరాజ పలలాశి పాశి పవన పౌలస్త్య పన్నగాభరణులఁ బరిభవించి నిర్జరులం దర్జించి కిన్నరుల వెన్నుసూచి కింపురుషులఁ జంపి గరుడుల బడలుపఱిచి గంధర్వుల బంధించి గుహ్యకుల

---

1. పాఠాంతర మొకానొక ప్రతిలో :
ఇటు దైతేయుఁడు కేళిదీర్ఘికలలో నిచ్ఛావినోదార్థమై
యటువ్రజ్ఞాఁ గనకాబ్జముల్ పెఱికి పాయం బెచ్చి నాఁటింపఁగాఁ
బటుదిగ్వారణగండమండల లసత్ప్రత్యగ్రదానచ్ఛటా
కటుగంధంబుగ నీరచిక్కనగు వియద్గంగా ప్రవాహంబులోన్.

సంహరించి యక్షుల నధిక్షేపించి ఖేచరులఁ గీటడంచి యచ్చ
రల హెచ్చు గుందాడి సిద్ధులకు బుద్ధిసెప్పి సాధ్యుల
సాధించి మహారాజకులరాజసం బుడిపి విద్యాధరుల నధఃక
రించి మహాఋషుల నదలించి పితరులఁ బ్రతిబంధించి వసు
వులఁ బరిమార్చి రుద్రుల కుపద్రవం బాపాదించి విశ్వేదేవ
తల కనాశ్వాసంబు సేసి యనశ్వరం బగు నైశ్వర్యంబున
నప్రతీపం బగు ప్రతాపంబున నవార్యం బగు వీర్యంబున
నవక్రం బగు పరాక్రమంబున నస్తోకం బగు [1]వివేకంబున
నేకాతపత్రంబుగాఁ ద్రిలోకంబు లేలుచున్న కొంతకాలం
బునకు. 9

సీ. అనువు దప్పిరి నొచ్చి రలసి రాపద నొంది
రదవద లైరి చీకాకుపడిరి
యంగలార్చిరి విచ్చి రాఱడిఁ బొందిరి
భ్రమసిరి పాఱిరి పల్లటిల్లిరి
బెగ్గడిల్లిరి పికాపిక లైరి సొలసిరి
కలకలఁ గూసిరి కుతిలపడిరి
గగ్గులకాఱైరి కలఁగి రోటాడిరి
వెలవెల్ల నైరి నివ్వెఱఁగుపడిరి
తే. యసవుసవు లైరి గుజగుజ లైరి డస్సి
రొల్లఁ బోయిరి వెగ్గిరి తల్లడిల్లిరి
సిగ్గువడి రొచ్చవడిరి [2]యిస్సిస్సి యైరి
తారకునిచేత మునులు బృందారకులును. 10

1. ఉత్సేకంబున. 2. యిస్సియిసి యైరి.

ఉ. ఇట్టివిధంబునన్ విబుధు లెప్పుడునుం గనుఁగాపులట్లు ము
వ్వట్టియుఁ జేసిచేసియును వేసరి యింద్రుఁడు మున్నుగాఁగ ది
క్కెట్టిటు లున్నమా కనుచు నేఁగిరి పద్మజుఁగూర్చి యేఁగి కూ
పెట్టిరి హస్తముల్ మొగిచి పెద్దయెలుంగునఁ దద్గుణస్తుతుల్.

వ. జయ జయ జగన్నాథ! జగజ్జననస్థితిసంహారకర! జంభారి
ప్రముఖనిఖిలబర్హిర్ముఖ శిఖామణిమయూఖమంజరీరంజితపాద
పీఠ! జలజాసన! జాహ్నవీప్రముఖ సకలతీర్థతీర్థసంపూర్ణ
స్వర్ణకమండలుధర! జపతపోనిష్ఠాగరిష్ఠమునిమనోధిష్ఠాన!
ఋగ్యజుస్సామాథర్వణమయనానానిశ్వాస! హిరణ్యగర్భ!
భూర్భువస్సువస్త్రయీశుకీపంజర! నిరంజన! భారతీవిహార
సౌధాయమానచతుర్వదన! సనాతన! సనత్కుమారజనక!
శతానంద! శాశ్వత! విశ్వతోముఖ! నిర్వికల్ప! నిరీహ!
నిరాకార! ఓంకారగమ్య! అదిగ్దేశకాలవ్యవచ్ఛేదనీయ!
ఆదిమధ్యాంతశూన్య! అవ్యయ! అవాప్తసకలకామ్య!
అనంత! అద్వితీయ నిరస్తసమస్తోపాధిక! సచ్చిదానంద
స్వరూప! నమస్తే నమస్తే నమః. 12

సీ. సృష్టికి నటమున్న చిన్మాత్రసంశుద్ధిఁ
గేవలాత్మత్వ మంగీకరించి
పిమ్మట మూర్తిప్రభేదంబు వహియించు
గుణసంవిభక్తి కారణము గాఁగ
నీళ్లలో నూఁదితి నిఖిలప్రపంచమై
పెరుఁగంగఁ జాలిన బీజ మొకటి
మూఁడవస్థల జగంబున కుద్భవస్థితి
సంహారములు లీల సల్పు దేవ

తే. నీదునిట్టూర్పు గాడ్పులు నిగమపఙ్క్తి
ప్రణవమంత్రాక్షరము నీకు భద్రపీఠి
విలయకాలంబు నీనిద్ర విశ్వమునకు
నీప్రబోధంబ యుదయంబు నిఖిలమునకు. 13

తే. అవధరింపుము విన్నపం బాదిపురుష!
యవధరింపుము మమ్ము లోకాధినాథ!
తడవు సేయక రక్షింపు తమ్మిచూలి!
తారకుఁడు మమ్ముఁ బెక్కుదుర్దశలఁ బెట్టు. 14

చ. పడితిమి కుక్కలుం బడనిపాటులు దుర్భర మైనవృత్తి వె
న్బడితిమి గర్భయాచకులభంగి దరిద్రత నట్టుకొంచు లోఁ
బడితిమి పాలలోఁ బడినబల్లులకైవడి నెల్ల వెంటలం
జెడితిమి వేయు నేల సరసీరుహసంభవ! దుష్టదైత్యుచేన్.

తే. తారకుం డెవ్విధంబున ధ్వంస మొందు
నెట్టు బ్రదుకుదు మేము మా కేది దిక్కు
చిత్తగింపుము దేవ! సంశ్రితజనార్తి
హారణపారీణ! కరుణారసార్ద్రహృదయ! 16

వ. అని కరుణంబుగా విన్నవించినహిరణ్యగర్భుండు ప్రసన్నుండై
బృందారకులను మహర్షులనుం గనుంగొని యిట్లనియె. 17

సీ. వెఱవకుం డింద్రాదివిబుధపుంగవులును
శాండిల్యభృంగాదిసంయములును
నస్మద్వరప్రభావానుభావంబున
వాఁ డింతవాఁ డయ్యె వాఁడి మిగిలి
విషవృక్ష మేనియు వృద్ధిఁ బొందఁగఁ జేసి
తనకుఁ గాఁ బెఱుకుట తగవు గాదు

పార్వతీదేవికి భవున కుద్భవ మైన
తేజంబు వాని [1]మ్రందింపఁ గలదు

తే. తండ్రి యగుదక్షుమీఁద క్రోధంబువలన
యోగ నిస్సృష్టదేహ యై యుద్భవించి
పెరుఁగుచున్నదిహిమభూమిధరగృహమున
నమ్మహాదేవి శివుఁ జూప్పఁ డను వెఱంగి. 18

వ. ఇంతనుండియు మీకు మేలయ్యెడుఁ బొం డని పురందరాది
బృందారకుల వీడు కొల్పి శతానందుండు యథోచితవ్యాపా
రంబులం బ్రవర్తిల్లు చుండె నిట్లు దేవతలు భావిశుభసూచ
కంబు లగు గంధవాహాదినానానిమిత్తంబు లనుసంధించుచు
నిజస్థానంబుల కరిగిరి యనంతరంబున. 19

సీ. అటమున్న దక్షకన్యక తండ్రితో నల్గి
యోగమార్గమున మే నుజ్జగించి
యపరజన్మంబున నజ్ఞాతయోని యై
[2]యోషధులకు నెల్ల నునికిపట్టు
మేరుమందరవింధ్యపారియాత్రాదిసు
ప్రథితాద్రిసంబంధబాంధవంబు
నైనసీహారశైలాధినాథునకును
బితృదేవతలకన్నబిడ్డ యైన

తే. మేనకాదేవి కుదయించె మేలువేడ్క
నద్రిచెలికాఁడు మైనాకుఁ డన్న గాఁగ

1. మర్దింప. 2. అఖిల భూభరణ క్రియాక్షమంబు.

నభిజనాఖ్య పార్వతి యన నఖిలజనని
యాదిశక్తి పురారియర్ధాంగలక్ష్మి. 20

క. [1]స్థావరజంగమభువనశు
భావహ మై విశదవశాదిశాంతర మై యీ
దేవి యుదయంబు నొందిన
యావేళం గుసుమవర్ష మంతటఁ గురిసెన్. 21

తే. జనని విద్యుల్లతాభ మా ఛాయ గలిగి
క్రొత్త యుదయించినట్టియాకూఁతువలనఁ
గాఁపుకాలంబుమణిశిలాకయును బోలె
నొప్పెడువిదూరభూమికి యుద్ధి యయ్యె. 22

వ. అనంతరంబ ప్రతిదినవర్ధమాన యై లబ్ధోదయ యగుచంద్రరేఖయుంబోలె బంధుజనంబునకుఁ బ్రమోదంబు సంధించుచు మందాకినీసైకతవేదికాస్థలంబులఁ గందుకక్రీడ సల్పుచు నుపదేశకాలంబుల విద్యలు నేర్చుచు బాల్యంబుఁ గడపి నేత్రోన్మీలనంబు చేసిన చిత్రంబునంబోలె యౌవనవిభక్తంబై యభ్యుదయంబై యభ్యున్నతాంగుష్ఠనఖప్రభావిశేషంబున రాగంబు వెడలం గ్రక్కునవియుం బోనిచరణప్రవాళంబులు వృత్తానుపూర్వంబు లై యనతిదీర్ఘంబు లగు జంఘాప్రకాండంబులును వేదండశుండాదండంబులకు వైదండికంబు లై యొప్పారు నూరువులును మేఖలాకలాపమధ్యకీలితమహేంద్రనీలమాణిక్యకిరణరేఖయుంబోలె నాభిరంధ్రంబునం బుట్టి మీఁదికి నిగుడ రాజిల్లు రోమరాజియును నవయౌవనారోహణార్థంబు మన్మథుండొనర్చినమణిసోపానంబులంబోని వళ్లి విభంగంబులును గుముల్లు నిండఁ బలుకం బండిన మా

1. పావన.

రేడుపండ్లగారాముః జెఱుచు గబ్బిగుబ్బల బెడంగులును నభినవశిరీషకుసుమసుకుమారంబు లగు బాహువులును ధర్మ బంధురం బగుకంధరంబును సంపూర్ణపూర్ణిమా చంద్రబిం బంబు డంబు విడంబింపం జూచునాననంబును గావి యగు మోవియును నూఃబూవువంటి నాసికయు నిద్దంపుటద్దములకుఁ దోడిముద్దు లగుముద్దుచెక్కులును సుమకోదండవల్లీమతల్లు లగుకఱివంక బొమలును విదియనాఁటి చందురునకుం గదిసి చుట్టం బగులలాటపట్టంబును గొదమతుమ్మెదచాలుఁ బురు డింపం జాలు నీలాలకంబులును నొప్ప సర్వోపమాద్రవ్య సముచ్చయం బగుసౌందర్యంబు నేక త్రావస్థానదిదృక్షచే విరించి సూక్ష్మీకరించి యథాప్రదేశనివేశితంబుగ నొనర్చెనో యనం దల్లిదండ్రులకు నామోదంబు నాపాదించుచుండ నొక్క నాఁడు నారదుండు సనుదెంచి. 23

క. త్రిభువనమోహన యగున
య్యిభగమనం జూచి పర్వతేశ్వరునిమహా
సభలో ని ట్లని పలికెను
శుభవచనప్రౌఢి మెఱయ సురముని యెలమిన్. 24

సీ. ఈనీరజాతాక్షి మేనిలో సగపాలు
గణుతింప మగ పాలు గాఁగ నున్న
చేపల్లవాధరశ్రీపాదపద్మంబు
నొరయు నొక్కొక్కమా టుడుగణేశుఁ
డీకాంతతోడ మందాకినీవాహిని
సవతి గాఁ గల దేమిచందమునను

రేఖాపంక్తిగా రాముఁ జెలుచు గబ్బిగుబ్బల బెడంగులును
నభినవశిరీషకుసుమసుకుమారంబు లగుబాహువులును ధర్మ
బంధురం బగుకంధరంబును సంపూర్ణపూర్ణిమా చంద్రబిం
బంబు డంబు విడంబింపం జూచునాననంబును గావి యగు
మోవియును నూఁబూవువంటి నాసికయు నిద్దంపుటద్దములకుఁ
దోడిముద్దు లగుముద్దుచెక్కులును సుమకోదండవల్లీమతల్లు
లగుకఱివంక బొమలును విదియనాఁటి చందురునకుం గదిసి
చుట్టం బగులలాటపట్టంబును గొదమతుమ్మెదచాలుఁ బుఱు
డింపం జాలు నీలాలకంబులును నొప్ప సర్వోపమాద్రవ్య
సముచ్చయం బగుసౌందర్యంబు నేకత్రావస్థానదిదృక్షుచే
విరించి సూక్ష్మీకరించి యథాప్రదేశనివేశితంబుగ నొనర్చెనో
యనం దల్లిదండ్రులకు నామోదంబు నాపాదించుచుండ
నొక్క నాఁడు నారదుండు సనుదెంచి. 23

క. త్రిభువనమోహన యగున
య్యిభగమనం జూచి పర్వతేశ్వరునిమహా
సభలో ని ట్లని పలికెను
శుభవచనప్రౌఢి మెఱయ సురముని యెలమిన్. 24

సీ. ఈనీరజాతాక్షి మేనిలో సగపాలు
గణుతింప మగ పాలు గాఁగ నున్న
దీపల్లవాధరశ్రీపాదపద్మంబు
నొరయు నొక్కొక్కమా టుడుగణేశుఁ
డీకాంతతోడ మందాకినీవాహిని
సవతి గాఁ గల దేమిచందమునను

గస్తూరికాకురంగజనాభిపరిమళ
శ్లాఘ్యేందుకాంతపాషాణతలముఁ
గిన్నరద్వంద్వసంభిన్నపంచమరాగ
[1]మూర్ఛనాలాపసమ్మూర్ఛితంబు
నిర్యన్మహావేగనిర్ఝరీఘూత్కార
ఘుమఘుమాయితదిశాగోళకంబు

తే. నైనహిమశైలపాదంబునందు నియతిఁ
దపముసేయంగ మదిలోనఁ దలఁచి విడిసెఁ
బ్రమథవర్గంబుఁ దానును బసవఁ డపుడు
కృత్తివాసుండు విషయనివృత్తుఁ డగుచు. 30

తే. ప్రమథు లెల్లరు విడిసి రప్పర్వతమునఁ
జంద్రకాంతశిలామణిస్థలములందుఁ
నమరియుండు నమేరువృక్షములనీడ
భూర్జతరుచర్మపరిధానములు ధరించి. 31

చ. బసవఁడు ఱంకె వైచి హిమపర్వతచారువనాంతరంబులం
బసిరిక మేసి నిర్ఝరులఁ బాఱెడుతియ్యనినీరు గ్రోలి క్రొ
వ్వెసఁగ ఘనాఘనధ్వనుల నుల్లస మాడెడుఁ [2]నవ్వనంబునన్
బ్రసభగతిన్ మృగేంద్రములుభద్రగజంబులు భీతిఁజెందఁగన్.

తే. ఆత్మమూర్త్యంతరం బైనయగ్నిదేవు
నర్చనము సేసి నియతి నయ్యష్టమూర్తి
బహుతపోవ్రతనియమైకఫలవిధాత
తపముఁ జేసెను మది నొక్కతలఁపుఁ జేసి. 33

---

1. నిర్యన్మహావేగ నిర్ఝరాంబు, పతితప్రతిధ్వానభంగోరు ఘుమఘుమ, ఘుమ ఘుమాయిత... 2. దత్పురంబునన్.

తే. అపుడు హిమవన్నగేంద్రుఁ డత్యాదరమున
నతిథియై యున్నశంభున కర్చ లిచ్చి
తత్సమారాధనక్రియార్థమునఁ బంచె
నిజతనూజ సఖీసమన్వితము గాఁగ. 34

క. రమణి తపోవ్రతచర్యా
సమధికవిఘ్నంబ యనుచుఁ దలపోసియు శీ
ఘ్రము గైకొనె శివుఁడు వికా
[1]రము లుత్తమమతుల కెట్లు రాఁగా నేర్చున్. 35

సీ. [2]పాటించి పువ్వులు పల్లవంబులుఁ గోయుఁ
గుశపవిత్రంబులుఁ గూడఁబెట్టు
నాపగ రహి మీఱు నర్ఘ్యోదకములును
నుపకరణంబులు నొయ్యఁ జేర్చు
వేదికాసమ్మార్జవిధి నివర్తించును
లీలమై రంగవల్లిక లొనర్చుఁ
గల్పించు లెస్సగా గంధాక్షతంబు లు
త్పాదించు ధూపదీపాదికములు

తే. ప్రత్యహంబును హిమధరరాజతనయ
భవునిపదపద్మములమీఁద భక్తి గలిగి
తచ్ఛిరశ్చంద్రచంద్రికాస్తబకశైత్య
శాంతపర్యటనక్రియాశాంతి యగుచు. 36

వ. అక్కాలంబునం దొక్కనాఁడు స్వర్గలోకంబునఁ బాకశాస
నుండు కల్పానోకహంబులనీడలఁ జింతామణి వేదికాస్థలంబు
లందు బృందారకులు పరివేష్టింపఁ బేరోలగంబుండి దివిజ

1. రము లేక మదిం దపంబు రమణీమణియున్. 2. పాటించుఁ.

కార్యార్థసంసిద్ధిఁ బొంద మనంబునందుఁ గందర్పునిం దలం
చిన. 37

సీ. కాంతాజనంబుల కలికివంకబొమలతోఁ
బ్రతివచ్చు పుష్పచాపంబుతోడఁ
గోకిలవ్రాతంబు గ్రుక్కిళ్లు మ్రింగించు
క్రొమ్మావి చిగురాకుగొడుగుతోడఁ
రతిదేవినిడుసోగఁ గ్రాలుకన్నులడాలుఁ
దలపించు మీనకేతనముతోడ
భుజగలీలావతీభుక్తశేషము లైన
గంధవాహకిశోరకములతోడఁ
తే. జందురునితో వసంతమాసంబుతోడ
రాజకీరరథం బెక్కి ప్రాభవమున
వచ్చె వలరాజు చిత్తానువర్తనముగ
సంభ్రమముతో మహేంద్రు నాస్థానమునకు. 38

ఉ. పక్షము పెంపునం గుసుమబాణునిమీఁదనె వ్రాలె దేవతా
ధ్యక్షునివేయికన్నులును దక్కినవేల్పుల నుజ్జగించి సూ
క్ష్మేక్షికఁ జూడఁ గార్యగతి యిట్టిదయా ప్రభువుల్ ప్రయో
జనా, పేక్ష నొకప్పు డాశ్రితుల [1]కీరె సముంచితగౌరవోన్న
తుల్. 39

క. రా యిటు రమ్మని చేతికిఁ
జే యిచ్చి ప్రమోదరేఖ చిగురొత్త మరు
న్నాయకుఁడు నిల్పె సుమన
స్సాయకు సరిగద్దెమీఁద సౌహార్దమునన్. 40

---

1. పేర.

వ. అప్పుడు. 41

తే. పతిప్రసాదంబుఁ దనమౌళిపై ధరించి
మహితవినయావనమ్రుఁ డై మన్మథుండు
సంగతంబుగ హస్తాంబుజములు మోడ్చి
విస్ఫురోక్తుల నిట్లని విన్నవించె. 42

వ. దేవర నన్నుఁ దలంపున నవధరించిన కారణం బేమి యాన
తిమ్ము. 43

సీ. ఎవ్వండు నీపదం బెలమి నుద్దేశించి
యతిఘోర మగు తపం బాచరించె?
నెవ్వఁడు నీచిత్త మెరియించుచున్నాఁడు
కైవల్యపదవికైఁ గాలుసాఁచి ?
యెవ్వండు గురునీతి కేపాకమును బొంద
కుద్దండరీతి మాఱొడ్డి నిలిచె
నెవ్వండు దంభోళిహేతినిర్ఝరధారఁ
దలఁచె నీలోత్పలధారఁ గాఁగ

తే. వాని భంజింతు నాతనిమాన మడఁతు
నతని నిర్జింతు నాతని నతకరింతు
నానతిమ్ము మహేంద్ర! నాయట్టిహితుఁడు
నీకుఁ గలుగ నసాధ్యంబు నెగడు నెందు. 44

తే. ఏకభర్తృవ్రతస్థ యై యేలతాంగి
నీకుఁ [1]జేయూకధర్మంబు నిలువరించె
నది వినిర్ముక్తలజ్జ యై యమరరాజుఁ
జేయుఁ గాత స్వయంగ్రహాశ్లేషణంబు. 45

---

1. జేయాఁడు.

తే. ప్రణయకోపప్రశాంతికై పాదపతితు
నిన్ను నేపువుఁబోఁడి మన్నింపదయ్యె
నాలతాంగిఁ బ్రవాళశయ్యాశరణ్య
దేహఁ గావింతు విడువు సందేహ [1]మింద్ర. 46

క. నీవజ్రము సుఖముండుం
గావుత దివ్యాస్త్రశాలికామధ్యమునన్
దేవేంద్ర! చెఱకువింటం
బూవులు శరములుగ నే రిపుల నిర్జింతున్. 47

వ. నీప్రసాదంబున మలయానిలంబుప్రాపును వసంతంబుసహాయం
బును నిండువెన్నెల చెలిమియుం గలుగఁ బినాకపాణి యగు
హరుఁడైన జయింపం జాలుదు నని తలంతుం దక్కినవారు
నాకెవ్వరు నెంత యని యుత్సాహంబునం బల్కినం బురం
దరుండు సంకల్పితార్థంబు సఫలం బయ్యె నని యంతరంగం
బున సంతోషించుచుఁ గంతున కిట్లనియె. 48

సీ. సంకల్పసంభవ సమకూర్తు వట్లనే
యరుగంగ నీ కసాధ్యంబు గలదె
యటుగాన కానిమహాకార్యభరమునం
దేము నియోగింతు మిపుడు నిన్ను
ధరణిభారధురీణతాప్రౌఢిఁ గని కదా
తను మోఁచుశేషునిఁ బనిచెను హరి
విబుధకార్యార్థంబు విశ్వేశ్వరుగుఱించి
యరుగంగవలయు నీ వధికభక్తిఁ

1. ముద్ర.

తే. గుధరకన్యను శశిమౌళిఁ గూర్పవలయుఁ
బార్వతీపరమేశ్వరప్రభవ మైన
దివ్యతేజంబు సేనాపతిత్వ మొంది
జయముఁ గావించు నని చెప్పె జలజభవుఁడు. 49

వ. హిమాద్రిపాదంబున దేవదారువనంబున నియతాత్ముఁ డై పరబ్రహ్మానుసంధానంబు సేయుచు నంధకారాతి తపంబు సేయు చున్నవాఁడు పార్వతియు హిమవన్నియోగంబున నీశ్వరునకుం బాయక పరిచర్య సేయు చున్నయది యీ వార్త సకలలోకవృత్తాంతవిజ్ఞానార్థంబు పంపిన యప్సరస్స్త్రీ ప్రణిధివర్గంబువలన వింటి నిది కార్యక్రమంబు. 50

తే. ఇది యనన్యసాధారణ మిది యవశ్య
మిది పరోపకృతిక్రియాభ్యుదయశాలి
చేయు మిప్పని సంకల్పసిద్ధి గాఁగ
బాహువిక్రమపారీణ! పంచబాణ! 51

తే. కోరి యభ్యర్థనము సేయువారు సురలు
కార్య మూహింప మూఁడులోకములకును
[1]నతిశుభము కృత్య మో యల్ప మైనఁ గాదు
కామసంస్పృహణీయవిక్రముఁడ వీవు. 52

వ. హుతాశనునకు సమీరణంబుంబలె మధుమాసంబు సహాయం బగుం గాత మర్థలాభంబును సేమంబును బునర్దర్శనంబు నయ్యెడు మని దీవించిన దేవేంద్రుని యానతి ముత్యాల సేసఁ బోలె శిరంబునఁ దాల్చి యైరావణకుంభికుంభాస్ఫాలనకర్కశం బగుకరంబున వాస్తోష్పతి తన్ను సంస్పర్శించి గౌర

1. గర్హ్యమున హింస పలమైనఁ గానరాదు.

వించిన మన్మథుండు మధుసహాయుండై హిమవత్పర్వతంబు
చేరం జనియె నాసమయంబునందు. 53

చ. సకలవనంబులందుఁ గలసంయమికోటి తపస్సమాధిని
ష్ఠకుఁ బ్రతికూలవర్తి యయి షట్పదకోకిలరాజకీరజా
లకములతోడఁ గూడ ఝషలాంఛను నెచ్చెలి కాఁడు వచ్చె
వారక మధుమాసరాజు నవరాగసమంచితపల్లవాస్త్రుఁ డై.

తే. ఉత్తరాభిముఖుం డైనయుష్ణరశ్మి
చంద మీక్షించి దక్షిణాశాపురంధ్రి
గంధవాహంబు దీర్ఘదీర్ఘంబు గాఁగఁ
జాఁగ విడిచెను విరహనిశ్శ్వాసధార. 55

శా. ఆమూలాగ్ర మశోకపాదపము ప్రత్యగ్రప్రవాళావళి
వ్యామిశ్రంబుగఁ బూచె నప్పు డటు నీహారాద్రికుంజంబునన్
భామాకోమలపాదశంకరహసంపర్కం బపేక్షింప కు
ద్దామం బై నవసంతజృంభణము సత్త్వం బొప్ప దీపింపఁగన్.

తే. చివురుగజితోడ లేమావిపువ్వులు శరముఁ
జేసి మధుమాసకాలంబు చిత్తజునకు
నళికులంబులపేర నామాక్షరములు
మసితో నిల్పె ననఁ బొల్చె వానియందు. 57

క. నవకము లగుములు మోదుపుఁ
బువు మొగ్గలు విపినవీథిఁ బొల్పెసలారెఁ
దివుట వసంతుం డనుప
ల్లవుఁ డిడిననఖక్షతంబులకు సరి యగుచున్. 58

తే. చెమట కింపురుషస్త్రీలచెక్కులందుఁ
గ్రమ్మి మృగనాభిపత్రభంగంబుఁ గరచెఁ

జంపనద్రవ మింపయ్యెఁ జన్నుఁగవకు
నలరుఁ బన్నీటితో గుహ్యకాంగనలకు. 59.

వ. అప్పుడు వనౌకసు లగుతాపసు లతిప్రయత్నసంస్తంభిత
క్రియారంభులును మదనుండు సమారోపిత పుష్పచాపుం
డును మధుకరంబులు కుసుమపాత్రపరిపూర్ణ మధురసగం
డూషసముపలాలిత ప్రియాసందోహంబులును మృగంబులు
మృగీకండూయనపరాయణంబులును నై యుండిరి వెండియు.

ఉ. పంకజరేణుగంధి యగుపల్వలవారిఁ గరేణు విచ్చె ని
శ్శంక మదావళంబునకు గంధగజంబును బద్మినీమృణా
ళాంకుర మర్ధభుక్తము నిజాంగనకుం బ్రియమార నిచ్చె నా
వంకఁ దపోధనుల్ హృదయవత్సలతన్ బ్రియ మంది చూడఁ
గన్. 61

ఉ. దేసికగాన(ని)మార్గములఁ దిన్ననికేతులఁ బాడిపాడి యా
శ్వాసము నొంది పోలి యరవాడినయంగన మోముఁదమ్మిఁ బు
ష్పాసవఘూర్ణితేక్షణము లల్లనఁ జుంబన మాచరించి యు
ల్లాస మొనర్చెఁ గిన్నరవిలాసి హిమాచలకందరంబునన్. 62.

తే. అచ్చరలు పాడుహిందోళ మాలకించి
యిందుమౌళి ప్రసంఖ్యాన మెడలఁడయ్యె
నిర్జితేంద్రియు లైనట్టినియమపరుల
నంతరాయంబు లేమి సేయంగఁ గలవు? 63.

వ. అప్పుడు వామప్రకోష్ఠార్పితహైమవేత్రకుం డగునందికేశ్వ
రుం డభినవవసంత సమయారంభసంభూత మనోవికారంబు
లగు ప్రమథవీరులభావంబులు భావించి హుంకారంబు నేసి
మాను మని యదల్చిన నాశిలానందనుదివ్యశాసనంబునఁ

గాననం బెల్ల నిష్కంపవృక్షంబును నిభృతద్విరేఫంబును మూకాండజంబును బ్రశాంతమృగచారంబు నై చిత్రార్పితావస్థానంబునుంబోలె నుండె నేనియు మనోభవుండు ముక్కంటిమొదురుఁజక్కటి గాని యొక పక్కియఁగాఁ బురశ్చక్రంబు నడచువాఁడునుంబోలె మనంబునం జంకుచు నెట్టకేలకు నాజగజెట్టి తపంబు సేయు చలికొండచట్టుపట్టునకుం జనుదెంచి చుట్టుచుం దిరిగియున్న సురపొన్నమోకల నీడ నిల్చి యచ్చోట శార్దూల చర్మంబునం బర్యంకబంధురిత పూర్వకాయుండును నుత్తానపాణియుఁ బ్రాణాయామపరుండును నగు నమ్మహాదేవునిపార్శ్వంబునం బుష్పాంజలి వట్టి ధ్యానావసానావసరముం బ్రతీక్షించుచుఁ గించిద్విలంబమాన కేసరభరా(-ఛదా)భిరామకాంచీకలాపయుఁ గర్ణికార కుసుమతాటంకయుఁ బల్లవావతంసయు నగుపార్వతిం గనుంగొని యిదియ నాకవసరం బని యధిజ్యశరాసనుం డై. 64

సీ. వలుదకెంజడకొప్పు వదలి వీడకయుండఁ
బెనుపాఁపతలపాగ బిగియఁజుట్టి
మెడకప్పుతోఁ గూడి మిక్కిలి నలు పైన
కమనీయకృష్ణాజినము ధరించి
భ్రూవికారము లేనిపాడవు ఱెప్పలలోని
ఘనదృష్టి నాసికాగ్రమున నిల్పి
యోగపట్టికఁజెంది యొఱ పైననిలుకడ
నాసనస్థితబంధ మనువుపఱచి
నిస్తరంగక మైనమున్నీరువోలె
గర్జితము లేనిఘనఘనాఘనమువోలె

ధ్యాననిశ్చలుఁ డగునిందుధరునిఁ జూచి
ప్రసవనారాచుఁ డతిభయభ్రాంతుఁ డగుచు. 65

ఉ. ఒయ్యన డాయఁగాఁ జనియె నుగ్రవిలోచను పార్శ్వభూమి
కిం, దయ్యముతేఁడునెచ్చెలి యెదన్ భయకంపము నుప్ప
తిల్లఁగాఁ, దియ్యనివిల్లుఁ బుష్పములఁ దీర్చినయమ్ములు శౌర్య
సంపదల్, వయ్యము గాఁగ భూమిఁ బడ వైచె నిలింపులు
చూచి బెగ్గిలన్. 66

క. స్థావరరాజతనూభవ
యావేళన డాయ వచ్చె నభవునిసేవా
హేవాక ప్రౌఢిని వన
దేవత లెంతయును నభిరతిం దనుఁ గొలువన్. 67

తే. పద్మరాగవిభూషణప్రతతిమాఱు
లలి నశోకలతాప్రవాళములు దాల్చి
సింధువారప్రసూనరాజీవరాజిఁ
గమ్రమౌక్తికరత్నశృంగార యగుచు. 68

చ. చనుఁగవప్రేగునన్ మిగులసన్నపుఁగౌ నసియాడఁ గెంపుమీ
ఱిన నునుఁబట్టుఁజేలఁ గటి ఱింగులు వాఱఁగఁ గట్టి భూమిభృ
త్తనయ ప్రసూనగుచ్ఛములు దాలిచి లేఁజిగురుల్ ధరించి వ
చ్చిన నడతీవవోలె నిలిచెం దమజేందుకిరీటుసన్నిధిన్. 69

తే. తరుణి యందందుఁ గేసరదామకాంచి
జఘునపులినంబు నందుండి జాఱిపడఁగ
మాటిమాటికి హస్తపద్మముల నెత్తు
చపలభావంబుతో నుండె నభవుమ్రోల. 70

ఉ. కమ్మనియూర్పుగాడ్పులగంధముఁ గ్రోలఁగ వచ్చి యోష్ఠ
బింబముసమీపదేశమునఁ బాయక యాడెడుతేఁటి గేళిప
ద్మమున మాటిమాటికి సమంచితవిభ్రమలోలదృష్టి యై, యమ్మ
దిరాక్షి [1]చోఁపె దరహాసవికస్వరగండపాళి యై. 71

తే. అఖిలలక్షణసంపూర్ణ యైనయట్టి
యాలతాతన్విఁ జూచి పుష్పాయుధుండు
[2]రమణిఁ దాఁ బూనుదేవతారాధనంబు
సఫలతం జెందె నని చాల సంతసిల్లె. 72

ఉ. అప్పుడు డాయ వచ్చెఁ దరుణాబ్జకళాధరు గౌరి భక్తితో
నప్పుడు డాసె నీశ్వరుఁడు నంచితయోగసమాధినిష్ఠ మైఁ
దప్పక బాహ్యసీమఁ బ్రమదం బెసఁగం బరమంబు సోహమై
యొప్పెడు దివ్యతేజము సముజ్జ్వలకోటితటిత్ప్రకాశమున్.

క. అసమభయభక్తు లలరఁగఁ
గుసుమంబులు దోయిలించి కోమలి నించెం
గిసలయభంగంబులతో
నసదునడుము వడఁక మృదునియడుగులమీఁదన్. 74

ఉ. పల్లవపుష్పభంగములు పాదసరోరుహయుగ్మకంబుపైఁ
జల్లి శ్రవోవతంస మగుసంపగిమొగ్గ యొకింత జాఱఁగా
నల్లన మ్రొక్కెఁ బార్వతి భయంబును భక్తియు సంభ్రమంబు సం
ధిల్లఁగ భావిభర్తకు ఫణిప్రభుహారున కంధకారికిన్. 75

క. సరిలేనిమగనిఁ బడయుము
తరుణి యని పల్కె శివుఁడు తథ్యమ యిది యా

---

1. చిమ్మ. 2. దానుబూనిన దేవతార్థ మఖిలమును.

శ్వరభాషితమునకుం దర
తరములయందైన నన్యథాత్వము గలదే. 76

ఉ. పంచశరుండుఁ దత్పరత బాణవిమోక్షణకాలముం బ్రతీ
క్షించుచు గౌరి శంకరునిఁ జేరినయప్పటినుండి యెప్డు మ
న్నించునొకో హరుండు తరుణీమణి నంచును వింట నారి సా
రించుచు నుండెఁ జెంత [1]నురరీకృతదైవతకార్యధుర్యుఁ డై.

తే. ప్రియము శోభిల్లఁగా సమర్పించె గౌరి
పసనిపయ్యెద జాఱ దోఃపల్లవమున
భానుదీప్తులు నీటారి ప్రస్ననైన
పృథులమందాకినీపద్మబీజమాల. 78

తే. అంబుజాక్షి సమర్పింప నాదరమున
నక్షమాల్యంబు నిటలాక్షుఁ డందుకొనియెఁ
బంచబాణుండు సంధించె నించువింట
నస్త్రరాజంబు సమ్మోహనాశుగంబు. 79

మ. శమనారాతి నివృత్తధైర్యుఁ డగుచుం జంద్రోదయారంభకా
లమునం బొంగిన దుగ్ధసాగరములీలం బక్వబింబాధరో
ష్ఠముఁ గర్ణాంతవిలాసనేత్రము నతిస్వచ్ఛంబునై యొప్పు గౌ
రిముఖాంభోజమునందు నిల్పె సరసప్రేమంబునం జూడ్కులన్.

తే. శైలసుతయును భావంబుకీలు దెలిపి
యంగకంబులఁ బులకంబు లంకురింప
వ్రాల్చె నెమ్మోము లజ్జాభరంబుపేర్మిఁ
గేకరాలోకనంబులఁ గెల్లుమలఁగి. 81

---

1. సుస్థిరీకృత.

వ. అనంతరం బంతకమథనుం డతర్కితం బైన యింద్రియక్షో
భంబు బలాత్కారంబుగాఁ గుదియించి, చేతోవికారంబు
నకుం గారణంబుఁ దెలియం దలంచి దిశాంచలంబులకుం జూపు
పఱపునప్పుడు కట్టెదుర దక్షిణాపాంగనివిష్టముష్టియు నాత
తాంగుండును నాకుంచితసవ్యపాదుండును జక్రీకృతకార్ము
కుండును బ్రహితోద్యుక్తుండును నైన మన్మథునిం గనుం
గొని తపఃపరామర్శవివృద్ధక్రోధుం డయ్యె నవ్వేళభ్రూభంగ
దుష్ప్రేక్షుం బగు విరూపాక్షునిలలాటేక్షణంబునం జనియిం
చిన సముజ్జ్వలజ్వాలాజాలం బైనకృపీటయోని భువనంబు
లెల్ల భయభ్రాంతంబు లై హాహాకారంబులు సేయ నమ్మీన
కేతను శరశరాసనతూణీరంబులతోడంగూడ భస్మంబు చేసిన.

సీ. నాగభూషణుఫాలనయనానలముచేతఁ
బంచబాణుఁడు బిట్టు భస్మమయ్యెఁ
బ్రబలాభిషంగసంప్రభవమోహంబున
రతిదేవి యవశ యై వ్రాలె ధరణి
యువతిసంసర్గంబు యోగవిఘ్నం బని
యభవుఁ డంతర్ధాన మాచరించెఁ
జెలికాఁడు తనమ్రోల నొలికి బూడిద యైన
నామని యేడ్చె నా వఱచినట్లు
తే. గౌరి తనచారుసౌభాగ్యగౌరవంబు
విలువ పోయినచెలువున విన్నవోయెఁ
బర్వతేంద్రుండు నిర్విణ్ణభావ యైన
కూర్మినందన నింటికిఁ గొంచుఁబోయె. 33

వ. అనంతరంబ రతీదేవి మోహాంధోన్మీలితంబు లైనలోచనం బుల నత్యంతప్రియదర్శనుం డగుప్రియుం గానక పురుషా కారంబున భూమిం బడియున్న భస్మంబుం గని యిట్లని ప్రలాపింపం దొడంగె. 84

చ. చక్కనివారిలోన నెఱజాణలలో విటరాజకోటిలోఁ
జిక్కనివారిలోఁ గడు బ్రసిద్ధివహించిన నీవు ప్రాణముం
దక్కినచోట నీమనసు ధైర్యమున న్మిసిమింతురాలు గా
నక్కట! పుష్పసాయక! మహాకఠినాత్మలువో మృగేక్షణల్.

మ. ప్రతికూలాచరితంబు నావలన నల్పం బైననుం గాంచితే
ప్రతికూలాచరితంబు నీవలన నల్పం బైన నేఁ గంటినే
కృత మెన్నండును లేనిచంద మిది లక్ష్మీపుత్ర! నీయందు న
న్నతిదుఃఖాన్వితఁ డించి పోవఁ దగవా యథ్వానపుంబట్టునన్.

క. [1]తలఁతే మన్మథ! గోత్ర
స్ఖలితంబుల జఘనసూత్రకరబంధంబుల్
తలఁతె! మదీయవసంతో
త్పలకలికాబంధనంబుఁ దత్సమయములన్. 87

క. మెఱయంగ ముసురు కురియఁగ
నుఱుమం బురవీథులం బయోధరవేళం
దెఱవల రమణులయొద్దకు
నిఱుఁజీఁకటిదిశల నింక నెవ్వం డనుపున్. 88

1. తలఁచితె మన్మథ...తలఁచితె మఱియవతంసో...;...స్ఖలితంబుల తలఁతే మఱియు...కలికాబంధనంబు...ములన్.

సీ. మదిరారసాస్వాదమదవికారంబులు
బింబాధరలకు విడంబనములు
ప్రియవియోగంబున బెదరించువాఁ డయ్యు
నుతువల్లభుఁడు నిష్ఫలోదయుండు
కోయిలనోర్యూరు క్రొత్తమామిడిమోక
నవపల్లవంబు బాణత్వ ముడిగె
శుకశారికలు గూడి శోకస్వరంబులఁ
బలపింప దొడఁగెఁ దాపంబు గదిరి

తే. మాసములు దుఃఖపడె మధుమాధవములుఁ
జిన్నిమలయానిలంబులుఁ జిన్నవోయె
మాట లేటికి వేయు నోమగలరాజ!
విశ్వమున నీవు లే కున్న వెలితి వడియె. 89

తే. హృదయమున నుండి యెప్పుడు హృదయనాథ !
ప్రియముఁ జెప్పెద ననుబెల్ల భేషజంబు
హృదయమున నుంట నిజమేని మదన యెట్లు
భస్మమైతివి? నే నెట్లు బ్రదుకఁ గంటి? 90

వ. మన్మథ! మధురాలాపనిసర్గపండితంబు లగుగండుం గోయితల నేలొకో భువనంబులకు రాయబారంబు పంపవు? ప్రణిపాల యాచితంబు లగుగాఢోపగూహనంబులు మఱచితే? యార్తవం బగుకుసుమప్రధానంబు నాయంగంబులం దిది నీవు రచియించినది కదా? దక్షిణేతరం బగుమదీయచరణంబు లాక్షారాగపరికర్మంబునకుం దగదొకో? పతంగమార్గంబున నింగలంబునం బడి భవదంకం బాశ్రయించెదఁగాక మదనుండు లేక రతీదేవి జీవించు నను నపవాదంబు లోర్వ వచ్చునే! నీసుహృ

దీశ్వరుం డయిన వసంతుం డెచ్చట నున్నవాఁడు? పటు
క్రోధరేఖానటద్భ్రూభంగ విభీషణముఖుం డగులలాటలో
చనులోచనంబు చిచ్చున నతండును వెచ్చి నిన్నుఁ గూడెనే
యని యనేకప్రకారంబులం బలవింపఁ దత్పరిదేవనాక్షరంబులు
బాణపాతంబులంబోలి హృదయంబునఁ దూఱనాటుటయు
నెంతయునొచ్చి యమ్మధుమాసం బక్కిసలయకోమలికిం బుట్టిన
మహావ్యసనం బూరార్పం జేర వచ్చుటయు. 91

సీ. క్రొమ్ముడి కై పెక్కు కుసుమంబు లుమియుచు
నవటుప్రదేశంబునందుఁ బొరల
జేవురించిన లేఁత చెక్కుటద్దంబులఁ
దాటంక యుగళంబు తన్నియాడ
నాక్రోశపరిదేవనాక్షరవ్రాతంబు
కంఠ గద్గదికచేఁ గ్రక్కుపడఁగ
హారినీలములచాయ నక్షిగోళమ్ముల
సొబగుగాఁ గన్నీటిసోన గురియ

తే. ముత్తియంబుల పేరులు ముఱిసి పడఁగ
హస్తముల వీఁగుఁ జనుదోయి యడిచికొనుచు
సంబెరం బిచ్చె రతిదేవి శంబరారి
[1]కప్పుడు వసంతు నెదుట దుఃఖార్త యగుచు. 92

వ. ఇవ్విధంబున నారామ పేరామనియెదుట నెమ్మనంబునఁ
బేరామని యై వర్తిల్లునార్తి సంబెరం బిచ్చి సొమ్మసిలంబోయి
లేచి వసంతునిం గనుంగొని, మాధవ! నీ చెలికానిం జూడు
కపోతకర్బురం బైన భస్మం బైనవాఁడు! నీవు వచ్చుట

1. కమలినవసంతు.

యెఱుంగండు సుమ్మీ! సురాసురం బైనజగంబు బిసతంతు
గుణం బైనకోదండంబునం గలగుండ్లు వెట్టు నిట్టిజగజెట్టియుం
గలండే? యతిపరుషపవనసంపాతాహతం బైనదీపమునుంబోలె
నీపరమమిత్రుండు క్రమ్మఱిలండు సుమ్మీ! నాపాపంబునం జేసి
విధి వెలిగాఁ గ్రొన్ననవిలుకానిం గొనిపోయె. నీవును బరమ
మిత్రుండవు గావున నన్నును నగ్నిముఖంబున నీసఖుం
గూర్పం బాడి. "శశితోడం గూడఁ గౌముదియు మేఘంబు
తోడంగూడ మెఱుంగు" ననుట సకల సమ్మతంబు. కుసుమ
శరుశరీరభసితచూర్ణంబు [1]శరీరంబునం దాల్చి నామేను విభా
వసునందు [2]వేల్చెదం గిసలయతల్పంబులకు నిటమున్న సహా
యుండ వగునీకుఁ జితి పేర్పం జాలవచ్చునే యని పల్కి
శోకావేశంబున నెండియు. 93

సీ. హస్తయుగ్మము మోడ్చి ప్రార్థించి పలికెదఁ
దమ్ముఁడా! నా కిమ్ముఁ దగఁ జితాగ్ని
మందమందంబుగా మలయానిలంబులు
వెరవుతో మండంగ విసరుఁగాతఁ
బరలోకతృప్తికై బంధు లిద్దఱకును
ధర్మోదకం బిండు తమ్మితేనె
సహకారమంజరీచరుపిండకబళంబు
పెట్టుండు మాకు నై పికము ముట్టఁ
తే. దేనె పెట్టుండు కస్తూరి దీర్చి యచటఁ
జేర గొజ్జంగ పూనీటఁ జెంబు లిడుఁడు
నన్ను వలరాజుఁ దలఁచి మన్నన దలిర్పఁ
దగ సమర్పణ చేయుఁడు దంపతులకు. 94

1. చనుంగవధరించి. 2. వెచ్చెదం.

వ. అని తెంపు సేసి యగ్నిప్రవేశంబున కాయితం బై యున్న సమయంబున రతి నుద్దేశించి యాకాశవాణి, యోమన్మథపత్నీ! సాహసంబు వలవ దుడుగుము. నీకుం జేరువన మేలు గాఁగలయది నీమగఁడు కందర్పుండు భుజాదర్పంబునం గన్నుఁ గానక కనకగర్భుని సమావిర్భూతమనోవికారునిం జేసి తనకుమారికయం దతనికిఁ గాఁగాని తలంపుఁ బుట్టించె. కన్నియం గవసిన తన యన్యాయంబునకుం దాన రోసి సరసిరుహాసనుం డీసునం బుట్టించినవాఁడు కుసుమశరుండుకదా! యద్దురాత్ముండు హరకోపానలంబున భస్మం బగుం గావుత మని శపించిన నది కారణంబుగాఁ బ్రద్యుమ్నున కిద్దురవస్థ తటస్థించె. 95

ఉ. ఎప్పుడు పెండ్లియాడుఁ బరమేశ్వరుఁ డద్రితనూజ వేడ్కతో
నప్పుడు లబ్ధసౌఖ్యుఁ డయి యంబిక ప్రార్థన నాసదాశివుం
డెప్పటియట్ల సర్వభువనైక ధనుర్ధరునిం బ్రియుం బ్రియం
బొప్పఁగ నిచ్చు నీకు మది నొంచు తలంపకు నమ్ము మాత్మలోన్.

వ. అని యదృశ్యరూపం బైనభూతంబు రతీదేవి మరణ వ్యవసాయబుద్ధి మందీభవింపం జేసెఁ గుసుమాయుధబంధుం డగు వసంతుండును నావృత్తాంతంబునకు సంతసించి యక్కాంత నూరార్చె నాశాపాంతం బవలంబించి శంబరారి పత్నియు గౌరీకళ్యాణకాలమ్ముం బ్రతీక్షించుచు విరహాక్షీణం బైన శరీరంబు రక్షించుకొనుచుండె నంత. 97

ఆశ్వాసాంతము

మ. మంకణమకానివంశమణిమండన! కాంచిపురీనివాస! యే
ణాంక కిరీటదివ్యచరణాంబుజసేవక! వైరిభద్రనా
గాంకుశ! హారహీర దరహాసవిపాండురకీర్తిచంద్రికా
లంకృతదిగ్విభాగ! శుభలక్షణ! వారిరుహాయతేక్షణా! 98

క. శరదీపదానశోభిత
బిరుదాంకిత! యంబునిధిగభీరసుహృదయా!
హరచరణకమలపూజా
పరతంత్రస్వాంత! వంశపావనచరితా! 99

మాలిని. మాచమాంబాసుతా! మానదుర్యోధనా
యాచకాభీప్సితత్యాగచింతామణీ!
[1]ధీచతుర్వక్త్ర యాస్తిక్యసంపన్నిధీ!
లోచనాంభోరుహాలోలలక్ష్మీకళా! 100

గద్య. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బయిన హరవిలాసం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1. ధీచతుర్వర్గయాస్తిక్యసంజన్నిధీ.

శ్రీ ర స్తు

హరవిలాసము

చతుర్థాశ్వాసము

శ్రీకావేరీవల్లభ!
లోకస్తవనీయ! సర్వలోకాశ్రయ! వ
ర్వీకరభూషాభక్త! సు
ధీకలితవివేక! యవచిదేవయతిప్వా! 1

వ. ద్వితీయవిలాసంబైనగౌరీకల్యాణం బాకర్ణింపుము. 2

తే. అవ్విధంబునఁ దనమ్రోల నసమశరుఁడు
తనకుఁగా నీశ్వరునిచేత దగ్ధమైన
ధరణిధరకన్య నిందించెఁ దనదురూపుఁ
"బతులు మెచ్చని చెలువు నిష్ఫలము కాదె." 3

వ. అనంతరంబ వసుంధరాధరకన్య యవంధ్యప్రతిజ్ఞయై తప
స్సమాధి [1]నియతత్వంబు వహియింప నిజాభిప్రాయంబు
మేనకాదేవి కెఱింగించిన. 4

ఆ. గ్రుచ్చి కౌఁగిలించుకొని యమ్మహీధర
సార్వభౌముదేవి చతురభంగి

---

1. వశంబున సుధాకర కళాధరు వరించునదియై మేనకాదేవికి నిజాభిప్రాయం బెఱింగించిన.

బుజ్జగించి కూర్మి పొంపిరివోవంగ
హితమితోక్తిఁ బుత్త్రి కిట్టు లనియె. 5

ఉ. ఎక్కడ లేచె వేల్పులు సమీప్సితదాతలు ముద్దుఁగూన! నీ
వెక్కడ? ఘోరవీరతప మెక్కడ? యీపటుసాహసిక్యముల్
తక్కు శిరీషపుష్ప మవధానపరత్వమునన్ మధువ్రతం
బెక్కిన నోర్చునో విహగ మెక్కిన నోర్చునొ నిశ్చయింపుమా.

తే. అని నివారించె గిరిపత్ని యనుఁగుఁగూఁతుఁ
బార్వతియుఁ దల్లిమాటఁ జేపట్టదయ్యె
నీప్సితార్థంబునకుఁ [1]బాఱుహృదయరుచియు
నిమ్నమున కోడిగిలునీరు నిలుపరాదు." 7

వ. అంత నాచంద్రానన సఖీముఖంబున నిజమనోరథంబు దండ్రి
కెఱింగించి యమ్మహానుభావుచేత నరణ్యనివాసమునకును
ఫలోదయాంతం బైన తపస్సమాధికిని నానతి వడసి దృఢ
ప్రతిజ్ఞానిర్వాహంబున. 8

ఉ. భూధరరాజకన్య మణిభూషణముల్ దిగఁద్రావి యీశ్వరా
రాధనకేళికౌతుకపరాయణ యై ధరియించెఁ బాండుర
ఘౌధృతిపూర్వకంబుగఁ బ్రగాఢపయోధరమండలీసము
త్సేధవిశీర్ణసంహతుల నేలుమహీరుహవల్కలంబులన్. 9

తే. చంచరీకాంగనాగరుచ్ఛాయ నేలు
కుటిలకోమలతరదీర్ఘకుంతలములు

1. జాఱు.

పడమ లంటఁగ నిడు[1]పాటిజడలు
[2]గట్టి, పాశుపతదివ్యదీక్షఁ జేపట్టి గౌరి. 10

సీ. ముత్యాలమొలనూలు ముసుపుసూపెడునట్టి
జఘనంబుపై మౌంజి [3]సవదరించెఁ
గందుక క్రీడపై గారాబు పచరించు
హస్తాబ్జములఁ బూనె నక్షమాల
కస్తూరికాంగరాగములతో విలసిల్లు
తనువల్లి హత్తించె ధవళభూతి
బొమ్మపెండిలిపాటఁ బ్రొద్దుపుచ్చునెలుంగు
నీలకంఠస్తోత్రనియతిఁ గూర్చెఁ

తే. బసిఁడికమ్ములయంవంపుఁబట్టుచేల
కొంగుచాటున వర్ధిల్లుకుచభరమున
గంతఁగా వైచెఁ బులితోలుకళవసంబుఁ
బరమకల్యాణి గిరిసార్వభౌమతనయ. 11

తే. హంసతూలికపాన్పుపై నలరు మొగ్గ
[4]యొత్తునును మేను గల్గునీలోత్పలాక్షి
బాహువల్లితలాడఁగాఁ బవ్వళించె
శైలపాషాణపట్టికాస్థండిలమున. 12

తే. పాశుపతదివ్యదీక్షావిభాసమాన
దివ్యతేజోవిశేషసందీప్తమూర్తి
కాలతాంగికి శతవృద్ధులైనమునులు
ప్రణతు లగుదురు భావిప్రభావశక్తి. 13

1. పాలు. 2. గట్టె, బాశుపతదివ్యదీక్షఁ జేపట్టె గౌరి. 3. సవధరించె. 4. యెత్తినప్పుడు జడియు.

వ. ఇవ్విధంబున నబ్బింబాధర ధరశిఖరంబులయందలి హరిణకిశో
రంబులకు నరణ్యబీజాంజలివిధానంబునుం దరులతాకుంజంబు
లకు నిర్ఝరధారాసేకంబును నొనర్చుచుఁ గృష్ణాజినోత్తరా
సంగవతియు సర్వాంగభసితాభ్యంగమంగళస్నానయు నై
కొంతకాలంబు గడపి కాంక్షితంబు కడఁగానక తెంపు సేసి
మండువేసవిం గనగనమండు నగ్నిముఖంబునడుమన నిలిచి
కాలంబున నర్కమండలం బాలోకించియు వర్షాకాలంబునఁ
మధ్యాహ్నబద్ధ పాళీక్షణస్థితంబులును దాడితాధరంబులును
బయోధరోత్సేధనిపాత చూర్ణితంబులును ద్రివళిక్షణస్ఖలితం
బులును నాభిగహ్వరప్రవిష్టంబులు నగుజలధరజలబిందుధార
లం దోఁగియు శిశిరకాలంబునం డివతాళించు కొలంకులలో
నం బుక్కిటిబంటినీట నిశాసమయంబుల నిలిచియు నంబుచు
శీ(ఘు)కంబులును నుడుపతికరంబులును సురకరువలిం డుల్లిన
జీర్ణతరుపర్ణంబులును నాహారంబుగా దుష్కరం బైన తపంబు
సేయుచుండ నొక్కనాఁడు. 14

మ. అజినాషాఢధరుండు ప్రౌఢతరభాషాతిప్రగల్భుండు నీ
రజబంధుప్రతిమానతేజుఁడు జటారాజిచ్ఛటాతామ్రమూ
ర్ధజుఁ డేకాకివటుండు బ్రాహ్మణుఁడు విశ్రామార్థముంబోలె నా
త్రిజగన్మోహనమూర్తిసన్నిధికి నేతెంచెన్ వనాంతంబునన్. 15

తే. ఇవ్విధంబున నేతెంచి యెదుట నిలిచి
గౌరి నాశీర్వదించె నక్కపటవటుఁడు
కలితకోమలనవకుశగ్రంథి యైన
యంగుళీపల్లవంబుల హస్త మెత్తి. 16

వ. పార్వతియు బహుమానపురస్సరంబుగా నయ్యుర్వీసురవటు
నకు నతిథిపూజ యొనర్చిన నతండును గొండరాచూలి సేయు
సత్కారం బంగీకరించి ముహూర్తమాత్రంబు విశ్రమించి
మెయివడిచూపునం జూచి ప్రస్తావనోచితంబుగా నిట్లనియె.

సీ. సలిలంబు త్రిషవణస్నానక్షమం బౌనె
యంభోజపత్రదీర్ఘాయతాక్షి!
కుసుమంబులును నిధ్మకుశపల్లవంబులు
సులభంబులై యున్నె సుందరాంగి!
సత్వంబు లన్యోన్యజాతివైరముఁ దక్కి
శాంతి గైకొని యున్నె చంద్రవదన!
యనుదినంబును దేహయాత్ర కాయిత మౌనె
నీవారపాకాది పూవుఁబోణి!

తే. శక్తికొలఁదిఁ దపశ్చర్య సంఘటింతె
ఫలముపై నాస నాగ్రహబంధ ముడిగి
తామ్రబింబోష్ఠి! ధర్మసాధనములందు
నాద్య మగుసాధనంబు దేహంబ కాదె. 18

క. మగువా! నీపెంచినలత
చిగురున ముకుళంబు నుల్లసిల్లెనె చెప్పుమా!
పగడపుఁగెమ్మోవివయి
న్నగ వుదయించినవిధంబునం బ్రస్ఫుట మై. 19

క. పంకజలోచన! కరద
ర్భాంకురములు మేసినట్టి యపరాధమునన్
రంకుమృగపోతకంబుల
జంకింపవుగా తపఃప్రశాంతి వెలితిగాన్. 20

తే. అభ్రవీథీపరిచ్యుతం బైనయట్టి
యమరతటినీ జలప్రవాహమ్ముకంటె
ధరణిధరరాజు నీచరిత్రంబుకతనఁ
బరమపావనుఁ డయ్యె నోపద్మనయన! 21

వ. సంబంధంబు సాప్తపదీనంబు గావున నింతతడవు నీతోడఁ గదిసి పలుకు చునికిం జేసి యే నాప్తుండఁ గావున నొక్క మాట యడిగెద. బ్రాహ్మణజాతిస్వభావసులభం బైన చాపలంబుఁ జూచి హెచ్చు గుండాడం బనిలేదు. రహస్యంబుగా కుండెనేనిం జెప్పుము. 22

సీ. ప్రథమప్రజానాథపావనకులమునఁ
బ్రభవించి తబల! ప్రపంచసార
సౌందర్యసంపద సడిసన్నదానవు
నశ్వరం బైశ్వర్యనైపుణంబు
సౌఖ్యంబు నిరవధి సర్వసామగ్రి నీ
యఱచేతిభాగ్య మత్యాయతంబు
భాగ్యంబు నీ కేమి బ్రాంతి మైనది మనో
రథ మేమి చెప్పుమా రాజవదన!

తే. దుష్కరం బైనతప మిట్లు తొడరి చేసి
మేను డయ్యించుకొనఁగ నేమిటికి వచ్చెఁ
జిత్తము విచారమార్గంబుఁ జేరఁదెచ్చి
తత్త్వముఁ దెలియఁజెప్పు మాతమ్మృగాక్షి! 23

వ. పితృగేహంబున నవమానంబు పుట్టదు గదా! పన్నగఫణారత్నంబుమీఁదఁ జెయిసాఁచువాఁడు గలండే! నిండుజవ్వనంబునకుం దగిన విభూషణంబులు తొలంగంబెట్టి వార్ధకోచి

తంబు లగువల్కలంబు లెట్టులు ధరించితివి? దేవలోకనివా
సంబున కాసపడెదేని నది వృథాశ్రమంబు! నీ పుట్టినిల్లు దేవ
భూమియకదా? తగిన వరునిం గామించి సమాధి వహించితి
వేని నదియు నీకుం దగదు రత్నం బొరునిచే నన్వేషింపఁ
బడుఁ గాని యొరు నన్వేషించునే? నిట్టూర్పు గాడ్పులచే
దుర్లభజనానురాగంబు నీయందుఁ దేటపడుచున్నది. అట్టి
కఠిన హృదయుం డెవ్వఁడొకో! వాఁ డెవ్వని నపేక్షించి
యేని నీవు తపంబు సేయుచుఁ గలమాగ్రపింగళం బగుజటా
భారంబు భరియింపఁ దగ దని యంత నిలువక యక్కపట
వటుండు. 24

ఉ. ఏనును బ్రహ్మచారిఁ దరళేక్షణ! నీవును గన్య వెంతకా
లానకు నీకుఁ బెండ్లియ ఫలం బగు నేని విచార మేల స
న్మానముతోడ నన్ను మునిమాన్య వివాహము గమ్ము
లెమ్ము కా, దేనిఁ దపంబులోనిసగ మిచ్చెద మాను తపోభి
మానమున్. 25

వ. అనినం బార్వతి యమ్మిథ్యావటునకుం దన మనోరథం బెఱిఁ
గింప నొల్లక వయస్యం గనుసన్న సేసిన నచ్చెలికత్తెయు
నత్తపోధనకుమారునితో ని ట్లనియె. అయ్యా! నీకుఁ
గుతూహలంబు గలదేని వినుము. కాలకంఠకఠోరకంఠహుం
కారప్రవర్తకం బగు పుష్పచాపునిసమ్మోహనాస్త్రం బీకన్య
హృదయంబున నాటిననాఁటంగోలె లలాటచందనధూసరాలక
యై తుహినసంఘాతతతశిలాతలం బగు జనకునింట ధృతిం
జెందక మహేంద్రప్రభృతు లగుదిగీశుల నుజ్జగించి పినాక
పాణిం బతిఁగాఁ గోరి తపంబుసేయ సమకట్టె. సబాష్పకంఠ

స్ఖలితంబు లగు సంగీతాక్షరంబుల విరూపాక్షుచరిత్రంబు
పాడుచు వనాంతసఖు లగుకిన్నర రాజకన్యకల వగపించుచుఁ
ద్రిభాగశేషంబు లగునిశాసమయంబుల నించుకించుక నిద్రిం
చుచుఁ గలఁ గాంచి నీలకంఠ! యెచ్చోటికిం జనియెద వని
యసత్య కంఠార్పితబాహుబంధన యయ్యును విరహవ్యథా
దుస్సహం బగు తహోఘారంబున భర్త వశీకరింపం దలంచి
యున్నయది యని పల్కిన. 26

చ. వికవిక నవ్వి యక్కపటవిప్రకుమారుఁడు మేలు లెస్స వా
నికి నయి రాగబంధమును నిల్పె మదిం దరళాయతాక్షి మీ
సకియ వివాహవేళఁ బురశాసనుపాణిఁ బరిగ్రహించుచో
మొకమున బుస్సుమంచు నహి [1]మ్రొగ్గిన నెట్లు భయంబు
[2]చెందునో. 27

సీ. రాయంచ యంచుఁ జీరకు జోక యగుఁగాక
పచ్చియేనికతోలుపచ్చడంబు
హరిచందనాస్పదం బగుచనుంగవమీఁదఁ
బట్టుఁ జేకొనుఁగాక భసితధూళి
కమనీయచరణలాక్షారాగ లేఖచే
ముద్రితం బగుఁగాక రుద్రభూమి
కలితముక్తాఫలగ్రైవేయకంబుతోఁ
దులదూఁగుఁగాక పెంజిలువపేరు
తే. మనువు లెస్సయి యుండెఁ బో మానవతికి
నిర్విఘం బన్న లోకంబు లెల్ల నగరె

1. మ్రోఁగిన. 2. నొందునో. తిమ్మకవిపాఠము (తి. పా.)

యహహా! [1]ముదిగోద నెక్కి భిక్షాటనంబుఁ
జేయఁ బోవుట యదియు *మేల్చాయ చువ్వె. 28

[2]ఉ. అంధపరంపర న్వెడఁగవై యభవు న్నీవని వానితోడి సం
బంధము గోరి నిర్భరతపఃకృశకోమలదేహయష్టివై
బాంధవకోటిఁ దోడఁ బెడఁబాసిన నీవును నింద్యవాదు సౌ
గంధిక బంధురేఖ యనఁ; గామిని!మాటలు వేయు నేటికిన్.

ఉ. పుట్టు వెఱుంగ నెవ్వరికిఁ బోలదు మూఁడవకన్నుఁ జూచి చే
పట్టఁడు వెఱ్ఱివాఁ డయినఁ బ్రాణహరం డఁట జంతుకోటికిన్
గట్టినతోలుచీర కలకల్మి ప్రకాశము సేయు చున్న దె
ప్పట్టునఁ జూచినన్ శివునిపైఁ జెలి యెఱుంగఁగరాదు భామినీ.

తే. మాట లేటికిఁ జాలింపుమా తపంబు
హరునిఁ గూర్చి సరోజపత్త్రాయతాక్షి!
"వధ్యుఁ దివియంగఁ బాఁతినవాఁడికొఱ్ఱు
యూపసత్క్రియకర్హమై యున్నె చెపుమ." 31

వ. అనిన నక్కపటవటునకు నవ్విధూటి యి ట్లనియె. 32

ఉ. చాలు వివాదము [3]ల్పదిగ శంభునిగూర్చి యిట్టిపల్కు లీ
వాలముచేసి పల్కితివి యైనను నా విను చంద్రమఃకళా
మౌళిపయిన్మదీయ మగుమానస మెంతయుఁ జిక్కె నింక నేఁ
జాలుదునయ్య యెమ్మెయిభుజంగవిభూషణునిం దొఱంగఁగన్.

వ. అని జయావిజయలం గనుంగొని యపాంగంబులఁ గెంపు
గదుర నీబ్రహ్మచారి శంకరుని గుఱించి యింకను వంకర

1. ముదిగొడ్డు; ముదిరొంద. 2. ఈపద్యము కొన్నిప్రతులఁ గాన
రాదు. 3. వడుగ. * మెచ్చాయెఁ జువ్వె.

కొంకరమాటలాడ నుంకించుచున్నవాఁ డితని మెడవట్టి
నూకుం డని పల్కె కోపావేశంబున. 34

చ. జిలుఁగగువల్కలాంచలముచె న్నయి చన్నులమీఁదజాఱఁగా
నలుకఁ దుషారశైలసుత యవ్వలిమో మయి నాలుగేన్పదం
బులు సని భ్రూకుటీకుటిలముగ్ధలలాటము ఖేందుబింబ మై
మలఁగికనుంగొనెన్ భుజంగమండనుఁ[1]డై నశరద్విజోత్తమున్.

శా. సాక్షాత్కారముఁ జెంది నప్పుడు గిరీశానుండు ధాత్రీధరా
ధ్యక్షాపత్యముఁ బ్రేమనిర్భరకటాక్షాలోకన ప్రౌఢిమన్
వీక్షించెన్ దరళాక్షియు న్నమున వ్రీడాప్రమోదక్షమా
దాక్షిణ్యంబులు సందడింప నిలిచెం దత్సన్నిధానంబునన్. 36

చ. అప దగునీతపమ్మునకు నమ్ముడువోయితి నేలుకొమ్ము నీ
వరపుడ నంచు శూలి ప్రియవాక్యములం దగ గారవింపఁగా
ధరణిధరేంద్రనందన యుదగ్రతపోమహనీయవేదనా
భర మఖిలంబు వీడ్కొలిపి భావమునం బరితోష మందుచున్.

వ. జయవిజయ లను ప్రాణసఖులతోడం గూడ మాతండ్రి హిమ
వత్పర్వతేంద్రుండు దేవరకుఁ బ్రమాణీకరింపం బాత్రం
బయ్యెను. కన్యకం బితృపరాధీన నగుట దేవర చిత్తంబున
నవధరింపవలయు నని విన్నపంబు సేయించిన. 38

తే. అమృతకరమౌళి యవ్వుఁ గాక యనుచుఁ బలికి
వేడ్క గిరిరాజనందన వీడుకొలిపి
తారగిరి కేఁగి దివ్యచిత్తమునఁ దలఁచె
సప్తమునుల నరుంధతీసంయుతముగ. 39

---

1. నక్రపట ద్వి; డై నజరద్వి.

శా. ఆస ప్తర్షు లరుంధతీసహితు లై యాకాశమార్గంబునన్
భాసందోహము సూర్యచంద్రరుచులన్ భంజింపఁగా డిగ్గి కై
లాసస్థానముఁ జేరవచ్చి కని రుల్లాసంబునన్ హేమపీ
ఠాసీనుం డయి దేవత ల్గొలువ రాజై యున్న శ్రీకంఠునిన్.

మ. పదియార్వన్నె పసిండివల్కలమునన్ భాసిల్లుముత్యాలజ
న్నిదముల్ రత్నమయాక్షతంబులును మాణిక్యంపుఁబాత్రం
బునన్, జడు రొప్పన్ ధరియించి యల్పధరణీజాతంబులన్
బోలెఁ గన్పట్టెదరన్ నిల్చినదివ్యసంయముల సంవీక్షించి సం
భావనన్. 41

సీ. ఆకాశగంగలో నఘమర్షణస్నాన
మహరహంబును జేయునట్టివారిఁ
బ్రస్థాపితాశ్వాచే భానుమంతునిచేత
గురుభావమున మ్రొక్కుఁ గొనెడివారి
[1]నంత్యకాలమ్మునయం దుర్విత్తోఁగూడ
నుదధి[2]లోపల మున్గకున్నవారి
సర్గశేషమునకై సాహాయ్య మొనరించి
పరమేష్ఠిచే మెచ్చుఁ బడయువారి

తే. గగనమును లేమపుర వారికట్టెదురన
పతిపదంబులపై దృష్టి భక్తి నిడిన
దివ్యచరిత నరుంధతీదేవిఁ జూచి
సమ్మదము నొందె కందర్పశాసనుండు. 42

తే. అంధకారి యరుంధతి నాదరించె
గౌరవంబున భేదంబు కలుగకుండఁ

1. ఆదిసూకరదంష్ట్రయం. 2. వెల్లిమునుంగ.

బెద్దవారికి స్త్రీప్రుంవిభేద మేల
మానవీయంబు పుణ్యకర్మంబుగాక. 43

క. ఆఋషులఁ జూడ శివునకుఁ
దారపరిగ్రహము వెంటఁ దద్దయుఁ దగిలెఁ
దారపరిగ్రహమే కద
సారపుధర్మముల కెల్ల సాధన మరయన్. 44

ఉ. పర్వతసార్వభౌముసుతపై ననురాగము సంప్రహాసమై
శర్వుని చిత్తవృత్తి కొనసాగుచు నుండుట కానవచ్చెఁ బూ
ర్వపుఁదపఃప్రభావ మది వెలుఁగొందుచు నున్న యనంగుఁడెంత
యుఁ, నిర్వృతిఁ జెందె నా తనమనీతి [1]ఫలించి కతంబు వచ్చినన్. 45

వ. అప్పుడు సప్తఋషులు హర్ష వినయభక్తిశ్రద్ధావిశ్వాసతాత్పర్యంబులు మనంబునం బెనఁగొనంగఁ గేలుదోయి మొగిచి ఫాలభాగంబునం గీలించి కంటకితకపోలభాగులై దేవా! యింతకాలంబునకుం గదా మా తపోదానాధ్యయనయజ్ఞవ్రతాది ధర్మంబులు ఫలియించె. భువనాధ్యక్షుండవైన నీవు మనోరథాగోచరంబైన మన్ననం జేసి మనో విషయంబున మన్నించితి వింతకంటెను భాగ్యంబు గలదే? యెవ్వాని చిత్తంబున నీవు వర్తింతువు వాఁడు కృతార్థుండు గదా! నీచిత్తంబున వర్తించు మాకృతార్థత్వంబు వేఱె వర్ణింప నేల? సోమార్క స్థానంబులకు నెక్కువ యైన చక్కి సంచరింతు రనుకీర్తిస్ఫూర్తి దేవర మాకుం గృపసేసిన యీ సంస్మరణానుగ్రహంబునం జేసి యినుమడించె. భవత్సంభావనావిశేషంబునయంద మాకు బహుమానంబు ప్రత్యయంబు

1. ఫలించుతపంబు పండినన్.

నయ్యె. యుష్మదనుధ్యానసంభవం బగు ప్రమోదభారంబు మాయంతరంగములయం దంగీకరించుటకు సకలభూతాంత ర్యామి వగు నీవ ప్రమాణంబు. మాటలు వేయు నేటికిఁ [1]నంతికోపస్థితుల మైనమమ్ము నేపనిపంపునఁ దలంచితిరో యానతిం డనుటయు. 46

చ. లలితజటాకిరీటసదలంకృత మైనశశాంక రేఖ కో
మలరుచి దంతదీధితిసమాజముతోఁ [2]బాదలంగఁ జేయుచుర్
బలికె లలాటలోచనుఁడు ప్రస్ఫుటభంగి మునివ్రజంబుతోఁ
దొలకరిమేఘఘోషములతోఁ బురణించు సమంచితధ్వనిన్.॥

తే. ఎఱుఁగుదురు కాదె మీరు నాహృదయవృత్తి
నాకొఱకు నేన వర్తింతు నేకృతులను
మన్మహామూర్తు లెనిమిది మానులార
భువనరక్షాప్రయోజనంబునక కాదె. 48

తే. విప్రకృతు లైనయబ్బందివేల్పు లెల్ల
మనఁగఁ గోరిరి సేనాని మత్ప్రసూతి
ననఘులార! తృష్ణాతుర లైనవారు
వారివాహంబు ఘనవృష్టిఁ గోరినట్లు.॥ 49

వ. ఏతదర్థంబ పార్వతిని ధర్మపత్నిఁగా నపేక్షించుచున్నవాఁడ. మాకొఱకు మీరు హిమాచలంబునకుం బోయి యక్కా ర్యంబు సంఘటింపవలయు. యుష్మత్సంఘటితంబు లైనసంబం ధముల కెన్నండును వికారంబు పుట్టనేర దభ్యున్నతుండును స్థితిమంతుండును వసుంధరాభారధూర్వహుండును నగునద్ధ రాధరసార్వభౌముండు సంబంధబాంధవార్హుండు.కన్యార్థంబ యిటు ప్రవర్తింపుఁడీ భంగినాడుండని మీకు మతిప్రవా

1. ఁజెంతికోపస్థితుల. 2. బొదవంగ.

నంబు సేయంబనిలేదు. భవత్ప్రణిహితంబులైనపురాణాగమాదులు గదా లోకవ్యవహారంబులకు నిదర్శనంబులై యుండు. నీయరుంధతీదేవియు నీకార్యంబునకు సహాయ కాఁగలదు. విశేషించి వివాహశోభనకార్యంబులయందుఁ బురంధ్రీజనంబులకుఁ జనవుచెల్లు నిది శుభముహూర్తం బిప్పుడ కదలి యోషధిప్రస్థపురంబునకుం జనుండు. కైలాససానుప్రదేశంబులఁ బునస్సమాగమం బగుంగాత మని శంభుండు విస్రంభగంభీరంబుగా నానతి యిచ్చిన. 50

చ. అతఁడు సమస్తసంయమిజనాద్యుఁడు శైలసుతాపరిగ్రహో
ద్యతుఁ డయి యుండఁగా సురమహర్షివరేణ్యులు ప్రాక్తన
ప్రజాపతులు తదాదిగా హృదయపంకరుహంబులతోఁ బరిగ్ర
హ, వ్యతికరసంభవం బయిన యచ్ఛపులజ్జ పరిత్యజించుచున్.

వ. మహాప్రసాదం బని యంబరమార్గంబున హిమవంతంబు డాయం జని. 52

తే. గగనమున నుండి డిగ్గి సత్కారయుక్తి
వెలిఁగె హిమపర్వతాంతరస్థలమునందు
నిర్మలం బైననిధిలోని నీడఁ దోఁచు
నిందుబింబంబులనుబోలి ఋషిగణంబు. 53

శా. పాదన్యాసములన్ ధరిత్రి పరికంపంబొంద నత్యంతస
మ్మోదంబున్ భయభక్తులున్ మనమునన్ ముట్టంగ శైలేం
ద్రుఁ [1]డం,భోదాధ్వంబుననుండి డిగ్గినమహాపుణ్యాత్ములన్
సర్వాలో, కాదిశ్రేష్ఠుల వే యెదుర్కొనియె నర్ఘ్యపూర్ణ
హస్తాబ్జుఁ డై. 54

1. డంభోదాకారముతోడి.

తే. ధాతుతామ్రాధరుఁడు దేవదారుభుజుఁడు
సానువక్షస్స్థలుఁడు వటస్కంధుఁడైన
మంచుగుబ్బలిరాజు సంభ్రమముతోడ
ఋషిసమూహంబు నతిభక్తి నెదుఱుకొనియె. 55

సీ. విధిమార్గ మొక్కింత వీసరవోకుండ
నర్ఘ్యపాద్యాదిక్రియాకలాప
మాచరించి వినిర్మలాచారసంపన్ను
లగునమ్మహర్షుల నాదరమున
నతఃపురానకు నల్లఁ దోడ్కొని పోయి
క్రమముగా నుచితాసనముల నునిచి
స్వాగతకుశలవార్తానుపూర్వకముగ
నతిగభీరప్రస్ఫుటాక్షరముల

తే. వారితో నిట్టు లనియె నమ్మేరుసఖుఁడు
గాఢవినయావనతపూర్వకాయుఁ డగుచు
హస్తయుగళంబు మొగిచి సంప్రార్థనమున
యావదర్థ పదం బగునట్లు గాఁగ. 56

తే. అపయోదసముద్భవం బైనవాన
యనధిగతపుష్పజాలకం బైనఫలము
పుణ్యనిధులార! నాగృహంబునకు మీరు
[1]తలఁపుగానితలంపుగాఁ దారసిలుట. 57

క. రెంటను నేఁ బావనుఁడను
వింటిరె మునులార! మీపవిత్రాంఘ్రులు న
న్నంటుట మదీయమూర్ధము
వెంటంగా నభ్రగంగ వెల్లిపిరియుటన్. 58

---

1. దయఁదలంచి రాఁదలఁపు నాతలఁపుగాక; తలఁపుగాని తలంబుగా.

సీ. స్థావరం బగుమేను పావనత్వముఁ జెందె
భవదీయపాదసంస్పర్శనమునఁ
గడఁగంటి నాజన్మ [1]కల్మికృతార్థతఁ
గన్నులారఁగ మిమ్ముఁ గానఁబడసి
యుష్మత్కృపాసముభ్యుదితసంతోషంబు
నిండి ధైవాఱె నా నెమ్మనమున
మీతేజమున [2]నాదుమేనిలోఁ దహతహ
కలుషాంబుపటలంబు గ్రాఁగి పోయె
తే. ననుఁ గృతార్థునిఁ జేయఁ బావనునిఁ జేయఁ
బరమపుణ్యునిఁ జేయ సంపన్నుఁ జేయఁ
దలఁచి యేతెంచితిరి గాని తక్కఁగలదె
కార్య మానతి యిండార్యవర్యులార! 59

మ. అని పర్జన్యకఠోరగర్జ కెనగా నాడంబరాటోపముం
జెనయం బల్కఁగభీరనిస్వనమునన్ శీతాచలేంద్రుండు ప
ల్కిన నందందఁ బ్రతిధ్వనుల్మణిగుహాగేహాంబులం దుండఁగా
నినుమార్పల్కినరీతిఁ దోఁచెనపు డూహింపన్ మునిశ్రేణికిన్.

వ. అప్పు డంగిరసుం డంపజే మునుల యనుమతి నప్పర్వతేంద్రున
కి ట్లనియె. 61

క. సర్వము సంపన్నం బగు
నుర్వీధరసార్వభౌమ యుల్లము సీకున్
సర్వోన్నతంబు గాదె య
ఖర్వము లగునీమహాశిఖరములభంగిన్. 62

1. కలికృతార్థతఁ బొంద. 2. నిండు.

వ. చరాచరభూతజాలంబులకు నాధారుండ వగునిన్నుం బురాణ బ్రహ్మవాదులు విష్ణుం డని స్తుతింతురు. సప్తపాతాళభువన గోళమూలాధారంబ వగునీవు భూభువనంబు భరియింపని నాఁడు భుజంగమశేఖరుండు మృణాలపేశలం బగుఫణామండ లంబున నిడి భరింప సమర్థుం డగునే? సత్పావనంబులును నానేతుసముద్రావనిచిహ్నంబులును నగు నీసలిలప్రవాహం బులు భవత్కీర్తితీర్థంబులుంబోలి భువన పావనంబులు. తిర్య గూర్ధ్వాధరస్థానంబు లాక్రమించి త్రివిక్రమావతారంబున విరాడ్రూపంబు వహించిన విష్వక్సేను ననుకరించెదవు. నీకు నితరపర్వతంబులకును సాటియే. ఇది యిట్లుండనిమ్ము. మేము వచ్చినకార్యంబు సావధానుండ వయి యాకర్ణింపుము. 63

సీ. ఏవేల్పులకు లేనియీశ్వరశబ్దంబుఁ
దాల్చు నెవ్వఁడు సుధాధాముతోడ
నవనిప్రధానంబు లైనయంగంబుల
నవరించు నెవ్వాఁడు సకలజగము
నేకతంబున వసియించి యెవ్వనిఁ గంద్రు
యోగీశ్వరేశ్వరుల్ యోగదృష్టి
నెవ్వనిపదము సూక్ష్మేక్షుబుధులు పున
రావృత్తిశూన్యక మంద్రు తెలిసి
తే. యతఁడుశంభుండువిశ్వలోకైక సాక్షి
యనఁగఁ బర్తెంచినాఁడు నీయనుఁగుఁగూఁతు
నిమ్ము పెండిలిపెద్దల మేము మీకుఁ
దుహినగిరిరాజ! భాగ్యవంతుండ వైతి. 64

సీ. త్రైలోక్యమునకుఁ జంద్రకళాధరుఁడు తండ్రి
తల్లి యాఁగాక యీతలిరుఁబోఁడి
హరునకు మ్రొక్కి యనంతరం బమవ లీ
కుటిలకుంతలకు మ్రొక్కుదుపగాక
యీతలోదరి నిచ్చి హితబాంధవంబున
నగుదుగాక గురుండ వఖిలపతికి
నీరాజబింబాస్య కారణంబుగ నద్రి
కులము దేవకులంబుఁ గలియుఁగాక

తే. తగినవరునకుఁ గన్యకా దాన మిచ్చు
నంతకంటెను మఱి భాగ్య మన్య మేది
తల్లిదండ్రుల కఖిలభూధరవరేణ్య!
సకలయజ్ఞాంగ సముదాయజన్మభవన! 65

తే. *దాతవఁట నీవు మేము సంధాతల మఁట
గారవపుఁ బెండ్లికూఁతురు గౌరి యంట
శంభుఁ డఁట పెండ్లికొడుకు కిదిసంప్రదాయ
మభినుతింపఁగఁదగుఁ బర్వతాగ్రగణ్య! 66

మ. అని దేవర్షి బహుప్రకారమధురవ్యాహారసందర్భముం
బనిగొంచుండఁగఁ దండ్రిపార్శ్వమున సద్భావంబు లజ్జాభరం
బును మౌగ్ధ్యంబును దోఁప నమ్రవదనాంభోజాత యై
యల్లనల్లన లెక్కించుచు నుండెఁ బాణి నవలీలాపద్మపత్రంబు
లన్. 67

తే. భూమిధరరాజు సంపూర్ణకాముఁ డయ్యె
ముదముతో మేనకాదేవి మొగము సూచి

*దాతవటె...మటె, గౌరియట్టె...శంభుఁడటె.

కన్యకాదానవేళలఁ గలదు చనవు
క్షితి గృహస్థులకంటె సద్గేహినులకు. 68

వ. అనంతరంబ తన కూర్మికన్యం జూచి హిమవంతుండు. 69

సీ. రావమ్మ తల్లి! సర్వజగచ్ఛరణ్యున
కమృతాంశుమౌళికి నైతి భిక్షు
యర్థులై వచ్చినా రాదిమబ్రహ్మలు||
ఘన పుణ్యరాసులు గగనమునులు
పరమపతివ్రతా పరిషచ్ఛిరోమణి
యదె యరుంధతి త్రిలోకైకవినుత
నీవు కారణముగ నెఱయంగ సిద్ధించె
భాగ్యంబు గృహమేధి ఫలము నాకు

తే. ననుచు మ్రొక్కించె ఋషులకు నందఱకును
నబ్జభవుకోడలికిఁ దుషారాద్రినాథుఁ
డవధరింపుఁడు శివునియర్ధాంగలక్ష్మి
ప్రణుతి యొనరించె మీ కని పల్కె నగుచు. 70

తే. ఈప్సితార్థక్రియాసము పేతుఁ డైన
శైలపతిమాట కందఱు సంతసిల్లి
ప్రణుతి యొనరించి యంజలిపాణి యైన
గౌరి నాశీర్వదించిరి గగనమునులు. 71

వ. అనంతరంబ యభిలషితవరసంప్రాప్తిసముపజాత కుతూహల
యగు నాహంసగమన నరుంధతి తనతొడలమీఁదఁగూర్చుం
డఁబెట్టుకొనియె. మునులును వినిశ్చితకార్యులై వివాహతిథి
నేఁటికి నాలవనాఁ డని ముహూర్తనిశ్చయంబు నేసి సారుంధ
తీకులై హిమాచలంబు నామంత్రించి చని విశుద్ధం బైన

కార్యార్థంబు విన్నవించి యమ్మహాదేవుం డనుప నిజస్థానంబుల
కరిగిరి. పశుపతియు నెట్టకేలకు దివసత్రయంబు గడపుచుండె
నట యోషధీప్రస్థపురంబునందు. 72

తే. ఓషధీనాథుఁ డభివృద్ధి నొందుచుండఁ
దిథికి జామిత్రగుణము సంధిల్లుచుండఁ
బర్వతేంద్రుండు సమువేతబాంధవుండు
పుత్రికోద్వాహకళ్యాణమునకుఁ దొడఁగె. 73

తే. నవశుభారంభ సంవిధానముల నపుడు
కౌతుకవ్యగ్రకాంతానికాయ మగుచు
నోనుపమసూ్ఫర్తిసానుమంతునిపురంబు
సకలమును నొక్కయిలువోలె సంభ్రమించె. 74

సీ. సంతానకద్రుమచ్ఛాయాసమాకీర్ణ
రాజవీథీపరిభ్రాజితంబు
ధవళ చీనాంశుకోత్తమసమాకల్పిత
మహనీయతరకేతుమండనంబు
సమధిక స్తంభకాంచనతోరణావళి
మేళనోత్తేజిత మిహిర దీప్తి
ప్రతిగృహద్వారపర్యంతసందానిత
సుమగుచ్ఛమాలికాసుందరంబు

తే. గరుడగంధర్వకిన్నరఖచరయక్ష
సిద్ధవిద్యాధరాంగనా శ్రేణిభరిత
మఖిలలోకవిలోచనహర్షకరము
రాజితం బయ్యె నోషధీప్రస్థపురము. 75

ఉ. ఎండలు గల్గినం గలుగనీ హిమభూధరచక్రవర్తికిన్
నందను లవ్వివాహపు దినంబులలో సుమకోటిమీఁదఁ బూ
ర్ణేందునిభాస్యమీఁద హరిణేక్షణమీఁద విశిష్టదృష్టి నా
నందము గల్గియుండెను మనంబున మేనక పొంగె నత్తఱిన్.

గీ. అంకముననుండి యేతెంచె నంకమునకు
మండనం బూడ్చి ధరియించె మండనంబు
ప్రేమబంధంబు సంభిన్నభిన్నమయ్యె
బంధులకు గౌరియం దొక్కపగిది నుండె. 77

వ. మైత్రముహూర్తంబున నుత్తరఫల్గునీనక్షత్రంబునకుం జంద్ర
యోగంబు గలుగుచుండఁ బతిపుత్రవంతు లగునమ్ముత్తైదువ
లమ్మత్తకాశినికి శృంగారంబు సేసి రపుడు. 78

తే. గౌరసిద్ధార్థవినివేశకలిత మగుచుఁ
దరుణదూర్వాప్రవాళసంభరిత మగుచు
నాత్మరక్షాశిలీముఖం బగుచు నపుడు
బాల కభ్యంగనైపథ్య లీల యమరె. 79

క. బంగారుకంకపత్రముఁ
గెంగేల ధరించి యొప్పె గిరినందన య
భ్యంగముతఱి భాస్కరకర
సంగత యగువిదియనాఁటిశశికళవోలెన్. 80

సీ. కమనీయలోధ్రకల్కంబునలుంగున
నభ్యంగతైలంబు నపనయించి
యాశ్యామమైనకాలాగరుద్రవమున
నంగరాగాలేప మాచరించి

కస్తూరి పునుఁగును గంధసారంబును
సంపంగినూనెయు సంతరించి
యభిషేకవిధియోగ్య మగుమడుఁగొల్లియ
నిర్ణాభిబిలముగా నెఱికి గట్టి
తే. చలువనెల వైన ముత్యాలచవికెలోనఁ
బృథులమాణిక్యశశికాంతపీఠియందుఁ
బదియునార్వన్నెపసిఁడికుంభములనీట
జలకమార్చిరి గౌరికిఁ జంద్రముఖులు. 81

వ. మంగళస్నానవిశుద్ధగాత్రియు గృహీతప్రత్యగ్రమనీయవసనయు నై ప్రఫుల్లకాశ యగు శరత్కాలవసుంధరయుంబోని పార్వతిం దత్ప్రదేశంబులనుండి మణిస్తంభచతుష్టయాభిరామంబును వితానవంతంబును నగు కౌతుకవేదిమధ్యంబునకుం దెచ్చి నెచ్చెలు లలంకరింపం దొడంగి రప్పుడు. 82

తే. అగరుధూపంబు సంపూజితార్ద్రభావ
మంతరన్యస్తకుసుమమాల్యము తదీయ
మలిమనోజ్ఞంబు ధమ్మిల్ల మలరుఁబోఁడి
యిప్పుపూదండఁ గైసేసె నెలమినొర్తు. 83

తే. కలితగోరోచనాపత్త్రకములతోడఁ
గరము విలసిల్లె నీహారగిరితనూజ
చక్రవాకపదాంకితసైకతములఁ
గరము విలసిల్లునాకాశగంగవోలె. 84

తే. తుమ్మెదలతోడఁ గూడినతమ్మివోలె
జలదరేఖాయుతం బైనచంద్రుపగిది

కస్తూరి పునుఁగును గంధసారంబును
సంపంగినూనెయు సంతరించి
యభిషేకవిధియోగ్య మగుమడుఁగొల్లియ
నిర్ణాభిబిలముగా నెఱికి గట్టి

తే. చలువనెల వైన ముత్యాలచవికెలోనఁ
బృథులమాణిక్యశశికాంతపీఠియందుఁ
బదియునార్వన్నెపసిఁడికుంభములనీట
జలకమార్చిరి గౌరికిఁ జంద్రముఖులు. 81

వ. మంగళస్నానవిశుద్ధగాత్రియు గృహీతప్రత్యగ్రమనీయవసనయు నై ప్రఫుల్లకాశ యగు శరత్కాలవసుంధరయుంబోని పార్వతిం దత్ప్రదేశంబులనుండి మణిస్తంభచతుష్టయాభిరామంబును వితానవంతంబును నగు కౌతుకవేదిమధ్యంబునకుం దెచ్చి నెచ్చెలు లలంకరింపం దొడంగి రప్పుడు. 82

తే. అగరుధూపంబు సంపూజితార్ద్రభావ
మంతరన్యస్తకుసుమమాల్యము తదీయ
మలిమనోజ్ఞంబు ధమ్మిల్ల మలరుఁబోఁడి
యిప్పుపూదండఁ గైసేసె నెలమినొత్తు. 83

తే. కలితగోరోచనాపత్రకములతోడఁ
గరము విలసిల్లె నీహారగిరితనూజ
చక్రవాకపదాంకితసైకతములఁ
గరము విలసిల్లునాకాశగంగవోలె. 84

తే. తుమ్మెదలతోడఁ గూడినతమ్మివోలె
జలదరేఖాయుతం బైనచంద్రుపగిది

ఫాలమునఁ గుంతలంబు నేర్పఱచినపుడు
నెలవుగాఁ దోఁచె గిరికన్య నెమ్మొగంబు. 85

వ. మఱియు నొక్కసైరంధ్రి లోధ్రకషాయరూక్షంబును గోరోచనాక్షేపనితాంతగౌరంబునగు నీహారగిరికన్యకాలలామంబు కపోలభాగంబునం బరాగలాభంబు సంధిల్లఁ గర్ణావతంసంబుగాఁ గాయజప్రరోహణంబుఁ గీలించె; నొక్క చంచలాపాంగి మంచుంగొండరాచూలియధరప్రవాళంబు కించిన్మధూకచ్ఛవిమృష్టరాగంబుఁ గావించె; నొక్క యిందుబింబానన యంబికచరణాంబుజంబులఁ గ్రొత్తలత్తుక హత్తించె; నొక కిసలయపాణి చరణపల్లవంబుల ఫాలలోచనుకిరీట బాలేందుని ముట్టు మని నెట్టుకొని దీవించె; నొక్క శాతోదరి కళిందసుతాజాత నీలోత్పలపలాశకాంతిమంతంబు లైనహిమవంతు ముద్దుంగూఁతు నిద్దంపువెడంద సోగకన్నులం గాలాంజనంబు మంగళార్థంబుగా రచియించె; నప్పుడు కుసుమంబులతోడ లతయును నక్షత్రగ్రహతారకంబులతోడ రాత్రియును గలహంస సందోహంబుతోడ మందాకినియుం బోలె దివ్యాభరణంబులతోడం గూడి పార్వతి సర్వలోకనయనోత్సవకర యయ్యె నయ్యవసరంబున. 86

చ. ద్రవమయి యున్న క్రొత్తహరితాళమనశ్శిలలం గరంచి పల్లవమునఁ దోఁచి మేనక యలంకరణం బొనరించె గౌరికిన్
నవనవపత్రభంగరచనాకలనంబున మంగళార్థ మ
త్యవిహతలీల రత్నముకురామలకోమలగండమండలిన్. 87

తే. దంతతాటంకమండనోద్భాసి యైన
ముద్దుఁగన్నియయాననాంభోజ మెత్తి

తీర్చి రచియించె మేనకాదేవి రక్తి
మలయజంబునఁ గళ్యాణతిలకరేఖ. 88

వ. ప్రమదస్తనోద్భేదనం బాదిగా నెయ్యది ప్రతిదినప్రవర్ధితం బయ్యె నది మనోరథంబు ఫలియింప వివాహదీక్షాతిలకంబు లలాటంబునం దీర్చి యధిష్ఠానాంతరసన్నివేశం బై ధాత్రీ ప్రతిసార్యమాణం బైన [1]పూర్ణకౌతుకహస్తసూత్రంబు బంధించి మేనకాదేవి బాష్పాకులలోచన యయ్యె నప్పుడు నవఫేనపుంజ యగు దుగ్ధాబ్ధివీచిపోల్కిఁ బట్టుపుట్టంబు గట్టి చెలువారు నాసరోరుహాక్షి కులదేవతలకు మ్రొక్కి ముత్తైదువల కభివాదనంబు సేసి కళ్యాణమండపమ్మునం దఖిలపరివారపరివృతయై సింహాసనంబుమీఁదం గూర్చుండి మహోక్షలాంఛనునాగమనంబుఁ బ్రతీక్షించుచు నుండె నంత. 89

సీ. బ్రాహ్మి సంపాదించె భసితాంగరాగంబు
మాహేశి రుద్రాక్షమాలఁ గూర్చెఁ
గౌమారి నెలఁచి భిక్షాకరోటిక యిచ్చె
వైష్ణవి తోలుదువ్వలువ మడిఁచెఁ
వారాహి కెంగేల గారాపుటిత్తికి
గై సేసి మణిమయాకల్పపఙ్క్తి
నింద్రాణితోఁ గూడి హేరాళముగ
గ్రుచ్చెఁ జాముండ హస్తభూషావ్రజంబు
తే. నాడి కాలంబు సతిఁ బెండ్లియాడఁ బోవు
నవసరంబున నెబ్బంగి నవదరించె

1. యూర్ణా.

దివ్యశృంగార మబ్భంగి దేవదేవుఁ
డవధరించెను సమ్మోద మావహిల్ల. 90

సీ. భసితంబు కర్పూరపాళికస్తూరికా
భరితాంగరాగసంపద వహించె
పచ్చియేనుఁగుతోలు పసిఁడికమ్ముల
పట్టుపచ్చడం బనెడివిభ్రమముఁ దాల్చె
భుజమధ్యమునఁ గ్రాలు భోగిభోగంబులు
తారహారములచందంబు నొందె
చికిలించు నెఱగంటి చిగురుమోడుపు
డెప్ప హరితాళతిలకంబు గరిమ వడసె

తే. దినమునందును వెన్నెల దీటుకొనఁగ
శైశవంబున విగతలాంఛనతఁ జెంది
చాల నొప్పారుసుకుమారచంద్రరేఖ
తనకుఁ దాన చూడామణిత్వము వహించె. 91

వ. ఇవ్విధంబున గంగాధరుండు సమాసన్నగణోపనీతం బైన ఖడ్గంబున నీడఁ జూచి నంది భుజావలంబి యై శార్దూలచర్మపిహితపల్యాణబంధం బగువృషభంబును కైలాసశిఖరంబుం బోలె నారోహణంబు సేసి బ్రాహ్మి మొదలయిన మాతృకలును గపాలాభరణ యైన భద్రకాళియు భృంగిరిటనికుంభధర భద్రకాళప్రముఖ ప్రమథపరివారంబునుం బరివేష్టింప భూతబేతాళ శాకినీడాకినీగణంబులు మంగళవాద్యంబులు మొరయింప త్రయస్త్రింశత్కోటిదేవతాసమూహంబులు గొలువ సహస్రరశ్మి ధవళాతపత్రంబు ధరియింప గంగాయమునలు వింజామర లిడ నుభయపార్శ్వంబుల నిజవాహా-

నారూఢులై హరివిధాతలు వేత్రహస్తులై తలంగుండు
పాయం దొలంగుం డనుచు సందడి నెడఁ గలుగఁజేయఁ గల
హాళనతుంబురులును విశ్వావసువులును హాహాహూహూవు
లును త్రిపురవిజయాదివిద్యాధరులును త్రిపురవిజయాది
కంబు లుగ్గడించుచుండ సప్తర్షు లరుంధతీసహితంబుగా
మంగళద్రవ్యంబులు సంతరించుకొని నడవ నాకాశమార్గం
బునం గోవృషవాహనంబులఁ దోలుచు జలధరంబులఁ
[1]బొలయించుచుఁ జామీకరకింకిణీక్వాణంబులు సెలంగ
ముహూర్తంబునకు నగేంద్రగుప్తం బగునోషధీప్రస్థపురం
బునకుం జని తదీయోపకంఠంబున డిగ్గిన. 92

మ. వనగంధద్విపరాజి నెక్కి యధికవ్యాయామవిస్ఫారసం
హననుల్ బంధులు మేదినీధరము లవ్యాక్షేపసంబోధముల్
మనముల్ నిండఁగఁ దోడరాఁ ద్రిజగతీమాన్యుండు ధీరుం
డెదుర్కొనె నీహారగిరీశ్వరుండు సుమనఃకోదండ సంహారునిన్.

వ. ఇట్లెదుర్కొని తుషారగిరీశ్వరుండు మేనకాదేవి పసిండి
పాత్రంబుల జలంబు వోయ సురాసురకిరీటమణిశాణోత్తేజి
తంబు లగుపురాసురాంతకుని పదంబులు గడిగి కన్యాదానం
బొనరించె. 94

సీ. ....

....

....

....

....

తొలిక్రొత్తవలిపంపుదోయిఁ గట్టి

1. పొలయించుచోఁ.

కల్యాణ మంగళగానధ్వనులతోడ
భవుఁడు వధూసమీపమున కేఁగె

తే. పట్టుతెఱచీరెచాటున బ్రహ్మమంత్ర
వాదపూర్వముగాఁ దలంబ్రాలు హస్త
కమలములు దోయిలించి శ్రీకంధరుండు
గౌరిశిరసునఁ బూన్చెను కౌతుకమున. 95

వ. పార్వతీదేవియు బంధుజనోపదేశంబునం గాలకంధరు శిరం
బున ముత్యాలప్రాలు నించె ననంతరంబ. 96

సీ. చెట్టవట్టించిరి శ్రీకంఠు నుమబోఁటి
బోటి కత్తియలింపు పొలుపు మీఱఁ
గూర్చుండఁబెట్టిరి కుసుమకోదండారిఁ
బార్వతిదేవిని భద్రపీఠి
హోమకుండము నిల్పె హేమపీఠికమీఁదఁ
దివిరి యరుంధతీదేవి కడఁక
నాపుణ్యదంపతు లఖిలలోకములకు
నొనరించి రవలోకనోత్సవంబు

గీ. యజ్ఞపురుషున కఖిలలోకార్చితునకు
సప్తజిహ్వున కంబికా చంద్రధరులు
భక్తితోడఁ బ్రదక్షిణప్రక్రమములు
సంఘటించిరి పరమేష్ఠిశాసనమున. 97

వ. ప్రదక్షిణప్రణామంబున నామిథునంబు విభావసు నారాధించు
నపుడు మేరువునకుఁ బ్రదక్షిణంబు సేయు నహస్త్రియా
మంబు ననుకరించె. సమిద్ధజ్వాలం బైన యనలంబునందు
దాక్షాయణి లాజమోక్షం బొనరించి ధ్రువదర్శనావసానం

బునఁ దుషారగిరికన్యకాశంకరులు సంకల్పసిద్ధివడసిరి. నిర్వ ర్తితపాణిగ్రహణమహోత్సవులై భవానీభర్గులు భక్తిభావనా వశంవదులై బ్రహ్మాసనాసీనుం డగుపితామహునకుం బ్రణ మిల్లిరి. చతురంతవేదికామధ్యాధ్యాసీనులై పార్వతీసర్వ జ్ఞులు లౌకికం బైనయార్ద్రాక్షతారోపణం బనుభవించి రంత.

సీ. అమృతబిందువులు పై నందంద చిలుకంగఁ
బద్మాతపత్రంబుఁ బట్టెఁ గమల
కళ్యాణసమయార్హగద్యపద్యంబులఁ
గైవార మొనరింపఁ గడఁగె వాణి
రంభోర్వశీముఖ్యజంభారివనితాళి
తూర్యత్రయంబునఁ దోడు సూపె
మందాకినియును గాళిందియు నిఱుచక్కి
రమణమై వింజామరంబు లిడిరి
తే. వేళ యెఱిఁగిన మహేంద్రాదివిబుధగణము
ముకుటముల హస్తపల్లవములు ఘటించి
వేఁడుకొనిరి మహాదేవు వినతు లగుచుఁ
జిత్తసంభవునకుఁ బునర్జీవనంబు. 99

సీ. సంబంధబాంధవసదనుగ్రహమ్ముచే
నచలాధిపతిఁ జరితార్థుఁ జేసి
కందర్పుఁ బొల్లింటికంటి నున్నతుఁ జేసి
రతిదేవిహృదయవైరాగ్య ముడిపి
పెండ్లికి వచ్చినబృందారకుల నెల్ల
వివిధసంభావన వీడుకొలిపి

ప్రమథవర్గము నికుంభ ప్రధానమ్మును
బేతాళ డాకినీవితతి ననిచి

తే. కనకకలశాదిభక్త్యలంకారయుతము
భూమివిరచితశయ్యంబుఁ బుష్పమయము
నైనకౌతుకరత్న గేహంబు సొచ్చె
పార్వతియుఁ దాను నీహారభానుమౌళి. 100

వ. అనంతరంబ గంగాధరుండు భృంగిరిటవికారంబుల నిగూఢం
బుగా నవ్వించియుఁ భావసాధ్వసపరిగ్రహంబున నలరియు
నమందమందాక్షభారంబుగా రచించియు గాఢాలింగనంబు
లును నీవీబంధస్పర్శనంబులును బింబాధర చుంబనంబులును
నఖాంకుర వ్యాపారంబులును దంతక్షతవేదనా ప్రపంచితకిల
కించితంబులును వెలయ బాహ్యాంతరోత్సవంబులను సంధించి
మన్మథుం గృతార్థుం జేసి యనేకకాలంబు పరమానందంబుఁ
జెంది శతానందముకుందపురందరాదులకు హితంబుగ సుతుం
గాంచి యాంబికేయుండును గాంగేయుండును షాణ్మాతు
రుండును నను నక్కుమారునివలనఁ దారకాసురు వధియిం
పించి మహాదేవుండు లోకంబు లన్నియు రక్షించె నిది గౌరీ
కళ్యాణము. 101

క. ఈగౌరీకళ్యాణము
భోగీంద్రధరాపదానపుణ్యశ్రుతిది
వ్యాగమము దీనిఁ జదివిన
భోగము మోక్షమును గలుగు భూజనములకున్. 102

ఆశ్వాసాంతము

చ. కొమరగిరికుమారమణకుంజర చారువసంతవైభవ
క్రమసముపార్జితాభినవగంధ హిమాంబుకురంగనాభికుం
కుమఘనసారసంకుమదకుంభమనోహర గంధశాలికా
సముదయసార్వభౌమ! కవిసంఘమనోభవకల్పకద్రుమా!

క. కరదీపదానబిరుదా
భరణా! కావేరివల్లభా! సుగుణనిధీ!
సిరియాళవంశశేఖర!
హరిచరణస్మరణపరిణతాంతఃకరణా. 104

పంచచామరము.—
హరాట్టహాసమల్లికాశశాంకశంకరాచలా
మరాపగాసరస్వతీసమానకీర్తిమండలా!
కురంగనాభిగంధసారకుంకుమాదివాసనా
పరంపరావితీర్ణిశస్తభవ్యహస్తపల్లవా! 105

గద్య. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బయిన హరవిలాసం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ ర స్తు

హ ర వి లా స ము

పంచమాశ్వాసము.

శ్రీమత్కుమారశైల
స్వామికృపాలబ్ధనిత్యశాశ్వతవిభవా !
హేమాచలధీర ! ధరి
త్రీమండనచరిత ! యవచిదేవయతిప్పా! 1

వ. ఆకర్ణింపుము. 2

ఉ. గౌరి వివాహమై కుసుమకార్ముకుఁ గ్రమ్మఱలంగఁ జేసి బృం
దారకవర్గము న్నిజపదంబున కన్పి హిమాచలంబుపైఁ
బారిషదవ్రజంబు తను భక్తి భజింపఁగ నాచరించె సం
సార సుఖంబు శంకరుఁడు సంభృతనవ్యకుటుంబభారుఁడై. 3

తే. ప్రమథగణములతో మాతృసమితితోడ
నందికేశ్వరుతోడ నానందలీల
నార్యపైఁ బేర్మియెట్టిదో యద్రియింట
నిల్లటం బుండెఁ ద్రిభువనాధీశ్వరుండు. 4

సీ. జమిలిపాములతోడిసాకతం బొల్లక
సవరించు బంగారుజన్నిదములు

పచ్చయేనికతోలుపచ్చడంబుఁ ద్యజించి
గడితంపుఁబట్టుఁబచ్చడముఁ గట్టి
భస్మాంగరాగంబు పని కట్టువడఁజేసి
కస్తూరితోడ శ్రీగంధ మలఁదు
నస్థిమాల్యములపై ననురక్తి వర్జించి
రమణీయతారహారములు తాల్చు

తే. జడలు బాగడఁ జొళ్లెంబు సంతరించి
లేఁతరిక్కలరాయుఁ గీలించు నందు
మంచుగుబ్బలియింట సమ్మదము మీఱ
మనుపుఁ గుడువంగ నున్నప్డు మదనవైరి. 5

తే. ఓషధిప్రస్థపురవీథి నుబ్బియుబ్బి
హేషమాణాశ్వములపయి నెక్కియాడు
గణము లిరువంకఁ గొలిచి రాఁ గాలగళుఁడు
వృషభపుంగవువాహ్యాళి వెడలునపుడు. 6

ఉ. ఆరభటీకఠోరతరహాసు లుదంచితచంద్రహాసు లం
గారనిభాయతాక్షులు ప్రకామవిశాలమనోజ్ఞ పక్షు లా
కారధురంధరుల్ ప్రకటకంబుమనోహరకంధరుల్ జటా
ధారులు మేరుధీరులు సదాశివుసన్నిధిపారిపార్శ్వకుల్. 7

తే. వీటఁ దమకెవ్వ రెదు రని వెఱపు లేక
చెల్లుబడిఁ బ్రల్లదంబులు సేయఁబోడఁగి
రభపు లెంకలు జమునిమారంక కాళ్ల
వేశవాటీకుటీమధ్యవీథులందు. 8

క. [1]కుంభోదరపాళెమున ని
కుంభుదివాణమున భృంగి కులపతిగాఁగాఁ
గుంభోద్భవువగఁ దిరిగిరి
శంభుని[2]కింకరులు గర్వసంరంభమునన్. 9

సీ. పులికళాసంబు గప్పుదురు పాఱఁగ
మీఁద విద్యాధరాంగనావిటగణంబు
గంధర్వకామినీకాముకవ్రాతంబు
లాతాలఁ గొని మోఁది లజ్జఁ గొంద్రు
కకపాలవెలిబూదిఁ గన్నులలోఁ
బ్రామి బాధింతు రప్సరఃపల్లవకుల
గరుడభామాభుజంగప్రతానముఁ
బట్టి బాధింతు రురుయోగపట్టకముల
తే. నాగడీలు మహాధూర్తు లగుఁగాక
లుద్ధతులు గొంట్లు పలుగాకు లుదురుమిడుకు
లాకతాయులు శకులు గయ్యాళు లగుచు
నోషధిప్రస్థ మిల్లిల్లు నుడుకుచుండ. 10

వ. మఱియు నానాప్రకారంబులం బ్రమథజటాధారులు యథేచ్ఛాచారులై యోషధిప్రస్థపురంబునం క్షుద్రోపద్రవంబులు సేయుచుండ హిమవంతుం డంతయు నెఱింగి మేనకాదేవియుం దాను మంతనం బుండి యీశ్వరునితోడి పొత్తింతియ చాలు నని యాప్రొద్దు కూఁతు రావించి యి ట్లనియె. 11

1. ద్భవు. 2. కింకరు లఖర్వ.

క. కమలాక్షి యసంఖ్యాత
ప్రమథగణంబులును భూతపరిషత్తుఁ బిశా
చములుఁ మొదలగు ధూర్తుల
సమూహమును నీమగండు సంభావించున్. 12

క. భూతప్రేతపిశాచ
వ్రాతంబులు తోడు గాఁగఁ బ్రమథులు పగలుఁ
రాతిరియును నష్టావశ
జాతిప్రజలకును దుర్దశలు సంధింతుర్. 13

ఉ. వేమఱు రాత్రియుంబగలు వీథులఁ గల్పలతాప్రసూనమా
ధ్వీమదమత్తచిత్తు లయి వేలుపులేమలఁ బట్టుకొంద్రు నీ
స్వామికి నిష్టభృత్యు లగుజంగమ ముండ కపాలపాణి కా
లాముఖవీరపాశుపతలాంఛనధారులు ధూర్తవర్తనుల్. 14

క. ఈవీట నసంఖ్యావలి
ద్యావాపృథివీమహామహాత్తులకుం ద
ర్పావేశంబున ధౌర్త్యము
గావింపఁగ మాన్పఁదగదె కఱకంఠునకున్. 15

సీ. తలమీఁదిచదలేటిపరిమీలఁ దినఁ జేసు
కొంగలు చెలఁగి కొంగొంగు రనఁగ
మెడదన్నుపునుకలనిడుపేరు లొండొంటిఁ
బోరిఁబోరిఁ దాఁకి బొణ్బొణుగురనఁగఁ
గట్టినపులితోలుకడకొంగు సోఁకి
యాఁబోతుతత్తడి చిఱ్ఱుబొఱ్ఱు మనఁగ
గడియంపుఁబాములు కకపాలలో నున్న
భూతి మైఁ జిలికిన బుస్సు రనఁగ

తే. దమ్మిపూఁజూలి పునుకకంచమ్ము సాఁచి
దిట్టతనమున బిచ్చము దేహి యనుచు
వాడవాడల భిక్షించుకూడుగాని
యిట్టిదివ్యాన్నములు మెచ్చునే శివుండు. 16

వ. అను పలుకులు పలుకు నవసరంబున. 17

తే. అఖిలలోకేశ్వరుఁడు మామయాత్మలోని
విసువుఁ జారజనంబుల వేసటయును
బ్రమథగణములు సేయుధార్ష్ట్యంబు నెఱిఁగి
దాయకావని కరుగంగఁ దలఁచె నపుడు. 18

వ. ఇట్లు తలంచి నందివాహనారూఢుండును గతిపయప్రమథపరి
వారపరివృతుండును నై మామ వీడుకొనక గౌరికిం జెప్పక
నభోమార్గంబునఁ దత్పర్వతైక దేశస్థితం బగు దేవదారు
వనంబుం బ్రవేశించె నప్పర్వతం బెట్టి దనిన. 19

సీ. వృద్ధకచ్ఛపరాజువీఁ పంఘ్రిపీఠంబు
సురతరంగిణి[1] వెల్లి శిరసుపాగ
మహిమండలమునకు మానదండము మేను
పూర్వాపరాబ్ధులు పొసగుటిండ్లు
కాత్యాయనీదేవి కన్యకారత్నంబు
బేసికన్నులవేల్పు పెండ్లికొడుకు
పాలనీయ మశేషశైలసామ్రాజ్యంబు
యాగహవిర్భాగ మోగిరంబు

తే. మాల్యవన్మేరుకైలాసమలయసహ్య
గంధమాదనమందరక్రౌంచవింధ్య

1. వెల్ల.

భూధరంబులు చుట్టాలుపొగడఁ దరమె
సకలగుణధాముఁ బర్వతసార్వభౌము. 20

క. అందు విహరించుఁ గాంచన
కందరమందిరములందుఁ గౌతుక మొప్పన్
బృందారకమిథునంబులు
కందర్పవిహారములఁ బగల్లును రేలున్. 21

ఉ. ఎంచి నుతింప శక్యమె యహీశ్వరునంతటివానికైన ర
త్నాంచితరోచిరుద్గమనిరస్తరవీందుమరీచిజాలమున్
గాంచనకందరాయతనికాయితవారిధరాంతరాళ ని
ర్వంచితదేవతామిథునవాంఛితమూలము శీతశైలమున్. 22

తే. హేమశైలంబు దోగ్ధగా భూమి సురభి
నఖిలరత్నౌషధులును గల్పాదియందుఁ
బృథుమహారాజుపంపునఁ బితికె [1]నెలమి
మంచుకొండను బెయ్యఁ గావించి గిరులు. 23

శా. ఆమోదంబున వేఁటలాడుదురు నీహారాద్రికాంతారరే
ఖామధ్యంబునఁ జాపటంకృతులతో గంధద్విపశ్రేణులన్
క్షామక్షామమనోజ్ఞమధ్యమలు [2]గుంజాభూషణాలంకృతల్
వ్యామగ్రాహ్యపయోధరల్ శబరసేనాధీశసీమంతినుల్. 24

క. మృదుమేనిసామి కూఁతురు
జడనిధిచెలికాఁడు కొడుకు సర్వంసహాకున్
నిడుగోల కడలికడలకు
వడఁకుంగుబ్బలికి సరియె వసుధాధరముల్. 25

---

1. లేఁగ, పెయ్యగాఁ దన్ను దివుటఁ గల్పించి గిరులు. 2. రుంజా.

క. ఆటవికభామినీభుజ
తాటంకితదీర్ఘదీర్ఘతరవేణుఘను
జ్యాటంకారధ్వనిపరి
పాటీముఖరములు తుహినపర్వతతటముల్. 26

వ. మఱియు జాహ్నవీనిర్ఝరధారాఘాతాంకురఘుమఘుమా
యితమణిగుహాకుహరంబును వనమహిష విషాణ కోణాభి
ఘాత ప్రస్నిగ్ధ పాషాణస్ఖలనరోహద్గర్భిణీగర్భపాతంబును
శబర పురంధ్రీనీరంధ్ర కుచకలశ లేపనముద్రాయోగ్యవర్ణ వర్ణ
నీయగైరికశిలాచూర్ణంబును గిన్నరమిథునక్రీడాసంకేతనికేత
నాయమాన కనకకేతకీకుంజక్రోడంబును గంధర్వకన్యకా
నఖముఖస్ఫాల్యమాన వీణా గుణ క్వాణ సంగీతభంగీ తరంగి
తాంతరంగ వనకురంగంబును విద్యాధరాభిసారికా మనో
రథపదానురోధ నిర్ణిరోధనిరవగాహసంబాధ పృథులతమత
మాలవీథీతిలకంబును నైన యక్కొండ దక్షిణభాగంబున
నుండు దాక్షాయణీవనంబున కనతిదూరంబున. 27

సీ. కర్ణికామాణిక్యకనకపద్మినులతోఁ
గల్పవల్లీ కుడుంగములతోడ
విమలచింతారత్న వేదికాస్థలులతో
సిద్ధరసాపగాశ్రేణితోడ
దివ్యలోకాప్సరఃస్త్రీకదంబుతోడఁ
గామధుగ్ధేనుసంఘములతోడ
దివ్యౌషధీలతాదీపమాలికలతో
సకలర్తుసన్నివేశంబుతోడ

తే. మదనవైరికి గారాపుమామ యైన
మంచుగుబ్బలితెఱిసిమాంచలమున
దేవతామునిసేవ్యమై తేజరిల్లు
ధర్మసంజీవనము దేవదారువనము. 28

క. అందు వసియించుసంయమి
సందోహము పంచబాణసదృశము లీలా
సౌందర్యకళానిర్జిత
బృందారకసతులు వారిబింబాధరలున్. 29

సీ. జిలుఁగైనకనకంపుఁ జీనాంబరముకొంగు
పాలిండ్లబింకంబు బయలుపఱుప
భ్రమరకంబులఁ జుట్టు ప్రస్వేదకణములు
నొసలికస్తురిబొట్టు నూలుకొలుప
దరవిశ్లథం బైనధమ్మిల్లభారంబు
చిమ్మచీఁకటులకుఁ జిట్టమిడువఁ
దరళహాటకరత్నతాటంకదీప్తులు
చెక్కుటద్దములపై జీరువాఱఁ
తే. బసిఁడికుండల నిర్ఝరాంభస్సుఁ దెచ్చి
పోయఁ గంకణనిక్వాణములు సెలంగఁ
గన్యలతలకు మునికన్య కాకదంబ
మభిమతం బైనయప్పావనాశ్రమమున. 30

క. జ్యోతిష్టోమాదిమఖ
త్రేతానలపుణ్యధూమరేఖామృతగం
ధాతిరయం బడఁగించుం
బాతకసంఘము తదీయపర్యంతమునన్. 31

ఉ. సమ్మదలీలతోఁ జదువు సామను లేడును గండుఁగోయిలల్
తుమ్మెద లాలపించుఁ బరితోషమునం బ్రణవాక్షరంబులన్
సమ్మతిఁ బ్రస్తవించు శుకశారిక లాగమభాషితంబులన్
నెమ్మదిఁ జెప్పు శాస్త్రముల నీలగళంబులు తద్వనంబునన్. 32

శా. కాముం జీరికిఁ గొక క్రోధము నహంకారంబు లోభంబు నీ
ర్ష్యామాత్సర్యమదావలేపకుహనారాగంబులం జేర నీ
కాముష్యాయణు లై ప్రశాంతమతు లై యయ్యాశ్ర
మాంతంబులన్, నేమం బొప్పఁగ సంచరింతురు మునుల్ నీ
వారముష్టింపచుల్. 33

శా. ఆనందంబునఁ ద్రుళ్ళుఁ బుచ్ఛములు పెల్లల్లాడ్చుచున్ లేఁగ న
క్కానన్ గోకులగోష్ఠదేశముల జంఘాలాఘవం బొప్ప హో
మానుష్ఠానవిధిప్రకారపరతంత్రాత్మప్రసూకామధు
[1]గ్ధేనూధస్యసుధాప్రవాహలహరీతృప్తాంతరంగంబు లై. 34

శా. ఆయామవేళల మానిభార్యలు గృహవ్యాపారలీలాభవ
త్కాయక్లేశము లుజ్జగింత్రు విలసత్కర్పూరరంభాతరు
చ్ఛాయాశీతలచంద్రకాంతమణిపాషాణప్రదేశంబులన్
వాయుప్రేరణఁ బచ్చకప్పురము పై వర్షింప నక్కానలోన్,

వ. మఱియు నత్తపోవనంబునందు. 36

క. నిలయవ్యాపారంబుల
యలపుల మేనులు చెమర్చి యపరాహ్ణమునన్
సెలయేఱులలోఁ జిల్లులు
చిలుకులు నాడుదురు మునులచివురుంబోణుల్. 37

---

1. ధేనూదన్య.

సీ. సెలయేఁటి తెలినీటఁ జిలుబంతిపసుపాడి
సేసక్రుమ్ముళ్ల పిచ్చియలు తుఱిమి
గురువిందపేరులు గుబ్బచన్నులఁ దాల్చి
నెమిలిపించెంపుఁ బుట్టములు గట్టి
పయ్యెదమాఱుగాఁ బాఱుటాకు లమర్చి
చాఁదునఁ దిలకంబు సంతరించి
కంకేళిచిగురాకుఁ గర్ణపూరముఁ జేసి
కుసుమపూవులధూళిఁ గురులఁ దాల్చి
తే. చెంచుఁజిగురాకుఁబోణులచేత లెల్ల
నభినయింతురు పర్ణశాలాంతరములఁ
దండ్రు లెందేనిఁ జనునప్డు తల్లులెదుర
[1]గారవమ్మున మునికన్యకాజనంబు. 38
సీ. నిర్ఝరాంభఃకేళి నీలకంఠాంగనా
తాండవాడంబరదర్శనంబు
పుష్పాపచాయంబు పూర్ణిమాతిథినిశా
చంద్రోదయారంభసంభ్రమంబు
ప్రసవకందుకలీల బాలప్రవాళాచ్ఛ
గిరినదీసైకతక్రీడనంబు
పాంచాలికారక్తి కాంచనకుంభాంబు
పూరకల్పితలతాపోషణంబు
తే. లతిథిపూజార్థసజ్జీకృతార్ఘ్యపాద్య
సలిలమధుపర్కలాజకుశప్రవాళ
గంధపుష్పాక్షతాదిప్రగల్భనములు
ప్రత్యహఃకృత్యములు మౌనిబాలికలకు. 39

---

1. గారవము సేయ.

వ. మఱియు నద్దేవదారువనంబునందు మునుల వ్రతభంగంబు
సేయం బూని యేతెంచిన పదునాల్గుజాతుల యప్సరస్స్త్రీకదం
బంబులు ప్రతిజాతి కొక్కొక్కవాడ యేర్పడ నానాసంకేత
సన్నివేశంబులై తప్పకుండు మార్తాండమండలంబు విద్యు
త్తండంబులు మృత్యుదేవతావదనగహ్వరంబు నారాయణో
రుకాండంబు వేదసందోహం బగ్నిజ్వాలాజాలంబు శంబరా
రాతిచెఱకువిల్లు ముక్కంటినొసలిచిచ్చుఱకన్ను గంధర్వవంశ
ద్వయం బాదిగా బహువిధాన్వయంబుల నుత్పన్నంబు లగు
టం జేసి తమ తమ యుత్పత్తిలాంఛనంబులును సౌభాగ్యధ్వజ
పతాకాపటలంబులుం దేటపడం బ్రతిభవనభిత్తిభాగంబునం
జిత్రించిన చిత్తరువులయందుం గోరకితనేత్రత్రిభాగుం డై
కుసుమకంక పత్రంబులవంక లొత్తుచు రతీదేవివృత్తస్తనంబుల
మీఁద నత్తమిల్లినయున్మత్తచిత్తభవు క్రమసంపత్తిప్రకారం
బును, నట్టేటం బట్టుపగలు యోజనగంధ యనుగంధగజగమన
వట్రువ చనుంగవ సూచి తొట్రుపడు వసిష్ఠపౌత్రునిస్పృష్టి
ప్రియత్వంబును, నాచార్యభార్య యగుతారాదేవిమీఁదఁ
దారకరాజు పఱపువలపుచీటంబు వాటంబు సేయులలితకటాక్ష
వీక్షావిక్షేపమ్ములును, ధృతిమాలి మాలినీసైకతంబున నేకతం
బునం గురుపింపపాదలో వేలుపులంజియ కెంజిగురుచవి
సూచిన కుశికనందనురాగావేశంబును, గుసుమకోదండవిజయ
డిండిమం బగు విభాండకసుతునివనితామండలాసక్తియు,
బృందావనంబునందు ముకుందుం డొనరించిన నంద వ్రజవధూ
విహారాడంబరంబును, నంబుజహాసూతి యూఁడుపట్టిం బట్టి
కొనినపట్టునుం, బురుహూతుండు గౌతమకళత్రంబుమీఁదం

గల్పించిన చీఁకటితప్పును జూడఁ జూపఱకుఁ జిత్తంబు లుర్వి ళ్లూర వేఱువేఱ వసియించియుండు నచ్చేడియలలో విబుధమత్తకాశినీజనోత్తమ యగుతిలోత్తమయు, వశీకృతకుసుమనారాచ యగు ప్రమ్లోచయు, నంకూబరనఖాంకరేఖాంకిత స్తనకుంభయగు రంభయు, గుణపేశి యగుసుకేశియుఁ, గలమంజుఘోష యగుమంజుఘోషయు, శృంగారరసరాశి యగుసూర్వశియు, హావానుభావస్థానక యగు మేనకయు, ననునవ్వారాహోహ లలవోక కలికిమాపుల హేలాసంవర్తిత మేఖలాకలాపంబు లగువిభ్రమ వ్యాపారంబుల హాటకతులాకోటిఝుళఝుళత్కారసంభారంబు లగుమందగమనంబుల వికస్వరకపోలఫలకంబు లగు మొలక నవ్వుల నమృతరసకూపంబు లగునాలాపంబులఁ ద్రిభువనంబులు వశీకరింతు రట్టిదేవదానువనంబునందు. 40

సీ. నందికేశ్వరు నొక్కనవశాద్వలంబున
      హరితాంకురములు మేయంగఁ బనిచి
ప్రమథుల నొక్కసరస్సమీపంబున
      లింగార్చనంబుఁ జెల్లింప నునిచి
భూతజాతము నొక్కపులినస్థలంబున
      నాత్మేచ్ఛ నుండంగ ననుమతించి
మాత లేడ్వురు నొక్కమణికందరంబున
      విశ్రామ ముండంగ వెరవుచేసి

తే. పసిఁడికొప్పెర లాతంబుఁ బచ్చకోల
జోగపట్టియ కకపాల జోలెసంచి
కలికికాటుక గిర్బొట్టు పలుఁగువేరు
జాతిగాఁ దాల్చి నెఱమిండజంగ మగుచు. 41

వ. భోజనకూటంబునకుం జొచ్చి యచ్చట దక్షిణవాటంబునందు. 42

శా. ప్రాలేయాచలకన్యకాధిపతికిం బ్రహ్మోచమోచాఫల
స్థాలీపూపఘృతాన్వితంబుగఁ గడుం దోరంబు బిచ్చంబుఁ గొం
గేలం బెట్టి నఖాంకురద్యుతులతోఁ గీల్కొంచు మాణిక్యము
ద్రాలంకారమయూఖకందళవిలాసవ్యాపార మేపారఁగన్. 43

తే. రంభ రంభాప్రసూనఫలసమగ్రంబు గాఁగ
నమృతదివ్యాన్నభిక్ష గామాక్షి కొసఁగె
రాపుఁజన్నులనదుమ రారాజుపట్టి
పట్టిమొత్తిననఖరేఖ బయలుపడఁగ. 44

సీ. కనకనూపురరణత్కారనిక్వాణంబు
రవలిమెట్టియలతోఁ గాయిడింప
రవయుంగరంబులరత్నాలదీప్తులు
వాలారుగోళ్లపై జాలువాఱఁ
గుమురనిండినమించు గుబ్బచన్నులమీఁద
ముత్యాలహారంబు ముదముసూపఁ
గంపించుబంగారుఁగమ్మల క్రొమ్మించు
నిద్దంపుఁజెక్కుల నీడసూప

తే. నెదురుగా నల్ల నేతెంచి హేమపాత్ర
నాజ్యమధుశర్కరాఫలాద్యన్వితముగ
మదనవైరికి నర్పించె మంజుఘోష
యమృతదివ్యాన్నపాయసాహారభిక్ష. 45

శా. అక్షయ్యంబుగ దివ్యమాధుకరభిక్షాన్నంబు వడ్డించె నా
గోక్షీరంబులతోడ శర్కరలతోఁ గ్రొన్నేతితోఁ దేనెతో

త్రాక్షాబాడిమహాశాకపాకములతో దాక్షాయణీభర్తకున్
చక్షూరాగ మెలర్పఁగా హారిణి విశ్వాసంబుతో ముంగిటన్.

ఉ. అల్లనఁ జేర వచ్చి ధవళాన్నముఁ గమ్మని యాలనేతితో
బెల్లముతోడ నాల్కుడపుఁబేసముతోఁ దనిపండ్లతోడ శ్రీ
వల్లభుకూర్మి నెచ్చెలికి వారణవైరికి మంచుగొండరా
జల్లునికిం బినాకికిఁ బ్రియంబున సూర్వశి పెట్టె భిక్షమున్.

ఉ. పెట్టెఁ దిలోత్తమాప్సరస భిక్ష ప్రియంబున భూతభర్తకున్
[1]గట్టిఁ బసిండిపాత్రఁ బులకండముతోడ ఘృతంబుతోడఁ గ్రొం
బట్టుఁబసిండి సిబ్బెములఁబయ్యెదకొంగొకకొంత జాఱి చ
న్కట్టు లలాటలోచనునికన్నులు మూఁటికి విందు సేయఁగన్.

తే. సహజసౌజన్య సహజన్య శంకరునకుఁ
బొసఁగ వడ్డించెఁ దత్కాలపుణ్యభిక్ష
సారదోర్మూలకూలంకషంబులైన
వీఁగుఁజాలిండ్లు పయ్యెద వీడుకొలుప. 49

క. విశ్వచతుర్దశభువనా
ధీశ్వరునకు భక్తియుక్తి నెసకం బెసఁగన్
విశ్వాచి యనెడునచ్చర
శశ్వన్మధురాన్నభిక్ష సమ్మతిఁ బెట్టెన్. 50

తే. కనకనూపురమేఖలాకలకలంబు
రత్నకంకణరవముతో రాయిడింప
నభవునకుఁ బెట్టె మధురదివ్యాన్నభిక్ష
చిత్తభవకీర్తిశశిరేఖ చిత్రలేఖ. 51

1. గట్టిఁ బసిండి శర్కరలఖండము.

వ. మఱియు విద్యుల్లేఖాదు లగు తక్కు-లేఖాంగనలు భుజంగ
భూషణునకు నవాంగరంగస్థలలాస్యలంపటంబు లగు కటాక్ష
వీక్షణంబులతోడం గూడ భిక్షాహారంబులు సమర్పించిరి.
కందర్పసూదనుండును బ్రతిమందిరంబునం జందనకుసుమ
ధూపదీపాద్యుపచారంబులు గ్రహించుచు నవ్వేశవాటం
బున భిక్షాటనక్రీడ సలిపి యంతం దనివిసనక కనకగర్భ
కపాలపాత్రం బర్ధపూర్ణం బై కరపల్లవంబున నుల్లసిల్ల,
నల్ల నల్లన యోగపాదుకాయుగళంబు గల్లుగల్లున మ్రోంగ
మునిజనాశ్రమంబుం బ్రవేశించి మునిమందిరముల మోసలల
నిలిచి 'భవతి భిక్షాం దేహి' యటంచు వారివాహగర్జా
గంభీర స్వరంబునం బలుకుచుం, గులాంగనాజనంబు నవాంగ
వృత్తరంగంబులం జిఱునగవు లిసిఱింతలువాఱం గనుం
గొనుచుం, సంయమివధూపాతివ్రత్యభంగంబు తనకుం
బరమ ప్రయోజనంబుగా గర్భోత్పత్తి సందర్భంబుల నిజాభిలా
షంబుం దేటపఱచుచుం బర్యటింపం దొడంగిన. 52

మ. దరహాసంబుల భ్రూలతానటనచేతన్ విభ్రమప్రౌఢిమన్
బరిహాసోక్తుల భావగర్భరససంపత్తిస్ఫుటాలోకన
స్ఫురణాభంగుల మౌనికాంతలమనంబు ల్చాఱలాడెన్ మ
హేశ్వరుం డుద్దామవిలాసదారువనికావాటప్రదేశంబులన్.

సీ. సుబలమార్కండేయశునకమౌంజాయన
మాండవ్యగోత్రసంభవులయిండ్ల
బకదాల్భ్యరైభ్యకభల్లకిజతుకర్ణ
కణ్వకుత్సాన్వయాగ్రణులయిండ్ల

ఘటజానుకాత్రేయకటకలాపసుమిత్ర
హారివక్త్రమునివంశధరులయిండ్ల
వాయుభక్షకభార్గవవ్యాసశైమిని
శాక[1]కిపిలకులప్రసూతులిండ్ల

తే. బుణ్యగృహిణులఁ బతిభక్తిపూర్ణమతుల
భాగ్యసంపన్నులను బుత్రపౌత్రవతుల
సతుల ముత్తైదువల నిర్విశంకవృత్తి
రజనికరఖండమౌళి భిక్షాళి గోరె. 54

వ. ఇట్లు ప్రతిగృహంబున భిక్షాటనంబుసేయుచు మహోక్షలాం ఛనుండు వాంఛానురూపప్రకారంబునం బోరరతవ్యాపార పారాయణుం డై మగలకన్ను మొఱంగి సంధ్యాసమయం బుల ననుష్ఠానార్థంబు పురుషులు సమిత్కుశఫలాహరణార్థం బెందేనిం జనినయెడరు వేచి శరభశతక్షతోష్ఠంబును నిరుద్ధ నిశ్వాసోచ్ఛ్వాసంబును నివారితోల్లాసంబును నిమేషమాత్ర సాధ్యంబును నిబిరీసభయకంపంబు నైనసంభోగంబు లభి లించు నారంభోరువులమదనలేఖాకథాసందేశవాక్యంబులను సంకేతస్థానకంకేళికేళినికుంజక్రోడసంవేశక్రీడలను [2]నుపాంత్య దూతీపరామర్శంబులను భ్రూలతాదేశంబులను నపాంగ రంగస్థలాస్యలంపటకటాక్షవీక్షావిక్షేపంబులను మందహాస కందళిత పరిస్పందంబులఁ గందర్పపరబ్రహ్మానందం బనుభ వింపంజేసి మిసిమింతుండునుంగాక దేవదారు కాంతార మధ్యంబున. 55

---

1. పైలకులసంప్రసూతు. 2. వాత.

సీ. ముక్కున్నెపులితోలు మొలదిండుగాఁ గట్టి
కర్కోటకాహిఁ బాగగ బిగించి
చిలువపోఁగులును ప్రల్చివ్రేలఁ గీలనచేసి
వలరాచనీఱు మైఁ గలయ నలఁది
చిన్నారిపొన్నారిశిశిరాంశుఁ దలఁ దాల్చి
కొనగోటజట వేసికొనుచుఁ బూని
పచ్చియేనికతోలుపచ్చడంబు ధరించి
గిలుకుమువ్వలకోలఁ గేలఁ బట్టి

తే. పసిఁడిజలపోసనముతోడ నెసఁక మెసఁగు
బిసరుహాసనుపుఱె యకప్పెర ధరించి
పెద్దనడివీథి నిలుచుండి భిక్ష యడుగు
నాశ్రమంబునయందు ఖట్వాంగపాణి. 56

వ. ఇవ్విధంబున మన్మథమథనుండు మదనోన్మాదంబునం గన్ను
గానక మునికళత్రంబుల పాతివ్రత్యంబులు పొలివుచ్చుచు
విచ్చలవిడిఁ జరియింపం బూనిన నిలింపమౌనివ్రాతంబు వారి
వారికి నెఱింగి గుజగుజవోవుచు వంచనంబు ప్రకాశింపం
జాలక లోలోన యడంచుకొని యుండుచుండ నప్పాటం
బ్రతిభవనంబునఁ బాటిల్లు చీఁకటితప్పు కప్పివుచ్చు వెరవుపడ
కుండునట్లుగాఁ బ్రకాశించినఁ గట్టాయితంబై యందఱు
నాజగజెట్టివేల్పు తేనిం బట్టుకొనువారై చుట్టుముట్టిన. 57

క. ముసిముసినవ్వులు నవ్వుచు
మిసిమింతుఁడు గాక యొక్కమిఱుత నిలిచి య

కుసుమశరహరుఁడుతపసులు
కసమసఁదనుఁబట్టుకొనఁగఁ గడఁగినఁ బెలుచన్. 58

*   *   *   *   *   * 59

ఆశ్వాసాంతము

శా. శ్రీమద్దక్షిణకాశికాపురమహాశ్రీకాళహస్తీశ్వర
ప్రేమాత్మోద్భవకాలభైరవకృపాశ్రీవర్ధితైశ్వర్య! యు
ద్ధామప్రాభవ! దానవైభవకళాధౌరేయ! హేమాచల
స్థేమా! వీరకుమారగిర్యధిపలక్ష్మభోగభాగోచితా! 60

క. కావేరీవల్లభ! సం
భావితబుధలోక! సమరఫల్గుణ! ధరణీ
దేవార్చనాపరాయణ
కోవిద! తిరుకచ్చినంబికులజలధిశశీ! 61

మాలిని. మృగమదఘనసారోన్మేలనాసంప్రయోగ
ప్రగుణితహిమపాత్రప్రౌఢకేళీవిహారా!
యగురుఘుసృణపంకవ్యాప్తిగంధాంబుగంధ
స్థగితదిగవకాశా! దానవిద్యానిధీశా! 62

గద్యము. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య పుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బైన హరవిలాసం బను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీరస్తు

హారవిలాసము

షష్ఠాశ్వాసము

వటుకనాథభైరవ
దేవశ్రీపాదపద్మదృఢతరభక్తీ!
దేవబ్రాహ్మణసేవక
దేవప్రభుతనయ! యవచిదేవయతిప్పా! 1

వ. ఆకర్ణింపుము. 2

ఉ. హేమనగంబుమీఁద దివిజేంద్రులు గొల్వ మహావిశుద్ధము
క్తామణిరత్నసంఘటితకాంచనగండశిలాతలంబునన్
హైమవతీసహాయుఁ డయి యర్ధశశాంకధరుండు దేవతా
గ్రామణి నీలకంఠుఁడు సుఖంబునఁ దాఁ గొలువుండె నర్మిలిన్.

వ. అప్పుడు పార్వతీదేవి మహాదేవునియింగితం బెఱింగి యి
ట్లనియె. 4

తే. అభవ! నీకంఠమూలంబునందుఁ దెలిసి
కాననయ్యెడు నిదియేమి కప్పు సెప్పు
మఖిలలోకవిలోచనాహ్లాదకలన
కందమై యంద మయ్యె శృంగారరేఖ. 5

తే. ఆనతిమ్ము మహాదేవ! యభవ! నీదు
కంఠమూలము నలుపైనకారణంబు

నన్ను మన్నించి యీకారణంబు నాకు
నానతీఁదగు నీకు లోకాభివంద్య. 6

వ. అనిన విని శంభుండు శాంభవి కిట్లనియె. 7

మ. మును జంభాసురబాహువిక్రమకళాముద్రావిభాభాసుర
ఘనదంభోళినిశాతహేతినిహతిన్ ఖండించి యాఖండలుం
డనుమోదంబున దేవతల్ గొలువఁగా నైరావణారూఢుఁడై
ఘనమార్గంబున వచ్చె నాకమునకున్ గర్వం బఖర్వంబుగన్.

క. ఆవేళను గంధర్వులు
కైవారపదానుసారకమనీయముగాఁ
బ్రావేశికధుతివాగా
నావళులం బరిఢవించి రంచితలీలన్. 9

ఉ. [1]క్రచ్చలఁ బారిజాతలతికావనదేవత జంభవైరిపై
మచ్చికఁ గూర్పఁగా నవసుమప్రకరంబుల వేల్పుఁబోటులో
విచ్చిన పైఁడితామరలవెంబడి వచ్చినకమ్మగాడ్పులన్
మెచ్చులరీతిఁ గోకిలసమీరణ దీవన లిచ్చె నొప్పుగన్. 10

క. మందాకినీతరంగము
లాందోళము నందఁ జేయు చల్లల్లన సం
క్రందనునిమీఁదఁ బొలసెను
మందారలతావనాంతమందానిలముల్. 11

తే. దేవతాభర్త యమరావతీపురంబుఁ
జేరఁ జనుదెంచె వేల్పులు చేరి కొలువ
భాతిజడై రావణానేకపప్రచార
తరళమాణిక్యకుండలాభరణుఁ డగుచు. 12

---

1. (క్రచ్చఱ?)

వ. అయ్యవసరంబున. 13

శా. గీర్వాణాధిపు చెంగట న్నిలిచె నక్షీణప్రభావాధికాం
తర్వాణీస్తుతవాగ్విలాసుఁడు కృతద్వంద్వవ్యుదాసుండు చి
న్నిర్వాహస్థిరయోగపై భవకథానిత్యోదయోల్లాసుఁ డ
ద్దుర్వాసుండు ప్రసూనమాల్యరుచిమద్దోఃపద్మవిన్యాసుఁ డై.

తే. తనకుఁ బ్రమ్లోచ యనుదేవతాపురంధ్రి
పావనముఁ జేసె నెద్దాని భయముతోడ
నట్టితనపారిజాతమాల్యంబు హరికి
దర్శనం బిచ్చె దీవించి తాపసుండు. 15

వ. ఇట్లు దుర్వాసుం డాశీర్వాదపూర్వకంబుగా నొసంగిన కుమారపారిజాతమాల్యం బహల్యాజారుం డగుశునాసీరుండు దుర్వారవిజయగర్వాటోపంబునం గన్నుగానక పట్టికాలంకారతాటంకితలలాటం బగునైరావణకరటికుంభపీఠంబుపై నలవోకయుంబోలె వైచె వైచిన నమ్మదాంధగంధసింధురంబు వసుంధరాభరణ శౌండం బగుతుండం బెత్తి నున్నని యప్పువ్వుదండఁ గ్రమ్మునఁ గ్రమ్మఱించి విసరి కేసరంబులు వీసరవోవ మకరందంబు చిందఁ బొరలు విలుగంబుప్పాడి సడలం గపోలభిత్తిభాగంబు మొత్తి యున్మత్తమధుపంబుల రేఁచి యుప్పరంబునం ద్రిప్పి చెందిరంబు ధూళిఁ దూలించి యందంద కొంతతడవు వినోదించె నప్పువ్వుదండ వాస్తోష్పతి పట్టినయేనుంగువలన నిట్టు నట్టునుం బడి కువిటుచేతంబడినపూఁబోడిపోలిక బెబ్బులివాతం బడిన హరిణి చందంబునఁ బ్రమత్తునికై వసమగు రాజ్యలక్ష్మివిధంబున విడి

వడియు డస్సియుఁ గ్రుస్సియు నొగిలియుఁ బగిలియు దీన దశకు వచ్చినం గనుంగొని. 16

మ. వికటభ్రూకుటిఫాలభాగుఁడును ప్రస్వేదాంబుపూర్ణాఖిలాంగకుఁడుం బాటలగండమండలుఁడు నై కల్పాంతసంహారరుద్రకఠోరాకృతి దుర్నిరీక్షుఁ డగుచున్ ధట్టించి దుర్వాసుఁడు ప్రకటాక్షంబున నింద్రుఁ జూచి పలికెన్ గాఢాగ్రహావ్యగ్రతన్. 17

క. ఓరి మదాంధ! యహల్యా
జార! త్రిలోకాధిరాజ్యజాత మగునహం
కారంబా యిది మమ్ముం
జీరికిఁ గైకొనక యిటుసేయుట యెల్లన్. 18

తే. ఏను దీవించి చేయెత్తి యిచ్చినట్టి
పుష్పమాలిక నొదలఁ బూనవైతి
హస్తిచేతికి నిచ్చితి వంతఁ బోక
దండనార్హంబె యిప్పువ్వుదండ నీకు. 19

క. క్రోధం బితరులకుఁ దపో
బాధక మగుఁ గాని నాతపంబున కది యు
ద్బోధకము సలిల మగ్నికి
బాధకమై వైద్యుతాగ్నిఁ బ్రభవించుగతిన్. 20

క. [1]నీకనులకు నిదిమాల్యం
బోకుధరవిరోధి! యింతనుండియు నిట నీ
నాకం బఖిలంబున ని
శ్శ్రీకం బగుఁ గాక నీవిజృంభణ మణఁగన్. 21

1. నీకల్లకు నిది దండం.

ఉ. నన్నుఁ దిరస్కరించితి మనంబున నించుక భీతిలేక వే
గన్నులఁ గాన వైతి మదగర్వవికారదురాగ్రహాకసం
పన్నునిరాజ్యలక్ష్మికి నపాయము గల్గక యుండు నెట్లు నీ
యన్నిసువస్తుజాతములు నంబుధిలోఁ బడుఁగాత లక్ష్మితోన్.

క. ఎచ్చోట నుండు నిందిర
యచ్చోటనె యుండు సత్పదార్థంబులు నీ
యుచ్చైశ్శ్రవ మైరావణ
మచ్చర లమరద్రుమంబు లంభోధిఁ బడున్. 23

తే. అమృతకుంభంబు పడుఁగాక యబ్ధియందుఁ
గామధేనువు పడుఁగాక కంధియందుఁ
దారకాధీశ్వరుండుఁ జింతామణియును
గూడ దుగ్ధాంబునిధిలోనఁ గూలుఁగాత. 24

వ. అని పల్కి దుర్వాసుండు చూడఁజూడ నంతర్ధానంబు నేసిన.

క. యతిపతిశాపాతురములు
శతమఖున కసహ్యహృదయశల్యము లయ్యెన్
మతిఁ దలఁపఁ బూజ్యపూజా
వ్యతిక్రమము సర్వకార్యహార మగుఁ గాదే. 26

తే. మానిశాపాగ్నిదందహ్యమానుఁ డగుచు
విన్ననైనమొగంబుతో వీడు సొచ్చెఁ
బాకశాసనుఁ డఖిలదిక్పాలకులును
దైన్యవైవర్ణ్యవంతులై తన్నుఁ గొలువ. 27

వ. అంతం గొంతకాలంబునకు. 28

సీ. రంభాదు లగునప్సరస్సరోజాక్షులు
పదునాల్గుజాతులు పడిరి వార్ధి
సంతానతరుపారిజాతాదికుజములు
మున్నీటినీటిలో మునిఁగిపోయె
నైరావణమ్ముఁ జింతారత్నముం గూడె
నుచ్చైశ్శ్రవంబుతో నుదధిలోనఁ
గామధుగ్ధేనువుఁ గావంబరియుఁ దాను
నమృతకుంభంబుతో నబ్ధిఁ బడియె
తే. నిమ్మహావస్తువులఁ గూడి యిందురేఖ
మున్నుగా దుగ్ధమయమహాంభోధిఁ జొచ్చె
బ్రహ్మమునిఘోరశాపప్రభావయుక్తిఁ
బ్రథమదిక్పాలు త్రైలోక్యవిభవలక్ష్మి. 29
తే. దివ్యమణి లేక యప్సరస్త్రీలు లేక
యమృతకుంభాదు లగుపదార్థములు లేక
[1]యుక్క డఁగియుండె బహుకాల మొప్పుదఱిగి
విగతలక్ష్మీవిలా[2]సుఁడై వేల్పుఱేఁడు. 30
చ. అమృతము గల్పవృక్షనివహంబును లేనిసుధారసాశన
త్వమున నశోకవల్కపరిధానతయుం [3]గలపెద్దవేలుపుల్
నముచినిషూదనాదులు మనంబున నొందిరి ఖేదమోదదుః
ఖము గుడువంగ నోగిరము గట్టఁగఁ బుట్టముఁ బుట్టకుండు
టన్. 31
వ. ఇవ్విధంబున బృందారకు లిందిరావ్యపాయంబున నపారదారి
ద్ర్యాంధకారమగ్నులై నగ్నాటులుం బోలి భయంపడి లేట

1. యుక్కేవడి. 2. లాసమై వేల్పువీడు. 3. గలవేల్పు పెద్దలా.

మొగంబు వడి హాటకగర్భపాలికిం బురందరుండు ముంద
ఱగాఁ జని మునిశాపయుక్తి మూఁడులోకంబులరాచ సిరి
పయోధి మునింగినభంగి తేటతెల్లంబుగఁ దెలియంబఱచిన
నానలినాసనుండు వెన్నునిం గూర్చుకొని మాసమీపమ్మునకు
వచ్చి శివు నిట్లు సన్నుతించె. 32

క. జయ పార్వతీమనోహర!
జయ పరమానంద! జయ నిశాకరమౌళీ!
జయ భూమిసలిలపావక
వియదనిలార్కేందుహోతృవిలసితమూర్తీ! 33

క. త్రిభువనభువనారంభా
రభటీసంరంభమూలరత్నస్తంభా!
శుభనవహిమకరరేఖా
శుభికాలంకారధామశోభితమకుటా! 34

క. దివసావసానసంధ్యా
నవపరమానందనందినాందీనాథ
వ్యవహారఝంక్రియావధి
వివిధమహాతాండవైకవిద్యాభిరతా! 35

క. తరుణహిమకిరణరేఖా
భరణా! సురనికరమకుటభాసురరత్న
స్ఫురణాపరిచయరంజిత
చరణా! నిరుపాధికాభి[1]సంస్తుతికరుణా. 36

తే. అజర! యవ్యయ! యనపాయ! యప్రమేయ!
యాద్య! యనవద్య! వేదవిద్యాభివంద్య!

---

1. సంప్రతి.

నిర్మలాకార! నిర్ద్వంద్వ! నిరుపమాన!
నిత్య! నిజభక్తవైకుంఠ! నీలకంఠ. 37

వ. అని యనేకప్రకారంబులం బ్రస్తుతింప ననుకంపాపరాధీనుఁడ
నగు నే ని ట్లంటి. 38

తే. అబ్ధి మథియింపవలయు నీయవసరమున
నమృతలక్ష్మీప్రధానమహాపదార్థ
సముదయంబులు లే కున్న జగము లెల్ల
విన్నఁబోయిన వతిదీనవృత్తి నొంది. 39

సీ. ఆరసాతలమగ్న మయ్యు మునుంగని
మందరాద్రీంద్రంబు మంథయష్టి
సర్వసర్వంసహాసంభృతిప్రవణుండు
దందశూకస్వామి తరువుఁద్రాఁడు
చరమాంగపీఠికాస్థాపితశేషుండు
కితవకచ్ఛపరాజు క్రిందిమట్టు
నింద్రాదిసురలు బలీంద్రాదిదనుజులు
దర్పదుర్వారులై త్రచ్చువార

తే. లేను బ్రహ్మయు హరియును నింత నంత
నుండువారము కార్యప్రయోగరక్ష
నీవిధంబున దుగ్ధాబ్ధి యేచి తరువ
వివిధసద్వస్తులుం బ్రభవింపఁ గలవు. 40

వ. ఇట్టి మహాప్రారంభంబునకుం దగిన సాధనసామగ్రి యిది;
శేషుండును గమఠపతియును నశేషభువనభారంబునకుం దగిన
వారి నియోగించి వచ్చునది; యచ్యుతుండు సురాసురులం
గూర్చుకొని మందరాచలంబు పెఱికి తెచ్చునది; యేనును బితా

మహాంతుండును మున్నాడి పాలమున్నీటిదరికిం జేరి యుండు
వారము. ఇదియ నిశ్చయం బని యే నంతర్ధానంబుఁ జేసితి.
జలజాసనుండును మదాదేశంబున దుగ్ధాబ్ధితీరంబుఁ జేరె.
జనార్దనుండును దేవదానవసేనాసమేతుం డై దిక్పాలురఁగూడ
రాఁ బశ్చిమదిశాముఖుం డై చనువాఁడు ముందర. 41

శా. కాంచె న్మందరశైలముం దృఢతటీగండోపలశ్రేణికా
చంచన్నిర్ఝరవేణికాఘుమఘుమస్ఫాయద్దరీగోళముం
బంచాస్యస్ఫుటకంఠనాళనినదప్రధ్వస్తశుండాలముం
బంచారాలసకిన్నరీశతలతాసంఛన్నహింతాలమున్. 42

ఆ. కాంచి యమ్మహాద్రిఁ గదియంగ నూహించి
దితితనూభవులను దివిజవరుల
నాదివావితోడ నంతంత దవ్వుల
నుండఁ బంచి యంబుజోదరుండు. 43

వ. చనుదెంచి యప్పాంచజన్యధరుండు జంభారిప్రముఖు లగు
దివిజవరుల నెడ గలుగం దొలంగ నియమించి. 44

సీ. కటిమండలంబునఁ గనకంపునునుఁజేల
దృఢముగా బిగియించి దింపుగట్టి
కట్టాయితం బై నకంఠహుంకారంబు
గావించె దిక్కులు [1]గ్రక్కతిలఁగ
సమధికావష్టంభసంరంభజృంభణ
సమకూర్చె నిజభుజాస్తంభమునకుఁ
బాదాభిఘట్టనఁ బార్శ్వదేశంబుల
నవలించి ధాత్రి గ్రక్కదలఁ జేసె

1. గ్రక్కదలఁగ.

తే. పట్టెఁ గదలించె నసియాఱ్చెఁ బాఁ తగల్చె
నెత్తె వక్షస్థ్సలంబున నెఱియ నొత్తెఁ
దోయజాక్షుండు లోకైకదుర్ధరుండు
తాల్చె నవలీల నిట్లు మందరనగంబు. 45

సీ. అంగదాభరణంబులందుఁ గీలించిన
వజ్రాలకీలన వదలకుండ
వక్షస్థ్సలంబున వైచిననవకంపుఁ
దులసిదండకు వాడు దోఁపకుండఁ
గడు నొప్పఁ దీర్చినకస్తూరితిలకంబు
చెమటబిందులచేతఁ జెదరకుండ
నెట్టెంబు సుట్టిన నెమ్మిపింఛముదండ
కొనలేక యొక్కింత గుదియకుండ

తే. శ్రవణకల్హారముకుళంబు జాఱకుండ
విరులకీల్కొప్పు వదలి వైపెక్కకుండ
నెత్తె శృంగారకందుకం బెత్తినట్లు
కైటభారాతి మందరక్ష్మాధరంబు. 46

శా. గోలాంగూలకులంబు లాకులపడెన్ ఘోషించె శార్దూల
ముల్, జాలిం బొందె లులాయముల్ సుడిగొనెన్ సారంగ
ముల్ [1]విచ్చిరెన్, గోలంబుల్ బెదరెం జమూరుగణ మా
క్రోశించెఁ బంచాస్యముల్, తాలాంకావరజుండు మందర
మహాధాత్రీధరం బెత్తినన్. 47

తే. ఏడు పాతాళములును గగ్గోడువడియెఁ
బెల్లగించి మహీధ్రంబు పెఱికినప్పు

1. విచ్చె లేఁ, గోలంబుల్.

డెందిరాభక్త గిరి మీఁది కెత్తినపుడు
గ్రక్కదల సాగె బ్రహ్మాండకర్పరంబు. 48

తే. ధాత్రి నాఁడు వరాహావతారవేళ
నేకదంష్ట్రాగ్రమున ధరియించినట్టి
తోయజాక్షుండు బాహాచతుష్టయమున
మాటమాత్రనె మోయఁడే మందరాద్రి. 49

తే. మందరాద్రిని మోయించి మాధవుండు
పట్టి తెప్పించె నిర్జరప్రతతిచేత
నసురయూథంబుచేత దుగ్ధాబ్ధిదరికి
నబ్జగర్భుండు నేనును నభినుతింప. 50

వ. అనంతరంబ నేనును హరిహిరణ్యగర్భులుం గార్యభారధురంధరులమై ప్రవర్తింపం బురందరాదిసురలు జలంధరాదిరాక్షసులును సముద్రమథనంబునకుం బ్రారంభించిరి. 51

తే. అఖిలకార్యసమారంభణాదులందుఁ
బూజనీయుండు గావున బుద్ధిఁ దలఁచి
విఘ్ననాయకు నంభోధివేలమీఁద
సురలు నసురులుఁ గొలిచిరి పరమభక్తి. 52

శా. క్షీరాంభోనిధి సైకతస్థలమున న్సింహాసనారూఢుఁగా
హేరంబు న్స్మారనందను న్నిలిపి ప్రత్యేకంబ దేవాసురుల్
గారామారఁగ నాచరించి రభిషేకం బుల్లసద్గంధక
స్తూరీసౌరభవాసితంబుల నదీతోయంబులం [1]దోరమై. 53

క. అభిషేకానంతరమున
నిభరాజాస్యునకుఁ గట్ట నిచ్చిరి యువితి

1. తోఁగఁగ.

ప్రభవులును దితితనూజులు
నభినవదివ్యాంబరములు నాభరణములున్. 54

తే. కుంకుమాగురుమృగనాభిపంకములను
గంధకర్పూరసీహారకర్దమముల
నలఁది రమరాసురులు భక్తి యతిశయిల్ల
భవునిపట్టికిఁ బసిఁడికుంభములఁ బట్టి. 55

సీ. ఉండ్రాలు నూఁటిడి పుండ్రేక్షులుం దేనె
యనఁటిపండ్లుం బూరియలు ఘృతంబుఁ
బెసరుఁబప్పును బాలుఁ బెరుఁ గోగిరంబులుఁ
బాయసాన్నంబులుఁ బానకములు
నాళికేరంపుబొండాలు మీఁగడయును
[1]నవనీతపిండఖండములు గుడుములు
లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు
ఖండంబు చలిమిడి మండపప్పు

తే. లాదిగా భక్ష్యచోష్యలేహ్యాదు లైన
బహుపదార్థంబు లర్పించి ప్రణతు లైరి
వేలుపులు రాక్షసులును నావిష్ణుపతికి
దుగ్ధపాథోధిమండనోద్యోగవేళ. 56

వ. ఇట్లు షోడశోపచారంబులం బూజించి దేవాసురులు విష్ణు
నాయకు నిట్లని స్తుతియించిరి. 57

దండకము. జయజయ జగదేకరక్షామణీ! దేవచూడామణి శ్రేణి
శోణప్రభాజాలసుస్మేర పాదారవిందా! ముకుందప్రియా!

1. నవదధిపిండఖండాల్గుడుములు.

ఝుంకారధారీ! కటస్స్యంది దానాంబుధారాధునీధోరణీగాహ
కౌతూహలాయత్తమత్తద్విరేఫాంగనా గానసంగీతరంగీకృత
స్వాంత! దంతావళాస్యా! నమస్యా! త్రిలోకైకవశ్యా!
యవశ్యాయశైలాత్మజా ధర్మసంతాన! సంతానకల్పద్రు
పుష్పావతంసా! యసారోరుసంసారమాయాంధకారాహృతి
ప్రక్రియాభాస్కరా! కోటిభాస్వన్నిరాఘాటదేహప్రభా
[1]భాస్కరా! దేవ! హేరంబ! లంబోదరా! యేకదంతా!
మహాకాయ! సంతప్తకార్తస్వరాభా! విశాలాక్ష! మౌంజీ
ధరా! నాగయజ్ఞోపవీతా! సమన్వీతకృష్ణాజినా! యాఖు
వాహా! కుఠారాయుధా! విఘ్నరాజా! గణాధ్యక్ష!
కారుణ్యశీలాకటాక్షంబునన్ మమ్ము వీక్షించి రక్షింపుమీ
క్షీరవారాశి నీమందరక్ష్మాధరస్వామి కవ్వంబుగా నీభుజం
గాధినాథుండు సూత్రంబుగాఁ గచ్ఛపాధీశుఁ డాధార
పీఠంబుగా సర్వదివ్యౌషధీవల్లుల న్వైచి నానాపదార్థంబుల
న్వెన్నలం బంచుకోఁ గోరియున్నార మిక్కార్య మే
విఘ్నముం బొందకుండంగ నేవిక్రియం జెంద కిష్టార్థసంసి
ద్ధులం గైకొనుం గాక నీయాజ్ఞ సర్వేశ! సర్వాత్మకా!
నిర్వికల్పా! నిరీహా! నిరాంతక! నిశ్శంక! యోంకార
మూర్తీ! నమస్తే నమస్తే నమః. 58

క. అని నిర్జరులును దైత్యులు
వననిధిమథనాదియందు వారణవక్త్రుం
గొనియాడి తత్ప్రసన్నతఁ
గనిపొగి సంతసము మీఱఁ గడఁక దలిర్పన్. 59

---

1. భాస్వరా.

వ. కట్టాయితంబై సురాసురులు బిట్టేచి పాతాళగోళంబు క్రిందఁ
మట్టుగా నాదికమఠంబుఁ బెట్టి వాసుకిఁ దరిత్రాడుగాఁ జుట్టి
తోఁకయు శిరంబును బట్టి మందరాచల మంథానంబున దుగ్ధ
సింధువు మథింపం దొడంగిరి. ఘుమఘుమధ్వానంబు
దిక్కూలం బిక్కటిల్లె. వారివాహవ్యూహంబులు కడ లవియఁ
జడల నుడిఁకొనియె. డిండీరపిండఖండంబులు బ్రహ్మాండం
బునం బ్రసరించె; నంభస్తరంగంబులు దిగిభకుంభంబుల
నాస్ఫాలించె; నావర్తచక్రంబులయందు గ్రహతారకా నక్ష
త్రంబులు తిరుగుడువడియె నప్పుడు రటత్తిమితిమింగిలంబు
లును లంబచ్ఛంబరంబును [1]వళద్ధుళియు [2]విరుత్కమఠంబు
నుచ్ఛ్రమద్భుజంగంబును నై గంగకుం బరిభవంబును గోదా
వరికి ఖేదంబును బెన్నకు విన్నఁబాటును గాళిందికి మాలి
న్యంబును వేత్రవతికి విత్రాసంబును విపాశకుం గ్లేశంబును
శతద్రువున కుపద్రవంబును నాపాదించుచు బాడబానలం
బునం దోకతోక నుడుకునీరునుం గలసి నభంపచం బై సంవర్త
సమయారంభంబునుంబోలె మర్యాద నతిక్రమించుచు గిరి
కటక పాషాణసంఘట్టనంబున నెగయు మిణుంగురులుంబోలె
నంతర్మణి శిలాకాశకలంబులు మీఁది కెగయ నంభోనిధా
నంబు మథ్యమానంబయ్యె మఱియును. 60

సీ. మూలాశ్మసంఘాతములరాపిడినిఁ జేసి
కమఠంబు సుఖియించి కన్ను మోడ్చెఁ
గటకపాషాణసంఘట్టనంబున వ్రస్సెఁ
గుండలీంద్రునిపీఁపుకుప్పసంబు

---

1. వలద్ధూళి. 2. విలుఠత్కమఠంబు.

సానూపలద్రోణిఝులఝులత్కారంబు
దిఙ్మండలంబుల దీటుకొనియె
శిఖరకోటీశిలాశ్రేణిరారావుల
గ్రహతారకములు చూర్ణంబు లయ్యెఁ
తే. ప్రబలబలగర్వదుర్వారబహుసుపర్వ
పూర్వగీర్వాణభుజదండభూరిసార
వితతమందరమంథానవివలనముల
సలిలనిధి మూరె సంరంభసంభ్రమమున. 61

వ. ఇట్లు తరువంబడువ సముద్రమధ్యంబున. 62

ఉ. బుగబుగమంచు గర్భజలపూరము ఘూర్ణిల బంతిగట్టి క్రొం
బొగలు తరంగసంఘములఁ బొడ్మఁగ నూష్మ జగత్త్రయంబు
నుం, బొగులంగఁ జేయ నుద్ధవిడిఁ బుట్టెను నల్లనిచిచ్చు మా
విలేఁ, జిగురులచాయలం దెగడుజిహ్వలు గ్రోయుచు మర్ని
రేఖ మై. 63

క. వాసుకివిష[1]ధరవిషని
శ్వాసంబుల ఘట్టనముల సుమధికతరమై
యీసాగరమధ్యంబున
భాసురహాలాహలంబు ప్రబలం బయ్యెన్. 64

చ. గరళ [2]మహావిషానలశిఖానివహంబును దూఱి పాఱెనం
దఱికొనియెం జగత్త్రయము తల్లడ మందిరి నెమ్మనంబులన్
సురగరుడోరగామరులు స్రుక్కిఁ బితామహుఁ డంబు
జాక్షుఁ డాతురత వహించె దిక్పతులు తూలిరి ఘూర్ణిలె
నేడు వార్ధులున్. 65

---

1. భ. 2. మహత్తరానల.

వ. అప్పుడు సుస్థిరుం డై విరూపాక్షుండు త్రైలోక్యరక్షాదక్షం
బగు తనదక్షిణహస్తం బెత్తి యోడకుండుఁ డభయం బిచ్చితి
నని యెంత యూఱడించిన నూఱడిలక నారాయణాదులు
గన న్వేల్పులు పలాయమానపరాయణు లై వెనుక మర
లియుం జూడక పోవం దొడంగిన. 66

శా. హుంకారం బొనరించి యప్రతిమరౌద్రోద్రేకసంరంభని
శ్శంకాహంకృతిఁ జూచె నీశ్వరుఁడు హస్తంబుగా భుజంగాధిపా
లంకారంబు నశేషలోక పరిషల్లావణ్యలక్ష్మీకళా
సంకోచావహదాహభీషణవిషజ్వాలాజిఘృక్షార్థ మై. 67

క. స్తంభించి నిలిచె గరళము
శంభునిముందట యుగాంతజలధరముగతిన్
గంభీరహుంక్రియావ
ష్టంభసముజ్జృంభమాణసంరంభమునన్. 68

చ. జలధర మంతయై కరటిచందము గైకొని సూకరాకృతి
న్నిలిచి పికంబుతో దొరసి నేరెడుపండును బోలె నుండ యై
కలశపయోధిమంథనముఖంబునఁ బుట్టినయమ్మహాహాలా
హలము క్రమంబున న్శివునిహస్తసరోరుహ మెక్కెఁ జుక్కగన్.

క. కటుక మగువిషము విషధర
కటకం బగుకేలఁ బూని కౌతూహలియై
ఘుటికాసంసిద్ధుఁడు రస
ఘుటికయునుంబోలె మృడుఁడు గుటుకున మ్రింగెన్. 70

తే. కంఠికానీలరత్నంబుకరణి నొప్పె
లలితమృగనాభిపంకంబుచెలువు దాల్చెఁ

గాలకూటవిషంబు తత్కంఠమునకు
నాభరణ మయ్యె బ్రహ్మాదు లభినుతింప. 71

వ. అప్పు డప్పరమేశ్వరు నిట్లని స్తుతియించిరి. 72

సీ. జయ విరూపాక్ష! యీశ్వర! దివ్యలోచన!
జయ వజ్రహస్త! దిశానివాస!
జయ పినాకేష్వాస! శాశ్వత! నిత్య! య
నిత్య! నిత్యానిత్య! నిరుపమాన!
జయ చింత్య! జయరుద్ర! జయమహాదేవ! య
చింత్య! చింత్యాచింత్య! చిత్స్వరూప
జయ పాపభక్తార్తిసంహారకారణ!
జయ ముకుందప్రియ! జయ గిరీశ!

తే. దివసమాసార్ధమాసపద్విశ్వరూప!
కల్పయుగ వత్సరాధీనకాలఖేచ
రుండ! బహురూప! చండీశ! దండపాణి!
జయ నమస్తే నమస్తే ప్రసన్నమూర్తి! 73

వ. అని యనేక ప్రకారంబులం బ్రస్తుతించి నీలకంఠుం డను
నామధేయంబు శివుని కిచ్చి రిది కాలకూటోత్పత్తిప్రకారంబు.

ఉ. హాలహలాగ్నిదాహభయ మస్తమితం బయినం గడంకమై
వేలుపులు న్నిశాచరులు వెండియుఁ గవ్వపుఁగొండ వార్ధిలోఁ
దేలిచి గుమ్ముగుమ్మనఁగఁ ద్రిప్పఁగఁ జొచ్చిరి [1]దారహీశ్వరుల్
వాలిసహాయుఁ గాఁ గొని యవక్రభుజాబలవిక్రమంబునన్.

క. తరిగొండఁ దరువఁ దరువన్
శరనిధిమధ్యమున నొక్కజలజము పుట్టెన్

1. దానవేశ్వరుల్.

బరిమళపరంపరలచే
సురభీకృత మయ్యె జగము సురుచిరభంగిన్. 76

వ. అయ్యష్టదళపద్మమునందు. 77

సీ. ఇరుప్రక్కియలనుండి సురసింధురంబులు
పరిపూర్ణ హేమకుంభములు దాల్ప
అంతంత నవనిధానాధిదేవతలును
సొరిది బంగారువీచోప్పు లిడఁగ
జయజయధ్వనులతో సర్వదేవతలును
గేలుదమ్ములు మౌళిఁ గీలుకొల్పఁ
బుష్పవర్షములకుఁ బ్రోది యై వినువీధి
దేవదుందుభినాద మావహిల్లఁ

తే. ప్రబలి మున్నీటినడునీటఁ బొండువికచ
కమలకాంచనకర్ణికాగ్రంబునందు
బ్రహ్మాదిదిక్పాలవందితపాదపద్మ
పద్మ యుదయించెఁ గన్నులపండు వగుచు. 78

తే. పవడములఁ బోలు శ్రీహస్తపల్లవములు
దనర శోభిల్లు హేమపద్మము ధరించి
కలిమిచూపులపూఁబోడి కలశజలధి
నర్థిఁ గొలు వుండె రత్నసింహాసనమున. 79

క. జలరుహావాసిని పుట్టిన
కలితముహూర్తమున రెండుగడియలమాత్రం
జలిగురికాఁడై నిగనిగ
కలువలచెలికాఁడు పుట్టెఁ గలశపయోధిన్. 80

వ. తదనంతరంబ. 81

క. అందంద యుద్భవించెను
సందరమున నిందిరానుసంజాతములై
మందారకల్పతరుహరి
చందనసంతానపారిజాతాదు లొగిన్. 82

ఉ. అంతఁ బయోనిధానమునయం దుదయించె సరోజవాసినీ
కాంతకుఁ దోడఁబుట్టు వనఁగాఁ గరపద్మమునం జలూకికా
సంతతియుక్త హరీతకియు సాధనసంగ్రహ మై తలిర్ప ధ
న్వంతరి యొప్పె రోగములవారి కనామయసౌఖ్యకారి యై. 83

తే. ఆదివైద్యుఁ డతండు దుగ్ధాబ్ధిఁ బుట్టె
నమృతపూర్ణకుంభం బొకహస్తమునను
నంబుచరమును గరకకాయయును నొకటఁ
దాల్చి సాకార మైనశాంతమ యనంగ. 84

వ. మఱియును. 85

క. అచ్చపువెన్నెలచాయల
మెచ్చునితనుదీప్తితోడ మేఘధ్వనిపెం
పచ్చుపడఁగ సకిలించుచు
నుచ్చైశ్శ్రవ ముదధినడుమ నుదయంబయ్యెన్. 86

తే. క్షీరవారాశిలో నవతారమయ్యెఁ
దార యనుకన్యకయు నతిధవళనయన
తారకారాజబింబావదాతవదన
తారహారాదిభూషణోత్కరముతోడ. 87

శా. అయ్యంభోనిధివారిగర్భమునయం దైరావణం బుద్భవం
బయ్యెం గండతలంబునన్ దొరఁగుదానాంభఃప్రవాహంబు లెం

దోయ్యొయ్యర్క్ ప్రభవించి తజ్జలధినీ రుబ్బింప దిక్సంధుల
న్వియ్యం బంపఁ గఠోరగర్జితమహానిర్ఘాతనిర్ఘోషముల్. 88

సీ. మధుకరంబులు పుట్టె మధుకరంబులు గావు
రమణీయవేణీభరములు గాని
శశిబింబములు పుట్టె శశిబింబములు గావు
మహితవక్త్రేందుబింబములు గాని
మెఱుఁగుఁదీఁగలు పుట్టె మెఱుఁగుఁదీఁగలు గావు
లలితకోమలతనూలతలు గాని
చక్రవాకులు పుట్టెఁ జక్రవాకులు గావు
కఠినంబు లగుచన్నుఁగవలు గాని
తే. యనఁగ మందరకందరవ్యాప్తిచలిత
వార్ధికల్లోలవీచికావర్తతతుల
నుద్భవిల్లిరి రంభాతిలోత్తమాదు
లప్సరస్త్రీలు దేవవేశ్యాజనములు. 89

క. తరిగొండఁ దరువఁ దరువం
దిరుగుడువడునుదధిలోనఁ దీవ్రముగా ది
ద్దిరఁ దిరుగుచుఁ దరఁగలవడి
దరతరమ సుపర్వసురభి దరికిం జేరెన్. 90

ఉ. అంత న్విద్రుమవల్లరీకిసలయవ్యాప్త్యేకశంకావహా
త్యంతస్వచ్ఛరుచిచ్ఛటల్ జలధిపై నందంద నర్తింపఁగా
స్వాంతాశాంతరభూమిభాగమున విశ్వంబుం బ్రకాశింపఁగాఁ
జింతారత్నశలాక పుట్టెను మహాక్షీరాబ్ధిమధ్యంబునన్. 91

తే. తరువఁ దరువంగ వార్ధిమధ్యంబునందు
నాగవల్లీలతాప్రతానంబు పుట్టె

నమృతసంపర్కమునఁ గదా యాఱునెలలు
జరగు నేయాకునకు లేనిసరసవృత్తి. 92

క. శీతలపరిమళధారా
పాతపవిత్రాయమానపవమానం బై
యాతోయధిమధ్యంబున
శ్రీతులసీవనము పుట్టె శ్రీయంశమునన్. 93

తే. కలిగె దివ్యౌషధీలతావలులశక్తిఁ
బాలమున్నీటిసిటిలోఁ బ్రథితలీల
విపుల [1]గరుడాండమాణిక్యవిభ్రమంబు
లభినవంబులు హరితదూర్వాంకురములు. 94

వ. ఇట్లు మహార్ణవజాతంబు లగుపదార్థంబులం గనుంగొని, బ్రహ్మాదిదేవతలు హరునకు శశాంకుని హరికి లక్ష్మి నింద్రునకు నైరావణోచ్చైశ్శ్రవంబులను నిచ్చిరి. అప్సరసల నాకంబున నుండ నియమించిరి. కామధేనువును వరుణున కొప్పనంబు సేసిరి. కల్పతరుచింతామణుల నందనోద్యానంబునం బ్రతిష్ఠించిరి. దూర్వాంకురంబులు హేరంబున కవతంసంబుగా నొసంగిరి. నాగవల్లీదళంబులు భోగార్థంబుగా భూజనంబుల కిడిరి. శ్రీతులసీకావనంబులును సకలతీర్థంబులకు సమాశ్రయంబుఁ గావించిరి; యనంతరంబ మందరంబును యథాస్థానంబునం బెట్టి వాసుకిం బాతాళంబున కనిచి కమఠపతిం గుస్తరించి నివాసంబులకుం బోవ నుద్యోగించి యున్నంత. 95

ఉ. అంధకకాలకేయమహిషాదులు దైత్యులు బాహుశైలద
ర్పాంధులు గూడి యొక్కమొగి నై వడిఁ దొమ్మి యొనర్చి,

1. గారుడ.

వైద్యు నిర్బంధము సేసి కైకొనిరి గ్రక్కునం దన్మహనీయ
దక్షిణా, స్కంధముమీఁద నున్న మణికమ్రసుధారసహేమ
కుంభమున్. 96

తే. అమృతకుంభంబుఁ గైకొనియసురవరులు
వేఱ యొకచోట వేలంబు విడిసియుండి
రమరులకు నీక యప్పదార్థముఁ గడంగి
తార విభజించి భుజియించువారుఁబోలె. 97

వ. అవ్విధం బెఱింగి హరవిరించులు విష్ణు రావించి గోత్రకల
హంబు మాన్ప నిఖిల మాయోపాయవిద్యావిదుండ వగు
నీవ యెఱుంగుదు మాకు నిం కిక్కడ నుండం బని లేదు
పోయి వచ్చెద మని యామంత్రణంబు సేసి నిజస్థానంబుల
కరిగిన యనంతరంబ. 98

తే. కైటభారాతి యక్కార్యగతికిఁ దగిన
యనువు చింతించి యసురుల నవమతింప
సురల కమృతంబు నొప్పింప నెరవు దెలిసి
యరిగె నంతర్హితుం డయి యద్భుతముగ. 99

వ. ఇవ్విధంబున హరి యంతర్ధానంబు చేసిన ముహూర్త
మాత్రంబున. 100

శా. ఆకాశంబుననుండి డిగ్గె నొకనీలాంభోజపత్రాక్షి ది
వ్యాకారంబును దివ్యమాల్యములు దివ్యాలంకృతు ల్దివ్యవ
స్త్రాకల్పంబులు దివ్యగంధములు నాహా పుట్టఁ జేయంగ నా
కౌకశ్శ్రేణికి దైత్యపఙ్క్తికిని విస్ఫూర్జల్లేఖచందంబునన్. 101

క. బృందారకపథమున డిగి
యిందీవరపత్రనేత్ర యిసువంకలవా

ఢం దమక తమక యిటు రా
యిం డనఁగా రెండువీళ్ల నొడమున విడిసెన్. 102

వ. నిలిచి హావభావవిలాసంబులన దేవాసురులం భ్రమయింపం
జేయుచు స్కంధావార మధ్యంబున. 103

సీ. పాకశాసనునకుఁ బరిహాసవచనంబుఁ
గాలకేయునకు శృంగారలీల
వైవస్వతునకు భ్రూవిల్లరీనటనంబు
కరటిదానవునకుఁ గలికిచూపు
పాశపాణికిఁ గుచప్రాంతోపవర్ణనం
బంధకాసురునకు నలఁతినగవు
ధననాయకునకు నుత్కంఠాక్షేపంబు
మహిషునకును నర్మమర్మకలన

తే. గంధవహునకు సిగ్గు జలంధరునకుఁ
గలికితనము పావకునకుఁ గౌను బలికి
వలపు నటియించుచును వారవార తనకుఁ
దాన వారికి వారికి నైనయట్లు. 104

తే. అందఱను భ్రమపెట్టుచు నవ్వధూటి
యెవ్వరికిఁ దాను భ్రమయక యెడన యుండె
దానిపై వాలి చొక్కె నందఱమనములు
గంధఫలిమీఁద వాలుభృంగములపగిది. 105

తే. అసురులకు దేవతలకు నయ్యవసరమునఁ
బొలుపోకుండె నప్పు డప్పద్మనయన
యుభయవాదులు గూడి యయ్యుత్పలాక్షి
పాదపంకజములకును బట్టులైరి. 106

వ. మఱియు విష్ణుమాయావిశేషంబున. 107

క. ఇది చెప్పినట్లు చేయుదు
మిది పంచినయట్లు నడతు మిది కళ్యాణా
భ్యుదయనిధానము మా కని
హృదయంబులఁ దలఁచుచుండి రిరుదెసవారల్. 108

తే. కనకసింహాసనము వెట్టి కాళ్లు గడిగి
పాదతీర్థంబు లొగిఁ ద్రావి ప్రణతిసేసి
కొలిచి కూర్చుండి రిరువంకకొలమువారు
భువనమోహిని యైనయప్పువ్వుఁబోఁడి. 109

క. ఎవ్వనివంకఁ గనుంగొను
నవ్వనితామణివిలోచనాంచలమున వాఁ
డవ్వేళన కీలించు
న్నవ్వం బగుకేలుదోయి మకుటాగ్రమునన్. 110

వ. వైరానుబంధంబు లుడిగి యిరువాఁగువారుం దమలోన
ని ట్లనిరి. 111

క. మన మొండొరు నమ్మక యొడ
[1]నునుచు సుధారసము నింతయును దగ నింకే
మని యెంచుగాఁ దలఁప కీ
వనితామణి పంచిపెట్టవలయుం జుండీ. 112

వ. అని యమృతకలశంబుఁ దెచ్చి యప్పయోజాక్షి చేతి కిచ్చి, ధర్మంబు పుణ్యంబు పాపంబు నీయది యిరుదెఱంగులవారు నీకు నొక్కరూప యిప్పదార్థంబు మాకుం బంచిపెట్టుము.

తే. తప్పకుండఁగఁ బక్షపాతంబు లేక
పంచిపెట్టెదవా రబ్బ రంచుఁగాక

1. నునిచిన యీ యమృత మిం.

యన్నదమ్ముల మై యుండి యకట [1]మేము
నిన్ను వడ్డించు మందమె యన్న మిన్న. 114

తే. అనిన నే నేర్తు నయ్య మీ రంతవారు
కోరి కూర్చుండ నమృతంబుఁ గుడువఁ బెట్టఁ
బంచి వడ్డింప నేర్పు టుల్లంపుఁబనియె
తొల్లి యొకనాఁ డెఱింగిన త్రోవ గాదు. 115

వ. అయిన మీవచనంబులు చెఱసంజాల నానేర్చిన విధంబున సుధారసంబు వడ్డించెద మీరందఱుఁ గృతస్నాను లై పయోధిపులినవేదికాస్థలంబున నిరుదెఱంగులవారు రెండు బంతులుగాఁ గూర్చుండుఁ డని నియోగించిన. 116

ఆ. వార లట్లచేసి వరుసగాఁ గూర్చుండి
పసిఁడిపళ్లెరములు పన్నికొనఁగ
నల్ల నల్ల వచ్చె నలసయానంబున
నమృతకుంభహస్త యగుచుఁ దరుణి. 117

మ. అరవిందాసన పట్టుఁబుట్టము చెఱం గాందోళనం బొంద ని
ర్భరపీనస్తనభార మల్లఁ గదలన్ రత్నాలతాటంకముల్
మొరయ న్నూపురమేఖలావలయముల్ మ్రోయంగ పాత్రం
బుల, న్సురధేన్వాజ్యము ప్రస్తరింపఁ దొడఁగె న్దూర్వాంకు
రాగ్రంబునన్. 118

ఉ. స్నానపవిత్రగాత్రులును చందనచర్చితబాహుమధ్యముల్
[2]మానసమాధినిష్ఠులును మత్సరచిత్తులు నై మహాసమా

---

1. మేము, మిమ్ము మము మీరు వంచింపమేల చెప్పుడ. కొన్నిప్రతులలో నీ 114 పద్యము 113 వచనమునకుఁ బూర్వ మున్నది. 2. మాన.

ధానముతోడ నుత్తరము దక్షిణము న్నముపాశ్రయించి య
ద్దానవులు న్సుపర్వులును దన్నుఁ బ్రియంబుగఁ జూచు చుం
డఁగన్. 119

ఆ. హోమపూర్ణకుంభ మెత్తి వడ్డింపంగఁ
గడఁగెఁ గాంచనంపుగరిటె ముంచి
శాంతిమంత్రఘోషసంస్కారపరిపూత
వదను లైనయుభయవంశ్యులకును. 120

క. పోయును నిజాలయమ్మృతము
తోయజదళనేత్ర సురలతోయంబునకుఁ
మాయామృతపూరము దై
తేయులకుం బోయు నత్యధికధీప్రౌఢిన్. 121

తే. మధురగోక్షీరధారాసమాన మైన
మంచియమృతంబు వెట్టె వైమానికులకు
మగువ మృగతృష్ణికాంభస్సమాన మైన
కల్ల యమృతంబు వడ్డించెఁ గర్బురులకు. 122

వ. ఇవ్విధంబున నప్పరమాణుమధ్యతథ్యమిథ్యామృతాహారంబు
లాసురాసురులకు వెట్టి కామదుగ్ధేనుఘృతధారాభిఘారంబు
గావించి పంక్తిమధ్యంబున నిలిచి కంకణఝుణఝుణత్కారంబు
తోరంబుగా నాపోశనంబు వోసి యారగింపుఁడు ప్రొద్దు
వోయె ననుచు నెలుంగెత్తి మత్తకోకిలకంఠకుహూపంచమ
స్వరంబునం బల్కిన. 123

తే. మొదలఁ దేనియలుట్టునంభోరుహాక్షి

పిదప భుజియింపఁ బోడఁగిరి త్రిదశవరులు
దైత్యులును దథ్యమిథ్యాసుధారసములు. 124

క. కిక్కురు మన కమృతంబుం
గ్రుక్కిలు వెట్టుదురు సురలు కోణపముఖ్యుల్
తక్కిసుధారసంబులు
గ్రుక్కిలు వెట్టుదురు వారిఁ గూడియె తారున్. 125

తే. గ్రుక్కగ్రుక్కకుఁ గనుఁ దేజ మెక్కుచుండె
నమరులకు గ్రుక్కగ్రుక్కకు నడఁగుచుండె
దైత్యులకుఁ దేజ మట్టివిధంబు గాక
రాహుకేతువు లనియెడు రాత్రిచరులు. 126

వ. తమయెదిరిపంక్తి నున్నచంద్రార్కులసంగడి స్మాఱింగి కూర్చుం
డిన నా గ్రహరాజు లిద్దఱుం దమలోన నిట్లని విచారించి.

ఉ. వంచన వేల్పుటొంకి కిటువచ్చి యుపాంతమునందు ముందటం
గంచముఁ బెట్టుకొన్నయది కచ్చురయుగ్మము మాఱువెట్ట నే
తెంచుచు నున్నవాఁడు మనదేవర విష్ణుఁడు వెంట వీరి సూ
చించుట మేలు సుధారసము చిప్పెఁడువోయకమున్న శౌరికిన్.

తే. అని విచారించి చెప్పనున్నంతలోనఁ
బోసె నిరుకంచములయందుఁ బుడిసెఁడంత
త్రావియును ద్రావకుండఁగ రాహుకేతు
లనుచుఁ జెప్పిరి మురవైరికి కర్కవిధులు. 129

మ. అటు విన్నప్పుడ తత్సుధారసము కంఠాధఃప్రదేశంబు సో
చ్చుట లేకుండఁగ రాహుకేతువుల యక్షుద్రోత్తమాంగంబు
లొక్కట ఖండించెను మాయపుంబడఁతియాకారంబు వీ

డొక్క యుత్కటకాలంకృతహస్తచక్రమున శ్రీకాంతుం
డవిభ్రాంతుఁడై. 130

క. రాహువునకుఁ గేతువునకు హరి
బాహాచక్రమున నదరు పాటిల్లుటయున్
హాహానినాదపటుకో
లాహలబహుళంబుగాఁ గలంగిరి దివిజుల్. 131

సీ. వేగ మాయావధూవేషంబు డిగఁద్రావి
కైకొనె నిజమూర్తి కైటభారి
హరి తమ్ము వంచించె సరివేళ గా దని
దైత్యులు చనిరి పాతాళమునకు
నమృతంబు భుజియించి యమృతకుంభముఁ గొంచు
జనిరి వేల్పులు నిజస్థానమునకు
బహువారములయందు బహువస్తువులు గాంచి
కలశపాథోరాశి కాను పుడిగె

తే. నుక్కువడియున్కిమాని పెల్లుబ్బె నాక
మప్సరఃకామినీతురంగాదికముల
నచ్యుతుఁడు లచ్చి నటఁ బెండ్లియాడి యరిగె
నాగరిపు నెక్కి వైకుంఠనగరమునకు. 132

క. ఈవార్ధిమథనకథనం
బేవారు పఠించిరేని నెలమియు నాయు
శ్శ్రీవృద్ధులఁ గాంతురు వి
ద్యావత్తయు యశముఁ గల్గు నావారలకున్. 133

శా. శంకాతంకవిహీనవిక్రమకలాసాకల్య విజ్ఞాన! సా
హంకారోరువివేకవిక్రమ! సురాహారాహితస్పర్ధిని

స్సంకాళోజ్జ్వలకీ ర్తివిభ్రమ! మహీసంకల్పకల్పద్రుమా!
లంకాశంకరశైలమధ్యవసుధాలంకార భవ్యక్రమా! 134

క. శరణాగతధీపంజర!
నరకుంజర! దానకర్ణ! నందితవిద్వ
ద్వరవర్ణ! విమలచరిత
స్ఫురితా! యనవరత శంభుపూజానిరతా! 135

ఉపేంద్రవజ్రము. కులప్రదీపా! యలఘుప్రతాపా!
విలాసశక్రా! జితవీరచక్రా!
కలాజయంతా! ఘనకాంతికాంతా!
నిలీనశంకా! నిజనిష్కళంకా! 136

గద్యము. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య
పుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బయిన
హారవిలాసం బను మహాప్రబంధంబునందు షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు

హరవిలాసము

సప్తమాశ్వాసము.

కాళహస్తినాథ
ప్రాకారాంతఃప్రణీతపాతాళగుహా!
శ్రీకాళహస్తిభక్తసు
ధీకల్పితవిభవ! యవచిదేవయతిప్పా ! 1

వ. ఆకర్ణింపుము. 2

ఉ. అర్జునుఁ డింద్రకీలగిరియందు రసాలతమాలతాలనీ
పార్జునలోధ్రతిందుకనవామలకీపనసామ్రపాటలీ
సర్జకురంట[1]కాష్ణుహారిచందనచందననింబకేతకీ
భూర్జకపిత్థ[2]పూగముఖభూరుహపుణ్యతమాశ్రమంబున్. 3

క. ద్యూతపరాభవమున నగు
చేతోదుఃఖమునఁ దపము చేయఁగఁ దొడఁగెన్
భ్రాతలయనుమతి శత్రు
వ్రాతజయార్థంబు మది దివస్పతి గురిగాన్. 4

మ. ధనురస్త్రంబులు కేలఁ దాల్చి శరధిద్వంద్వంబు నేపార వీఁ
పున బంధించి కిరీటియై కవచియై పూనెం దపశ్చర్య య

1. కాదిగురు. 2. పూర్ణ.

ర్జును డత్యంతగరిష్ఠనిష్ఠ నమరేంద్రుం గూర్చి యయ్యింద్రకీ
లనగాగ్రంబునం బ్రత్యనీకవిజయశ్లాఘాభిలాషంబునన్. 5

క. వంచన మనంబులోన నొ
కించుకయును లేక యమ్మహేంద్రముమీఁదన్
బంచానల మధ్యంబునఁ
బాంచాలీవల్లభుఁడు తపం బొనరించెన్. 6

తే. గాండివముతోడ నొకయోగదండయష్టి
యస్త్రములతోడఁ గొన్ని దర్భాంకురములు
[1]కత్తళముతోడఁ బుండరీకంబుతోలు
దాల్చి క్రీడి విరుద్ధపుఁదపము చేసె. 7

శా. శాకాహారుఁడు నిర్జితేంద్రియుఁడు పాషాణాగ్రతల్పుండునై
నాకేశప్రియనందనుండు సలిపె న్నానాప్రకారంబులన్
వాకుం జిత్తము దేహము న్సరియొకా నానాతపశ్చర్యలన్
వ్యాకీర్ణోరగసింహభల్లుకలులాయాభీలశైలాటవిన్. 8

సీ. పతయాళునిర్ఝరాంభఃప్రవాహంబుల
నఘమర్షణస్నాన మాచరించుఁ
గొండగోఁగుంబూలఁ గుండవర్ధనముల
నర్చించు శశిలాంఛనార్ధమౌళి
స్ఫటికాక్షమాలికాపాణిప్రవాళుఁ డై
జంభారిమంత్రంబు జపముచేయు
నొంటికాల బుజంబు నూర్ధ్వంబుగాఁ జాఁచి
తడవుగా నిలుచుండి తప మొనర్చు

1. కలపముల.

తే. శరభశార్దూలసింహాదిసత్త్వచయము
కెరలి తనమీఁద బిట్టు లంఘించునపుడు
కడిమిఁ జెండాడు భుజదండ గాండివోగ్ర
చండతరశాతనిర్ఘాతకాండవితతి. 9

తే. వీరరసగర్భితం బయ్యు విస్తరిల్లె
శాంతరస మెంతయును సవ్యసాచియందు
మలయశైలనితంబమండలమునందు
సర్పవేష్టితచందనక్ష్మాజమట్లు. 10

వ. ఇవ్విధంబునఁ గపికేతనుండు గాండివజ్యాఘాతరేఖాకిణకళంకాలంకారంబు లగుకరంబులు నీవారపాకంబునకును బాంచాలకన్యకాకుచకుంభకుంకుమప్రేక్షణీయం బైనవక్షంబు రుద్రాక్షధారణంబునకును నంగారపర్ణగర్భనిర్భేదనచణ హుంకారకారణం బగు కంఠంబు మహేంద్రదేవతామంత్రాక్షరధారణంబునకును ఖాండవదహనవేళావిజృంభితావష్టంభసంరంభం బగు హృదయాంభోరుహంబు ప్రణవోపలంభమునకును గుంభసంభవప్రదిష్ట శాఖాశిఖర పక్షిలక్ష్యావలోకన జాగరూకం బగువీక్షణంబులు నాసికాప్రదేశానుసంధానంబునకును యంత్రమత్స్యవిభేదనోపాయసంపర్కన ప్రభావసంసిద్ధి యగు బుద్ధి వృద్ధోపసేవనమునకును గంగాజలనిగ్రహానుగ్రహాపాదనసమగ్రం బగు మానసోత్సాహం బింద్రియభంగంబునకును నుత్తరదిగ్విజయయాత్రాధురీణంబు లగు చరణంబులు తీర్థగమనంబులకును బాల్పడఁజేసి జగజెట్టిబిరుదంబు నెట్టుకొనం జేసి తండ్రిఁ గుఱించి తపంబుఁ జేయుచుండ దినంబులు గడచె వారంబు లరిగెఁ బక్షంబులు సనియె మాసంబులు

వోయి ఋతువు లతిక్రమించె సంవత్సరంబు దాఁటె నయ్య
వసరంబున. 11

సీ. తెల్లనిగడ్డంబు తెల్లనిమీసము
ల్నరసినరోమపాండురశిరంబు
మేధావిబొట్టును మెఱుఁగుజన్నిదములు
భూతిలలాటత్రిపుండ్రకంబుఁ
గావిదోవతియును [1]గంథోత్తరీయంబు
నిష్టికోలయుఁ జంక నిక్షితోలుఁ
బంచాంగముష్టియుఁ బాణిఁ బవిత్రంబు
[2]నొక్కవ్రేలికి వెండియుంగరంబు
తే. జాఱుబొజ్జయుఁ [3]గుశదబ్బసంబెలయును
[4]నెడమకేలను నిడుగోల గొడుగుఁ దాల్చి
వనకుసజ్ఞాతిగా నొక్కతపసి వృద్ధ
బ్రాహ్మణుఁడు వచ్చె నొయ్యొయ్యఁ బార్థుకడకు. 12

వ. వచ్చి యాశీర్వదించి మహాత్మా! నీసంగడంబునం దపంబు చేయవచ్చితి నిచ్చోఁ గొన్నిదినంబులు క్రూరజంతువులు నన్ను బాధింపకుండ నరసికొని యుండవలయు నని పల్కి యతనిముందటఁ బరిశ్రాంతుఁడుంబోలెఁ జతికిలంబడి కూర్చుండి. 13

తే. మోఱకునిచందమున నీఱుతాఱుచూపు
పాండవేయునిపైఁ దార్చి బ్రాహ్మణుండు

1. కంఠోత్త. 2. నొక జుట్టువ్రేల వెండుంగరంబు. తి. పా. 3. నురు దబ్బ. 4. జెత్త గొడుగును జక్కఁ దాల్చి కుతుకమున.

పలికె నిప్పచ్చరం బైనభాషణములఁ
బరమనాస్తికభావంబు పరిమళింప. 14

తే. అన్న! యెవ్వరివాఁడ వీయడవిలోనఁ
దపము సేసెదు నీమంత్రతంత్ర [1]విధులు
పాకశాసనదేవతాప్రార్థనాను
సూచకము లైనయవి యెన్ని చూడ నిపుడు. 15

ఉ. చక్కనివాఁడ వెంతయును జల్లనివాఁడవు భాగ్యరేఖఁ బెం
పెక్కినవాఁడ వీవిపిన మెక్కడ నీసుకుమారతాగుణం
బెక్కడ ఘోరవీరతప మీయెలప్రాయమునందుఁ జేయునే
యక్కట యెవ్వఁ డైన నకృతాత్ముఁడ వీ వాకరుండు దక్కఁ
గన్. 16

క. శరచాపధారణంబుఁ
బరమమనశ్శాంతి దాంతి పరిపాకంబుఁ
బరికింపఁ "జంకదుడ్డును
శరణార్థియు" ననెడునట్టిచందము దోఁచెన్. 17

క. వైరిమదకుంభికుంభవి
దారణదారుణకృపాణధారలు పరిఘా
కారములు కంపమూలో
ద్ధారములకుఁ బొలుపడెఁ గదా నీకరముల్. 18

శా. ఈభద్రాకృతి యిమ్మహాభుజయుగం బీదీర్ఘకోదండ మీ
యాభీలత్వ మొకం డొకొండ భువనైకాధ్యక్షతాహేతు వే
లాభం బాత్మఁ దలంచి చేసె దొకొ గోలాంగూలభల్లూకమ
త్తేభాకీర్ణవనాంతరంబునఁ దపం బేకాగ్రభావంబునన్. 19

1. పదులు.

పలికె నిష్పచ్చరం బైనభాషణములఁ
బరమనాస్తికభావంబు పరిమళింప. 14

తే. అన్న ! యెవ్వరివాఁడ వీయడవిలోనఁ
దపము సేసెదు నీమంత్రతంత్ర [1]విధులు
పాకశాసనదేవతాప్రార్థనాను
సూచకము లైనయవి యెన్ని చూడ నిపుడు. 15

ఉ. చక్కనివాఁడ వెంతయును జల్లనివాఁడవు భాగ్యరేఖఁ బెం
పెక్కినవాఁడ వీవిపిన మెక్కడ నీసుకుమారతాగుణం
బెక్కడ ఘోరవీరతప మీయెలప్రాయమునందుఁ జేయునే
యక్కట యెవ్వఁ డైన నకృతాత్ముఁడ వీ వొకరుండు దక్కఁ
గన్. 16

క. శరచాపధారణంబుఁ
బరమమనశ్శాంతి దాంతి పరిపాకంబుఁ
బరికింపఁ "జంకదుడ్డును
శరణార్థియు" ననెడునట్టిచందము దోఁచెన్. 17

క. వైరిమదకుంభికుంభవి
దారణదారుణకృపాణధారలు పరిఘా
కారములు కందమూలో
ద్ధారములకుఁ బాలుపడెఁ గదా నీకరముల్. 18

శా. ఈభద్రాకృతి యిమ్మహాభుజయుగం బీదీర్ఘకోదండ మీ
యాభీలత్వ మొకం డొకొండ భువనైకాధ్యక్షతాహేతు వే
లాభం బాత్మఁ దలంచి చేసె దొకో గోలాంగూలభల్లూకమ
త్తేభాకీర్ణవనాంతరంబునఁ దపం బేకాగ్రభావంబునన్. 19

1. పదులు.

తే. ఈశ్వరునిఁగూర్చి చేసెద వేని లెస్స
మాధవునిఁగూర్చి చేసిన మాకు హితవు
బ్రహ్మఁగూర్చి చేసిన నది పరమతరము
తగునె యిలవజ్రధరుఁగూర్చి తపముసేయ? 20

తే. ఎవ్వఁ డుపదేశ మొనరించె నింద్రుఁగూర్చి
తపము సేయుము నీ వంచు దయ దలిర్ప
నాతఁ డెఱుఁగఁడు గాక యాయద్రిభేది
గౌతమునియింటఁ జేసినకామగోష్ఠి. 21

సీ. ఆసహస్రాక్షునియాత్మ సంశుద్ధికిఁ
బరమసంయమియింటిపంచ సాక్షి
[1]యానిర్జితేంద్రు బాహావిక్రమమునకు
భుజగాంతకునియాకపోక సాక్షి
యాసునాసీరు నహంకారగరిమకు
నిషధాచలమువీఁది నెలవు సాక్షి
యాశచీవల్లభు నౌచిత్యకలనకుఁ
దాపసుచేతిపూఁపండ సాక్షి

తే. యిట్టిదేవేంద్రువలన నీ వేమి ఫలము
[2]వడసెదవు చాలు నీవాంఛపాడుగాను
వాఁడు నీకంటె నేమిట వాసి గలఁడు
తగదు చాలింపు మీవిరుద్ధంపుఁదపము. 22

వ. అని యెంత చెప్పిన నత్యంతధీరోదాత్తుం డగుపాండుపుత్రుం
డూరక తపంబు చేయుచుండె నట్టి యేకాగ్రభావంబునకుం

1. యానిర్జరేంద్రు. 2. చేసి పడసెదవేమి వాంఛితఫలంబు.

బ్రియంబంది వృద్ధబ్రాహ్మణవేషంబు మాని వృద్ధశ్రవుండు
ప్రత్యక్షుం బై వరంబు వేఁడు మనుటయు. 23

క. గురుభీష్మకర్ణసైంధవ
గురుతనయులతోడఁ గూడఁ గురుపతిబలము
న్బరిమార్పునట్టిసత్త్వముఁ
బురహరుతా యిమ్ము కరుణ బొంపిరి వోవన్. 24

వ. అనిన నింద్రుండు సవ్యసాచి కి ట్లనియె. 25

తే. భీష్మగురుకర్ణకృపు లనిర్జేయబలులు
ద్రోణిభూరిశ్రవోభగదత్తశల్య
సైంధవులు పేరుగలవారు సమరజయము
శంభుకృప లేక యెబ్భంగి సంభవించు. 26

వ. పశుపతిఁగుఱించి తపంబు సేయుము తత్ప్రసాదంబున నీకుం
జయం బయ్యెడుఁ బునర్దర్శనంబు కాఁగలయది పోయి
వచ్చెద నని యింద్రుం డంతర్ధానంబు చేసె. 27

తే. తండ్రి చెప్పినమాటలు దప్ప కప్పు
డాదరించి ధనంజయుం డభవుఁగూర్చి
యింద్రకీలాచలంబుపై నేకనిష్ఠ
ధీరుఁ డొనరించె నతిఘోరవీరతపము. 28

మ. భసితోద్ధూళితనిర్మలావయవుఁడై న్బంచాక్షరీసంతతా
భ్యసనవ్యాప్తిపరాయణుండును శివధ్యానానుసంధాతయుర్
మసృణస్నిగ్ధతరక్షుచర్మమయకంథాభద్రపీఠుండు నై
[1]యసమస్థేమఁ గిరీటి పాశుపతదీక్షారంభముం గైకొనెన్. 29

---

1. తి. పా.

ప్రియంబంది వృద్ధబ్రాహ్మణవేషంబు మాని వృద్ధశ్రవుండు
ప్రత్యక్షుం డై వరంబు వేఁడు మనుటయు. 23

క. గురుభీష్మకర్ణసైంధవ
గురుతనయులతోడఁ గూడఁ గురుపతిబలము
న్బరిమార్పునట్టిసత్త్వముఁ
బురహరు తా యిమ్ము కరుణఁ బొంపిరి వోవన్. 24

వ. అనిన నింద్రుండు సవ్యసాచి కి ట్లనియె. 25

తే. భీష్మగురుకర్ణకృపు లనిర్భేద్యబలులు
ద్రోణిభూరిశ్రవోభగదత్తశల్య
సైంధవులు పేరుగలవారు సమరజయము
శంభుకృప లేక యెబ్భంగి సంభవించు. 26

వ. పశుపతిఁ గుఱించి తపంబు సేయుము తత్ప్రసాదంబున నీకుం
జయం బయ్యెడుఁ బునర్దర్శనంబు గాఁగలయది పోయి
వచ్చెద నని యింద్రుం డంతర్ధానంబు చేసె. 27

తే. తండ్రి చెప్పినమాటలు దప్ప కప్పు
డాదరించి ధనంజయుం డభవుఁ గూర్చి
యింద్రకీలాచలంబుపై నేకనిష్ఠ
ధీరుఁ డొనరించె నతిఘోరవీరతపము. 28

మ. భసితోద్ధూళితనిర్మలావయవుఁడున్ బంచాక్షరీసంతతా
భ్యసనవ్యాప్తిపరాయణుండును శివధ్యానానుసంధాతయున్
మసృణస్నిగ్ధతరక్షుచర్మమయకంథాభద్రపీఠుండు నై
[1]యసమస్థేమఁ గిరీటి పాశుపతదీక్షారంభముం గైకొనెన్. 29

1. తి. పా.

సీ. ప్రథమసంధ్యారాగపరిపాటి మిన్నేటి
కనకపంకజకోరకములు దెలుపఁ
గందువాఱినమింటిగచ్చుటద్దమువోలె
విధుమండలము కాంతి వీడుకొనఁగ
పర మైనవేఁబోకఁ దఱపి వెన్నెలఁ గ్రోలి
దివిఁ జకోరములు మత్తిల్లి యాడ
మందరాచలకూటమధ్యభాగమ్మునఁ
గృత్తికానక్షత్ర మస్తమిల్ల

తే. మృదులభస్మరజశ్శయ్య మేలుకాంచి
యమలరుద్రాక్షధారణం బాచరించి
యర్జునుఁడు పర్ణశాలికాభ్యంతరమున
హరున కొనరించు నరుణోదయార్చనంబు. 30

క. కపికేతుఁ డింద్రకీల
ప్రపాతపతయాళునిర్ఝరస్నాతుం డై
యుపచారవిధుల నన్నిటఁ
దపనోదయవేళ వ్యాళధరుఁ బూజించున్. 31

మ. అవధానంబున బాకశాసనసుతుం డర్ధేందుకోటీరు సం
గవకాలంబునఁ బూజసేయు హిమవాఃకర్పూరకస్తూరికా
ద్రవకాలాగురుగంధసారసురభిద్రవ్యంబులం బూవులన్
లవలీసర్జరసాగురుప్రముఖ నానాధూపధూమంబులన్. 32

శా. పంచబ్రహ్మషడంగబీజసహిత ప్రాసాద పంచాక్షరీ
చంచన్మంత్రపరంపరాపరమనిష్ఠాతత్పరత్వంబునన్

మంచుంగొండయనుంగుఁబెండ్లికొడుకున్మధ్యాహ్నకాలంబుసే
వించు న్నిర్జరరాజసూనుఁడు మనో[1]వీథీసదాధ్యాసితన్. 33

శా. [2]వైయాఘ్రాజినఖండమధ్యమున సేవ౯ బద్ధపద్మాసనుం
డై యింద్రాత్మజుఁ డింద్రకీలశిఖరద్రారూఢబిల్వద్రుమ
చ్ఛాయానిర్మలచంద్రకాంతమణిపాషాణప్రదేశంబున, న్సా
యంకాలము పూజసేయు నభవున్సంధ్యానటుం ధూర్జటిన్.

ఉ. అంచితభక్తితో శివుని నర్ధనిశాసమయంబునందు సే
వించు గురూపదేశవిపరిశుద్ధసమర్చనావిధి౯
గాంచనకోరకంబులఁ బికప్రసవంబులఁ గొండగోఁగుల౯, గాం
చనకందరాముఖగృహంబులఁ బొద్ధుఁడు సంస్కృతార్థుఁ డై.

వ. ఇట్లు పాశుపతదీక్షాధురంధరుం డై కాలకంధరుంగుఱించి
తపంబు సేయుచుండఁ గొండొకకాలంబునకు. 36

మ. ఒకనాఁ డింద్రతనూభవుండు గిరికూటోత్సంగభాగంబున
న్నికచానేకలతాతతప్రతతుల౯ దేవార్చనాపుష్పకోరకము
ల్గోయుచు నుండఁగాఁ బినఁబడె౯ శ్రవ్యంబు లై కుర్కుర
ప్రకరోదంచితకంఠనాళకుహలీబౌబౌమహారావముల్. 37

తే. [3]చాయగోసులకంబుఁ గేసులకంబుఁ
బులులకంబును మిసమై పొగరు మిగిలి
జల్లుకొనివచ్చెఁ బైపైనిసార మేయ
యూథములు వేనమయమూర్తు లుద్ధతముగ. 38

తే. ప్రకటలీల నుదాత్తంపుఘణతిఁ గొన్ని
క్రమముతో ననుదాత్తస్వరములఁ గొన్ని

---

1. వీథిస్సదానందుఁడై. 2. ఆయాఘ్రాజి... సేవాబద్ధ. 3. శరభమృగముల.

స్వాకృతములఁ బ్రచయంబులవరుసఁ గొన్ని
ఘోషణము సేయఁ దొడఁగె నాకుస్వరములు. 39

క. కనకపుశృంఖలలఁ ద్రయీ
శునకంబులఁ బట్టుకొనఁగ సూరెల బ్రమథుల్
తను నిసుచక్రియ లీలా
వనచరులై కొలువఁ గపటవైహారికుఁడై. 40

సీ. వికటపాటలజటామకుటికాభారంబు
కఱుకైనజుంజులు నెఱులు గాఁగఁ
జారుసుధాధామశకలావతంసంబు
పెడకొప్పుపై నుండుపీఁకె గాఁగ
ఘనలలాటంబునఁ గనుపట్టుకనుచిచ్చు
గైరికద్రవతిలకంబు గాఁగఁ
భుజమధ్యమునఁ గ్రాలుభుజగహారంబులు
గురిజపూసలగుబ్బసరులు గాఁగ
తే. శంకరుండు కిరాతవేషంబు దాల్చి
యగజ చెంచెతయై తోడ సరుగుదేరఁ
బాణి నోంకారదివ్యచాపము ధరించి
వచ్చె వివ్వచ్చువరతపోవనముకడకు. 41

వ. అట్టిసమయంబున. 42

చ. జలధరనీలదేహమును జంద్రకళాయుగళీసమానదం
ష్ట్రలు భిదురోపమానముఖసంపుటపోత్రము ఫుల్ల మేచకో
త్పలవలవర్ణకర్ణములుఁ బాటలవర్తులలోచనంబులుం
గలిగి కఠోరకంఠ ఘనఘుర్ఘురఘుట్టనఘోషజన్యమై. 43

ఉ. ముట్టియ నింద్రనీలతటమూలమహీప్రభవంబు లైనపె
న్బుట్టలు గ్రొచ్చివైచుచును ఘోరమహాపండముఁ జాఁపకట్టుగా
మట్టుచు ఘుర్ఘురధ్వనుల మాటికిమాటికి దిక్పుటంబులం
ఘట్టన చేయుచు న్వొడఁదకన్నుల నిప్పులు పెల్లఁగ్రాయుచున్.

క. పంది వడిఁ బాఱుదెంచెఁ బు
రందరనందననిశాకరధరులనడుమన్
దండడి గొరిజలతాఁకునఁ
గండకములువోలె శిలలు గదువాఱంగన్. 45

ఉ. ఏసెఁ బినాకచాపమున నీశుఁడు గాండివకార్ముకంబునన్
వాసవసూతి యాప్రబలవజ్రసమానము లైనబాణముల్
రాసెఁ బరస్పరంబును వరాహముప్రక్కలు గాడిపాఱ మూ
కాసురసూకరంబు తిరుగాడె వడి న్మరఘాతవేదనన్. 46

క. అభవార్జున శరపాత
ప్రభవవ్యథఁ దిరిగె నవ్వరాహము కడు సం
క్షుభిత మయి విలయవేళా
నభస్వదుద్భ్రాంతఘనఘనాఘనము క్రియన్. 47

క. దీర్ఘతరహరవరాశుగ
నిర్ఘాతనిపాతజాతనిబిడవ్యథ నం
తర్ఘూర్ణమాన మగుచును
ఘుర్ఘురఘోషంబుతోడఁ గ్రోడము కూలెన్. 48

వ. అప్పుడు కిరాతవేషధారి యగుపురారి యోంకారచాపంబు
నేల నిలువంబెట్టి తదీయశిఖరంబున నఱచెయి మోపి యొరగి
యొయ్యారంపునిలుకడ నిలిచి వలకేల వాలమ్ము ద్రిప్పుచుఁ

కట్టెదుర నున్నజగజ్జెట్టి యగునింద్రునిపట్టిం గనుంగొని
ప్రావృషేణ్యపయోవాహగర్జాగంభీరం బైనస్వరంబున నింద్ర
కీలగిరిగహ్వరంబులు ప్రతిధ్వనియొసఁగ సాటోపంబుగా సగ
ర్వంబుగా సావష్టంభంబుగా నిట్లనియె. 49

తే. ఎవ్వఁడవురోరి నీవు నా మొదలఁ బాలు
పంది నేసితి బాహుదర్పంబు మెఱసి
యెఱుఁగవ రయోరి నన్ను నీయింద్రకీల
పర్వతం జెలువచనరసార్వభౌము. 50

ఉ. ఏనును నాకుటుంబ మగునీశబరవ్రాతియు (వేఁట) వెంటవెళ్లి యి
క్కాననభూమిలో బహుమృగంబులఁ జంపుచువచ్చివచ్చి యే
నీనిశితాస్త్రపాతమున నిక్కిటిఁ జంపుదు నంచు వాక్ప్రతి
జ్ఞానిపుణంబున న్వెనుకజాడఁగఁ గూడఁగ వచ్చుచుండఁగన్.

క. [1]పటలవి నేసి చెంచెత
యోటమి పెట్టం గడంగి యున్నట్టియెడన్
[2]గాటెఱుకున గోఱలిడి యిటుఁ
జేటంబున వేష్టమెల్లఁ జెఱచితి కదరా. 52

తే. తపసి వై యుండి తగురోరి ధనువుఁ బట్ట
శాంతిపరులకు నేలరా సత్త్వహింస
కపటధార్మిక ! యత్యంతకల్మషాత్మ !
యెవ్వఁడవు రోరి నాపంది నేయ నీవు. 53

క. మందెడుబలునారసమున
గుంపియ పగులంగ నేసి కూల్చితి దీనిన్

1. వేఁటసలసి యాచెంచెత. 2. గాటెఱుకు గోఱవింటన్.

వెండి ప్రయోజన మేదీ
రండాసుత! దీనిపై శరము నిగుడింపన్. 54

చ. తబిసివి గానఁ జూపునకుఁ దప్పితి నీ కిది వేటపంతమా
[1]యబసరపుం దెఱంగునఁ బరాటవికాయతచాపవల్లికి
నిబిడశరాహతం బగువనేచరజంతువు నేసి తీగతిఁ
సబముపయి న్నిగుడ్చిననిశాతశిలీముఖ మెట్టి వెఱ్ఱిదో. 55

వ. అనినం గిరీటి యయ్యాటవికచక్రవర్తి కిట్లనియె. 56

క. పైవచ్చుక్రూరజంతువుఁ
జేవెరవున నేయు టెందు సిగ్గే చెపుమా
యీవక్రభాషణంబులు
నీ వాడెదు శబర పొమ్ము నీచనుత్రోవన్. 57

క. పంది నపేక్షించితివో
పందెము గెలువంగ వేడ్క పడియెద వేదో
కందువుగా కాఫలము పు
ళిందాధిప యేమిటికిఁ బలికె దీభంగిన్. 58

మ. తడవే లోరి పులిందరాజ! చను మధ్యాహ్నంబు డాయంగ
న,య్యెడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంత మైయుం
డఁగాఁ, బడు నీపుం గడు డస్సినాఁడ వటవీసంక్రిప్రచారం
బులఁ, విడు కోపం బిదె శాంతి నైకొనుము [2]వాగ్వివాద
మిం తేటికిన్. 59

క. జోటియు నీవును గుర్కుర
కోటియు ననుచరులు దప్పిగొన్నారు మహా

1. యబలుండ వీ తెఱంగున. 2. ధన్వి.

ధాత్రీపరిశ్రమమున ని
చ్చోట వసించెదవ యేని సుఖ ముండఁ దగున్. 60

వ. అని యుక్తముగఁ బల్కిన నర్జునుండు మొఱకంబున
నొక మొద్దంబు గదల్చి యీ మొద్దుమాటలం బనిలే దీవంది
యొక ప్రయోజనంబె వేటసంరంభంబు దప్పి మమ్ము నధిక్షేపిం
చితి; పితృవ్యునకుఁ దపసివి గాన నిన్ను శిక్షింపను పొమ్మది
యునుం గాక. 61

ఆ. శాక్తియంతవిల్లు ధరియించినాఁడవు
జ్యాకిణాంకితము భుజాయుగంబు
గర్వరేఖ మిగులఁ గానంగ నయ్యెడు
దాంభికంబు నీదుతపసితనము. 62

శా. ఏమో నాహృదయంబు నిన్నుఁ గని [1]యిట్లే చాపమం
దాసక్తమై, భామాసన్నిధి నుబ్బుచున్నయది నీబాహాప్రతా
పంబు నిస్సీమం జే కోకకాంతనే పిచట నుజ్జృంభించి రాఁ
జేయుమా, నామీఁద న్నిగుడింపుమా నిశితనానాక్రూర
నారాచముల్. 63

క. ఱెం చని నన్నుం జూడకు
వంచింపకు హీనజాతివాఁ డని సంగ్రా
మాంచలమున నిదె నను నె
చ్చించెదవే నపుడు నిన్ను నేబా సందున్. 64

మ. శివలింగార్చన మెంపవో యెడుఁ దపస్విత్వమ్ము నెందే నుప
ద్రవముం బొందదు లే, యొకింతవడిలో ధ్యానానుసంధాన

1. యి ట్టిచ్ఛాపరాధీనమై.

ముల్, వ్యవధానం బొకయింత నైచవాకొ బాహావిక్రమ
శ్రీమహోత్సవముం జూపుమీ గాక నాయెదుర నాశ్చర్యం
బవార్యంబుగన్. 65

తే. ప్రదర మరివోయు మేఁగుము ప్రాక్ప్రకార
కౌతుకాధీనహృదయుండఁ గాను నేను
శౌర కులపత్ని నైనయీనీరజాక్షి
యాసపడుచుండు ఘోరవీరాహవములు. 66

వ. అని పల్కి యాక్రీడాకిరాతుండు గుణధ్వని చేసిన జలధర
ధ్వానగంభీరం బై యేతెంచునామ్రోతకు సిల్లు చూపినఁ
గోపించు గంధద్విపంబుంబోలె రోషించి యర్జునుండు గాండీవ
గుణగర్జాడంబరంబున నంబరంబు పిక్కటిల్ల నాటక్కరి విలు
కానిపై భల్లంబులు నిగుడించె. 67

శా. గాండీవప్రవిముక్తనిష్ఠురమహాకాండప్రకాండంబులన్
ఖండించె న్ప్రతిబాణఘట్టనమునం గంధర్వవిద్వేషి యా
తం డాశ్చర్యము నొంది బాపురె! పుళిందశ్రేష్ఠ! యంచు
న్భుజాదండాహంకృతి వెండియుం బఱపె శాతక్రూరనారా
చముల్. 68

శా. ప్రారంభం బొకయింత లేకను తృణప్రాయంబున ట్లొంగఁగాఁ
గ్రూరాజిం దెగనేసెనో నఱికెనో క్రొవ్వాఁడిఱంపంబుచే
నీరీతిం జనుమాడవచ్చునె యనన్ హేలాగతిం ద్రుంచె దు
ర్వారాహంకృతి నీశ్వరుండు విజయాస్త్రవ్రాతమున్ వ్రేల్మి
డిన్. 69

క. శితికంఠుఁ డేయుశరములు
ప్రతిహతములు సేయు నరుఁడు పార్థునిశరముల్

[illegible]తికంపుఁ జేయుశరములఁ
ప్రతిహతములు సేయు బహుళబాహుప్రౌఢిన్. 70

క. క్రూరతరహారనాశుగ
నారాచశిలీముఖాదినానాస్త్రఘటా
నీరంధ్రమైననభమునఁ
గాడుకొనియె గాఢ మంధకారము దిశలన్. 71

క. ఓంకారగాండివజ్యా
టంకారంబులు నభఃకటాహము నిండెన్
శంకరకపికేతుభుజా
హంకారనిరంకుశాహవాంగణభూమిన్. 72

వ. ఇట్లోహరిసాహరి నట్టి హరార్జునులయందు. 73

క. శరధులు యుగాంతవేళా
శరధులునుం బోలె నయ్యె శరశూన్యంబుల్
సురపతిసూతికిఁ బరమే
శ్వరమాయాశక్తి నపుడు సమరాగ్రమునన్. 74

మ. తెలివిం బొందక యుండె నెమ్మనమునం దివ్యాస్త్రమంత్రాక్షరం
బులు శౌరవ్రతకుంభసంభవులసంబోధంబు సర్వంబు నిష్ఫల
మయ్యెన్ వృథ యయ్యె నాంతరకృతాభ్యాసంబు గాండీవికిన్
గలహక్షోణిఁ బినాకపాణికుహనాకౌటిల్యశిల్పంబునన్. 75

క. నిటలవిలోచనమాయా
ఘటనమునఁ గిరీటి తనప్రగల్భత చెడినన్
గుటిలముగ బొమలుముడిచెను
గటకటపడఁ బోఁడఁగ నపుడు కరము నెమర్చెన్. 76

శా. కాండక్షీణత నాయిషుచ్ఛటలకుం గల్గెంగదే నాథనుః
పాండిత్యం బెటువోయె నొక్కొయని చెప్పం జిట్టెలోఁగాకయీ
తం డీలాగునఁ బోవువాఁడె మయిమైఁ దానంచు గర్వోద్ధతిన్
గాండీవంబునఁ బూన్చి వేయఁ దొడఁగె న్గాండీవి గంగాధరున్.

క. మృడుఁ డెన్నఁడు శరములఁ గ
వ్వడి [1]యుడువం దొడఁగె గాండివంబున నపుడే
యుడుగక పొడమెడుభయమున
వడఁకుంగుబ్బలికుమారి వడవడ వడఁకెన్. 78

సీ. కలుకు వెండ్రుకలలోఁ బలుచుమందాకిని
సుకుమారదేహంబు సుక్కఁబాఱె
నవతంసకుసుమమాల్యం బైన శశిరేఖ
బ్రహ్మకపాలరంధ్రమునఁ దూఱె
నెట్టియంబుగ బిగ్గఁజుట్టిన పెనుఁబాము
బిగియూడి నొసలిపై డిగఁగ జాఱె
నలికనేత్రముకిత్తి యారజ్యమానమై
తెప్పలసందుల నిప్పు లుమిసె

తే. నగజ భయమందెఁ బ్రమథులు బెగడు గుడిచి
రుపనిషత్తులు ఘోషించె నొక్కపెట్టఁ
గాలకంఠునివకాళిశృంగాటకంబు
గాండివంబునఁ దాడింపఁ బాండవుండు. 79

తే. పాండునందనఘనభుజాదండకలిత
చండగాండీవతాడితఖండపరశు
పృథుజటామండలంబునఁ బిండుగట్టి
తాండవం బాడె మున్నెటితరఁగ[2]దండు. 80

1. పొదువం. 2. పిండు.

తే. వింటఁ గొని వ్రేయవ్రేయంగ విసుగు పుట్టెఁ
జెట్టివిధ మింతె పొమ్మని పట్టి యణఁచె
సురతసూభవునిం బట్టి శూలపాణి
మల్లసంగ్రామకేళిసంభావనముల. 31

క. కపికేతువృషభకేతను
లుపజాతనియుద్ధకౌతుకోత్సాహమునన్
నిపుణతఁ బెనఁగంగఁ వొడఁగి
నుపతాయిన్ [1]గతివిశేష ముపలాస్యముగన్. 32

తే. తోరహస్తంబునం బఁ బార్థుంపు గడిమి
సలిపె సూరులుఁ బిడించె సరభసమున
హరుఁడు సీసాన హత్తించి యర్జునునకు
బరువు గావించె నిశ్వాసపవనమునకు. 33

క. ముక్కంటి కంఠమాలము
డొక్కరమున నిఱిశెఁ బార్థుఁడు ప్రబంధుండై
చక్కని ప్రకోష్ఠపీడన
మిక్కిలికను [2]వెలికి నుఱికి మినుమినుకు మనన్. 34

క. తాఁచుచుఁ బొడుచుచుఁ బిడుచును
నేఁచుచు నుడుకుచును బిట్టు నెగయుచు గూలం
ద్రోచుచుఁ దూలుచుఁ బెనఁగిరి
ప్రాచీపతిసుతుఁడు హరుఁడు బాహాబాహిన్. 35

శా. నిష్టంకించి శశాంకశేఖరుఁడు గాండీవాయుధుం డున్భుజా
వష్టంభంబులు సిద్ధచారణులుఁ గైవారంబు గావింపఁగా

---

1. వేషభావ లుప. 2. వేఁకిమఱికె.

దిష్టాంతాంతకఘోరమూర్తు లయి సాదృశ్యం బదృశ్యంబుగా
ముష్టాముష్టి రణంబు చేసిరి [1]యసన్మోహప్రకారంబులన్. 86

క. చెమరుచుట యూడుగఱచుట
బొమముడుచుట నిర్వికారమును మును సపరి
శ్రమమును సరిసరిఁ బెనఁగిరి
సమవిషమనియుద్ధకేళి శంభుఁడు నరుఁడున్. 87

క. తాటించెఁ బేరణము నా
స్ఫోటించెఁ గిరీటివక్షము వృషాంకుఁ డతం
డాలోపమఱక పిడికిటి
పోటున ధూర్జటియురంబుఁ బొడిచెం గడిమిన్. 88

శా. అంతం జంద్రకళాధరుండు నిజబాహాగాఢపీడాపరి,శ్రాంతుం
డై యటఁ బాండుసూతియెదురం బ్రత్యక్షమయ్యెం గృపా
వంతుం డై యహిరాజహారములతో స్వర్వాహినీవేణితో
దంతిత్వక్పరిధానపల్లవముతోఁ దామ్రజ్జటాపంక్తితోన్. 89

ఉ. [2]చెంచెత యయ్యెఁ బార్వతియుఁ జెంచులు భూతములై నిజా
కృతి, న్మించిరి వేలుపు ల్నభముమీఁద లలాటమునందు నంజ
లు, ల్నించి నమస్కరించిరి వినీతియు భక్తియు నుల్లసిల్లఁగా
పించెఁబ్రణామముల్గిరము విస్మయమందుచుఁ బార్థుఁడత్తఱిన్.

తే. వేదముల్నాల్గు నుపనిషద్విద్యఁ గూడి
ప్రణవమంత్రాక్షరములతోఁ బ్రస్ఫుటముగ
విశ్వకర్తృత్వ మొయ్యొయ్య విడుకొనుచు
నభినుతింపంగఁదొడఁగెఁ జంద్రార్ధమౌళి. 91

1. యసమ్మోహ. 2. చెంచెతయైనపార్వతియుఁ జెంచులుభూతములు
న్నిజాకృతిన్.

వ. అప్పుడు పార్థుండు కృతార్థుండై రోమాంచితకంచుకితాఖి
లాంగుండై యానందబాష్పలోచనుండై కేలుదోయి ఫాల
భాగంబునం గీలుకొల్పి యిట్లని స్తుతించె. 92

సార్వవిభక్తిక స్తవము

క. నీవ పరబ్రహ్మంబవు
నీ వఖిలాండాండపతివి నీవు ప్రసన్న
శ్రీవిభవారోగ్యాయుః
ప్రావీణ్యప్రాభవైకఫలదుఁడవు శివా! 93

క. నిన్నుఁ ద్రిజగన్నివాసునిఁ
బన్నగకంకణుని భక్తపరతంత్రుని న
భ్యున్నతకరుణాగుణాసం
పన్నుని గనుఁగొంటి మంటి బాలేందుధరా! 94

క. నీచేతఁ గృపానిధిచే
వాచాగోచరవివేక వైయాత్యునిచే
నోచంద్రకలాశేఖర!
యాచించి మనోరథార్థ మర్థిం గందున్. 95

శా. నీకై యేను దపంబు చేసితి మహానిష్ఠాగరిష్ఠస్థితి
న్నీకై సంస్తుతి సేయుదుం గడఁగి నానేర్పొప్పఁగా నెంతయు
న్నీకై పూజ యొనర్తుఁ గ్రొత్త విరుల న్నిత్యంబు సద్భక్తితో
నీకై సేవ యహర్నిశం బొనరుతు న్వేదండచర్మాంబరా! 96

తే. సాటి యెవ్వరు నీకు నిశాటభూష!
కైటభారాతిహాటకగర్భవంద్య!
ఘనజటాజూటవాటికాఘటితవికట
గగనగంగాస్రవంతిక! కరటివైరి! 97

క. నీయందు జగము లుండుం
బాయక యాజగములందుఁ బాయక నీ వుం
దీయనువు దెలియ నజునకుఁ
దోయజనేత్రునకు నైనఁ దోఁపదు శర్వా! 98

మ. జయ సర్వేశ్వర! సర్వలోకజనకా! చంద్రార్ధచూడామణీ!
జయ కామాంతక! కామితార్థఫలదా! చక్షుశ్శ్రవఃకుండలా
జయ సంపూర్ణకృపాగుణైకవసతీ! శైలేంద్రజావల్లభా!
జయ దక్షాధ్వరమర్దనా! జయ గిరీశా! యీశ! రక్షింపవే.

ఉ. కొండకిరాతుఁ డంచుఁ గయికోక యసంగతభాషణంబు లు
ద్దండత నాడితిన్ గర ముదగ్రత నొంచితి ముష్టిఘట్టనం
గాండివచాపదండమునఁ గ్రచ్చఱ మోదితి మౌళి భోగభృ
త్కుండల! పెక్కుచందముల ద్రోహము చేసితి నేమి
సేయుదున్. 100

వ. అని మఱియు మఱియు సాష్టాంగప్రణామంబు లాచరించి
నిలిచిన పాండవ మధ్యముం జూచి ఖండపరశుండు నీతపం
బునకుఁ బాశుపతవ్రతనిష్ఠాగరిష్ఠతకు భుజాశౌర్యంబునకు
సంతసిల్లితి నీవరం బెద్దియో వేఁడు మనుటయు. 101

తే. అభవ! యీ నాకు నీప్సితం బగువరంబు
దయఁ బ్రసాదించి రక్షింపఁదలఁచితేని
రౌద్రమై ఘోరమై లోకరక్షయైన
పాశుపతసంజ్ఞ మగుదివ్యబాణ మిమ్ము. 102

వ. అనినం బ్రీతచేతస్కుండై శంభుండు శాంభవీహృదయాను
రాగంబునను బ్రమథపరివారసమక్షంబునను మందస్మితంబు
కదళింపఁ గరుణాకటాక్షవీక్షణంబున నప్పాండుకుమారుం

జూచి త్రిపురదైతేయసుందరీ వదనారవిందవాసరావసాన
సంధ్యాసమయ సమారంభంబును గరటిదనుజకుంభకూట
కూటపాకలజ్వర (శర) స్తోమంబును జలంధరజలధరవ్యూహ
జంఝాసమీరంబును నంధకాసురప్రద్యోతన ప్రభామండ
లంబును శార్దూలదానవారణ్యహవ్యవాహంబును నగు నమ్మహా
నీయదివ్యాస్త్రంబు ససంప్రయోగంబు సోపసంహారంబు సకీల
కంబు సరహస్యంబుగా నుపదేశించె నప్పుడు సేవాసమాపన్ను
లగు కిన్నరకింపురుషగరుడగంధర్వ విద్యాధరులు తమ తమ
దివ్యాయుధంబు లిచ్చిరి. పార్వతీదేవి యక్షయబాణ
తూణీరంబు లొసంగె. దండధరుండు దండంబును బాశపాణి
పాశంబును నింద్రుండు వజ్రంబును సమర్పించి రిట్లు వర
ప్రదానంబు సేసి యీశానుండు సపరివారుండు సాంబుండు
నై యంతర్ధానంబు సేసె ననంతరంబ. 103

తే. పరమసంతోషమును బొంది బలవిరోధి
పుత్త్రుఁ గౌఁగిటఁ జేర్చి యాపౌనికాత్మ
సమ్మదాశ్రుకణంబులు సంప్రఫుల్ల
చక్షురంభోజవనసహస్రమునఁ బొడమ. 104

వ. ఇట్లనియె. 105

ఉ. భాగ్యముగాదె యశ్రమమున పన్నగకంకణుచేఁ దపఃక్రియా
యోగ్యతఁ జేసి విశ్వభువనోపకృతిప్రతిపాదనైకసా
భాగ్యధురంధరం బయినపాశుపతాస్త్రము గాంచి తింక వై
రాగ్యము పుట్టుఁ గాక కురురాజుపయి న్నిజరాజ్యలక్ష్మికిన్.

వ. నీవు నారాయణసఖుండ వైన యాదిమునీశ్వరుండవు. నరనా
రాయణులవలనఁ ద్రివిష్టపంబునకుఁ బెక్కుతోయములు

రాక్షసబాధలు శాంతిం బొందె నిప్పుడు హిరణ్యపుర
వాసులు నివాతకవచకాలకేయాదు లగుదైతేయులు రాజ్య
లుబ్ధులై నాకంబున నేకప్రకారంబుల నుపద్రవం బాపాదించు
చున్నవారు. వారిం బరిమార్చి (ర్చు) నమరావతీపురంబునఁ
గొన్ని దినంబులు వ్రతోపవాసప్రయాసఖేదం బపనయించి
మధ్యమ లోకంబునకుం గ్రమ్మఱ నేతెంచునది. మాతలిసార
థికం బగు రథంబు పుత్తెంచెద నిచ్చోటన యుండునది యని
తత్కాల సన్నిహితుం డైన రోమహర్షుం డను మునిం జూచి
నీవు ద్వైతవనంబునకుఁ బోయి పాండవుల కర్జునుకుశలవార్త
యుఁ బాశుపతాస్త్రలాభంబును స్వర్గగమనంబుం జెప్పు మని
పల్కి యింద్రుండు నిజస్థానంబున కరిగె. 107

ఆ. విశ్రమించె నొక్కవృక్షంబుక్రీనీడ
నర్జునుండు మణిశిలాంతరమున
ఖండపరశుబాహుదండనిష్పేషణ
ముష్టిఘాతఖేదమోక్షమునకు. 108

శా. మాళిం గోహళి సంఘటించినక్రియ న్మధ్యాహ్నవేళ న్మహా
కాళం బైననభోవిభాగమున వీఁకం గాసె బీరెండ యా
ప్రాలేయాహితసంప్రదీప్తకిరణప్రక్రీడదర్కోపల
జ్వాలాజాలజటాలజాంగలతటీవాచాలకోయష్టి యై. 109

వ. అప్పుడు మధ్యాహ్నకాలపూజకు నాయితం బై. 110

సీ. పావననిర్ఝరాంభఃప్రవాహంబున
నఘమర్షణస్నాన మాచరించి
కసటువోఁ దెలినీటఁ గడిగి యాటార్చిన
సలిలకాషాయవల్కలము గట్టి

యాపాదమస్తకం బఖిలాంగకంబులఁ
గమ్మనిభసితంబు గలయ నలఁది
పెడఁదముత్యములతో నెఱవెట్టి గ్రుచ్చిన
మంచిరుద్రాక్షదామములు దాల్చి
తే. పులకళాసంబుగ ద్వైపైఁ బూన్కి మెఱయఁ
బంచశుద్ధులు గావించి పాండుసుతుఁడు
షోడశోపచారంబులు సొరిదిఁ జేసి
నీలగళునకు మధ్యాహ్నకాలవేళ. 111

వ. ఇట్లు శివలింగార్చనంబు దీర్చి కందమూలఫలోపహారంబులు సమర్పించి తత్ప్రసాదంబునఁ దానును దేహయాత్ర నడపి విశ్రాంతుండై యున్నసమయంబున ధవళహయసహస్రంబులఁ బూన్చినరథంబు గొనివచ్చి మాతలి తనకుం బొడసూపిన సబహుమానంబుగా నాదరించి పురందరాదేశంబున నద్దివ్యస్యందనం బెక్కి యాకాశమార్గంబునం జనునప్పుడు.

సీ. ఇవి మేఘమండలం బివి విమానంబులు
యక్షవిద్యాధరోపాశ్రయంబు
లివి యావహస్కంధ మదె తారకావీథి
యల్ల తెల్లనిరేఖ యభ్రగంగ
యల్లదె శింశుమారాకారహరిమూర్తి
వీఁడె భాస్వంతుఁడు వాఁడె ధ్రువుఁడు
వీరె సప్తర్షులు వారె యశ్విన్యాదు
లిరువాడ దేవేరు లిందుభార్య
తే. లల్లవాఁడెసుధాకరుం డవెగ్రహంబు
లిల్వలాఖ్యంబు లగుచుక్క లివె కెలఁకుల

ననుచు మాతలి చూపంగ నర్జునుండు
గౌతుకం బంది గగనమార్గంబునందు. 113

శా. జంభారాతితనూజుమీఁదఁ బొలిచెన్ సావిత్రవర్త్మంబున
న్సంభిన్నోన్నిదరజాతకుంభనలినీనాళీకసంవాసనా
సంభారంబులు సోఁకు ముట్టి సవిధస్వర్లోకకల్లోలినీ
గంభీరాంబుతరంగసంభ్రమములం గల్యాణవాతూలముల్.

తే. అర్జునునిమీఁదఁ బొలిచెఁ బథ్యంతరమున
నభ్రగంగానదీతరంగానిలంబు
నందనోద్యానవీథికానవలతాంత
[1]సౌరభాసారలహరీవిహార మగుచు. 115

వ. ఇవ్విధంబున మాతలిసారథికం బైన యారథంబుమీఁద
నక్షత్రమండలం బొఱసికొనుచుం జని యర్జునుం డమ
రావతిం బ్రవేశించి దివ్యాంగనాపాంగ భంగీసమాలింగిత
సౌభాగ్యుం డై రాజమార్గంబునం జని దివ్యమందిరంబుఁ
బ్రవేశించి సుధర్మాభిధానం బైన యాస్థానమండపంబునఁ
గొలువున్న మహేంద్రు నర్ధాసనంబున నుండె. 116

తే. పిడుపట్టుగ మందారవిపినవీథి
దివ్యసౌధంబునందుఁ బ్రతిష్ఠఁ జేసి
గారవించె జయంతకుమారకంటెఁ
బాండురాజతనూజు నాఖండలుండు. 117

వ. ఆ నిశాసమయంబున. 118

సీ. పదునాల్గుజాతుల త్రిదశాంగనలయందుఁ
బేరుఁబెంపుచు గలనీరజాక్షి

1. సారభాసురహారినీలహార మగుచు.

నీరజనాభునియూరుకాండంబున
నుద్భవం బందినయుజ్జ్వలాంగి
యంభోనిధానంబు నాపోశనము గొన్న
కలశసంభవుఁ గన్నకంబుకంఠి
వసుధయందుఁ బురూరవశ్చక్రవర్తికిఁ
బ్రాణవల్లభ యైన పద్మనయన
తే. కట్టి తోడి పూసి కై సేసి కౌతుకమునఁ
గొప దిగఁగ నీలిపట్టంబు ముసుఁగు వెట్టి
గాజు లెగఁ ద్రోసి చప్పుడు గాకయుండ
వచ్చె నూర్వశి యర్జునావాసమునకు. 119

చ. విమలసుధాంశుకాంతమణివేదికపై నవహంసతూలత
ల్పమున సుఖప్రసుప్తిపరిపాకము నొంది విశాలనేత్రప
క్ష్మములు మొగిడ్చి శేషఫణిపైఁ బవళించినయంబుజాక్షుభా
వమునఁ గరంబుఁబోల్పఁదగువానిఁ గనుంగొనె నింతిపార్థునిన్.

తే. మేల్కొలిపి యిందుబింబాస్య మెల్ల మెల్లఁ
బ్రమదనిద్రాపరాధీనుఁ బాండుతనయుఁ
బగడములఁ బోలుతనపాణిపల్లవముల
నతనిమృదుపాదపంకేరుహంబు లొత్తె. 121

వ. మేల్కాంచి యర్జునుండు నిర్జరలోకలలామం బైన యబ్భామినీ
రత్నంబుం గనుంగొని పాన్పు డిగ్గి యభివాదనంబు సేసి
వినయవినమితోత్తమాంగుం డై యిట్లనియె. 122

తే. ఈనడికిరేయి నొంటిమై యింతదూర
మేమికార్యంబు మదిఁ గోరి యేఁగుదెంచి

తేను రమ్మన్న రానె పూర్ణేందువదన!
చెప్పుమీ పాన్పుమీఁద విచ్చేసియుండు. 123

ఉ. ఆడఁగఁబోవుతీర్థ మెదురైనవిధంబున నెల్లియేను రే [త్రోఁ
పాడియ చంద్రశేఖరు నుపాస్తి యొనర్చి యుపాయనంబు
జూడఁగవచ్చువాఁడ నయి చూచుచు నుండఁగ నీవ వచ్చితో
చేడియ! యెట్టిపుణ్యములు చేసినవాఁడనొ ప్రాగ్భవంబునన్.

శా. మత్తారాతివిదారణుండు జనసమ్మాన్యుండు శీతాంశువం
శోత్తంసంబు పురూరవుండు ప్రచలద్యోగుండు మాతాతగా
రత్తోయాకరమేఖలాపతికి నిల్లాలైతిగా కావునన్
ముత్తోవి విడి లెస్స మన్నిపయుఁ మోహంబు వాటింపఁగన్.

తే. ఆదినారాయణునియూరు వంబుజాక్షి!
భువనవిఖ్యాత మైననీపుట్టినిల్లు
పావనుఁడ నైతి నీ పాదపద్మములకు
వందనముఁ జేసి వరభక్తివైభవమున. 126

వ. అని పెక్కుప్రకారంబుల నిర్వికారుఁడై పాంసుకుమారుండు
ప్రియంబుచెప్పిన నప్పువ్వుఁబోఁడి కప్పలుక్కలొప్పులయ్యును
నీరుడప్పికి నేయునుం బోలి యప్పటికప్రియంబులై యుండె
నిచ్ఛావిఘాతంబు నొందియు నమ్మచ్చెకంటి చేతోభవవికా
రంబు హరింపం జాలక ధనంజయున కిట్లనియె. 127

తే. ఏల యెన్నోతరంబుల నీడఁబడ్డ
పెద్దవావులు శోధించి గుద్దలింప
వారకాంతాజనములకు వావి గలదె
మాను మర్జున మొగమోట లేనిమాట. 128

ఉ. నాఁడుపురింబుఁగొల్వునకు వచ్చినయప్పుడు తత్సమంచితా
ర్ధాసనమెక్కియున్ననిను నంగజున్నిభుఁ జూచి పుష్పబా
ణాసనుపుష్పబాణనివహమ్ములకుం గుఱి యైతి నిట్టినా
యాస నిరాకరింపఁ దగవా తగవాఁడవు కావ యర్జునా!

తే. ప్రమద మెసలారఁ బాంచాలరాజసుతకు
వలచి చేసితివో సత్యవాక్ప్రతిజ్ఞ
యన్యకాంతల దేరఁబోవ ననుచు నీవు
భామలకుఁ జేయుసత్యంబు పాడిగాదు. 130

క. నామోహము నావేడుక
నామానము నాప్రియంబు నాతగులము నా
ప్రేమమ్మును నాతెగువయు
కామముఁ బొందంగ నూరకపోవుదునే. 131

చ. అతులితధైర్యశౌర్యమహిమాద్భుతసాహసు లై మహో
గ్రతాప్రతతనిశాతనిష్ఠురపక్ష్మపాణిపాటితదేహు లై రణ
క్షితిఁ బడి వత్తు రై దుపదినేయక నాకయి యిట్టినన్ను నీ
వితరులఁ బోలెఁ గైకొనక యేఁచెద వక్కట పాండునందనా!

క. వేసాలఁ బోకు రమ్మా
ప్రాణేశ్వరుఁ బ్రొద్దువోయెఁ బలిమాట చాలుఁ గా
మావనందన! కుసుమశ
రాసనకేళీకలావిహారంబులకున్. 132

వ. అని పల్కి యంత నిలువక బ్రహ్మచర్యవ్రతదీక్షాపరాయ
ణుండ వై నీ వనుచు నారాయణోపస్తంభంబున సంభవించిన
మహాస్యచ్ఛురలేమ లేమొలకనవ్వులపొంగంబునం బొంగలింపఁ
గంకణఝణఝణత్కారంబు తోరంబుగాఁ గెంగేలికేలీకమ

లంబునఁ బరాగరేణుత్రసరేణువిసరంబులతోడం గూడి మక
రందబిందుధారాస్యందంబు చిందఁ బురందరనందనుని వ్రేసె;
వ్రేసిన నత్యంతధీరోదాత్తుం డు గావునఁ జిత్తభవసమ్మోహనా
స్త్రవిదారణంబునకుం దాత యగు నవ్వ్రేటునకుం గిరీటి
యంతరంబున మిసిమింతుం డును గాక యేపాకంబునకు
రాక రాకాచంద్రబింబంబువోని నెమ్మోము వాంచి నిర్వి
కారుం డై యూరకుండె నివ్విధంబున నయ్యూర్వశియు
వసిమాలఁ బెనంగి యక్కిరీటి చిక్కని మనంబుపక్కి గానక
కానక కాసిన వెన్నెలయుంబోలెఁ దన కన్నులవలపు మిన్నక
పోలిపోయినం జిన్నవోయి నిట్టూర్పులు నిగిడించుచు మనో
రథవిఘాతప్రభవం బైన కోపంబు సైరింపక నను నుద్దేశించి
నపుంసకుండవుఁబోలె నాన గొన్నాఁడ వేఁడుకాలంబు
నపుంసకుండవు గమ్మని శపించి దిగ్గన లేచి మొగంబు గంటు
వెట్టుకొని యింటికిం బోయె. యుధిష్ఠిరానుజుండును వసిష్ఠ
జననివలన గతకీర్తితాపన్నుండై యయ్యరిష్టంబునకు సంతా
పంబు నొందక యది విధివశంబుగాఁ దలంచుచుండె; నప్పుడు
గగనంబుక్రేవంబడి యస్తమండలుం డై హిమగభస్తి విరహ
వేదనాదూయమానమానస యగు మైత్రావరుణజనయిత్రి
ఖిన్నవదనంబునుంబోలె వెలవెలఁ బాఱ విభావరీసమయం
బునం ద్రిభాగావశేషం బగుటయు. 134

సీ. పారిజాతకలతాపల్లవంబులు మేసి
కొసరె నుద్యానపుంస్కోకిలములు
కంధరాగ్రైవేయకనకఘంటిక మ్రోయ
వేల్పుటేనిక యుపర్వీధికి వెడలె

మందాకినీవీచిమారుతం బల్లార్చె
నప్సరస్త్రీలనీలాలకముల
సప్తర్షిపావనాశ్రమవనాంతరమున
నామ్నాయఘోష మత్యధిక మయ్యెఁ
తే. బాలవత్సంబుపైఁ గూర్మిఁ [1]బంచితిలుచుఁ
[2]గామగవి సేఁపువచ్చి హుంకారమిచ్చె
శక్రుగడియారమున మించె శంఖరవము
విబుధలోకంబునందలి వేగుఁబోక. 135

తే. మర్త్యలోకంబువారిప్రమాణసంఖ్యఁ
బాండుసూనుండు గడపెను వజ్రియింట
సగము నిద్రయును సగము జాగరమును
నావిభావరి వేగుఁబో కాలు నెలలు. 136

సీ. మాటుగా వైచినమాంజిష్ఠ తెర యెత్తి
పంజుపంచము డిగ్గె మంజుఘోష
మొకరిమట్టెల ప్రాంత ముద్దుచూపఁగ రంభ
కనకంపుగోడుగుపాగాలు వోడిగె
నొకట వేనలి ముడ్చి యొక్క కేల ఘృతాచి
గాజుటెక్కులతల్పు గడియపుచ్చె
వలపుభావముతోడ నవ్వోక ప్రమ్లోచ
నిల్వుటద్దంబులో నీడ చూచె
తే. హరిణి గీలించె నలినపట్టాంశుకంబు
మేనక ధరించెఁ బాలెండ్లమీఁద అవిక

1. బచ్చుడిలుచు. 2. గామధుగ్ధవివచ్చుహుంకార మెచ్చె.

యప్సరస్త్రీ నికేతనాభ్యంతరములఁ
గొక్కొరోకో యటంచును గోళ్లు గూసె. 137

మ. అమరావత్యమృతాశను ల్ప్రథమసంధ్యావేళ వాల్గన్నులం
గమలాప్తుం గని యాచరించిరి నమస్కారంబు క్రిందై నమ
ధ్యమలోకంబున దీవ్యదంశువుల నీహారప్రతానంబు భం
గమునొందించుచు మిన్నుఁ బ్రాఁకె నుదయగ్రావప్రదేశం
బునన్. 138

సీ. పరమర్షి పావనపాణిపల్లవములు
ఫాలభాగములపైఁ బవ్వళింపఁ
బౌలోమి పెంచినబాలకోకద్వయం
బలఁతియీరెండకు నట్టు సాఁప
గగనకల్లోలినీకనకపద్మములపైఁ
దుమ్మెద లెగసి ఝుంఝుమ్మ రనఁగ
నాకవిద్యాధరీనాట్యశాలలయందుఁ
దూర్యత్రయంబులు దుఱఁగలింపఁ

తే. భ్రమద దిక్కాంత కెంగేలఁ బట్టియాడు
క్రొత్తగురివెందపూసలగుత్తివోలె
దివసకామిని ముఖలక్ష్మి తెలివి నొంద
బూర్వదిశయందుఁ గరకరఁ బ్రొద్దుపొడిచె. 139

వ. అయ్యవసరంబున. 140

శా. కాల్యాచారము లాచరించి కడఁకం గౌరవ్యశార్దూలుఁ డౌ
జ్జ్వల్యస్ఫూర్జితవస్త్రభూషణవిశేషస్ఫూర్తియై విస్ఫుర
న్మాల్యాలేపనుఁడై విచిత్రబలసంఘద్భవ్యదివ్యాస్త్రసా
ఫల్యప్రాభవపానిమాఢవిభవభ్రాజిష్ణుఁడై యున్నతిన్. 141

క. బలవదరినికరనిర్భర
బలసాదనబాహుదర్ప బంధురలీలా
కలనత మెఱఁగ వచ్చెను
బలసూదనుసభకు భక్తిభావం బలరన్. 142

వ. వచ్చి సాష్టాంగం బెఱఁగిన ఫల్గును నఫల్గువాత్సల్యహేలా
సముత్సేకంబున గాఢగాహనసంభావితుం జేసి జంభభేది
యతని నాత్మీయసింహాసనార్ధంబున నుపవిష్టుం గావించి
యి ట్లనియె. 143

సీ. బాహాబలాటోపపరిపాటి మెప్పించి
పశుపతి వీక్షానుపాశుపతము
సంగ్రహించితివి శస్త్రమ్ము లిమ్ముడిగాఁగఁ
బలవైరికరుణ నిర్జరులవలన
నధికరించితి వస్మదాచార్యకంబునఁ
జతురంబు లగుదివ్యసాధనములు
కొఱఁత లేకుండఁ గైకొంటి కుంభజుచేత
నైజంబుగాఁ జాపనైపుణంబు
తే. పరశుపట్టిసముద్గరప్రాసముసల
ఖడ్గముఖచిత్ర చంక్రమక్రమనిరూఢిఁ
[1]గరిమ మేదిని సాటి నీ కరయఁ గలరె
శౌర్యమున నుగ్రభుజవీచి సవ్యసాచి. 144

శా. వేఱే ని న్నెదిరింపఁగా జగమున న్వీరు ల్పరితాపోద్ధతిం
ధౌరంధుర్యమునం బ్రభావమహిమం ధైర్యంబునం జాపలీ
లారంభంబున సాహసిక్యమున బాహాశక్తి దివ్యాయుధో
దార ప్రౌఢిమ దేవదైత్యనరగంధర్వాదిసంఘంబులన్. 145

---

1. గరము.

క. నీ పని సేయ బలాఢ్యుఁడ
వీవిశ్వంబునను నీకు నెదు రెవ్వరు లే
రావంత యైన వదలకు
మేవలనను దేవవిప్రహితకార్యంబుల్. 146

క. ఏపున భుజగర్వోన్నతి
ప్రాపున దీపింప నిట సుపర్వహితార్థం
బో పార్థ! చేయవలయును
నాపనిచినపంపు పెంపున న్శౌర్యనిధీ. 147

చ. అలఘుబలు ల్నివాతకవచాఖ్యులు వీరలు ఘోరదానవు
ల్జలనిధిగొంచి నుండుదు రసాధ్యులు నిర్జరసిద్ధసాధ్యకిం
డలినరకిన్నరద్యుచరనాయక కోటికి మూఁడుకోట్లవా
రలవలనం గలంగెడు నిరంతరబాధల ముజ్జగంబులున్. 143

చ. మఱియును నెందఱేని నసమానబలు ల్సురలోకకంటకు
ల్తఱచుగ బాధ చేసెదరు దైత్యు లవధ్యులు నిర్జరాళి కే
త్తైఱ నెఱయంగ వీర! భవదీయశరాప్పులపాలు సేసి యం
దఱ నుఱుమాడి యెంతయు హితం బొనరింపుము మాకు
నర్జునా! 149

వ. అని సునాసీరుండు సమూరాధనంబున. 150

క. తనతొడినభూషణంబులు
తనదుకిరీటము న భేద్యతరకవచంబుం
దనసుతున కొసఁగి గాండివ
ధనువున నగజయము గుణము దాఁచి కడంకన్. 151

క. హయము లనూరుసవర్ణము
లయుతంబు వహింప సూతుఁడై మాతలియు

న్నియమింపఁ దనరునరదము
నయుడము నెక్కఁగఁ బనిచి హర్షం బెసఁగన్. 152

తే. అసురలోకంబు నిర్జింప ననుపఁ బొంగి
సంగరోత్సాహ మెదలోన సందడింప
నడరు పెంపున నరుగునయ్యర్జునునకు
నిర్జరులు హర్షమున నిట్లనిరి కడంగి. 153

సీ. ఈరథం బెక్కి మున్నింద్రుండు నిర్జించె
శుంభన్మహాగ్రద్ధత్యు జంభదైత్యు
నీరథాంగమున బర్హిర్ముఖేంద్రుండు
ద్రుంచె నాజిని స్తంద్రు వృత్రాసురేంద్రు
నీయరదంబున నెగిచె గోత్రవిభేది
పరిపంథిఘనమహాబలుని బలుని
నీ తేరఁ గాదె మాయించె సుత్రాముండు
పాకదైతేయు నిర్భయసహాయు

తే. నీమహాస్యందనంబున నేపు మూపె
నముచిముఖదానవశ్రేణి నమరవిభుండు
నీవు మాతంత్రియట్లన నిఖిలదనుజ
పతుల నోర్వుము దీనిచేఁ బాండవేయ! 154

వ. అని పల్కి దేవసంబంధం బైనదేవదత్తం బను శంఖం బిచ్చి నం బుచ్చుకొని యర్జునుండు మాతలియుం దానును దద్ర థాధిరోహణంబు చేసి నివాతకవచవధార్థం బతిరభసంబున నరుగువాఁడు మున్నుఁ గరిమకరికరోరఘూత్కారవారి ధారాలవాసారపూర్యమాణరోదసీనిరంతరాకాలసంహతి తోడుంభ్రమంబును ఘనఘనాఘననిపీయమానభువనవర్తితా వర్తవేగజనిత మథనవిరచితానేకమంథానకుధరవిభ్రమంబును

నమలడిండీరపిండఖండమండితాఖండపాండుర్య ధుర్యరోచిర
నిశాసాంద్ర చంద్రికాక్రాంత దశదిశాభాగంబును వితత
విద్రుమలతానికుంజపుంజ సముభిరంజితప్రదేశ నిర్దిష్టసంతతా
దిష్టచరమసంధ్యావిశేషరాగంబును గమతఝషకుళీరతిమితి
మింగిలాది సత్త్వసంపాతసంభృతాచ్ఛోదిత ధ్వనినిలీననిఖిల
చేతనారవంబును దటవిఘాతపాతవికిరదవిరళ పరాగవినిభృ
తద్విరేఫకుసుమమంజరీ విశాలలవలీలవంగలుంగలతాలాస్య
విభవంబును బహుభూభృదవిరతప్రచారాభిషవణంబును నమే
యవాహినీవధూముఖప్రసక్తభూషణంబును నగు మహా
సముద్రంబు డగ్గఱి తదీయోదరంబున. 155

చ. కనియెఁ బురం బనర్ఘమణికాంచనసౌధము నత్యుదగ్రసా
ధనము నసాధ్యశిల్పఘనదారుణసాలము నద్భుతైకస
జ్జనసముదగ్రఘట్టము విశాలతరాట్టము నుచ్ఛటారిత
ర్జనము ననల్పగర్జనసురద్విషదుజ్జ్వలితంబు నిమ్ముగన్. 156

మ. కని యత్యుద్ధతి శంఖ మొత్తుటయు నాకంపించె ధాత్రీతలం
బనిలస్కంధము లేచు చిక్కువడియె న్యాదోనిధు ల్డిందె ఘూ
ర్ణనముం బొందె సురేంద్రలోకములు విన్నంబోయెఁ బాతా
ళము, ల్వాని యోగంబులు దప్పె భూతచయము ల్వ్రీలె
న్దిశాభాగముల్. 157

వ. ఇట్లు యుగవిగమసమయఘనఘనాఘనకఠోరదీర్ఘ [1]నిర్ఘాతడా
త్కార శతసహస్రభైరవం బగు నమ్మహారవంబు కర్ణశూలం
బై తాఁకినఁ గనలి దానవులు హలముసలపరశుపట్టిసప్రాసపరి
ఘాముద్గరముసుండి దండ కోదండ కుంతకులిశభల్లభిందివాల
శంఖశక్తికర్తరి కఠారకుఠారలవిత్రతోమరశూలఖట్వాంగ

1. తరశతసహస్ర.

చక్ర చంద్రహాస మహాంకుశ గదాపాశపాషాణ ప్రముఖంబు
లగు మహాస్త్రశస్త్రంబులు వహించి వికటగర్జారవభరంబున
నంబరంబు పిక్కటిల్ల నొక్కపెట్టు యమ్మహానగరంబు వెడలి
తదీయస్యందనంబుఁ జుట్టుముట్టి. 158

మ. ఘనశస్త్రాస్త్రమహాతివర్షము నొగి న్గర్జామహాడంబర
ధ్వనిసంవీతఘనాఘనౌఘనిపతద్ధారాళధారామహా
శనివర్షంబుల ద్వంద్వ మొందఁ బయిపై సంరంభశుంభద్గతి
న్వనధుల్ ఘూర్ణిల బిట్టు దానవులు వర్షించె నొక్కుమ్మడిన్.

క. వాలికమెఱుంగుఁదూపులు
నాళీకోదరునిమఱఁది నలిదైత్యులమైఁ
గీలించెఁ జేరుపేర
న్వాలమునఁ బదేసికంకపత్రములు వడిన్. 160

మ. అలుకం దానవు లొక్కయుమ్మడి తదీయస్యందనోరుద్యుతి
స్ఖలనంబు న్సురసిద్ధచారణమహాశ్చర్యంబు గావించుచు
న్గలహాక్షోణియు నాకసంబు దిశలుం గాండప్రకాండంబులం
గలయం గప్పి యదల్చి యార్చిరి సమాకంపింప భూతా
వళుల్. 161

తే. భయభరంబున వెలవెలఁ బాఱి రవుడు
త్రిదశసారథి ధృతిదప్పె తేరు గడప
భ్రమసియుండినఁ దాన సారథియు రథియు
నగుచుఁ బరిమార్చె నరికోటి నర్జునుండు. 162

క. నిర్జరసారథి యర్జును
దుర్జయవిక్రమము సమరదోహలతయు దోః
ఖర్జూభరంబు సారథి
యార్జిత్యముఁ జూచి మిగుల హర్షముఁ బొందెన్. 163

సీ. అసుర లుద్ధతి శూలహలభిందివాలంబు
లడరించి రడఁగించె నర్జునుండు
దైత్యు లుద్దండించి దండసంకులశక్తు
లిగిడించి రుడిగించె నింద్రసుతుఁడు
దైతేయు లేచి ముద్గరగదాంకుశములు
ఝళిపించి రదలించె ఫల్గునుండు
సురవైరు లల్కఁ దోమరకుంతగుణములు
సారించి రెడలించె సవ్యసాచి
తే. కణయకంపరఖేటకక్రకచకులిశ
చక్రఖట్వాంగకుద్దాలచంద్రహాస
వివిధశస్త్రాస్త్రములు వైచి [1]రవఘళించె
శుక్రశిష్యుల ద్రోణశిష్యుండు గెలిచె. 164
వ. అయ్యవసరంబున. 165
శా. జంభారిప్రభవప్రయుక్తనిబిడజ్యారావగంభీరసం
రంభభ్రామితగాండివప్రసరదస్త్రవ్రాతదీవ్యత్పరా
సంభిన్నాంగములై సురారితనువు ల్సంగ్రామరంగంబునం
గుంభద్రోణము లట్ల బిట్టు గురిసెం ఘోరంబుగా రక్తముల్.
క. చేయునది లేక దనుజులు
మాయాయుద్ధంబు సేయ మదిఁ దలఁచి ధృతిం
బాయక వైచిరి విద్యా
వైయాత్యము మించఁ బహువర్షాస్త్రంబుల్. 167
క. పడిఁ బాము ప్రేలఁగట్టిన
వడువున నలుగడల ముసరె వార్వాహంబు

1. యవఘళించు.

లుడివడి కురియఁదొడంగెను
వెడవెలుఁగును లేక పాండవేయునిమీఁదన్. 168

మ. బలభిద్వ్యంసివరంబునం గొనినదివ్యన్మాయుతాస్త్రంబుచే
జలవాహంబులు వుట్టఁజేసె నరుఁ డతఁడయ్యప్రతాపంబున
న్నలయం గప్పిరి దారుణాశ్మముల నుగ్రస్ఫూర్తులై యేచి దై
త్యులు పార్థుం గులిశాస్త్ర మేసి రవి తోడ్తోఁ ద్రుంచె నా
తం డొగిన్. 169

చ. అనలసమీరణాత్మకములై నమహాస్త్రము లేసి యుద్ధతిం
దనుజులు గాఁడ్వితో బెరసి నల్గడ లొక్కట విస్ఫులింగము
ల్గనకనఁ గ్రాలఁ బావకశిఖ ల్వెస ముంచె సురేంద్రనందను
న్ననలి యతం డణంచె నవి గ్రక్కున వారిమహాశుగంబులన్.

చ. తిమిరమహాస్త్ర మేసి రణతీవ్రత సూపిరి దైత్యపుంగవుల్
క్రమమునఁ గప్పె నల్గడల గాఢమహోద్ధతిఁ జిమ్మచీఁకటుల్
తెమలె దిశావివేకమును ధీరతయు న్వెస నెల్లవారికిం
భ్రమసి సురేంద్రసారథియుఁ బాఱఁగ వైచెఁ బ్రతోదము
వ్వలన్. 171

క. రథ్యములు పఱవనేరక
మిథ్యాభిమతంబు లయ్యె మెయి మఱచి సమి
ద్రథ్యు ధనంజయుఁ గానక
తథ్యమునకు లేక యుండఁ దత్సారథియున్. 172

వ. భయం బంది యర్జున! యెటపోయె దని యెలుంగెత్తి యా
హ్వానంబు సేసి తొల్లి దేవాసురసమరంబు లనేకంబులు చూచి
తిం గాని యిట్టిభయోద్రేకజన్యంబులగు జన్యంబులు సూడ
వీరు వరజనితవీర్యదర్పితులు గావున వీరి సంప్రహారంబు

ఘోరం బని పల్కిన మాతలి నూఱడించి యించుక సేపు
మద్భుజావిహారంబు చూడు మని ఫల్గునుండు. 173

శా. జంభధ్వంసివరంబునం గనినయస్త్రంబు న్మహాసారము౯
శుంభద్విక్రమబాహువర్వములు సంశోభిల్ల నేనెం దమ
స్సంభారం బడఁగ౯ దిశ ల్విపులవైశద్యంబు నొంద౯ సుర
ల్సంభావింప భయంపడంగ దితిజు ల్సంగ్రామరంగంబునన్.

మ. జవ మేపాఱఁగఁ గూలె దైత్యతనువు ల్సర్వంసహాపీఠిఁ బాం
డవగాండీవధనుఃప్రకాండభవకాండప్రస్ఫుటోచ్చండతాం
డవపాండిత్యవిశేషవిభ్రమకృతాడంబప్రతీకంబు లై
యవనీధ్రంబులభంగి నింగి యద్రువ౯ హాహానినాదంబులన్.

వ. ఇట్లు నివాతకవచులు నిరవశేషులై మడసిన సంక్రందననంద
నుండు [1]తత్పురంబులోనికిం జని యంతయుం గనుంగొని
మాతలి కిట్లనియె. 176

తే. కనకమయహట్టకుట్టిమకాంత మగుచు
వివిధమణిసౌధములును వస్తువులు గల్గు
నిప్పురంబునఁ గాఁపుండ కితర మైన
పురమునం దేల నిల్చె నిర్జరవిభుండు. 177

ఉ. నావుడు నిట్లనుం ద్రిదశనాయకుసారథి నిర్జరేశ్వరుం
డీవనరాశిలోన సృజియించెను దైత్యభయంబుచేత దే
వావలి కుండ నిప్పుర ముదగ్రగతిం దనుసూను లంత రా
జీవభవుం బ్రసన్నునిఁగఁ జేసి మహాబలవీర్యవంతు లై. 178

---

1. తదీయనారీ సమాక్రందనంబు తత్పురంబు. అని యొక ముద్రణ
మున కానవచ్చుచున్నది.

క. ఇందుండఁగ నింద్రాదిక
బృందారకవరులతోడఁ బెనఁకువ నెందుఁ
గ్రిందుపడకుండఁ దనమున
నందికి వర మఖిలభువనహాననోత్సుకతన్. 179

వ. కావునం దద్విజయార్థంబుగా విజయ నిన్ను వాసవుండు పనిచె. నిమ్మహాసురులు మరుద్గరుడగంధర్వసిద్ధసాధ్యుల కసాధ్యు లిట్టివారల విక్రమంబునం జంపి పెంపు గాంచితివి. భవదీయసత్త్వసాహసంబులకుం గొలఁది యెక్కుడియది యని యర్జునుం బ్రస్తుతించి మాతలి రథంబు గ్రమ్మఱించె. ఇట్లు నివాతకవచులఁ బరాభవించి భవ్యతేజోదుర్నిరీక్ష్యుండై పాండవేయుండు మరలి వచ్చువాఁడు ముందట. 180

ఆ. వివిధవృక్షగుల్మ విస్తీర్ణమై కడుఁ
బొలుపు మిగులు నొకతపోవనంబు
నతివిచిత్రశిల్ప మగుపట్టణంబును
నుజ్జ్వలంబు లగుచు నున్నఁ గాంచి. 181

క. సురసారథి! యిది యెవ్వరి
పుర మిమ్మహనీయఘనతపోవిపినం బె
వ్వారిది యిది నాదుదృష్టికి
హరహర! యతివిస్మయంబు నాపాదించెన్. 182

వ. అనవుడు నమ్మహాత్మునకు నాతఁ డిట్లను నొల్లి పులోమియు గాలకయు నను నసురకాంత లిత్తపోవనంబున దివ్యసహస్ర వర్షంబు లత్యుగ్రనియమంబునఁ బద్మగర్భు నారాధించి తత్ప్ర

ప్రాసాదంబునం గనకమయం బై కామగమనం బైన యిప్పురం
బునం దనుపుత్రు లాహవంబునం ద్రిదశులఁ దొడరి వధ్యులు
గాకుండ వరంబు వడసి రిది హిరణ్యపుర మిందుఁ బౌలోమ
కాలకేయు లను నసురు లుండుదురు. వీర లింద్రాది దేవతల
కసాధ్యు లనిన నట్లని యిప్పురంబు మీఁదం దేరు వఱపు
మని ఫల్గునుండు మాతలిం బనిచిన. 133

సీ. సంవర్తమాతరిశ్వమనో[1]జవహయాభి
వల్గదశ్వమ్ము దీవ్యద్విభూతిఁ
చిత్రచంక్రమము సుస్థిరనేమిఘోషంబు
నత్యద్భుతంబు లై యంద మొంద
నమరారిపురముపై నాతఁ డప్పురవీథి
నరదంబు వఱపిన నసురవరులు
వెస శతాంగములు షష్టిసహస్రకంబుతో
బెరసి యొక్కుమ్మడిఁ బురము వెడలి
తే. యింద్రుఁ డనుబుద్ధి నల్కతో నింద్రతనయుఁ
దాఁకి రాప్పుచు నతఁడును దారుణాశ్మ
వృక్షజన్యంబు లగుశస్త్రవితతి యేసి
తద్రథాళికి గతినిరోధంబు సేసె. 134

వ. వారును మాయాయుద్ధనిబద్ధబుద్ధు లై తమపురంబులతోడ
నంతరిక్షంబునకు నెగసిన నిశితశరనికరపంజరప్రపాతంబున
నూర్ధ్వగతినిరోధంబు చేసి వారి నేలంబడ నేసి ఫల్గునుండు
వీరి నన్యప్రకారంబున జయింపరా దని. 135

1. హారరమ్యములగు నశ్వములును.

సీ. బ్రహ్మాదులును నాత్మ భావించి నిజముగా
నేదేవుమహిమంబు నెఱుఁగలేరు
భూర్భువస్స్వర్ముఖంబులు లోకజాలంబు
లేదేవుకృపఁ జేసి యెలమి చెందు
భక్తి నేదేవునిపాదపంకజములు
తలఁచువారల కసాధ్యంబు లేదు
గజరాక్షసాదిమూర్ఖవ్రాతముల నెల్ల
నేదేవుఁ డడఁగించి యింపుఁ జెందె

తే. భక్తపరతంత్ర మేదేవుభవ్యమూర్తి
యట్టిదేవునిహృదయంబునందు నిలిపి
పాశుపతదివ్యబాణంబు పరమనిష్ఠఁ
దొడి ప్రయోగించెఁ ద్రిదశశత్రువులమీఁద. 186

చ. శరభతరక్షుసింహకిటిసైరిభఖడ్గమహోక్షపక్షికుం
జరసురయక్షరాక్షసపిశాచమహోరగభూతరూపము
ల్సురనరకిన్నరద్యుచరలోకభయంకరముల్ విచిత్రముల్
వరుసను నుప్పతిల్లి వెసఁ బట్టి గ్రసించె సురారివీరులన్. 187

వ. ఇవ్విధంబున నర్జునుండు సురల నఱువదివేలరథంబులవారల హిరణ్యపురనివాసుల గీటడంచి వచ్చి వాసవునకుం బ్రణామంబు చేసిన నతండు నివాతకవచ పౌలోమకాలకేయాది రాక్షసవధప్రకారంబు మాతలివలన విని. 188

క. సురలకు హిత మొనరించితి
ధర కేఁగుము నిన్నుఁ జూడఁ దద్దయు వేడ్కన్
త్వరితపడుచున్నవారలు
హరివిక్రమ! నీసహోదరాదులు పెరిమన్. 189

క. కదనమున నిన్నుఁ బోఁడరఁగ
ద్రిదశమరుత్సిద్ధసాధ్యదేవాదులలో
నెదు రెవ్వరు లే రనినన్
బదపడి యిఁక మానవుండు ప్రతియే నీకున్. 190

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణుఁడున్
రణ,క్షోణి నవశ్యమున్ భవదిషుప్రహతిన్ మహితానుభావ
సం,ప్రాణబలాఢ్యులయ్యు నిట రాక్షసు లట్లనె యాదు రింక
న,త్రాణుల ధార్తరాష్ట్రుల దురంబున గెల్చుట నీకుఁ బెద్దయే.

వ. అని పల్కి వాసవుం డనేకమణివిచిత్రపీతాంబరాభరణంబులు గట్ట నిచ్చి యనిపిన నర్జునుం డవనీభువనంబునకు వచ్చి యగ్రజులకుం బ్రణమిల్లి తమ్ములం గౌఁగిలించుకొని ధౌమ్యాదులకు నమస్కరించి ద్రౌపది నుపలాలించి తక్కినవారలకు యథోచితంబు సేసి తన వృత్తాంతం బాద్యంతం బెఱింగించి.

క. క్రమమున సమస్తరిపులన్
సమరమున జయించి యగ్రజన్ముని మాన్యున్
బ్రవిమలమతి ధర్మాత్మజుఁ
బ్రమదమునన్ విశ్వ మెల్లఁ బాలింపించెన్. 193

వ. ఈయాఖ్యానంబు వ్రాసినం జదివిన వినిన నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియుం బుత్రపౌత్రాభివృద్ధియు నగును. 194

ఆశ్వాసాంతము

శా. వ్యాపారిప్రవరాన్వవాయ గణనీయప్రౌఢిగంభీరస
ల్లాపానందితవిశ్వ! విశ్వభువనాలంకార! లంకావిక

ద్విపాసీతసువస్తుతర్పితసమాధేయాఖిలక్ష్మాప! వి
ద్యాపాండిత్యవివేక! నిత్యకృతకృత్యా! బంధుచింతామణీ!

క. ఆర్థినికరార్థితప్రద!
సార్థవహాకులాభినంద్య! సంచితశస్త్రా!
సార్థచరితార్థ! సంగర
పార్థ! యశోవర్ధనార్థ! పరమార్థనిధీ! 196

మాలిని. అచలవిపులధైర్యా! హరివిద్వత్సపర్యా!
ఖచరవినుతకీర్తీ! కామినీహృద్యమూర్తీ!
యుచితజనవివేకా! యూపజన్మప్రవేకా!
సుచిరశుభవినోదీ! సుస్థిరశ్రీప్రమోదీ! 197

గద్య. ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర వినయవిధేయ శ్రీనాథనామధేయప్రణీతం బయిన హారవిలాసం బను మహాప్రబంధంబునందు సర్వంబును సప్తమాశ్వాసము.

హారవిలాసము సంపూర్ణము.

లఘు టీక

పీ ఠి క

పద్యము. 1. శ్రీ...హారము=లక్ష్మీదేవి స్తనములపై పచ్చలహారమైన వాఁడు, హస్తిభూధరస్వామి = కరిగిరిప్రభువు, జన్నము = యజ్ఞము, మండితుండు = అలంకరింపఁబడినవాఁడు. ప. 2. మావిడిమోక = శివకంచిలోని ఏకామ్రము, నిగమత్రితయము = మూఁడువేదములు, పదను = తడి. ప. 3. తుఱుము=కొప్పు, కరిగిరీశ్వరుఁడు=వరదరాజు, కింకరులు=సేవకులు, ఒడయులు = ప్రభువులు - అధికారులు, త్రిపురారి = తిప్పయ, అర్థి=ప్రీతి. ప. 4. ఏణాంకశకలము = చంద్రరేఖ, ఉపాస్తి = సేవ. ప. 5. గండూషితోన్మక్త=పుక్కిలించి యుమ్మఁబడిన, వప్రక్రియాకేళి = కొండచరియలను పెల్లగించుట, విశీర్ణ=జాఱిన, కండూల=దురద కలిగిన, గండక=చెక్కిలి, కర్పరములు = కటాహములు, శాంభవి = పార్వతి, అమృతాశనులు = దేవతలు, విభ్రమములు=విలాసములు. ప. 6. వేదండవదనుఁడు=గజాననుఁడు, షాణ్మాతురుఁడు = కుమారస్వామి, గరుడలీలావతీ = గరుడస్త్రీలయొక్క, వీరభద్రవికీర్ణ=వీరభద్రునిచే చిమ్మఁబడిన. ప. 7. కమల...తారుండు = వైశ్యకులమునఁబుట్టినవాఁ డనుట, స్తంభాయమాన=స్తంభములుగా అగుచున్న, దిగంతదంతావళుండు=దిగ్గజములు కలవాఁడు. 8. పాత్రుఁడు=అర్హుఁడు, అధ్వర్యుఁడు = యజుర్వేదతంత్ర మెఱిఁగిన ఋత్విక్కు, వేదశాఖాధీతినిష్ణాతుఁడు=వేదశాఖలయధ్యయనమున నాఱితేఱినవాఁడు, అబ్జభవునిన్ = బ్రహ్మను-నిర్మాతను, తాత్పర్యము=ఆసక్తి, అలకాధిరాజు=కుబేరుఁడు - ఐశ్వర్యవంతుఁ డనుట. 9. మంటిని = జీవించితిని. 10. హర్మ్యంబులు = మేడలు - భవనములు, తటాకాంభోధి = సముద్రమువంటి చెఱువు. 11. నా యభీష్టంబో=

నాకోరికయో, కడున్=మిక్కిలి, భక్తిపరత=భక్తియందు ఆసక్తి. 12. ఖని=గని, అవధరింపుము=కూర్పుము. 13. కృతిస్వామి=కృతిపతి. 14. ముయ్యేడు వాసరంబులు = ఇరువదియొక్క దినములు, బోనము = భోజనము, నిజము కనిపించెన్=నిజస్వరూపమును జూపెను, నీలగళుఁడు=శివుఁడు, కైవారము = సేవ. 15. కుధరధరుఁడు = విష్ణువు, కల్యాణము = శుభము. 17. సింహవిక్రమపట్టణము = విక్రమసింహపురి - నెల్లూరు, నగరేశుఁడు = నగరపువేలుపు. 19. ఈపద్యము కొన్నింట నీక్రిందిరీతి నున్నది—'విశ్వజగత్ప్రసిద్ధ సువివేకనిరంజనరామనాథయోగీశ్వర పాదసేవకుఁ డక్షీణదయాగుణశాలి వీరమాహేశ్వరచక్రవర్తి తరుణేందుకళాధరభక్తిభావనా, శాశ్వతమానసుండవని......మర్త్యమాత్రుఁడే'. 20. అహర్నిశముల్ = రాత్రింబగళ్లు, స్ఫీతము = సమృద్ధి. 22. ఖుసి=సంతోషము, సురధాణ = సుల్తాను. (ఇచట సురధాణి యని యొక పాఠము.) చంద్ర...రోలంబముల్=కర్పూరకస్తూరుల వీవనల గాలియం దుయ్యాలలూఁగు సమయమునఁ గల్గిన గాటైన సువాసనలచే మత్తిల్లిన తుమ్మెదలు. 23. తిమ్ము=దీవించు, పట్టుంగొమ్మున్=ఆధారయష్టియైనవానిని, నిధానమ్మున్ = నిధియైనవానిని. 24. ఫేరోజసహాసురధాణ=ఫిరోజ్‌షాసుల్తాను, గజాధిపుఁడు=గజపతిప్రభువు. 25. సుమనః...ధామున్ = సత్పురుషు లనెడి కలువలసమూహమునకు చంద్రుని, యామినీశ్వరకళావతంసుఁడు = చంద్రశేఖరుఁ డగు శివుఁడు. 26. పంజార = పజ్జారు లేక పంజారీమాసీస్, (బంగారు మొలకకు బదులు 'పన్నీరు మొలక' అని యుండఁదగు నని శ్రీ ప్రభాకరశాస్త్రులుగారు.) హుసుమంజి = హార్మోజ్, గంధసింధురంబులు=మదపుటేనుఁగులు, తేజిహారుబు=ఉత్తమజాతి గుఱ్ఱములు, యాంపు=జాఫ్నా, భోట = భూటాన్. 27. అర్థులు=యాచకులు, బేహారమాడు = బేరమాడునట్టి. 28. తరుణాసీరి = తర్నాసరి - మలయాద్వీపములోని ఒక పట్టణము, రమణా=బర్మాదేశములోని భాగము, కప్పలిజోగులన్=నావలందును, పడవలమీఁదను. 29. మౌళి = శిరస్సు, యానపాత్ర=ఓడ.

31. గోచరమే = సాధ్యముకా దనుట. 32. మధుకరము = తుమ్మెద. 33. సంధాభార్గవుఁడు=ప్రతిజ్ఞయందుఁ బరశురాముఁడు. 34. వాచా... త్యునకున్ = చెప్పశక్యముకాని జ్ఞానవైశిష్ట్యము కలవానికి. 35. వాణిజ్య చణునకున్ = వర్తకమున సమర్థునకు, అంత...మతికిన్ = విద్వాంసులచే కొనియాడఁబడు గొప్ప బుద్ధికలవానికి. 36. వితీర్ణిదీక్షానిధికిన్ = త్యాగ దీక్షకు నిధియైనవానికి.

ప్ర థ మా శ్వా స ము

పద్యము. 1. కిరాటకుల శ్రేష్ఠుండు = వైశ్యకులమున నుత్తముఁడు. 2. తాత్పర్యము = ఆసక్తి. 3. అనుసంధించి = నెఱవేర్చి, నీవారపాయ సాన్నంబు = నివ్వరిధాన్యపు క్షీరాన్నము, నితంబిని = యువతి - భార్య యనుట. దృక్కర్ణభూషణుండు = కన్నులే చెవులుగాఁ గల పాము లాభరణ ములుగాఁ గల శివుఁడు; అంగుళిస్ఫోటనంబు = చిటికెవేయుట, బిట్టు=ఎక్కు వగా, నీవార ముష్టింపచుండు = యోగి. 4. మర్త్యుఁడు = మానవుఁడు, ఇంకంగన్ = నశింపఁగా. 6. హరిహయరత్నము = ఇంద్రనీలమణి, దాంతి శాంత్యాభరణా = ఇంద్రియనిగ్రహ మనోనిగ్రహములు ఆభరణములుగా కలవాఁడా! 7. అనుకంప = దయ, చెడ్డ=కీడు. 8. అమోఘుంబు = తిరుగు లేనిది, భోగ్యంబు=అనుభవింపఁదగినది, పురాకృతఫలంబు = పూర్వజన్మకర్మ ఫలము, శాపాంతంబు = శాపమోక్షము, కృపసేయు = అనుగ్రహింపుము, క్రమ్మఱన్=మఱల, పారిషదపదవి = ప్రమథునిపదవి, దాక్షిణ్యంబు=దయ. 9. ఈ ప్రొద్దుగుణంబునన్ = ఈదినవిశేషమువలన, నెగులు = కోపము, ముద్దియ = యువతి, ఆవగన్ = ఆవిధముగా నీవు కోరినట్లు. 10. నదీ... భరా=నదీజలముపై ఆధారపడిన (పంట) భూమి, పంకజాసనుఁడు=బ్రహ్మ, హస్తిగిరిశిఖరము = కరిగిరిమీఁది ప్రదేశము, ఘాట=ఘట్టము, హాటకము = బంగారము, వైకుంఠుఁడు=విష్ణువు, కౌతుకాగారంబు = విలాసగృహము, అవ

సధంబు = గృహము. 11. ఔర్జిత్యంబు = వృద్ధి, షట్కాలంబు = ఆఱు వేళలు-ప్రాతస్సంగమ మధ్యాహ్నపరాహ్ణ సాయంరాత్రులు, ప్రమదము = సంతోషము. 12. అతని పురంధ్రి = అతని భార్య, అవతరించి = పుట్టి. 13. ప్రకృతిబంధులు=దగ్గఱిచుట్టములు, తగవు=న్యాయము. 14. తుషార గిరికన్యకా=పార్వతి, వ్రతంబుగాఁ బట్టి = నియమముగా నేర్పఱచుకొని, తిరుబాస = దేవునిపై నొట్టుపెట్టుకొనుట. 15. కావిసోకలు = కాషాయ వస్త్రములు, తుమికిఫలంబు = తిందుకఫలము-తుమ్మికపండు. 16. ఒసపరిమన్మథుండు = అందమున మన్మథుఁడైనవాఁడు - జంగము, మన్మథమథనుఁడు = శివుఁడు, జగజెట్టిసెట్టి = గొప్పవాఁడైన కోమటి; కారుణ్యంబు = దయ. 17. గట్టుతూము = పెద్దతూమై యుండునేమో? ఇక్షురసము = చెఱకు రసము. 18. పురారి=శివుఁడు, తేల్పక=తేలించక - అభిషేకము చేయింపక, ఆగమము=పూజావిధానము, అభ్యర్థింతుఁ=కోరుచున్నాను. 19. కక్షంబు= చంక, అలాబుంపుంగాయ = సొరకాయ, వైశ్యబృందారకుండు = వైశ్య శ్రేష్ఠుఁడు, మందస్మితము = చిఱునవ్వు, విందు = చుట్టము అతిథి యై, గరగరగాఁ=రుచ్యములై యుండునట్లు, అత్యుత్తమ... త్తంబు=మిక్కిలి గొప్పదియు ఉత్తమము నగు బేరమువల్ల లభించినధనము, పుండ్రేక్షువాటంబులు= చెఱకుతోఁటలు, ఘట...సంవర్ధితంబులు=ఏతాములతోడి పెట్టిననీటియొక్క యెడతెగని ప్రవాహములచే తడిపి పెంచఁబడినవి, చెఱకుంగోలలు=చెఱకుఁ గఱ్ఱలు. 20. దండములు=కఱ్ఱలు, జట్టియాడక=బేరమాడక, ద్రవిణంబు = ధనము, ముదురుఁదీవెలు = గట్టితీఁగలు, వాడెపట్టులు = చెఱకుల చివఱిభాగములు, చేనలఁతి = భుజబలము, పుండ్రేక్షుఘటలు = చెఱకుగడల కట్టలు. 21. వెగ్గలము = అధికము, వీఁక=బలము, గణముఖ్యుఁడు = ప్రమథులలో ముఖ్యుఁడు, సరిఁ = (అతనితో) సమానముగా, దెప్పరము = అధికము. 22. వైచి=ఇంటఁబడవైచి, ఆచాయ = ఆవైపు, చేజంత్రము=చేగానుఁగ. 23. దైవాఱఁ=పొంగి పొరలునట్లు - దిగువాఱునట్లు, కొమరుజంగము =

యువకుఁడగు జంగము. 24. ప్రతానంబు=సమూహము-మోపు, అస్తోక = ఎక్కువగానున్న, మందాకినీమౌళి=గంగాధరుఁడగు శివుఁడు, గిరిరాజనందన= పార్వతి. 25. ప్రేంకణములాడెడు = నాట్యము చేయుచున్న, కేళిసరసీ రుహము=విలాసపద్మము, మధూళికాపరాగములు=పూవుఁదేనెయు, పుప్పొడి యును. 26. కందర్పవికారంబు = మన్మథవికారము, గోవింద... రాదులు = విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుఁడు మున్నగువారు. 27. అర్ధదేహంబు = (నా) సగము శరీరము, పొరువునన్=పొరుగున-ప్రక్కను, పుష్పాసవంబు=మకరం దము, నెఱసెన్ = విజృంభించెను - చెలరేఁగెను. 29. హాటకగోత్రము = మేరుపర్వతము, కర్ణాట...పూరితా = కర్ణాటాది మండలముల యవధుల యందు విజృంభించుచున్నట్టియు, చంద్రునికాంతివలె నిర్మలమైనట్టియు కీర్తిచే నిండినవాఁడా. 31. రామానుజన్ముఁడు = లక్ష్మణుఁడు.

ద్వి తీ యా శ్వా స ము

పద్యము. 1. శ్రీరాజరాజ=సంపదయందు కుబేరుఁడా! 3. నేరేటి దీవి=జంబూద్వీపము, లెస్స=మేలైనది, తదంతరమునందున్ = దానిలోపల, మేల్ = ఉత్తమము, 'కాంచిధామ...పురము' కాంచిపురము - కాంచి ధామము=మొలనూలిస్థానము - భారతభూమికి నడుమ నున్న దని భావము. 4. అంభోధి = సముద్రము, రాకాపూర్ణనిశాకరుండు = పున్నమనాఁటి నిండుచంద్రుఁడు. 5. కందువ = ప్రతిజ్ఞ-నియమము, ఏపు = ఆధిక్యము, ఎడగాన్=అవధిగా, ఘటించి = కూర్చి, వసుంధర=భూమి. 6. ఊరూద్భవ వంశసంభవుఁడు = వైశ్యుఁడు, ఓలార్చెదన్ = జలకమార్చెదను, నేమిం చినన్=దీక్షవహింపఁగా, భూతి - విభూతి - భూతియందుకొనుట యనఁగా - సమ్మతిని తెలుపుట. బారాది = ఎక్కువైనవి. 9. వ్రాఁమెఁడు = రానెఁడు, పుండ్రేక్షులతలు = చెఱకుగడలు, వట్రువగన్ = చుట్టుకొనునట్లు, దామ ములు=త్రాళ్లు. 10. పరటెఁడు = కుండెఁడు, రసాలకాండంబులు = చెఱకు

గడలు. 11. భారము = బరువు, డస్సి=అలసి. 12. చనవులు = అవకాశములు. 13. వలచుట = ప్రేమించుట, భక్తి...పతి = శివుఁడు భక్తికి లొంగినవాఁడనుట, ప్రాఁతమాట = నానుడి. 14. పంచవదనుఁడు = ఐదు ముఖములు గల శివుఁడు - (సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష ఈశానములు శివుని పంచముఖములు.) పాకశాసనుఁడు = ఇంద్రుఁడు. 15. ముయ్యేఁడువాసరంబులు = ఇరువదియొక్క దినములు, మొగుళ్లగములు = మేఘముల గుంపులు, కుంభద్రోణములు కాఁగన్ = కడవలతోను కుంచములతోను క్రుమ్మరించినట్లు, అంభోధరములు=మేఘములు. 17. ఇంద్రచాపంబు = ఇంద్రధనుస్సు, ఆగడపలు = దొంతర మేఘములు. 18. మదనసంహరుదెస = ఈశాన్యదిక్కు. 19. దూఁటి = పొడుచుకొని, గబ్బలుఁగు = ఒక జాతి శకునపక్షి, క్రోల్చెన్ = అఱచెను, వానికిన్ వానికిన్ ఆడిరి = ఒకరితో నొకరు చెప్పుకొనిరి. 20. నీహారరుక్సహవాసంబు = చంద్రునితోఁ గలిసియుండుట, అభ్రము = ఆకాశము, పరివేషస్థాయి = (చంద్రుఁడుకట్టిన) గుడియందున్నది, గృహమేధుల్ = గృహస్థులు; ఇంధనము=వంటచెఱకు. 21. పుంఖానుపుంఖంబులు=గుంపులుగుంపులుగా వచ్చునవి, కంధరంబులు = మేఘములు, సలిలనిధికబంధంబులు = సముద్రపు నీళ్లు. చటుల...నంబు = చలించుచున్న మెఱపనెడి కఱ్ఱదెబ్బ, ఓపి = ఓర్చి, పర్జన్య కోదండంబు = ఇంద్రధనుస్సు, కెరలి = విజృంభించి, ఇరుచక్కియలు = రెండువైపులు, ఉక్కడంబునడవన్ = సేనలను కావలికాచుచుండఁగా, కొరగింపఁ జేయన్=చెదరఁగొట్టఁగా, కట్టావి=ఎక్కువ తాపము, ఆహ్లాదంబు ఆపాదింపన్=సంతోషమును కలిగింపఁగా, పురుడించుచుండన్= అనుకరించుచుండఁగా, డీలుకొనన్ = చెదరఁగా, మెండుకొని = దట్టముగా నుండి, ఖండపరశు=శివునియొక్క, పటలంబుభంగిన్ = సమూహమువిధమును, లాంగలీ ప్రసూనము = తరిగొట్టుపువ్వు, గిరినిర్ఝరప్రవాహంబు = సెలయేళ్ల ప్రవాహము కలది, కరికరాభధారా...డంబరంబు = ఏనుఁగుతొండమువలె

నున్న వర్షధారలు. విశ్వంభరామండలంబు = భూమండలము, ధారా పాతంబు=జడివాన. 22. తటిదభిఘాతము = మెఱుపుదెబ్బ, పిడుగు తండము=పిడుగులగుంపు, మఘవపుత్త్రుఁడు=ఇంద్ర పుత్త్రుఁడగు అర్జునుఁడు. (అర్జునునిపేళ్లు పది - అవి అర్జునుఁడు, ఫల్గునుఁడు, పార్థుఁడు, కిరీటి, శ్వేత వాహనుఁడు, బీభత్సుఁవు, విజయుఁడు, కృష్ణుఁడు, సవ్యసాచి, ధనంజయుఁడు. ఈ పదిపేళ్లను పఠించినయెడల పిడుగువలని భయ ముండ దని పెద్దలనమ్మిక.) 23. ఊలవడి=హోరు మని, ఒత్తరించెన్ = అతిక్రమించెను. 24. నింగి, అవిసి = ఆకాశము పగిలి, పురందరకీటకంబులు = ఇంద్రగోపములు, గండూ పదములు = వానపాములు, కచ్ఛపోత్సేకము = తాఁబేళ్లగుంపు, అంప జాలంబు=బాణములగుంపు. 25. జడిన్=జడివానవలన, ఉబ్బర పోయెడు= బాధపడునట్టి, దయ్యముసెత్తికోలు = దేవుని సంకల్పము, తేటవాఱుట = తేఱుకొనుట, పయ్యెర పట్టెన్=దక్షిణపుగాలి, వీచెను, నచ్చుగన్ = మంద ముగా, ఉదఙ్ముఖంబులై = ఉత్తరదిక్కునకుఁ బోవునవై. 26. ఎడ=నడుమ, హేరాళము=అధికము, ఉడుమార్గంబు = ఆకాశము, శాణోత్తేజనంబొంది = సానపెట్టఁబడి, పుల్కడుగంబడ్డ = మెఱికిపోవునట్లు శుభ్రము చేయఁబడిన - తోమఁబడిన, నిశాతఖడ్గము = వాఁడియైన కత్తి. 27. మహోత్పాతము = గొప్ప యుపద్రవముఁ గల్గించినది, అకాలవృష్టి=కాలముకాని కాలమునందుఁ గురియు వర్షము, వీడు=పట్టణము, వైదేశికులు=విదేశములందలివారు, కోలం గొట్టిన తెఱంగునన్=కఱ్ఱలతోఁగొట్టి తఱిమినట్లు, జలోపద్రవంబునం దట్టు వడి=జలోపద్రవమునఁ జిక్కుకొని. 29. సీమాభూమి = అవధి 30. అనిశ మునున్=ఎల్లప్పుడును. 31. అవ్వారిగాఁగన్ = సమృద్ధిగా, భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్యములు చతుర్విధాన్నములు. 32. తాఱనియొల్చఁబప్పు = చెడిపోని పొట్టుతీసిన (చాయ) పప్పు. 33. ఉరవగు = విశాలములైన మడుఁగులు = వస్త్రములు, ఓరెములు = ఆహారములు. 34. శతైకవృద్ధి లబ్ధంబులు=నూటికొక్కటిచొప్పునఁ దీసికొనిన వడ్డీవలన లభించినవి, కిరాట

వంశము = వైశ్యవంశము. కల్పాంతకాలకల్పంబులు = ప్రళయకాలముతో సమానములైనవి, దుర్దినంబులు = వర్షపుదినము లనుట. 35. ఒదవకున్నన్ = దొరకనియెడల, బాసవాఁడు = ప్రతిజ్ఞ పట్టినవాఁడు. 36. సమయము = ఆచారము. 37. విభూతిమంగళస్నానము = విభూతిని పూసికొనుట, ధౌత పరిధానము = మడుగుదోవతి, త్రిపుండ్రధారి = నొసట మూఁడు విభూతి రేఖలు ధరించినవాఁడు, అమృతాంశుమౌళి = చంద్రమౌళి-శివుఁడు. తత్పర భావము = ఆసక్తి. 38. జలకమార్చెన్=స్నానముచేయించెను, ఉపహారము= నైవేద్యము, ఉరుసజ్జ = పెద్ద పూజాసంపుటి. 40. మగుడి = మరల, మంత్రఫణితిన్ = మెల్లఁగా. 41. మోసల=మొగసాల, భసితవిభూషణుల్ = భస్మము ధరించినవారు, శైవ...యణుల్ = శైవపురాణముల నభ్యసించు టలో ఆసక్తికలవారు, ఆసితసరోరుహాక్షి = నల్లకలువలవంటి కన్నులు కలది- (ఇది తిరువెంగనాంచిని గూర్చిన సంబోధనము.) 43. చందనసంగ వారి దాసిపేరు. 44. వేల్పుటిండులు = దేవాలయములు, సురావసథంబులు = మద్యశాలలు, జంగిలిసాలలు = సేనలుండుచోట్లు, గణకశాలలు = జోస్యు లుండు స్థలములు, అర్థితోడుతన్ = కోరికతో. 45. భ్రమసి = భ్రమపడి, పసరంబు = పశువు, నెమకినట్లు = వెదకినట్లు, బెరసి = లభించి - తనదగ్గఱ నుండి, అరసినట్లు=వెదకిన ట్లనుట. 46. అచ్చుగన్=నియమముగా, బచ్చు= వైశ్యుఁడు. 47. కిరాటకుల శ్రేష్ఠుఁడు = ఉత్తమవైశ్యుఁడు. దవ్వుగాన్ = దూరముగా, వాహ్యాళి = విహారము, అశీతివర్షదేశీయుఁడు = ఎనుబదేండ్ల వయస్సుకలవాఁడు, జరాజర్ఝరితదేహుండు = ముసలితనముచే శిథిల మైన శరీరము కలవాఁడు, పలిత = పండినది, భసితము = భస్మము, గుడ్డియవ్వ= గుడ్డవ్వ యను పతివ్రత - శివభక్తురాలు, పులికళాసంబు = పులితోలు, శర ణార్థి = శరణుచొచ్చినవాఁడు. 47. కరాంబుజద్వయము = పద్మములఁ బోలు రెండుచేతులు, మా యక్కడ = మాయింట, చరితార్థుఁడు = కృతా ర్థుఁడు. 48. ఈ రెలుఁగుపడుచున్=గద్గదకంఠుఁడగుచు, తేరకొనంగఁజూచి=

రెప్పపాటులేకుండునట్లు చూచి. 49. వదనము = ముఖము, చేవెలుంగిడి= (ఎదుటివారిని జూచుటకు) చేతినడ్డముగాఁ బెట్టుకొని, వీనులు = చెవులు, ఒత్తుచుఁ జెప్పుము = నొక్కి చెప్పుము. 51. కూడుసీరకుక్ = కూడుగుడ్డలకు, కొద = లోపము, అనువుపడునె=సాధ్యమగునా ? ఎదిరివాంఛ=ఎదుటివారి కోరిక, ఘటించుట = నెఱవేర్చుట, దెప్పరము = చిక్కయినది, చల్లఁజాపులు = లేనిపోని చిక్కులు పెట్టునవి, జంగకోలములు = జంగముల వంశములు; ఒరయ నేల = బాధింప నేల ? 52. వృథాలాపంబులు = వ్యర్థమైన సంభాషణలు. 53. ఉద్యాపనంబు = వ్రతసమాప్తి, భవుఁడు = శివుఁడు. 54. పాదచర్య = పాదసేవ. 55. పారంబుఁబొందఁజేయు = పూర్తియగునట్లు చేయునట్టి, ఒడంగూడగు = నెఱవేఱదో, తిరుబాస = దేవునిపైనొట్టు. 56. అభ్యంజనస్నానము = తలగడుగు, అవధరించినయంతలోన్ = జరిగించునంతలో, ఆయితంబులు = సిద్ధమైనవి. 57. మోఱకుఁడు=మూర్ఖుఁడు, వృద్ధరు=ముసలివాఁడను, రామా రత్నము = భార్య యనుట, కాదు కూడదు అనినన్ = సమ్మతింపనియెడల, నీ చోటికిన్=నీ నివాసమునకు. 58. ఉదరమునన్ =గర్భమునందు, అడవదయైన=కలఁతపాటుపొందిన. 59. కతంబు= కారణము, విచారించుకొనునది = ఆలోచించుకొనునది. 60. అందునది = అందుకొనవలెను, ఒక తుత్తుకపనన్ గాక=ఒక్క యభిప్రాయముతో ఉండిననే తప్పు, మిన్నక = ఊఱక, ఏల కలుగున్ = ఎట్లు నెఱవేఱును. 61. హంతవ్యుఁడు = చంపఁదగినవాఁడు, 62. తివుట=కోరిక, అటివి=అశక్యము. 64. మాయజోగి చెఱుతొండనంబితో 'కావిభూతి తీసికొనిపోయి నీభార్య కిమ్ము; ఆమె సమ్మతించినచో మేము వత్తుము పోయిరమ్ము; కంచి అవంతియంతదూరము కాదుగదా! అడుగుదూర మామడ యెట్లగును?" అని యనుచున్నాఁ డని యిందలి భావము. 65. ఉత్తరప్రత్యుత్తరంబులకున్ = వాదవివాదములకు, నెట్టుకొనఁజాలక = పూనుకొనలేక, ఛందోనువర్తనంబు=అతని కోరిక ననుసరించియే వర్తించుట, నిజమందిరంబు = తన యిల్లు. 66. ముఖరాగము =

మొగమునందలి తేటఁదనము, ప్రమదమొందెన్ = సంతోషించెను. 67. సంభవించుట = తటస్థపడుట - లభించుట, ఆదిమధ్యావసానంబు=పూర్తిగా ననుట. మిసిమింతురాలు = ఆయాసపడునది. 68. నేతకున్=ప్రభువునకు, పొల=మాంసము, భక్తుని నేమము=భక్తుని నియమము. 69. ఏకోద్యోగంబు= ఒకేప్రయత్నము. 70. ఖండశశాంకధరుండు=చంద్రరేఖను ధరించినశివుఁడు. 71. ఇచటి యీవచనమునకు బదులుగా 'జటాధారియై జంగమరూపంబు లలాటలోచనుండు వచ్చె నప్పుడు' అను పాఠాంతర మున్నది. 72. హస్త గృహీతపుస్తకము = చేతితోఁ బట్టుకొనిన పుస్తకము, లిఖించినయట్టి=వ్రాయఁ బడినట్టి, ఉడురాజు=చంద్రుఁడు. 73. కెలనన్=సమీపమున. 74. హాలా మదోన్మాది = మద్యమువలని మదముచే ఒడలు తెలియనివాఁడు, సంపన్న స్నేహము=నిండు స్నేహము. 75. నంజుడుఁగుడుపులు=మాంసాహారములు. 76. దానవుఁడు = రాక్షసుఁడు. వసవల్చు = వసయొక్క వాసనకొట్టు, బత్తుఁడు=భక్తుఁడు. 77. జీవన్ భద్రాణి పశ్యతి=జీవించియున్న శుభములు చూచును, బారి = ఆపద. 78. వీనులు=చెవులు, పరార్థమై=ఇతరులకొఱకై, తనూధనము=శరీరమనెడి ధనము. 79. ఎఱుక = జ్ఞానము, పరోపకారార్థ మిదం శరీరం=ఈ శరీర మితరుల యుపకారముకొఱకే, సంయమివరేణ్యా = ఓమునిశ్రేష్ఠుఁడా! 80. అధ్రువంబు=అస్థిరము, కీర్తికాయంబు = కీర్తి యను శరీరము, ఆర్తి నేల = బాధపడ నేల? 82. హరుఁడు = శివుఁడు, అక్షరా చార్యుఁడు=గురువు. 83. ఉచ్చులుగ్రమ్మన్=చొంగలు వ్యాపింపఁగా, మై= శరీరము, తారకా...కరింపన్=కనుపాపలాడుట నిలిచిపోఁగా, గ్రీవారంధ్రం బునన్=కంఠనాళమునందు, సీరాలుండు = సిరియాళుఁడు; ధరిత్రి=భూమి, నిరాలస్యతన్ = ఆలస్యములేక. 84. మోహము = మూర్ఛ, ఉసుఱుడుగు టయున్=మరణింపఁగా, గురుకులంబునన్=గురువుగారియింట. 85. ఫాలము= నొసలు, ప్రాముట = పులుముట - రాచుట. 87. కోల, ఊదికొని=కఱ్ఱ ఆధా రముచేసికొని, బూదిబొక్కణ = విబూదిసంచి, లాతము=దండము, శరణి.

•ములు=రక్షణకావలసినవారు, సందడికిన్=జనసమ్మర్దమునకు, ఓసరిలుచున్=తప్పుకొనుచు, జనకోటి=జనసమూహము, ఇచ్చగింపన్ = మెచ్చుకొనఁగా. 88. ఆమ్నాయాం...భరణము=వేదాంతసిద్ధాంత మను స్త్రీయొక్క కుంతలములకు ముత్యాలనగయైనవాఁడు, మందాకినీశేఖరుఁడు = గంగాధరుఁడు, భర్గుఁడు=శివుఁడు, వహియించెన్ = మోసెను. 89. వాల్గంటి = స్త్రీ, భార్య, ధౌతవస్త్రముల్ = మడుగుబట్టలు. 91. ఎలఁబ్రాఁగుటడుక్కులు = క్రొత్తప్రాసంగు ధాన్యపుటటుకులు, నంబివియ్యములు = చిఱుతొండనంబి బావమఱఁదులు, అర్మిలిన్ = ప్రీతితో. 93. కమ్మదోయి = రెండుకమ్మలు, కావిగంత = కావిరంగుబొంత, పుట్టంబు=వస్త్రము, కేదారవలయంబు = ఒక హస్తాభరణము. పచ్చడపుఁగండ = పచ్చడపుతునుక, సంతరించి = కూర్చి, పురంధ్రి = స్త్రీ. 94. మక్కువరేఁగి = ప్రేమ అధికమై, నెయ్యపుఁగుమారుఁడు=ముద్దుకొడుకు, అంతరాయము = ఆటంకము, అక్కటికంబు = దయ, జోగెత = సన్న్యాసిని. 96. శూలినాంచారు = శివునిభార్య - పార్వతి. 97. క్రంతక్రంతలన్ = వీథివీథులను, నిస్త్రింశభావంబునన్ = కనికరము లేనట్లుగా, దుర్నిర్వాణి = చెడ్డతపసి. 98. ప్రాగల్భ్యంబు = నేర్పు, నిధానము=నిధి, ఓగిరముగన్=ఆహారముగా. 99. భూతి=విబూది, నిసువు = బిడ్డ. 100. ఏమిటివాఁడు=ఎంతవాఁడు-అధికారములేనివాఁ డనుట. మగవాఁడో, మ్రానో = మగవాఁడు మ్రానుపోలిక మొరటుస్వభావము కలవాఁ డనుట. 102. అర్థప్రాణంబులు = ధనము, ప్రాణమును, కర్త = కారకుఁడు, భోక్త=అనుభవించువాఁడు, తడవు=ఆలస్యము, అలమటచెందునో = విచారించునో-దుఃఖించునో, వ్యాపారంబులు=ప్రయత్నములు 104. చేతడి = చేతితడి, అనంతర క్షణమ = ఆమఱుక్షణమునందే. 106. ముంచి=తోఁచి. 107. జొబ్బిలఁగన్=తడియునట్లుగా, సంకుమదము=జవ్వాది, ఉద్వర్తనంబుచేసి = నలుగుపెట్టి, 'చెవపు'న కర్థము విచార్యము. పొరపిన=కలిపిన, గంధసారము=చందనము, ఒరపు=రాపిడి, ఈటార్చి=తడియార్చి. 108. కయిసేసి=అలంక

రించి. 109. పారణ = భోజనము, పలలము = మాంసము. 111. మత్స్వాంతంబు=నామనస్సు, ఉడుగుఁడీ = విడువుఁడీ, వైక్లబ్యసంభావనల్ = కలఁతపాటును గూర్చిన యూహలు. 113. ఇయ్యకొనినన్=సమ్మతించిన. 115. బాగునన్=విధమున, జనయిత్రి=తల్లి, కరవాఁడి = మిక్కిలి వాఁడి గలది, గంటిఁడీఁడెన్=గంటిపెట్టెను. 117. శివార్థమన్ = శివునికొఱకే యనెడి. 118. గాజువాఱక=కాంతివిహీనముకాక. 119. పన్నిదంబాడి=పందెమువేసి, గారంపుసుతున్=ముద్దుకుమారుని. 120. కరాంబువు = లవంగము, కటికిడెందము=కఠినమైన మనస్సు. 121. నల్లచారు = రక్తము. తోఁడి చారు, బలియించి = సమృద్ధిగాఁగూర్చి, తాలఁబోసి = తాలింపుపెట్టి. 122. ఆనాలు = ఆనవాలను భక్ష్యములు, బోనాము = భోజనము. 123. పాటించి = ఆచరించి, ఒడఁగూర్చి = సిద్ధపఱచి, కలయన్ = అంతటను, రాగిపడిగెంబు = వెడల్పంచు గల పాత్ర, గరగ = పాకపాత్రము, సర్వాయితంబు=అంతయుం సిద్ధపఱుచుట, అవసరంబు=సమయము, 124. వ్యాపారి = వర్తకుఁడు. 125. కదళీపలాశంబు = అరఁటియాకు, ప్రక్షాళించి = కడిగి, ఉపస్తరించి = అభిఘరించి, పొలసు = మాంసము, మేలోగిరంబులు = మంచి యాహారములు, ముక్కలుముఱియని=మొక్కవోని, మడుంగుటోగిరంబులు=పరిశుద్ధాన్నములు. 126. నంజుడు= మాంసము, మస్తకము = తల, ఉత్తమాంగము = తల, నిసర్గమోహముల్ = స్వభావసిద్ధములైన ప్రేమలు. 127. ఉజ్జగించి=విడిచి. 128. వదనంబు= ముఖము, బెడందకాండ్రు=బాధలుపెట్టువారు - చిక్కులుపెట్టువా రనుట. విపాకము = కలఁతపాటు, కుహనాభైరవుండు = వేషధారి యగు శివుఁడు. 131. మఱాము = మఱచిపోము. 132. ఒఱగొడ్డెంబులు = ఆటంకములు, గొడ్డేఱుగా జిడ్డుపఱచుట = వ్యర్థముచేయుట, పురంధ్రీరత్నము = ఉత్తమసతియగు తిరువెంగనాంచి. 133. వణి...ధామ = వైశ్యవంశమను. సముద్రమునకు చంద్రుఁడైనవాఁడా! ఘనా...రాజ = గొప్ప త్యాగమున

కుబేరుఁడా! సమగ్ర...ణేయ = పరిపూర్ణమగు బుద్ధియందు బుధుఁడా! 134. అత్యుచ్చైశ్శ్రుతి = మిక్కిలి గట్టిగా పలికిన మాట, చీరినన్ = పిలువఁగా, ప్రతానంబు = సమూహము. 135. రక్షాపాండురము = భస్మముచేఁ దెల్లనైనది, అహిగ్రైవేయము = సర్పహారము, కంధరా = కంఠము, కప్పు = నలుపు, శశాంకార్ధము = నెలవంక, హృదాహ్లాదంబు=మనస్సంతోషము. 139. వర్ణనకెక్కు = పేరుపడి, వాసివట్టము = ఎక్కువ తక్కువ, తారక రాజశేఖర = చంద్రశేఖరా! 142. కూటస్థుండు = మూలపురుషుఁడు. 143. చాముండా...శ్వర్య! = చాముండేశ్వరీదేవియొక్క గొప్ప దయవలన వృద్ధిపొందిన సంపదకలవాఁడా! నిస్సీమ...గ్రజ! = హద్దులేని ప్రభుత్వము (అధికారము)న రాముఁడా! సుధా...లాప!=అమృతము లొలుకునట్లు మాటలాడువాఁడా! శక్వరాధీశ్వరుఁడు = శివుఁడు. 144. సర్వ...సేవక! = శివుని పాదములను సేవించువాఁడా! అహర్పతి= సూర్యుఁడు. 145. అలకాధిపతి = కుబేరుఁడు, చంద్రము = కర్పూరము, ఝషలక్ష్మనిభా = మన్మథునివంటివాఁడా!

తృతీయాశ్వాసము

పద్యము. 3. మహాసురుఁడు=గొప్పరాక్షసుఁడు, తామరసాసనుఁడు= బ్రహ్మ, ప్రాలి = అతిశయించి, ఏఁచి = బాధించి. 4. నిర్జరులు = దేవతలు, గంధవహుఁడు = గాలి, చిత్తంబువడసి = అనుగ్రహమును సంపాదించి. 5. స్నేహదశ=స్నేహావస్థ, నూనెవత్తి, పర్వంగాన్=వ్యాపింపఁగా, నిశీథంబులు= రాత్రులు, శుద్ధాంతంబులు=అంతఃపురములు, చక్షుశ్శ్రోత్రబృందారకుల్ = నాగులు. 6. మార్తాండుఁడు = సూర్యుఁడు, పంకేరుహములు = పద్మములు. 7. కటుగంధంబు = ఘాటైనవాసన, హైమాంబుజము = బంగారుపద్మము, దేవాళి = దేవతలగుంపు. 8. ఐంద్రము = తూర్పు, ఆసురము = నైఋతి, ఐలబిలము = ఉత్తరము, వారుణంబు = పడమర, యామ్యము = దక్షిణము,

సురలః త్రైకోఁడు = దేవతలను లెక్కసేయఁడు. 9. పాకశాసనుఁడు = ఇంద్రుఁడు, పరేతరాజు = యముఁడు, పలలాశి = నిరుతి, పాశి = వరుణుఁడు, పవనుఁడు = వాయువు, పౌలస్త్యుఁడు = కుబేరుఁడు, పన్నగాభరణుఁడు = ఈశానుఁడు, వెన్నుసూచి = తఱిమి, బడలుపఱచి = శ్రమపడఁజేసి, రాజసంబు - ఉడిపి = అహంకారమునుపోఁగొట్టి, ధర్షించి=తిరస్కరించి, అప్రతీపంబు = ఎదురులేనిది, అస్తోకంబు = తక్కువకానిది. 10. అదవదలైరి = కలఁతపడిరి, అంగలార్చిరి = విలపించిరి, విచ్చిరి = చీలిపోయిరి, ఆరడిఁబొందిరి = భంగపడిరి, పల్లటిలిరి = చలించిరి, బెగ్గడిల్లిరి = భయపడిరి, పికాపికలైరి = చెదరిపోయిరి, సొలసిరి = అలసిరి, కుతిలపడిరి = కూలఁబడిరి, గ్రగ్గులకాఁడైరి = చెల్లాచెదరైరి, ఓటాఱిరి = బలహీనులైరి, గుజగుజయైరి = బాధపడిరి, డస్సిరి = శ్రమపడిరి, ఒల్లఁబోయిరి = మూర్ఛిల్లిరి, వెగ్గిరి = వాపోయిరి, తల్లడిలిరి = తత్తఱపడిరి, ఒచ్చపడిరి = అవమానపడిరి, ఇస్సిస్సియైరి = అసహ్యపడిరి, బృందారకులు = దేవతలు. 11. విబుధులు = దేవతలు, కనుఁగాఁపులు=కనిపెట్టుకొనియుండు సేవకులు, వెట్టియుఁజేసిచేసి = ప్రతిఫలములేనట్లు పనులుచేసిచేసి, వేసరి = విసిగి, పద్మజుఁడు = బ్రహ్మ. 12. జంభారి = ఇంద్రుఁడు; బర్హిర్ముఖులు = దేవతలు, మయూఖమంజరి = కాంతిసమూహము, జాహ్నవి = గంగానది, శుకీపంజర = ఆఁడుచిలుకలకు పంజరమైనవాఁడా! నిరంజనుఁడు = పరమాత్మ, నిరీహుఁడు = కోరికలు లేనివాఁడు, అవ్యయుఁడు=నాశములేనివాఁడు. 13. మూర్తిప్రభేదంబు=స్వరూపభేదము, గుణసంవిభక్తి = గుణవిభాగము, ఊఁదితి = నాఁటితివి, నిగమపఙ్క్తి=వేదములు. 14. అవధరింపుము = వినుము, విచారింపుము, తడవు = ఆలస్యము. 15. వెన్నడితిమి = దుఃఖపడితిమి, ఎల్లవెంటలన్ = అన్నివిధములను. 18. సంయములు = మునులు, వాఁడి=క్రౌర్యము, ప్రమందించుట = చంపుట, యోగనిర్ముక్తదేహ = యోగముచే విడువఁబడిన దేహము కలది, ఉద్భవించి = పుట్టి, అనువు = ఉపాయము. 19. పురందరుఁడు =

ఇంద్రుఁడు, శతానందుండు = బ్రహ్మ, గంధవాహము = వాయువు, అను సంధించుచుక్ = మనస్సునకు పట్టించుకొనుచు. 20. దక్షకన్యక=సతీదేవి, ఉజ్జగించి = విడిచి, అజ్ఞాతయోని = తెలియని పుట్టుక కలది, అభిజనాఖ్య= పుట్టుక ననుసరించిన పేరు, పొగడఁబడిన పేరు, పురారి = శివుఁడు, అర్ధాంగ లక్ష్మి = భార్య. 22. విద్యుల్లతాభము = మెఱుపుయొక్క కాంతి, కారు కాలంబు = తొలకరిసమయము, ఉద్ది = సాటి. 23. కందుకక్రీడ = బంతి యాఁట, రాగంబు=ఎఱుపు, ప్రవాళంబులు = చిగుళ్లు, వేదండము=ఏనుఁగు, వలీవిభంగంబులు = వళిత్రయము, కంధరంబు = కంఠము, క్రోవి = బుడ్డి, పాత్రము, కఱివంకబొమలు = నల్లనై వంకరగ నున్న కనుబొమలు, సము చ్చయంబు = సమూహము, దిదృక్ష = చూచు కోరిక, ఆమోదంబు = సంతోషము. 24. ఇభగమన = గజగామిని యగు పార్వతి, సురముని = దేవముని - నారదుఁడు. 25. ఉడుగణేశుఁడు=చంద్రుఁడు, ఈరేడులోకం బులు = పదునాలుగు భువనములు. 26. జోటి = స్త్రీ, సోమకిరీటుఁడు = చంద్రశేఖరుఁ డగు శివుఁడు. 27. నివృత్తాన్యవరాభిలాషుండు = వేఱొక వరుని కోరనివాఁడు, యోషారత్నంబు = ఉత్తమస్త్రీ, శేషభూషణుఁడు = శివుఁడు, అభ్యర్థనాభంగభయంబు = (తన) కోరిక పొల్లుపోవుననుభయము. 28. నగపతి = (హిమవంతుఁడు) పర్వతరాజు. 29. అపరిగ్రహుండు = వివాహము చేసికొననివాఁడు. 30. అభ్యున్నత=మిక్కిలి ఎత్తయిన, విషయ నివృత్తుఁడు విషయములనుండి విముఖుఁడైనవాఁడు. 31. నమేరువృక్షములు= సురపొన్నచెట్లు, పరిధానములు = వస్త్రములు. 32. పసిరిక = పచ్చిక, మృగేంద్రములు = సింహములు. 33. ఆత్మమూర్త్యంతరంబు=తనయొక్క వేఱురూపు, అష్టమూర్తి = ఎనిమిది రూపములు కల శివుఁడు. (పంచభూత ములు, సూర్యచంద్రులు, యజమానుఁడు - అష్టమూర్తులు.) 34. అర్చ లిచ్చి = పూజించి, నిజతనూజ=తన కుమార్తె యగు పార్వతి. 35. రమణి = యువతి, సమధికవిఘ్నంబు = గొప్ప యాటంకము. 36. పాటించి = ఆద

రించి, రహిమీఱు = బాగుగానున్న; సమ్మార్జవిధి = ఊడ్చుట - తుడుచుట, నిర్వర్తించును=నెఱవేర్చును, ప్రత్యహంబును = ప్రతిదినమును, స్తబకము = సమూహము, శ్రాంతి = ఊఱట - విశ్రాంతి. 37. పాకశాసనుండు = ఇంద్రుఁడు, కల్పానోకహంబులు = కల్పవృక్షములు, దివిజులు = దేవతలు, కందర్పుఁడు=మన్మథుఁడు. 38. వలరాజు=మన్మథుఁడు. 39. ఉజ్జగించి=విడిచి, ఈరె=ఈయరా. 40. మరున్నాయకుఁడు = దేవేంద్రుఁడు. 42. పతిప్రసాదంబు = ప్రభునియనుగ్రహము, మోడ్చి = జోడించి. 43. అవధరించిన=తలంచిన. 44. ఎరియించుచున్నాఁడు = బాధించుచున్నాఁడు, కైవల్యపదవి=మోక్షపదవి, ఏపాకమునన్=ఏకలంతపాటును, దంభోళిహేతి=వజ్రాయుధము, నీలోత్పలధార=నల్లకలువరేకుదార, అతకరింతున్=క్రిందుపఱతును. 45. చేయీక = దొరకక, స్వయంగ్రహాశ్లేషణంబు = తనయంతవచ్చి కౌఁగిలించుకొనుట. 46. ప్రవాళశయ్య = చిగురుపాన్పు. 48. ప్రాపు=సహాయము, కంతుఁడు = మన్మథుఁడు. 49. సంకల్పసంభవుఁడు = మన్మథుఁడు, ఏము=మేము, కుధరకన్యక = పార్వతి, జలజభవుఁడు=బ్రహ్మ. 50. అంధకారాతి = శివుఁడు. ప్రణిధివర్గంబు = చారులగుంపు. 52. అభ్యర్థనము = ప్రార్థన, సంస్పృహణీయ విక్రముఁడవు = మిక్కిలి కోరఁదగిన పరాక్రమముకలవాఁడవు. 53. హుతాశనుండు=అగ్ని, సమీరణము=వాయువు, ముత్యాలసేస = ముత్యాలయక్షతలు, వాస్తోష్పతి=ఇంద్రుఁడు. 54. సంయమికోటి = మునులగుంపు, ప్రతికూలవర్తి = విరుద్ధముగా ప్రవర్తించువాఁడు, షట్పదము = తుమ్మెద, జాలకము = సమూహము, ఝషలాంఛనుఁడు=మన్మథుఁడు. 55. ఉష్ణరశ్మి=సూర్యుఁడు, దక్షిణాశాపురంధ్రి=దక్షిణదిక్కనెడి స్త్రీ. 56. ప్రత్యగ్ర...మిశ్రంబుగన్=క్రొత్తచిగుళ్లగుంపుతోఁ గూడునట్లుగా, నీహారాద్రికుంజంబు = హిమవత్పర్వతమునందలి పొద, సత్వంబు=పరాక్రమము. 57. గఱి=ఱెక్క, చిత్తజుఁడు=మన్మథుఁడు, అళి=తుమ్మెద. 57. నవకములు = అందమైనవి, విపినము=అడవి, తిప్పట=వలపు,

పల్లవుఁడు=విటుఁడు. 59. కరఁచెన్ = కరఁగించెను. 60. వనౌకసులు=అడవిలో నివసించువారు, మధుకరంబులు=తుమ్మెదలు, గండూషము = పుక్కిటఁబట్టిన నీరు, సందోహము=సమూహము, కండూయనము=గోకుట. 61. పల్వలవారి = పడియలోని నీరు, కరేణువు = ఆఁడేనుఁగు, మదావళంబు = మగయేనుఁగు, అర్ధభుక్తము=సగము భుజింపఁబడినది. 62. దేసికగానము = దేసిపద్ధతినున్న గానము, పుష్పా...ణములు = పూవుఁదేనె త్రాఁగుటవలనఁ దిరుగుచున్న కన్నులు. 63. ప్రసంఖ్యానము = జపము, సమాధినిష్ఠ, అంతరాయములు = విఘ్నములు. 64. వామ...వేత్రకుండు = ఎడమచేతియందున్న బంగారుబెత్తము కలవాఁడు, నిష్కంపవృక్షంబు = కదలికలేని చెట్లు కలది, నిభృతద్విరేఫంబు=కదలని తుమ్మెదలు కలది, మూకాండజంబు = ధ్వనిచేయని పక్షులు కలది, మనోభవుండు=మన్మథుఁడు, చక్కటి = చోటు, పక్కియ = ప్రక్క, పురశ్చక్రంబు=శుక్రున కెదురుగా, జగజెట్టి=గొప్ప వీరుఁడు, చలికొండచట్టుపట్టు = హిమవత్పర్వతమునందలి జాతిప్రదేశము, విలంబమాన = వ్రేలాడుచున్న, అధిజ్యశరాసనుండు=విల్లెక్కుపెట్టినవాఁడు. 65. వలుద = లావైన, పాఁపతలపాగ=తలపాగగాఁ జుట్టిన పాము, కప్పు=నలుపు, ఒఱపు= అందము, నిస్తరంగకము = అలలులేనిది, మున్నీరు = సముద్రము, ఘనఘనాఘనము = పెద్దవర్షకాలపు మేఘము, ఇందుధరుఁడు = శివుఁడు, ప్రసవనారాచుఁడు=మన్మథుఁడు. 66. అమరేంద్రునెచ్చెలి = ఇంద్రుని మిత్రుఁడగు మన్మథుఁడు, ఉప్పతిల్లఁగాన్=కలుగఁగా, వయ్యము=వ్యర్థము, నిలింపులు=దేవతలు, బెగ్గిలన్=భయపడఁగా. 67. స్థావర...భవ=పార్వతి, హేవాకప్రౌఢి= తెలివిడియందలి గొప్పతనము. 68. పద్మ...ప్రతతి = కెంపులనగలగుంపు, ప్రవాళములు = చిగుళ్లు. 69. వ్రేగు=బరువు, నడతీవ=నడుచుచున్న తీఁగ. 70. అచలభావంబు=చలనములేనిస్థితి, అభవుమ్రోలన్=శివునియెదుట. 71. చోపెన్=పాఱద్రోలెను. 73. సముజ్జ్వల...శము=మిక్కిలి ప్రకాశించు కోటిమెఱుపుల కాంతి కలది. 74. అసదునడుము = సన్నని నడుము. 75.

పాద...కంబు = పాదపద్మద్వయము, శ్రవోవతంసము=కర్ణమునకు ఆభరణమైనది, అంధకారి=శివుఁడు. 76. అన్యథాత్వము=వేఱు విధముగా నుండుట. 77. పంచశరుండు=మన్మథుఁడు, బాణవిమోక్షణము=బాణమును విడుచుట, ఉరరీ...ధుర్యుఁడై = అంగీకరింపఁబడిన దేవకార్యమును నిర్వహించువాఁడై. 78. పసని పయ్యెద = బాగైనపైఁట. ప్రసన్నమైన=మనోజ్ఞమైన, పద్మబీజమాల=తామరపూసలదండ. 79. అక్షమాల్యంబు=జపమాల, ఇంచువింటన్ = చెఱకువింటియందు. 80. శమనారాతి=యమునిశత్రువగు శివుఁడు, నివృత్తధైర్యుఁడు=తొలఁగిన ధైర్యము కలవాఁడు. 81. భావంబుకీలు = చిత్తవృత్తిలోని మర్మము, కేకరాలోకనంబులు = కడకంటి చూపులు, కెల్లుమలఁగి = మరలిపోయి. 82. అతర్కితంబు = ఊహింపనిది, కుదియించి=బిగియఁబట్టి, చేతోవికారంబు = మనోవికారము, దిశాంచలంబులు = దిక్కుల చివరిభాగములు, ఆనతాంగుండు=వంచఁబడిన శరీరముకలవాఁడు, ఆకుంచిత=కొంచెము వంచఁబడిన, ప్రహారోద్యుక్తుండు = కొట్టుటకు సిద్ధపడినవాఁడు, తపఃపరామర్శము = తపోభంగము, భ్రూభంగదుష్ప్రేక్షము = బొమముడిపాటుచేఁ జూడశక్యముకానిది, కృపీటయోని = అగ్ని, మీనకేతనుఁడు = మన్మథుఁడు. 83. బిట్టు=శీఘ్రముగా, ప్రబలాభిషంగము=తీవ్రమగు సోఁకుడు, ఆమని = వసంతుఁడు, చారు=అందమైనది, నిర్విణ్ణభావ=దుఃఖముచే క్రుంగినది. 84. ఉన్మీలితంబులు = తెఱవఁబడినవి. 85. నెఱజాణలు = నేర్పరులు, చిక్కనివారు=గట్టివారు, మిసిమింతురాలు = అలసినది, మృగేక్షణలు=స్త్రీలు. 86. ప్రతికూలాచరితంబు = విరుద్ధమగు (ఇష్టములేని) పని, అధ్వానపుంబట్టు = దిక్కులేనిస్థితి. 87. గోత్రస్ఖలితంబులు = ప్రసంగవశమునఁ బొరపాటున ఇతరస్త్రీల ప్రస్తావన తెచ్చుట, జఘనసూత్రము=మొలనూలు. 88. పయోధరవేళన్ = మేఘము లావరించిన సమయము, ఇఱుఁజీఁకటినిశలు = దట్టమైన చీఁకటిగలరాత్రులు. 89. బింబాధరలు=స్త్రీలు, విడంబనములు = అనుకరణములు, ఉడువల్లభుఁడు = చంద్రుఁడు, మధుమాధవములు=చైత్ర వైశాఖ

ములు. 90. భేషజంబు=యథార్థముకానిమాట. 91. నిసర్గము=స్వభావము, భువనంబులు-లోకములు, ప్రణిపాతము=కాళ్లపైఁబడుట, ఆర్తవంబు=ఋతుసంబంధమైనది, పతంగమార్గము=సూర్యమార్గము, ఇంగలంబు=అగ్ని, సుహృదీశ్వరుండు=ఉత్తమమిత్రుఁడు, భ్రూభంగము=బొమముడిపాటు, వెచ్చి = కాఁగి, పరిదేవనము=వాపోవుట, తూఅనాటుట=చొచ్చుకొని నెలకొనియుండుట, నొచ్చి=బాధపడి, ఊరార్చుట = ఊఁఅడించుట. 92. అవటుప్రదేశంబు=పెడతల, తాటంకయుగళంబు = కమ్మలజత, ఆక్రోశవ్రాతంబు = నిందాపూర్వకముగ వాపోవుచుఁ బలికిన అక్షరములగుంపు, హరినీలములు = ఇంద్రనీలములు, ముఱిసిపడఁగన్=మిట్టిపడఁగ, వీఁగుఁజనుదోయి=నిక్కు స్తనద్వయము, ఆడిచికొనుచున్=కొట్టుకొనుచు, సంబెరంబు=నివాపాంజలి. 93. రామ=యువతి, ఆమని=వసంతము, అధికము, ఆర్తి=దుఃఖము, కపోతకర్బురంబు=పావురమువలె చిత్రవర్ణములు కలది. బిసతంతుగుణంబు=తామరతూటిదారము నారిగాఁ గలది. కోదండంబు=విల్లు, జగజెట్టి=మహావీరుఁడు, సంపాతాహతంబు=వీచుటచేఁ గొట్టఁబడిన, (ఇచట జోరుగా వీచు గాలిచే నార్పఁబడిన-అని యర్థము) పాడి=ధర్మము, విభావసుఁడు=అగ్ని. 94. తమ్మితేనె=తామరపూఁదేనె, సహకారమంజరి = తీయమామిడిపూగుత్తి, వలరాజు=మన్మథుఁడు. 95. తెంపు = సాహసము, కనకగర్భుఁడు=బ్రహ్మ, రోసి=ఏవగించి. 96. అంబిక=పార్వతి. 97. వ్యవసాయము = ప్రయత్నము, మందీభవింపఁజేసెను=తగ్గించెను, శంబరారి=మన్మథుఁడు. 98. ఏణాంకుఁడు=చంద్రుఁడు, వైరి...కుశ = శత్రువు లనెడి భద్రజాతిగజములకు అంకుశమైనవాఁడా, 100. ధీచతుర్వక్త్ర=బుద్ధి యందు బ్రహ్మయైనవాఁడా.

చతుర్థాశ్వాసము

పద్యము. 1. దర్వీకరభూషణుఁడు = నాగభూషణుఁ డగు శివుఁడు. 3. అసమశరుఁడు = మన్మథుఁడు, చెలువు = చక్కఁదనము. 4. అవంధ్య

ప్రతిజ్ఞ=వ్యర్థముకాని ప్రయత్నముకలది. 6. సమీప్సితదాతలు = కోరినవరములనిచ్చువారు, పటుసాహసిక్యము=గొప్పసాహసము, తక్కు=విడువుము, మధుప్రతంబు=తుమ్మెద, విహగము=పక్షి. 7. ఈప్సితార్థంబు=కోరిన కోరిక, నిమ్నము=పల్లము, ఓడిగిలు = ప్రవహించు. 8. ఫలోదయాంతంబు=ఫలసిద్ధి కలుగువఱకును జరుగునది. 9. దిగద్రావి=తీసివైచి, పయో...సంహతులు = స్తనమండలపు ఔన్నత్యముచే శిథిలమైన (సడలిన) కూర్పులు, మహీరుహవల్కలంబులు=నారచీరలు. 10. చంచ...చ్ఛాయ=ఆడుతుమ్మెదల రెక్కల కాంతి, గౌరి=పార్వతి. 11. మౌంజి = ముంజత్రాటితో నల్లిన మొలనూలు, కందుకక్రీడ=బంతియాట, గారాబు = ఇష్టము, అక్షమాల=జపమాల, అంగరాగములు=మైపూఁతలు, ధవళభూతి=తెల్లనిభూతి, గంత=బొంత, పులి...సంబు=పులిచర్మము 12. తలాడ=తలగడ, స్థండిలము=ఉత్తనేల. 13. శతవృద్ధులు=నూఱేండ్ల ముదుసలులు. 14. ధరశిఖరంబు=పర్వతాగ్రము, అరణ్య...దానంబు=అడవిలోని తిండిగింజల నిచ్చుట, కృష్ణా...వతి=జింకచర్మము ఉత్తరీయముగాఁ గలది, భసితా...స్నాన = భస్మముచే అభ్యంజన మంగళస్నానము చేసినది, కాంక్షితంబు = కోరిక, కడఁగానక=నెఱపేఱక, తెంపు = సాహసము, అర్కమండలంబు = సూర్యమండలము, పక్ష్మ...స్థితంబులు=కనురెప్పలయందు క్షణకాలముండునవి, పయో...తంబులు=ఉన్నత స్తనములపైఁబడుటవలన శిథిలములైనవి, స్ఖలితంబులు = జాఱినవి, తోఁగి=మునిఁగి, ఇవతాళించు=మిక్కిలి చల్లనగు, అంబుచుళుకంబులు = పుడిసెళ్లతోఁబట్టు నీరు, ఉడుపతికరంబు=చంద్రకిరణములు, సురకరువలి = సుడిగాలి,-దుల్లిన=రాలిన, జీర్ణతరుపర్ణంబులు = చెట్లపండుటాకులు, దుష్కరంబు = మిక్కిలి కఠినము. 15. అజినా...రుండు=కృష్ణాజినమును, పాలాశదండమును ధరించినవాఁడు, ప్రౌఢ...ల్భుండు = ప్రౌఢముగా మాటలాడుటలో గొప్ప నేర్పరి, నీరజ...తేజుఁడు=సూర్యుని తేజముతో సరియగు తేజస్సుకలవాఁడు, జటా...మూర్ధజుఁడు=జడలగుంపుయొక్క కాంతిచే ఎఱ్ఱనైన కేశములు కలవాఁడు, ఏకాకి=

ఒంటరి, వనాంతంబు=వనమధ్యభాగము. 16. కలిత...గ్రంథి = సుకుమార మగు దర్భముడితోఁ గూడినది. 17. బహుమానపురస్సరంబుగాన్=సగౌరవ ముగా, కొండరాచూలి = పార్వతి, మెయివడిచూపు = సౌమ్యమైనచూపు, ప్రస్తావోచితంబుగాన్=సందర్భానుసారముగా. 18.సలిలంబు=నీరు, త్రిషవణ ...క్షమంబు = మూఁడుసంధ్యలయందును స్నానముచేయుటకుఁ దగినది, ఇధ్మ...బులు=సమిధలు, దర్భలు, చిగుళ్లు, సత్త్వంబులు=జంతువులు, ఆయి తము=సిద్ధము, నీవారశాకాది=నివ్వరి ధాన్యము మున్నగునవి, ఆగ్రహము= పట్టుదల, తామ్ర=ఎఱ్ఱని, ఆద్యము = ప్రధానము. 19. ముకుళంబులు = మొగ్గలు, పగ...మ్మోవి = పగడమువలె ఎఱ్ఱనైన పెదవి. 20. రంకు... కంబులు = మదించిన జింకపిల్లలు, జుకింపవుగా = బెదరింపవుగదా! 21. అభ్ర...తంబు = ఆకాశమునుండి జాఱిపడునది, అమరతటిని = ఆకాశ గంగ, ధరణిధరరాజు = హిమవంతుఁడు. 22. సాప్తపదీనంబు = ఏడుపద ములతో (మాటలతోఁగాని, అడుగులతోఁగాని) ఏర్పడునది, హెచ్చుకుం దాడుట = ఎక్కువ తక్కువలు పలుకుట. 23. ప్రభవించితి = పుట్టితివి, పడి సన్నదానవు = పేరుపడినదానవు, అనశ్వరంబు = నశింప నిది – స్థిరమైనది, నిరవధి = హద్దులేనిది, అత్యాయతంబు = మిక్కిలి విస్తారమైనది, భ్రాంతి=దుర్లభము, మనోరథము=కోరిక, డయ్యించుకొనఁగన్= శుష్కింపఁజేసికొనుటకు, విచారమార్గంబు=ఆలోచనపద్ధతి. 24. వార్ధకము= ముసలితనము, వృథా = వ్యర్థము, అన్వేషింపఁబడును = వెదుకఁబడును, కలి మా...ళంబు = వరిధాన్యపు చివరివలె పచ్చనిది. 25. తపోభిమానము = తపస్సునందలి పట్టుదల. 26. మిథ్యావటుఁడు = కపటబ్రహ్మచారి, వయస్య= చెలికత్తె, కాల...నివర్తితంబు = శివుని కఠినమగు కంఠధ్వనివలన మళ్లింపఁ బడినది, పుష్పచాపుఁడు = మన్మథుఁడు, లలాట...లక = నొసటియందలి గందముచే బూడిదరంగు కల ముంగురులు కలది. తుహిన...తలంబు=మంచు సమూహముతోఁగూడిన రాళ్లు కలది, ధృతి=సుఖము, దిగీశులు = దిక్పతులు,

ఉజ్జగించి=విడిచి, వనాంతసఖులు = అడవిలోని చెలికత్తెలు, వగపించుచున్ = దుఃఖింపఁజేయుచు, త్రిభాగశేషంబులు = మూఁడవవంతు మిగిలినవి, భర్గుఁడు=శివుఁడు. 27. రాగము=అనురాగము, తరళాయతాక్షి=చలించుచు విశాలములైయున్న కన్నులు కలది. పురశాసనుపాణి=శివునిచేయి, పరిగ్రహించుట = పట్టుకొనుట, మ్రొగ్గిన = వంగిన. 28. రాయంచ...జీర = అంచులపై రాజహంసలబొమ్మలు కలచీర, జోక = సరియైనది, భసితము=విభూతి, ముద్రితంబు = గుర్తులు గలది, రుద్రభూమి = శ్మశానము, గ్రైవేయకంబు = కంఠహారము, పెంజిలువపేరు = పెద్దపాములహారము, మనువు = మగఁడు, నగరె = నవ్వరా? ముదిగోద = ముసలియెద్దు. 29. అంధపరంపర = శతాంధాః కూపం ప్రవిశన్తి అను న్యాయమున నొక గ్రుడ్డివాఁడు నూతిలోఁబడఁగా వాని ననుసరించి మిగిలిన యంధులును అనాలోచితముగ అందులోఁబడుట; వెడ(ఱ)ఁగవై = మూర్ఖురాలవై. 30. పోలదు = సాధ్యముకాదు, చేపట్టఁడు = గ్రహింపఁడు, కలకల్మి = ఉన్న సంపద, బెసి = గౌరవము. 31. వధ్యుఁడు = చంపఁదగినవాఁడు, తివియుట = గ్రుచ్చుట, వాఁడికొఱ్ఱు= వాఁడియైనకఱ్ఱ, యూపసత్క్రియ = యజ్ఞమునందలి యూపస్తంభపుగౌరవము. 33. పదిగన్ = గట్టిగా - అధికముగా, ఆలముచేసి = చులకనచేసి, ఎమ్మెయిన్ = ఏవిధముననైనను, తొరంగఁగన్=విడుచుటకు. 34. కెంపు= ఎఱుపు - కోపము, నూకుండు = త్రోయుఁడు. 35. అలుక = కోపము, తుషారశైలసుత = హిమవత్పుత్రిక - పార్వతి, నాలుగేన్ = నాలుగైదు, మలఁగి = వెనుదిరిగి, శఠుఁడు = మోసగాఁడు. 36. మహేశానుండు = మహేశ్వరుఁడు, ధాత్రీ......త్యము = పార్వతి, వ్రీడా = సిగ్గు, ప్రమోదము = సంతోషము. 37. అరుదు = ఆశ్చర్యము, అమ్ముడుపోయితిని = విక్రయింపఁబడితిని, వరవుఁడను=సేవకుఁడును, వేదనాభరము=ఎక్కువబాధ, భావము...చున్ = మనస్సులో సంతోషించుచు. 33. దేవరకు = 'తమకు' అనుట, ఏను = నేను, పితృపరాధీనను = తండ్రికి లొంగియున్నదానను.

39. అమృతకరమౌళి = శివుఁడు, తారగిరి=కైలాసపర్వతము, సప్తమునులు= కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు,వసిష్ఠుఁడు, జమదగ్ని అనువారు,అరుంధతీసంయుతముగన్=అరుంధతీదేవితోఁగూడ. 40. భాసందోహము = కాంతిసమూహము, సూర్యచంద్రరుచులు = సూర్యచంద్రుల కాంతులు, శ్రీకంఠుఁడు = శివుఁడు. 41. చదురు = నేర్పు, సంయములు = మునులు, సంభావన = గౌరవము. 42. అఘమర్షణస్నానము = పాపములు పోవుటకై అఘమర్షణమంత్రములు పఠించుచుఁ జేయు స్నానము, అహరహంబు = ప్రతిదినము, భానుమంతుఁడు = సూర్యుఁడు, ఉర్వి = భూమి, ఉదధి = సముద్రము, సర్గము = సృష్టి, గగనమునులు= దివ్యమునులు, ఏడువురు = ఏడుగురు, కందర్పశాసనుండు = శివుఁడు. 43. అంధకారి = శివుఁడు. 44. దారపరిగ్రహము వెంటన్ = వివాహమునందు. 45. సంప్రరూఢము = దృఢమైనది, శర్వుఁడు = శివుఁడు, వెఱ=భయము, అనంగుఁడు = మన్మథుఁడు, నిర్వృతి = ఊఱట, కతంబు = జాడ [సూచన]. 46. కంట...భాగులు = గగుర్పాటుపొందిన కపోలములు కలవారు, భువనాధ్యక్షుండు=లోకములకుఁ బ్రభువు, మనోరథాగోచరంబు = కోరికల కందనిది, సోమార్కులు = చంద్రుఁడును సూర్యుఁడును, చక్కి = చోటు, సంస్మరణానుగ్రహంబు=స్మరించుట యను కనికరించుట, సంభావనా= గౌరవించుట, ప్రత్యయంబు = నమ్మకము, యుష్మ...వంబు = మీరు తలఁచుటవలనఁ గల్గినది, ప్రమోవభారంబు = ఆనందాతిశయము, అంతరంగంబులు = మనస్సులు, అంతికోపస్థితులు = దగ్గఱకు వచ్చినవారు. 47. శశాంకరేఖ = చంద్రరేఖ, దీధితిసమాజము = కాంతిసమూహము, లలాటలోచనుఁడు = శివుఁడు, పురణించు = సరిపోలునట్టి. 48. ఏకృతులను = ఏపనులయందును, మన్మహామూర్తులు = నాయొక్క మహాస్వరూపములగు అష్టమూర్తులును – (పంచభూతములు, సూర్యుఁడు, చంద్రుఁడు, యజమానుఁడు- అనునవి.) భువన...బునక = లోకములను రక్షించుట యను కార్యమునకే.

49. విప్రకృతులు = అపకారముపొందినవారు, బందివేల్పులు = నిర్బంధ మున నున్న దేవతలు, మత్ప్రసూతి = నాసంతానము, వారివాహంబు = మేఘము, ఘనవృష్టి=గొప్పవర్షము. 50. సంఘటింపవలయున్=కూర్పవలెను, వసుం...ధూర్వహుండు = భూభారమును మోయువాఁడు. భవత్ప్రణిహితం బులు=మీచేఁ జెప్పఁబడినవి, పురంధ్రీజనంబులు=స్త్రీజనులు, విస్రంభగంభీరం బుగాన్=నమ్మకముచే గంభీరముగా నుండునట్లు. 51. సమస్త...ద్యుఁడు= యోగిజను లందఱిలోను మొదటివాఁడు, సురమహర్షి వరేణ్యులు = దేవముని శ్రేష్ఠులు, ప్రాక్తనులు=ప్రాచీనులు, పరి...సంభవంబు=వివాహసంబంధమువలనఁ గలిగినది. 52. అంబరమార్గంబు=ఆకాశమార్గము, డాయన్ చని=సమీపించి. 53. ఇందుబింబంబు = చంద్రబింబము. 54. పాదన్యాసములు=పాదముల నుంచుటలు, ధరిత్రి=భూమి, అంభోదాధ్వంబు=ఆకాశము, అర్ఘ్య...బ్జుఁడై= అర్ఘ్యముతో నిండిన-పద్మములవంటి హస్తములు కలవాఁడై. 55. ధాతు... ధరుఁడు=గైరికాదులే యెఱ్ఱని పెదవులుగాకలవాఁడు, దేవ...భుజుఁడు=దేవ దారువృక్షములు భుజములుగాఁ గలవాఁడు, సానువు = చరియ, వటస్కం ధుఁడు=మఱ్ఱిచెట్టు మూఁపుగాఁ గలవాఁడు, మంచు...రాజు=హిమవంతుఁడు. 56. విధిమార్గము=నియమపద్ధతి, వీసరపోకుండన్=వెలితిపడకుండ, అల్లన్= మెల్లఁగా, గాఢ...కాయుండు = ఎక్కువ వినయముతో వంచఁబడిన పూర్వ (మీఁది) దేహముకలవాఁడు, మొగిచి=జోడించి, యావదర్థపదంబు=సంపూర్ణ మగు నర్థము కలపదములు కలది. 57. అప...ద్భవంబు=మేఘములు లేకుండఁ గనే కలిగినది, అపథి...జాలకంబు=పూవులసమూహము లేకుండ సంభవించి నది. తొరసిలుట=వచ్చుట. 58. పావనుఁడను=పవిత్రుఁడను, అంఘ్రులు=పాద ములు, మూర్ధము=తల, అభ్రగంగ=ఆకాశగంగ. 59. స్థావరం బగు మేను= పర్వతరూపముననున్న దేహము, జన్మకల్మి=జన్మపొందుట, కృతార్థతన్ కడఁ గంటిన్=కృతార్థత్వమును పొందితిని,కానఁబడసి=చూడఁగలిగి, యుష్మత్... షంబు=మీ దయవలనఁ గల్గిన సంతోషము, కలు...లంబు=పాపములను నీళ్ల

సమూహము. 60. పర్జన్యము=మేఘము. ఎన=సమానము, శీతాచలేంద్రుండు=హిమవంతుఁడు, ఇనుమార్=రెండుసారులు. 62. ఉల్లము=మనస్సు, అఖర్వములు=ఉన్నతములైనవి. 63. భూభువనంబు=భూలోకము, భుజంగమశేఖరుఁడు=ఆదిశేషుఁడు, మృణాళపేశలంబు = తామరతూటివలె మృదువైనది, ఇడి=ఉంచి, తిర్య...స్థానంబులు=అడ్డముగను మీఁదుగను క్రిందుగను ఉన్న ప్రదేశములు, విష్వక్సేనుఁడు=విష్ణువు. 64. సుధాధాముఁడు=చంద్రుఁడు, అవనిప్రధానంబులు=భూమి మున్నగునవి, ఏకతంబునన్ = ఏకాంతముగా, సూక్ష్మేక్ష=సూక్ష్మదృష్టి, పునరావృత్తిశూన్యకము = పునర్జన్మము లేనిది. 65. తలిరుఁబోఁడి=యువతి-పార్వతి,అమరులు=దేవతలు,గురుండవు=పూజ్యుఁడవు, అఖిలపతి=సమస్తమునకును ప్రభు వగు శివుఁడు, రాజబింబాస్య = చంద్రబింబమువంటి ముఖముకలది-పార్వతి, అద్రికులము=పర్వతకులము, సకల... భవన=యజ్ఞాంగములగు వస్తువు లన్నింటికిని పుట్టినచోటయినవాఁడా! 66. సంధాతలు = సంబంధముకూర్చువారు, గౌరి=పార్వతి. 67. దేవర్షి=ఆంగిరసుఁడు, మధురవ్యాహారము=మధురమైన సంభాషణము, లజ్జాభరంబు=ఎక్కువసిగ్గు, మౌగ్ధ్యంబు=ముగ్ధత, నమ్ర...జాత = వంగిన ముఖపద్మము కలది, అల్లనల్లన=మెల్లమెల్లగా, పాణి...బులన్=విలాసార్థము చేతియందున్న తామరపూవుయొక్క దళములను. 68. భూమిధరరాజు = హిమవంతుఁడు, సద్గేహినులకున్=ఉత్తమలైన గృహిణులకు. 70. సర్వ...ణ్యుఁడు=సర్వలోకములకును దిక్కయినవాఁడు, అమృతాంశుమౌళి = చంద్రశేఖరుఁడు, అర్థులు = కోరువారు, శిరోమణి=ముఖ్యురాలు, త్రిలో...వినుత = ముల్లోకములచేఁ గొనియాడఁబడునది, గృహమేధి=గృహస్థు, అబ్జ...లికి=అరుంధతికి. 71. ఈప్సితార్థము=కోరినవస్తువు, అంజలిపాణి=చేతులు దోయిలించినది. 72. అభి...హాల=కోరినవరము లభించుటవలనఁ గలిగిన వేడుక కలది, హంసగమన=హంస నడకలుగల పార్వతి, వినిశ్చితకార్యులు=నిశ్చయింపఁబడిన కార్యముకలవారు, ఆమంత్రించి=పిలిచి, సిద్ధంబైన=నిశ్చితమైన, పశుపతి=శివుఁడు. 73. ఓషధీ

నాథుఁడు=చంద్రుఁడు,జామిత్రగుణము=కళత్రస్థానగుణము,సంధిల్లుచుండన్ =కూడుచుండఁగా, ఉద్వాహకల్యాణము=వివాహమంగళము. 74.కౌతుక... నికాయము = వేడుకలసందడిలో నున్న స్త్రీలసమూహము కలది, అనుపమ స్ఫూర్తి=సాటిలేని ప్రకాశము, సాను...పురంబు=హిమవంతుని పట్టణము - ఓషధీప్రస్థము. 75. సంతానక...తంబు = సంతానకవృక్షముల నీడలతోఁ గూడిన రాజవీథులచేఁ బ్రకాశించునది, చీనాంశుకోత్తమము = మేలిరకపు పట్టువస్త్రము, కేతుమండనంబు=పతాకలు అలంకారములుగాఁ గలది,కాంచన తోరణావళి=బంగారుతోరణములగుంపు, మేళనము=కలయిక, ఉత్తేజితమిహిర దీప్తి=ఉజ్జ్వలముగాఁ జేయఁబడిన సూర్యకాంతి కలది, సందానితము=కూర్పఁ బడినది, అంగనాశ్రేణిభరితము=స్త్రీలగుంపుతోఁ గూడినది, విలో...కరము= కన్నులకు సంతోషమును కలిగించునది. 76. హిమ...వర్తి=హిమవంతుఁ డను పర్వతరాజు, నందనులు=కుమారులు, ఉమబోటి=పార్వతి. 77. అంకము = తొడ, మండనంబు = నగ, ఊడ్చి=తీసివేసి, ఒక్కపగిది=ఒకేవిధము. 78. మైత్రముహూర్తంబు = సూర్యసంబంధ మగు ముహూర్తము, మత్తకాశిని= యువతి-పార్వతి. 79. గౌరసిద్ధార్థములు=తెల్లావాలు, ఆత్మముఖంబు=తన్ను రక్షించుకొను బాణము, నైపథ్యము = అలంకారము. 80. కంకపత్త్రము = బాణము, కెంగేలు = ఎఱ్ఱనిహస్తము, గిరినందన = పార్వతి, శశికళ = చంద్రకళ. 81. లోధ్ర కల్కంబు=ఒక సుగంధద్రవ్యము, అపనయించి = పోవునట్లుచేసి, అశ్యామము = మిక్కిలి నల్లనిది, అంగరాగాలేపము = మైపూఁత, సంతరించి = కూర్చి, మడుఁగుటొల్లియ = పరిశుద్ధమగు పలుచని చీర, నిర్ణాభిబిలముగాన్ =బొడ్డు కానరాకుండునట్లు, నెఱిక = పట్టుపావడ, చలువనెలవు=చల్లఁదనమునకు స్థానము, ముత్యాలచవికె=ముత్యాలమండపము శశికాంతపీఠి=చంద్రకాంతములతోఁ దయారైన పీఠము. 82. విశుద్ధగాత్రి= పరిశుద్ధమగు దేహము కలది, గృహీత...వసన=గ్రహింపఁబడినవస్త్రము కలది. ప్రఫుల్లకాశ=వికసించిన రెల్లుపూలు కలది, వసుంధర=భూమి, అభిరామంబు=

మనోహరమైనది, వితానవంతము=మేలుకట్టుకలది. కౌతుకవేది=వివాహవేదిక. 83.అగరు... భావము=అగరుధూపసమూహముచే తడియారినది, అంతర... మాల్యము=ధరించిన (ముడిచికొన్న) పూలమాలలు కలది, అలిమనోజ్ఞంబు = తుమ్మెదలవలె ఇంపైనది, ధమ్మిల్లము = కేశపాశము. 84. గోరోచనాపత్ర కములు = గోరోచనములతో వ్రాయఁబడిన మకరికాదిపత్రకములు, కరము= మిక్కిలి, సైకతములు = ఇసుకతిన్నెలు. 85. తమ్మి = తామరపూవు, జల దము = మేఘము. 86. సైరంధ్రి = చేటి, లోధ్ర...రూక్షంబు=లొద్దుగ వలె నెఱసై కఱకైనది, కపోలభాగంబు = చెక్కిలి, కర్ణావతంసంబు = చెవికి నగ, యవప్రరోహంబు = వరిమొలక, చంచలాపాంగి = చలించు క్రేగంటిచూపులుగల యువతి, అంబిక = పార్వతి, నెట్టుకొని=అతిశయించి, శాతోదరి=కృశించిన కడుపు కలది-వనిత, కళింద...మంతములు=యమునా నదియందలి నల్లకలువల రేకులకాంతివంటి కాంతి కలవి, కాలాంజనంబు = నల్లనికాటుక, సందోహంబు = సమూహము, మందాకిని = గంగానది. 87. హరితాళము = హరిదళము, మనశ్శిల = మణిసిల, తోఁచి = ముంచి, అవి హతలీలన్=చెరిగిపోనివిధమున, ముకురము= అద్దము, అమలము = నిర్మలము. 88. దంత...ద్భాసి = దంతముతోఁ జేయఁబడిన చెవికమ్మ లనెడి నగలతోఁ బ్రకాశించునది, ఆననాంభోజము = ముఖపద్మము, మలయజంబు = చంద నము. 89. స్తనోద్భేదనంబు = కుచములు పొటమరించుట, ఆదిగాన్ = మొదలుకొని, అధిష్ఠా...సన్నివేశంబు=వేఱొకచోట నుంచఁబడినది, ధాత్రీ ప్రతిసార్యమాణంబు = పెంపుడుతల్లి చే అందింపఁబడినది, ఊర్ణా...... సూత్రంబు = ఉన్నితోఁజేయఁబడిన దీక్షాబంధము, బాష్పాకులలోచన = కన్నీళ్లతో నిండిన కన్నులు కలది, నవఫేనపుంజ=క్రొత్తనురుఁగుగుంపు కలది, దుగ్ధాబ్ధివేల = పాలసముద్రపుటొడ్డు, పట్టుపుట్టంబు=పట్టువస్త్రము, అఖిల... వృత = సమస్తపరివారముతోఁ జుట్టుకొనఁబడినది, మహోక్షలాంఛనుఁడు = శివుఁడు. 90. సంపాదించెన్=కూర్చెను, భసితాంగరాగంబు = విభూది మై

పూఁత, వెలఁచి = శుద్ధిచేసి, భిక్షాకరోటిక = భిక్షాపాత్ర, దువ్వలువ కట్టుబట్ట, ఇఱ్ఱి = జింక, కైసేసె = అలంకరించెను. ఆకల్పపఙ్క్తి = ఆభరణముల సమూహము, భూషావ్రజంబు = నగల సమూహము, ఆదికాలంబు = పూర్వమనుట, సవదరించెన్ = అలంకరించెను, సమ్మోదము=సంతోషము, ఆవహిల్లన్=కలుగఁగా. 91. భసితంబు = విభూతి, అంగరాగము=మైపూఁత, విభ్రమము=విలాసము, క్రాలు = ప్రకాశించు, భోగిభోగంబులు = పాము పడగలు, చందంబు = విధము, హరి...గరిమ = హరిదళపు తిలకపు గొప్పతనము, దీటుకొనఁగన్ = నిండుకొనఁగా, శైశవంబు = పసితనము, చూడామణిత్వము = శిరోభూషణముగా అగుట. 92. గంగాధరుండు = శివుఁడు, గణోపనీతంబు = ప్రమథగణముచేఁ దేఁబడినది, పల్యాణబంధము = జీను, పరివేష్టింపన్ = చుట్టును జేరియుండఁగా, త్రయస్త్రింశత్కోటి = ముప్పది మూఁడుకోట్లు, సహస్రరశ్మి = సూర్యుఁడు, విధాత=బ్రహ్మ, కలహాశనుఁడు= నారదుఁడు, జలధరంబులు = మేఘములు, పొలయించుట = సంచరింపఁజేయుట = పరుగిడునట్లుచేయుట. చామీ...ణంబులు = బంగారు చిఱుగంటలధ్వనులు, నగేంద్రగుప్తంబు = పర్వతరాజగు హిమవంతునిచేఁ బాలింపఁబడునది. 93. వన...రాజి=మదించిన యడవియేనుఁగుల సమూహము, అధిక...హనసుల్=ఎక్కువైన వ్యాయామముచే హెచ్చయిన దేహము కలవారు, మేదినీధరములు = పర్వతములు, నీహారగిరీశ్వరుండు, = హిమవంతుఁడు, సుమనః...హారుఁడు=శివుఁడు. 94. పురాసురాంతకుఁడు=శివుఁడు. 95. వలిపంపుదోయి=సన్నని వస్త్రద్వయము, భవుఁడు = శివుఁడు, శ్రీకంధరుండు = శివుఁడు. 97. ఉమబోటి = పార్వతి, బోటికత్తియలు = చెలికత్తెలు, కుసు...డారి = శివుఁడు, పరమేష్ఠి=బ్రహ్మ. 98. విభావసుఁడు = అగ్ని, అహస్త్రియామంబు = అహోరాత్రములు, దాక్షాయణి = పార్వతి, నిర్వృత్త = జరుపఁబడిన, పాణిగ్రహణమహోత్సవులు = వివాహోత్సవము కలవారు. 99. పద్మాతపత్రంబు = పద్మమను గొడుగు, కమల = లక్ష్మీదేవి,

కైవారము = సేవ, కాళిందిi=యమున, ఇఱుచక్కి = రెండువైపుల, రమ ణమ్మైక్=ప్రీతితో, చిత్తసంభవుఁడు = మన్మథుఁడు. 100. కందర్పుఁడు = మన్మథుఁడు, బృందారకులు = దేవతలు, సంభావన = గౌరవము, నికుంభ ప్రధానములు = నికుంభుఁ డనువాఁడు మున్నుగాఁ గలవి, నీహారభానుమౌళి= శివుఁడు. 101. సాధ్వసము=భయము, అమందమందాక్షము = తక్కువకాని చిఱునవ్వు, నీవీబంధము=పోకముడి, కిలికించితము=ఒక శృంగారచేష్ట, శతా ...రాదులు=బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుఁడు మున్నగువారు. 102. భోగీంద్ర ధరుఁడు=శివుఁడు, అపదానము = పరిశుద్ధవృత్తము. 103. క్షమా...కుంజ రుఁడు=రాజశ్రేష్ఠుఁడు, ఘనసారము = కర్పూరము, సంకుమదము=జవ్వాజి, మనో...ద్రుమా=కోరికలకు కల్పవృక్షమగువాఁడా! 105. అట్టహాసము= పెద్ద నవ్వు, శంకరాచలము = కైలాసము, అమరాపగ=ఆకాశగంగ, వితీర్ణి= దానము, శస్తము = ప్రశస్తము.

పంచమాశ్వాసము

పద్యము. 1. కుమారశైలము = స్వామిమల, హేమాచలధీర=మేరు పర్వతమువలె ధైర్యముకలవాఁడా! ధరి...చరిత = భూమికి అలంకారమైన చరిత్రకలవాఁడా! 3. కుసుమకార్ముకుఁడు=మన్మథుఁడు, పారిషదవ్రజంబు= ప్రమథగణము. 4. ఆర్య=పార్వతి, పేర్మి=ప్రేమ. 5. జమిలిపాములు=జంట పాములు, సాకతంబు=సంపర్కము, త్యజించి=విడిచి, గడితంపు=చిక్కనైన, భస్మాల...పని = బూడిదను పూసికొనుపని, అనురక్తి=ప్రీతి, వర్జించి=విడిచి, చొల్లెంబు=చుట్టగాఁ జుట్టినచుట్టు, లేఁతరిక్కలరాయఁడు=బాలచంద్రుఁడు, సమ్మదము=సంతోషము, మదనవైరి = శివుఁడు. 6. హేషమాణాశ్వములు = సకిలించుచున్న గుఱ్ఱములు, వాహ్యాళి = విహారము. 7. ఆర...హాసులు = ప్రౌఢమై, మిక్కిలి కఠినముగా నున్న నవ్వుకలవారు; ఉదం...హాసులు = ఒప్పుచున్న ఖడ్గములు కలవారు, అంగార...క్షులు = అగ్నితో సమానమగు

కన్నులుకలవారు, ప్రకామ...వక్షులు=మిక్కిలి అందమై విశాలమగు వక్షస్థలము కలవారు. కంబు...రుల్ = శంఖమువలె ఇంపైన కంఠముగలవారు. 8. ప్రల్లదములు=చెడ్డపనులు, అభవులెంకలు=శివుని సేవకులు, అంకకార్లు = చలముపట్టువారు, కుటి=కుటీరము. 9. కులపతి=యజమానుఁడు-నాయకుఁడు. 10. పులికళాసంబు=పులితోలు, వ్రాతంబు = సమూహము, లాతాలు=లాతములు, దండములు, మోఁది=కొట్టి, కకపాల=సంచి, ప్రామి=పులిమి, అప్సరఃపల్లవకులు=అచ్చరల విటులు, భుజంగప్రతానము=విటులగుంపు, ఆగడీలు = ఆగడము కలవారు - చెడ్డపనులు చేయువారు, అగడుఁగాతులు = నింద్యులు, గొంట్లు=కఠినులు, పలుగాకులు=దుష్టులు, ఊదురుమిడుకులు=దుర్వినీతులు, ఆకతాయులు=తుంటరులు. 11. మంతనంబు ఉండి=రహస్యముగ నాలోచించి, పొత్తు=కలిసియుంచుట. 12. అసంఖ్యాత = లెక్కలేని, సంభావించుక = గౌరవించుచు. 13. దుర్ద...ధింతుర్=కష్టములు కలిగింతురు. 14. ప్రసూనము=పుష్పము, మాధ్వీ...చిత్తులు=మధువుచే మదించిన మనస్సులుకలవారు, వేలుపులేమలు=దేవతాస్త్రీలు. 15. ద్యావాపృథివీ=స్వర్గమర్త్యలోకములు. ధైర్యము=ధూర్తత్వము - దుడుకుతనము, కఱకంఠుఁడు=శివుఁడు. 16. చదలేఱు=ఆకాశగంగ, నిడుపేరులు = పొడవైన హారములు, ఆబోతుతత్తడి = నందివాహనము, కడియంపుఁబాములు=కడియములుగానుండు సర్పములు, కకపాల=సంచి, భూతి=విభూతి, తమ్మి...పుఱక=బ్రహ్మకపాలము. 18. విసువు=చిరాకు, చారజనంబులు=సేవకులనుట, వేసట = అలసట. 19. కతిపయ = కొందఱు; మామక్ వీడుకొనక=మామవద్ద సెలవుపుచ్చుకొనక, నభోమార్గంబు= ఆకాశమార్గము. 20. వృద్ధ...వీఁపు = ఆదికూర్మముయొక్క వీఁపు, అంఘ్రిపీఠంబు=పాదపీఠి, సుర...వెల్లి = ఆకాశగంగాప్రవాహము. శిరసుపాగ=తలపాగ, మానదండము=కొలఁతకఱ్ఱ, పూర్వా...బ్ధులు=తూర్పు పడమర సముద్రములు, కాత్యాయనీదేవి=పార్వతి, బేసికన్నులవేల్పు=ముక్కంటి-శివుఁడు, పెండ్లికొడుకు=అల్లుఁడు, పాలసియము=పాలింపఁదగినవి, ఓగిరంబు=ఆహారము.

21. బృందారకులు=దేవతలు, కందర్పుఁడు = మన్మథుఁడు. 22. అహీశ్వరుఁడు=ఆదిశేషువు, అంచిత=ఒప్పియున్న, రోచి...జాలము=కాంతియొక్క ఉదయముచే తిరస్కరింపఁబడిన సూర్యచంద్రులకాంతిసమూహము కలది. కంపరా=గుహ, యవనికాయితము = తెరగాఁజేయఁబడినది. 23. హేమశైలంబు=మేరుపర్వతము, దోగ్ధ = పాలుపితుకువాఁడు, సురభి=గోవు. 24. ఆమోదంబు=సంతోషము, నీహారాద్రి=హిమవత్పర్వతము, కాంతారము = అడవి, చాపటంకృతులు = ధనుస్సుయొక్క టంకారధ్వనులు, గంధద్విపశ్రేణులు=మత్తగజముల గుంపులు, క్షామ క్షామ...ములు=మిక్కిలి కృశించి, అందముగా నున్న నడుముకలవారు, గుంజా...కృతుల్=గురివిందగింజల నగలను అలంకరించుకొన్నవారు, వ్యాను...ధరల్ = బారలచే గ్రహింపఁదగిన స్తనములు కలవారు, సీమంతినుల్=యువతులు-భార్య లనుట. 25.మృదు...సామ=శివుని యర్ధశరీరమైనది, జడ...కాఁడు=సముద్రునిమిత్రుఁడు, సర్వంసహ=భూమి, నిడుగోల=మానదండము, కడలి=సముద్రము, వడఁకుంగుబ్బలి=మంచుకొండ, వసుధాధరముల్=పర్వతములు. 26. తాటంకిత=చెవికమ్మలుగాఁ జేయఁబడిన. 27. జాహ్నవి = గంగానది, ఝాత్కార ..యిత=ధ్వనిచేఁ బ్రతిధ్వనించుచున్న, గుహాకుహరము = గుహాముఖము, విషాణము = కొమ్ము, కోణాభిఘాతము=కోణముగాఁగొట్టుట, నీరంధ్రము=దట్టము, సంకేత...మాన=సంకేతగృహముగాఁ జేయఁబడిన, కనక=సంపెఁగ, కేతకీ=మొగలి, క్రోడంబు=లోపలిభాగము, నఖముఖస్ఫాల్యమాన = కొనగోళ్లతో మీటఁబడుచున్న, నిర్నిరోధము = అడ్డులేనిది, సంబాధ = ఇఱుకైనది. 28. కర్ణికా = తామరదుద్దు, కుడుంగములు = పొదరిండ్లు, చింతారత్నము = చింతామణి, ఆపగాశ్రేణి=నదులసమూహము, కదంబము = సమూహము, కామ...తోడన్ = కోరిన కోరికల నిచ్చు గోవుల సమూహములతో, మదనవైరి=శివుఁడు. 29. సంయమిసందోహము = మునులగుంపు, పంచబాణుఁడు = మన్మథుఁడు, బృందారకసతులు = దేవతాయువతులు. 30. భ్రమరకంబుల్లు = ముంగు

రులు, ప్రస్వేదకణములు = చెమటబిందువులు. నూలుకొలుపఁగ=చెదర్పఁగా, దరవిశ్లథంబు = కొంచెము శిథిలమైనది, ధమ్మిల్లము = కేశపాశము, చిమ్ము... మిడుపఁగ = చీఁకటులను తిరస్కరింపఁగా, దీప్తులు = కాంతులు, నిర్ఝరాంభస్సు = సెలయేటినీరు. 31. మఖము = యాగము, త్రేతానలము=ఆహవనీయ, గార్హపత్య, దక్షిణాగ్నులను అగ్నిత్రితయము, పాతకసంఘము = పాపములగుంపు, పర్యంతములు = చుట్టుప్రక్కలు. 32. సమ్మదము = సంతోషము, శారికలు = గోరువంకలు, ఆగమములు = వేదములు, నీలగళంబులు = నెమిళ్లు. 33. కాముని = మన్మథుని, చీరికిఁ గోక=లెక్కింపక, ఆముష్యాయణులు = ప్రసిద్ధవంశమున బుట్టినవారు, నీవార ముష్టింపచుల్ = పిడికెఁడు నివ్వరిధాన్యము తిని జీవించువారు - యోగులు. 34. పృష్ఠములు = తోఁకలు, ప్రసువు = తల్లి, ఊధస్యము = పాలు. 35. కాయక్లేశము = శరీరశ్రమము, ఉజ్జగింతురు = విడుతురు. 37. నిలయవ్యాపారంబులు = గృహకృత్యములు, అలపులు = శ్రమలు. 38. చిఱుబంతి పసపాడి = చిన్న బంతిపూరంగు పసుపుతో స్నానము చేసి, సేసప్రముష్టు = పాపటకురుల ముడులు, పుట్టములు = వస్త్రములు, కంకేళి = అశోకము, చేతలు = చేష్టితములు-పనులు, గారవమ్ము = లాలనము. 39. నీలకంఠాంగన = ఆడునెమిలి, పుష్పాపచాయంబు = పూవులుకోయుట, ప్రసవకందుకము=పూలబంతి, పాంచాలిక = బొమ్మ, కాంచనకుంభాంబువు = బంగారు కడవలనీరు, సజ్జీకృత = సిద్ధపఱుపఁబడిన. 40. విద్యుత్కందంబు = మెఱపులగుంపు, వదనగహ్వరంబు=గుహవంటి నోరు, శంబరారాతి=మన్మథుఁడు, అన్వయంబులు=వంశములు, ఉత్పన్నంబులు = పుట్టినవి, లాంఛనంబులు = గుర్తులు, పటలంబులు = సమూహములు, భిత్తి=గోడ, కోరకిత = ముడిఁగిన, నేత్రత్రిభాగము = క్రేగన్ను, కంకపత్త్రంబులు = బాణములు, అత్తమిల్లు = ఒఱఁగు, తారకరాజు = చంద్రుఁడు, చిటుము=శృంగారచేష్ట, ధృతిమాలి= ధైర్యముచెడి, కుశికనందనుఁడు = విశ్వామిత్రుఁడు, విభాండకసుతుఁడు =

ఋష్యశృంగుఁడు, వనితామండలము = స్త్రీసమూహము, ముకుందుఁడు = శ్రీకృష్ణుఁడు, అంబురుహసూతి = బ్రహ్మ, ఆఁడుపట్టి = కుమార్తె - సరస్వతి; పురుహూతుండు = ఇంద్రుఁడు, గౌతమకళత్రంబు = అహల్య, చీఁకటితప్పు=జారత్వము; చేడియలు = యువతులు, కుసుమనారాచము = పుష్పబాణము; కలమంజుఘోష = అవ్యక్తమధురధ్వని కలది, వరారోహలు = యువతులు, అలవోక = విలాసము; హాటకతులాకోటి = బంగారపుటందె, త్రిభువనంబులు = ముల్లోకములు. 41. శాద్వలంబు = పచ్చికబయలు, హరితాంకురములు = దూర్వాంకురములు, చెల్లింపఁగ = చేయింపఁగా, పులినము=ఇసుకతిన్నె, మాతలు = బ్రాహ్మి మున్నగువారు, కందరంబు = గుహ, కొప్పెర = కమండలువు, లాతంబు=దండము, జోగపట్టియ = యోగపట్టె, కకపాల = కక్షపాల, జాతిగాఁగ=ఘనముగా ననుట. 42. వేశవాటంబు = వేశ్యలవాడ. 43. ప్రాలేయా...ధిపతి = శివుఁడు, ప్రమ్లోచ=ఒక యప్సరస, మోచాఫల = అరఁటిపండు, అపూప=అప్పము, తోరంబు = అధికము, నఖాంకురద్యుతులు = కొనగోళ్లకాంతులు, మయూఖకందళము = మొలకకాంతులు. 44. రంభా = అరఁటి, ఆమ్రము=మామిడి, కామారి=శివుఁడు, రారాజుపట్టి=నలకూబరుఁడు. 45. నిక్వాణంబు=ధ్వని, రవళిమట్టియ=ధ్వనిచేయుమట్టె, దీప్తులు=కాంతులు, వాలారుగోళ్లపైఁ=వాఁడియైన గోళ్లమీఁద, జాలువాఱఁగ=వ్యాపింపఁగా, అల్లఁగ=మెల్లఁగా, అర్చితముగఁ=పూజింపఁదగినట్లు, మదనవైరి = శివుఁడు. 46. అక్షయ్యంబుగఁ = సమృద్ధిగా, దాక్షాయణీభర్త = శివుఁడు, చక్షూరాగము = కనులవలన వ్యక్తమగు అనురాగము. 47. నాల్కుడపుఁబేసము = కొబ్బరిగుజ్జు, తనిపండ్లు = పండిన పండ్లు. 48. భూతభర్త = శివుఁడు, చన్కట్టు = స్తనాభోగము. 49. సహజసౌజన్య = స్వభావమున మంచితనము కలది, దోర్మూ...పంబులు = కక్షముల పర్యంతము వ్యాపించి యున్నవి. 51. చిత్తభవుఁడు=మన్మథుఁడు. 52. లేఖాంగనలు = దేవస్త్రీలు, కందర్పసూదనుండు = శివుఁడు, కనకగర్భ

కపాలము = బ్రహ్మకపాలము, అర్ధపూర్ణంబు = సగమునిండినది, మ్రోగన్ = ధ్వనింపఁగా, మోసలలు = మొగసాలలు, వారివాహము = మేఘము, ఇసి[illegible] వాఱన్ = చలింపఁగా, సంయమి = ముని, పర్యటించుట = తిరుగుట. 53. [illegible]ంబులు = చిఱునవ్వులు, భంగులు = విధములు, చూఱలాడెన్ = దొంగిలించెను. [illegible]త్రసంభవులు = వంశోద్భవులు, అన్వయాగ్రణులు = వంశములందలి శ్రేష్ఠులు, వం[illegible] = వంశములలోఁ బుట్టినవారనుట, కులప్రసూతులు = కులములందు జన్మించినవారు, [illegible]మారి = శివుఁడు, విరాలి = విరహవేదన. 55. మహోక్షలాంఛనుఁడు = వృషభధ్వజుఁడు - శివుఁడు, మగలకన్న మెఱుంగి = భర్తలను మోసపుచ్చి, ఎడరు = సమయము, వేచి = నిరీక్షించి, నిబిరీస = దట్టమైన, కంకేళి = అశోకము - ఉపాంత్య=సమీపమునందలి, మిసిమింతుఁడు=అలసట గలవాఁడు. 56. మొలదిండు = మొలకుఁగట్టు కాసెకోక, చిలువపోఁగులు = పాములపోఁగులు, వలరాచనీఱు = మన్మథుని బూడిద, అలఁది = పూసికొని, శిశిరాంశుఁడు = చంద్రుఁడు, పసిఁడిజలపోసనము = బంగారు మొలాము బిస...కర్పర=బ్రహ్మకపాలపాత్రము, ఖట్వాంగపాణి = శివుఁడు. 57. మన్మథమథనుఁడు=శివుఁడు, కళత్రంబులు=భార్యలు,పొలివుచ్చుచున్=నశింపఁజేయుచు, నిలింపమౌనివ్రాతంబు=దేవమునుల సమూహము,గుజగుజవోవుచున్ = గుసగుసలాడుచు, ప్రకాశింపఁజాలక=వెల్లడింపలేక, అప్పాటన్=ఆవిధముగ, చీఁకటితప్పు=చౌర్యరతము, కట్టాయితంబై=మిగుల సన్నద్ధమై. 58. మిఱుతన్=మెఱకనేలపై, కసమస=తొందర, పెలుచన్=అధికముగా. 60. హేమాచలస్థేమా = మేరుధైర్యముకలవాఁడా. 61. సమరఫల్గున = యుద్ధమున అర్జునుఁడైనవాఁడా. 62. ఉన్మేలనా=కలుపుట, ఘుసృణము=కుంకుమపువ్వు, దాన...నిధీశా = దానమునందు కుబేరుఁడైనవాఁడా.

షష్ఠాశ్వాసము

పద్యము 3. హేమనగంబు=మేరుపర్వతము, గండశిలాతలంబునన్=బండఱాతిపైని, అర్మిలిన్=ప్రీతితో. 4. ఇంగితంబు=అభిప్రాయ[illegible] కప్పు=నలుపు, కందము=మూలము. 7. శాంభవి [illegible] 8. దంభోళి = వజ్రము, నిశాతహేతి=వా[illegible]యుధము, ఆఖండలుండు=ఇంద్రుఁడు, [illegible] =సంతోషముతో, ఘనమార్గంబు=మేఘమార్గము, నాకము=స్వర్గము. 9. కైవారము=సేవ. 10. క్రచ్చలన్=వేగముగా (?) జంభవైరి=ఇంద్రుఁడు, వేల్పుటేఱు=ఆకాశగంగ. 11. సంక్రందనుఁడు=ఇంద్రుఁడు. 12. ఐరావణానేకపము = ఐరావత మను ఏనుఁగు. 14. అంత...నుఁడు=విద్వాంసులచేఁ గొనియాడఁబడిన వాగ్విలాసము కలవాఁడు, కృత...సుండు=ద్వంద్వము నతిక్రమించినవాఁ డనుట, ప్రసూన...విన్యాసుఁడు=పూలమాల గల కాంతితోఁగూడిన పద్మములవంటి భుజములు కలవాఁడు. 15. పావడము=కానుక, హరి = ఇంద్రుఁడు, దర్శనంబు=బహుమానము. 16. శునాసీరుండు=ఇంద్రుఁడు, దుర్వార=వారింపరాని-అధికమైన, పట్టికాలంకారము=నొసటియందలి పట్టికకు అలంకారమైనది, కరటి = ఏనుఁగు, అలవోకయుం బోలెన్=నిర్లక్ష్యముగా నేమో యనునట్లు, వసుం...శౌండంబు = భూభారమును భరించుటకు సమర్థమైనది, కపోలభిత్తిభాగంబు=గోడవంటి గండస్థలము, ఉప్పరంబు=ఆకాశము, చెందిరంబు = సిందూరము, వాస్తోష్పతి=ఇంద్రుఁడు, కువిటుఁడు=ధూర్తుఁడగు విటుఁడు, హరిణి=ఆఁడుజింక, కైవసము = స్వాధీనము, క్రుస్సియున్=కృశించియు, నొగిలియున్=బాధపడియు. 17. పాటల...లుఁడు=ఎఱ్ఱనైన చెక్కిళులుకలవాఁడు, దుర్నిరీక్షుఁడు=చూడ శక్యముకానివాఁడు, ఘట్టించి=అదలించి, ఉగ్రకటాక్షంబు = వాఁడియైనచూపు, గాఢాగ్రహవ్యగ్రత=మిక్కిలి కోపమునఁ గలఁతపడుట. 18. అహంకారంబు = గర్వము, చీఁకికిన్ కైకొనక=లక్ష్యముచేయక. 19. ఔదలఁబూనవైతి=తలపై

ధరింపకపోతివి, హస్తిచేతికిన్=ఏనుఁగు తొండమునకు, దండనార్హంబె=శిక్షఁ బొందుటకుఁ దగినదా? 20. తపోబాధకము=తపశ్శక్తికి భంగము కలిగించునది, ఉద్బోధకము=వృద్ధిని కల్గించునది, వైద్యుతాగ్ని=మెఱుపువలనఁ గల్గు అగ్ని-అగ్గిపిడుగు, ప్రభవించుగతిన్=కల్గించురీతిగా. 21. కుధరము = పర్వతము,నాకంబు=స్వర్గము, నిశ్శ్రీకంబు=సంపద లేనిది, విజృంభణము = మిడిసిపాటు-గర్వము. 22. వేగన్నులు=వేయి కన్నులు, సువస్తుజాతములు=మంచి వస్తువుల సమూహములు, అంబుధి=సముద్రము. 23. ఇందిర = లక్ష్మి, అమరద్రుమంబులు = కల్పవృక్షాదు లగు నైదు వృక్షములు. 24. కంధి = సముద్రము, తారకాధీశ్వరుండు=చంద్రుఁడు. 26. అసహ్య=సహింపరాని, శల్యములు=ములుకులు, పూజావ్యతిక్రమము = అవమానము. 27. దందహ్యమానుఁడు=మిక్కిలి దహింపఁబడుచున్నవాఁడు, వీడు = నగరము. 29. వార్ధి = సముద్రము, కుజములు=వృక్షములు, మున్నీటినీరు=సముద్రపునీరు, ఉదధి = సముద్రము, కామధుగ్ధేనువు = కోరినకోరిక లొసఁగు గోవు, కాదంబరి = మద్యము-సోమరసము, బ్రహ్మముని = దుర్వాసుఁడు, ప్రథమదిక్పాలుఁడు = తూర్పుదిక్కుప్రభు వగు ఇంద్రుఁడు. 30. ఉక్కుడఁగి = సారహీనమై, ఒప్పుదఱిగి=శోభలేక (ఇచట 'ఉక్కెవడియుండె బహుకాల మొప్పుదఱిగి, విగతలక్ష్మీవిలాసమై వెల్పువీడు' అను పాఠము కలదు. అదియే సరియైనట్లు తోఁచుచున్నది.) 31. నివహంబు = సమూహము, సుధారసాశనత్వము = అమృతమాహారముగా నుండుట, అశోక వల్కపరిధానత = అశోక వృక్షపు నారతో నేయఁబడిన వస్త్రమును ధరించుట,నముచివిషూదనుఁడు=ఇంద్రుఁడు. 32.ఇందిరావ్యపాయంబునన్=లక్ష్మీదేవి లేకుండుటవలన, నగ్నాటులు=నగ్నలై తిరుగువా రని యర్థమేమో! హాటకగర్భుఁడు = బ్రహ్మ, నలినాసనుండు= బ్రహ్మ, వెన్నుఁడు = విష్ణువు. 33. భూమి...మూర్తి = అష్టమూర్తులు కలదేవా. 34. శుభికాలంకార=శోభనమగు నలంకారము, ధామ=తేజస్సు. 35. దివసావసానము=సాయంకాలము. 36. సంసృతి=సంసారము. 37.

అజర=ముదిమిలేనివాఁడా! అనవద్య = దోషములేనివాఁడా! నిర్ద్వంద్వ=ద్వంద్వమున కతీతుఁడైనవాఁడా! నిజభక్తవైకుంఠ = భక్తుఁడగు విష్ణువు కలవాఁడా. 38. అనుకంప=దయ. 39. అవసరము = సమయము, ప్రధాన=మొదలైన, సముదయంబులు=సమూహములు. 40. ఆరసాతలమగ్నము=పాతాళమువఱకును మునిఁగినది, మంథయష్టి=కవ్వము, సర్వ...ప్రవణుండు=సమస్తభూమిని భరించుటకు సమర్థుఁడు, పంపఈకస్వామి=సర్పరాజు-శేషుఁడు, తరువుఁద్రాడు=కవ్వపుత్రాడు, చరమాంగము=వీఁపు, కితవకచ్ఛపరాజు=మాయాకూర్మము - కూర్మావతారమెత్తిన విష్ణువు, దనుజులు = రాక్షసులు, త్రచ్చువారు = మథించువారు, ఏచి=చెలరేఁగి, తరువఁగ=మథింపఁగా, ప్రభవింపఁగలవు = పుట్టఁగలవు - లభింపఁగలవు. 41. కమఠపతి=ఆదికూర్మము, భువనభారంబు = భూమిని మోయుట, నియోగించి=నియమించి, అచ్యుతుండు=విష్ణువు, పితామహుండు = బ్రహ్మ, మున్నాడి = ముందుగా, పాలమున్నీరు=పాలసముద్రము. 42. గండోపలము = బండఱాయి, నిర్ఝరవేణిక = సెలయేటిప్రవాహము, ఘుమఘుమ...గోళము = ధ్వనిచే వ్యాపింపఁబడినది, దిఙ్మండలము కలది, పంచాస్య...శుండాలము=సింహముయొక్క స్పష్టమైన కంఠమునుండి వెలువడిన గర్జనచే నశించిన యేనుఁగులు కలది, సంఛన్న = కప్పఁబడిన, హింతాలము=వృక్షవిశేషము. 43. కదియంగఁ=సమీపింపఁగా, ఆదివావితోడఁ = జ్యేష్ఠానుక్రమముగా అని యర్థమేమో, అంబుజోదరుండు = విష్ణువు. 44. జంభారిప్రముఖులు = ఇంద్రుఁడు మున్నగువారు, ఎడ కలుగఁ = నడుమ కొంత స్థల ముండునట్లుగా. 45. నునుఁజేల = సన్ననివస్త్రము, దిండుగట్టి = పటకావలె కట్టి, గ్రక్కతిలఁగఁ=బెదరఁగా (శ. ర.) ప్రతిధ్వనింపఁగా, సమధిక = మిక్కిలి అధికమైన, అవష్టంభము = ప్రయత్నము, ఆసియార్చెఁ=చలింపఁజేసెను, పాఁతగల్చెఁ=మొదలు పెకలించెను, నెఱియఁ=చీలునట్లుగా, లోకైక...ధరుండు = లోకమున బరువు మోయుటలో అద్వితీయుఁడు. 46. అంగదాభరణంబులు = భుజకీర్తులు

వజ్రాలకీలన = వజ్రములకట్టు, నెట్టెంబుసుట్టిన=గుండ్రని తలపాగాఁజుట్టిన, నెమ్మిపింఛము = నెమలిపింఛము, కుదియకుండక = క్రుంగిపోకుండునట్లుగా, కల్హారముకుళంబు=కలువమొగ్గ, శృంగారకందుకంబు = విలాసార్థమైన బంతి - ఆటబంతి. 47. గోలాంగూలము = కొండముచ్చు, జాలింబొందెన్=దుఃఖించెను, లులాయముల్ = అడవిదున్నలు, సుడిగొనెన్ = చుట్టుకొనెను, సారంగముల్ = జింకలు, విచ్చెలెన్ = చెల్లాచెదరయ్యెను, కోలంబుల్ = వరాహములు, పంచాస్యముల్ = సింహములు, తాలాంకావరజుండు = బలరాముని తమ్ముఁడు - కృష్ణుఁడు, ధాత్రీధరంబు = పర్వతము. 48. ఏడు పాతాళములు=అతల, వితల, సుతల, రసాతల, మహాతల, తలాతల, పాతాళములు, మహీధ్రంబు = పర్వతము, ఇందిరాభర్త = విష్ణువు, బ్రహ్మాండకర్పరంబు = బ్రహ్మాండ మను కొప్పెర. 49. ధాత్రి=భూమి, బాహాచతుష్టయము = నాలుగు భుజములు. 50. నిర్జరప్రతతి = దేవతలగుంపు, అబ్జగర్భుండు = బ్రహ్మ. 51. పురందరుఁడు=ఇంద్రుఁడు. 52. అంభోధివేల= సముద్రపు టిసుకతిన్నె. 53. సైకతస్థలము = ఇసుకతిన్నె, హేరంబుఁడు= వినాయకుఁడు, తోరమై = అధికమై. 54. ఇభరాజాస్యుఁడు = గజాననుఁడు, అదితిప్రభవులు = దేవతలు, దితికనూజులు = రాక్షసులు. 55. భవునిపట్టి = శివుని కుమారుఁడు - వినాయకుఁడు. 56. పుండ్రేక్షులు = నామాలచెఱకులు, నవనీతపిండ ఖండములు=వెన్నముద్దలు, చోష్యములు= నమలఁ దగినవి, లేహ్యములు=నాకఁదగినవి. 58. శోణప్రభ=ఎఱ్ఱనికాంతి, ఇందుధారి = చంద్రుని ధరించినవాఁడు, దంతావళాస్యా = గజాననా, నమస్యా = నమస్కరింపఁదగినవాఁడా, అవశ్యాయశైలము = మంచుకొండ, భాస్వత్=ప్రకాశించుచున్న, భాస్కరుఁడు=సూర్యుఁడు, సంతప్త...రాభా= పుటముపెట్టిన బంగారువంటి కాంతికలవాఁడా! ఆఖువు = ఎలుక, విక్రియ= వికారపుఁబని. 59. నిర్జరులు = దేవతలు, వననిధి = సముద్రము. వారణవక్త్రుఁడు = గజాననుఁడు, కడఁక = పూనిక. 60. విజ్జేచి = ఎక్కువగా

చెలరేఁగి, తరిత్రాడు=కవ్వపుఁద్రాడు, మంథానంబు = కవ్వము, దుగ్ధసింధువు= పాలసముద్రము, వారివాహవ్యూహంబులు = మేఘములగుంపులు, కడలు అవియన్=దిక్కులు బ్రద్దలుకాఁగా, చదలు = ఆకాశము, ఉదిలకొనియెన్= చలించెను, డిండీరపిండఖండంబులు=నురుఁగు తునుకలు, అంభస్తరంగంబులు= నీటితరఁగలు, ఆస్ఫాలించెన్=చఱచెను, ఆవర్తచక్రంబులు=సుడిగుండములు, రటత్ = అఱచుచున్న, శంబరంబు = చేఁప, వలద్ధుళి=తిరుగుచున్న ఆఁడు తాఁబేళ్లు కలది, విరుత్కమఠంబు = అఱచుచున్న తాఁబేళ్ళు కలది, పరిభవంబు=అవమానము, విత్రాసంబు = ఎక్కువ బెదరు, నఖంపచంబు = గోరు పెచ్చునిది, సంవర్తసమయము = ప్రళయకాలము, మర్యాద = హద్దు, అంత...లంబులు = లోపలనున్న మాణిక్యముల తునుకలు, అంభోనిధానంబు = సముద్రము, మథ్యమానంబు = మథింపఁబడుచున్నది. 61. అశ్మసంఘాతములు = రాళ్లసమూహములు, కటక...నంబు = కొండ నడిమిభాగమందలి రాళ్లరాపిఁడి, ప్రస్సెన్=చినిఁగెను, కుండలీ...సంబు = నాగరాజువీఁపుపై పొర, సాను...త్కారంబు= చఱియలయందలి ద్రోణములవంటి రాళ్ల గల గలశ్వని,దీటుకొనియెన్=పెంచెను,శిఖరకోటి=శిఖాగ్రము,సుపర్వులు=దేవతలు, పూర్వగీర్వాణులు=రాక్షసులు.63.ఘూర్ణిలన్=తిరుగుడుపడఁగా,పొడ్మఁగన్ =పొడమఁగ-పుట్టఁగా,ఊష్మ=ఆవిరి,ఉద్దవిడి=వేగము, క్రోయుచున్=చాచుచు, దుర్నిరీక్షము=చూడ శక్యముకానిది. 64. విషధరము=పాము, ప్రబలంబు= సమృద్ధము. 65. విషా...బులు = విషాగ్నిజ్వాలాసమూహములు, తూఱి = పైఁబడి - కవిసి, పాఱినన్ = నలుగడల వ్యాపింపఁగా, దరికొనియెన్ = దగ్ధమయ్యెను, తల్లడము = కలఁతపాటు, ఘూర్ణిలెన్=కలగుండుపడెను. 66. రక్షాదక్షంబు = రక్షించుటలో సమర్థమైనది, దక్షిణహస్తంబు = కుడిచేయి, పలాయనపరాయణులు = పాఱిపోవుటయందు ఆసక్తి కలవారు. 67. అప్రతిమ = సాటిలేని, అహంకృతి = గరువము, పరిషత్ = సమూహము, సంకోచావహ = సంకోచమును కూర్చు, జ్వాలాజిహ్వోష్ఠమై = జ్వాలలను

గ్రహించుటకొఱకు. 68. యుగాంతజలధరము = ప్రళయకాలమేఘము, అవష్టంభము=నిరోధము. 69. కరటి=ఏనుఁగు, సూకరాకృతి=పందియొక్క ఆకారము, పికంబుతోఁ దొరసి=కోకిలతో సమానమయి, కలశపయోధి=పాలసముద్రము. 70. కటుకము = కారము, విషధరకటకంబు=పాము కడియముగాఁ గలది, ఘుటికాసంసిద్ధుఁడు=మృడుఁడు-శివుఁడు. 71. కంఠికానీలరత్నంబు= కంటె యను నగయందలి నీల మను రత్నము. 72. పినాకేష్వాస = పినాక మనెడి విల్లు కలవాఁడా, ఆర్తి=కష్టము. 75. అస్తమితంబు అయినన్=నశింపఁగా, కడంకమైన్=పూనికతో, తారు=తాము-దేవదానవులు, అహీశ్వరున్= వాసుకిని. 76. తరిగొండ = మంథరపర్వతము, శరనిధి=సముద్రము, సురభీకృతము=సువాసన కలది. 78. ఇరుప్రక్కలయందుండి=ఉభయపార్శ్వముల నుండియు,సురసింధురంబులు=దేవగజములు,సొరిదిన్=క్రమముగా, వీచోపులు ఇడఁగన్=చామరములు వీవఁగా, మున్నీరు=సముద్రము,పాండువికచకమలము= వికసించిన తెల్లతామర, కాంచనకర్ణికాగ్రంబునందున్=కేసరములతోఁగూడిన దుద్దుపైని, పద్మ=లక్ష్మీదేవి. 79. హేమపద్మము = బంగారు కమలము, కలిమి ...పూఁబోఁడి=లక్ష్మీదేవి. 80. చలిగురికాఁడు=చల్లని కిరణములు కలవాఁడు, కలువలచెలికాఁడు = చంద్రుఁడు. 82. అందంద=మఱిమఱి, సంద్రము = సముద్రము, ఇందిరానుసంజాతములు = లక్ష్మీదేవి ననుసరించి పుట్టినవి. 83. పయోనిధానము=సముద్రము, జలూకికాసంతతి = జలగల సమూహము, హారీతకి=కరక కాయ, అనామయసౌఖ్యకారి = ఆరోగ్యసుఖమును కూర్చువాఁడు. 86. తనుదీప్తి = దేహకాంతి, ఉదధి=సముద్రము. 87. తార...వదన = చంద్రబింబమువలె విశుద్ధవర్ణము కలముఖము కలది, తారహారము=పొడవైన హారము, ఉత్కరము=సమూహము. 88. ఐరావణంబు = ఐరావత మనెడి ఏనుఁగు, తొరఁగు=కాఱుచున్న, కఠోరగర్జితము=గొప్ప ఘీంకారము, నిర్ఘాతనిర్ఘోషముల్=పిడుగుయొక్క ధ్వనులు. 89. మధుకరంబులు = తుమ్మెదలు, వక్త్రేందుబింబములు=ముఖము లను చంద్రబింబములు, తనూలతలు=తీఁగలవంటి

దేహములు, వీచికావర్తతతులు=అలలయొక్కయు సుడిగుండములయొక్కయు గుంపులు. 90. సుపర్వసురభి = దేవతలగోవు - కామధేనువు, దరి=తీరము. 91. విద్రుమ...చ్ఛటల్-విద్రుమవల్లరీ=పగడపుఁదీఁగలయొక్క, కిసలయవ్యాప్త్యైకశంకావహ=చిగుళ్లయొక్క వ్యాపనమనెడి సందేహమును కల్గించు, అత్యంతస్వచ్ఛ=మిక్కిలి పరిశుద్ధమైన, రుచిచ్ఛటల్=కాంతిసమూహములు, నర్తింపఁగా=నాట్యమాడఁగా, చింతారత్నశలాక=చింతామణి. 92. నాగ.... నఁబు=తమలపాకుతీవల గుంపు, సరసవృత్తి=రసముతోఁగూడిన స్థితి-ఎండిపోకయుండు పద్ధతి. 93. పవమానము = వాయువు, తోయధి = సముద్రము, శ్రీయంశము=లక్ష్మీదేవియంశము. 94. గరుడాండము = గరుడపచ్చ, హరితములు=పచ్చనివి. 95. శశాంకుఁడు = చంద్రుఁడు, నాకంబు = స్వర్గము, హేరంబుఁడు=వినాయకుఁడు, కుస్తరించి = బుజ్జగించి, ఉద్యోగించి=ప్రయత్నించి. 96. దైత్యులు=రాక్షసులు, బాహు...ధులు=మద్దిచెట్లవంటి (పొడవైన) భుజముల గర్వముచేఁ గన్నులు కాననివారు, ఒక్కమొగమై=ఏకమై, నిర్బంధము సేసి = బలాత్కారముచేసి, స్కంధము=భుజము. 97. తార = తామే, విభజించి=పంచుకొని. 98. గోత్రకలహంబు = కుటుంబకలహము. 99. కైటభారాతి=విష్ణువు, అనువు=పద్ధతి, అవమతింపన్=తిరస్కరింప. 100. ముహూర్తము=క్షణము. 101. నీలాంభోజపత్రాక్షి = నల్లకలువలఁబోలు కన్నులు కల యువతి, ఆకల్పంబులు = అలంకరణములు, ఆహా=ఆశ్చర్యము, నాకౌకశ్శ్రేణి=దేవతలగుంపు, విద్యుల్లేఖ = మెఱుపుతీఁగ. 102. బృందారకపథము=దేవమార్గము-ఆకాశము, ఎడమునన్=నడిమిభాగమున. 104. వైవస్వతుఁడు=యముఁడు, కరటిదానవుఁడు = గజాసురుఁడు, పాశపాణి=వరుణుఁడు, అలఁతినగవు = చిఱునవ్వు, ధననాయకుఁడు = కుబేరుఁడు, గంధవహుఁడు=వాయువు, కలికితనము=స్త్రీత్వము (వా. ని.) వార=వారే, తాన=తానే. 105. ఎడన=దూరముగనే, చొక్కెన్=పరవశమయ్యెను, గంధఫలి=సంపెంగ. 106. పాలువోకుండెన్=పక్షపాతము కలది కాకుండెను-లొంగ

నుండెను, పాదపంకజములు = పాదపద్మములు. 108. పంచినయట్లు=ఆజ్ఞాపించినట్లు, నిధానము=నిధి, ఇరుదెసవారల్ = రెండుపక్షములవారు. 109. ప్రణతిసేసి=నమస్కరించి. 110. విలోచనాంచలము = కడకంటి చూపు. 111. వైరానుబంధంబులు = విరోధభావములు. 112. సుధారసము=అమృతము. 113. ఒక్కరూప=సమానమే. 114. అబ్బరు=లభింపరు. 115. అల్పంపుఁబనియె=సామాన్యపుపనికాదు, త్రోవ=విధము-పద్ధతి. 116. చెఱఁగ్ చాలగ్=కొంగులు. 117. పన్నికొనఁగగ్=(వడుసగా)ఉంచుకొనఁగా, అలసయానంబు=మెల్లనినడక. 118. పట్టు...చెఱంగు = పట్టుచీరకొంగు, ఆందోళనంబొందగ్=చలింపఁగా. తాటంకముల్=కమ్మలు, మొరయగ్=ధ్వనిచేయఁగా, సురధేన్వాజ్యము = కామధేనువునెయ్యి, ప్రస్తరింపఁదొడఁగెగ్=అభిఘరింపసాగెను. 119.చందన...మధ్యముల్=చందనము పూయఁబడిన వక్షస్థలముకలవారు, మౌన...ష్ఠులు = మౌననియమముకలవారు, అమత్సరచిత్తులు=అసూయలేనివారు, దానవులు = రాక్షసులు, సుపర్వులు=దేవతలు. 120. హేమపూర్ణకుంభము = బంగారపు టమృతపూర్ణకలశము, పరిపూత=పవిత్రమైన, వదనులు=నోళ్లుకలవారు, ఉభయవంశ్యులు=దేవదానవులు. 121.నిజాల యమృతము=సత్యమైన అమృతమును, సురలతోయంబు=దేవతలసమూహము, దైతేయులు = రాక్షసులు, ధీప్రౌఢి=నేర్పు. 122. వైమానికులు=దేవతలు, మృగ...మానను = ఎండమావుల యన్నముతో సమానమైనది, కర్బురులు=రాక్షసులు. 123. తథ్యము=సత్యము, మిథ్యా=అసత్యము, కామదుగ్ధేనువు=కామధేనువు, తోరంబుగాగ్=అధికమగునట్లుగా, ఎలుంగెత్తి=గొంతెత్తి. 124. తేనియలుట్టు=తేనెలూరు, భుజించి=క్రోలి, త్రిదశులు = దేవతలు. 125. కోణపులు = రాక్షసులు, తక్కరి = అసత్యము. 127. మొఱంగి=దాఁగి, గ్రహరాజులు = సూర్యచంద్రులు. 128. వేల్పుబెంకి=దేవతలవరుస, ఉపాంతము=సమీపము, కర్బురయుగ్మము=ఇరువురు రాక్షసులు-రాహుకేతువులు. 129. ఇరుకంచములు = రెండు కంచములు, మురి

వైరి=విష్ణువు, అర్కవిధులు=సూర్యచంద్రులు. 130. కంఠాధఃప్రదేశంబు=గొంతుకక్రిందిచోటు, అక్షుద్రోత్తమాంగంబులు = పెద్దతలలు, వీడ్కోక = విడువక, కట...మునన్=కంకణములతోఁగూడిన చేతియందలి చక్రముతో శ్రీకాంతుండు=విష్ణువు. 131. అదరుపాటిల్లుటయున్ = కష్టముకలుగఁగా. 132. డిగఁద్రావి=విడిచి, నిజమూర్తి=ఎప్పటిరూపు, సరివేళ=మంచి ముహూర్తము, బహువారములు = చాల పర్యాయములు, కలశపాథోరాశి=పాలసముద్రము, ఉక్కెవడియున్కి = దైన్యమందినస్థితి, నాకము=స్వర్గము, లచ్చి=లక్ష్మి, నాగరిపుఁడు = గరుడుఁడు. 133. ఎలమి=సంతోషము, ఆవారలు=అట్టివారు. 134. సురా...విభ్రమ = దేవతలకు విరోధులగు రాక్షసులను విరోధించు చంద్రునితో సమానముగ ప్రకాశించు కీర్తివిలాసముకలవాఁడా, శంకరశైలము = కైలాసము. 135. ధీపంజర = ఆలోచన కాశ్రయ మగు వాఁడా. 136. విలాసశక్రా = విలాసమున ఇంద్రుఁడగువాఁడా, నిలీన శంకా=సందేహములు లేనివాఁడా, నిజనిష్కలంకా=శాశ్వతముగా కళంకము లేనివాఁడా.

సప్తమాశ్వాసము

పద్యము. 1. ప్రాకారాం...గుహా=ప్రాకారమున నిర్మించిన పాతాళ గుహకలవాఁడా. 3. రసాల=తీయమామిడి, తమాల=చీఁకటిమ్రాను, తాల = తాడి, నీప=కదంబము, అర్జున=మద్ది, లోధ్ర = లొద్దుగు, తిందుక = తుమ్మికి, వట=మఱ్ఱి, ఆమలకీ=ఉసిరిక, ఆమ్ర=మామిడి, కురంటక=గోరంట, ఆమ్ల = చింత, హరిచందన=పచ్చచందనము, నింబ=వేఁప, కేతకీ=మొగలి, కపిత్థ = వెలగ, పూగ=పోఁక, ముఖ=మొదలైన. 4. ద్యూతము=జూదము, వ్రాతము=సమూహము, దివస్పతి=ఇంద్రుఁడు. 5. శరధి=అమ్ములపొది, అమరేంద్రుఁడు=ఇంద్రుఁడు, ప్రత్యనీకవిజయము=శత్రువులను గెల్చుట. 6. పాంచాలీవల్లభుఁడు=ద్రౌపదిభర్త-అర్జునుఁడు. 7. యష్టి=కఱ్ఱ, కత్తళము=కవచము, క్రీడి=

అర్జునుఁడు, విరుద్ధము=విపరీతము. 8. పాషాణాగ్రతల్పుండు = ఱాతిపయి భాగమే [illegible] గలవాఁడు, నాకేశ...నుండు = ఇంద్రుని కుమారుఁడగు అర్జునుఁడు, వాకు=మాట, వ్యాకీర్ణ=వ్యాప్తమైన, భల్లూకము=ఎలుఁగు, ఉలాయము=అడవిదున్న, ఆభీలము=భయంకరమైనది. 9. పతయాళు=పడుచుండు. నిర్ఝ...హంబులు=సెలయేటి నీటి ప్రవాహములు, అఘమర్షణస్నానము = అఘమర్షణమంత్రములను పఠించుచు ప్రాతఃకాలమునఁ జేయుస్నానము,శశ...మౌళి=బాలచంద్రుని ధరించిన శివుఁడు, జంభారి=ఇంద్రుఁడు, తడవు=చాల సేపు, కెరలి=విజృంభించి, కడిమి=బలము, శాత=వాఁడియైన, నిర్ఘాత=నశింపఁ జేయు (లేక వజ్రాయుధమువంటి), కాండవితతి=బాణములగుంపు. 10.చందన క్ష్మాజము=మంచిగంధపుఁజెట్టు. 11. కపికేతనుండు=అర్జునుఁడు, గాండీవ...రంబులు=గాండీవ మను వింటినారిని లాగి కొట్టుటవలన నేర్పడినకాయ లను గుర్తుచే శోభించునవి, నీవారపాకంబు=నివ్వరిధాన్యము, పాంచాలకన్యక = ద్రౌపది, కుంకుమ...ణీయంబు = కుంకుమచూర్ణముచే సొగసైనది, నిర్భేదనచణ=భేదించుటకు సమర్థమైన, ఖాండవ...సంరంభంబు = ఖాండవవనమును అగ్ని దహించుసమయమున నేర్పడిన యాటంకమునకుఁ దత్తఱపడినది, హృదయాంభోరుహంబు = హృదయకమలము, కుంభసంభవుఁడు=ద్రోణుఁడు, ప్రదిష్ట=ఆజ్ఞాపింపఁబడిన, శాఖా...రూకంబు = కొమ్మచివరఁగల లక్ష్యమైన పక్షిని చూచుటలో జాగరూకత కలది, వీక్షణంబులు=చూపులు, నాసికా...నంబు=ముక్కుపై - నాసాగ్రముపై నుంచుట, వృద్ధోపసేవనంబు=పెద్దలను సేవించుట, ఆపాదనము=పొందించుట, ఇంద్రియభంగంబు = ఇంద్రియముల నరికట్టుట, ధురీణంబులు = సమర్థములైనవి, చెట్టుకొనన్=అతిశయింపఁగా. 12. రోమ...శిరంబు=వెండ్రుకలచేఁ దట్టమైన తల, మేధావిబొట్టు=ఔపాసనచేసిన నిప్పుమసితో పెట్టుకొన్నబొట్టు, జన్నిదములు=జందెములు,భూతి...కంబు=విభూతితో నొసటఁబెట్టుకొన్న అడ్డబొట్టు, కంఠోత్తరీయంబు=ఉత్తరీయముగా వేసికొనిన బొంత, ఇప్పికోల = యోగదండము, ఇఱ్ఱితోలు =

జింకచర్మము, పంచాంగముష్టి = పంచాంగపుఁగట్టు, సంబెల = అడపము - లేక సంచి, సజ్ఞాతి = సహచరుఁడు. 13. సంగరంబు=సహాయము, అరసి కొని = గమనించి, పరిశ్రాంతుండు = మిక్కిలి యలసినవాఁడు. 14. మోటకుని చందమునన్ = మూర్ఖుని విధమున, కొఱతాఱుచూపు = వంకర చూపు, పాండవేయుఁడు = అర్జునుఁడు, తార్చి = ప్రసరింపఁజేసి, నిప్పచ్చ రంబు=దీనమైనది, పరిమళింపన్=వ్యక్తము కాఁగా. 15. మంత్ర...విధులు= మంత్ర తంత్రముల పద్ధతులు, పాకశాసనుఁడు=ఇంద్రుఁడు, ఎన్నిచూడన్= ఆలోచించిచూడఁగా. 16. భాగ్యరేఖ = అదృష్టరేఖ, విపినము = అడవి, ఎలప్రాయము = యౌవనము, అకృతాత్ముఁడవు = తెలివిలేనివాఁడవు. 17. దాంతి = ఇంద్రియనిగ్రహము, చంక...ణార్థి = ఇతరులను చంపుటకుఁ జంకలో దుడ్డుకఱ్ఱ ఉంచుకొని 'శరణు' అని యితరుల నాశ్రయించినవాఁడు, చందము=విధము. 18. వైరి...ధారలు = శత్రువుల మదగజముల కుంభ స్థలములను చీల్చుటలో దారుణ మగు కత్తివాదర గలవి, పరిఘాకారములు= అడ్డుగడియలవలె నున్నవి, కందమూలోద్ధారములు=దుంపలను ఊడఁబెఱు కుట. 19. భద్రాకృతి = శుభమైన ఆకారము, దీర్ఘకోదండము=పొడవైన విల్లు, ఆభీలత్వము = భయంకరత్వము, ఒకండొకండ = ఒక్కొక్కటియే, భువ...హేతువు=లోకమునకు ఏకాధిపత్యమును గల్గించు కారణ మైనది, లాభంబు=ప్రయోజనము, ఆకీర్ణ = వ్యాప్తమైన, వనాంతరంబునన్ = అడవి నడుమ, ఏకాగ్రభావంబు=స్థైర్యము. 20. లెస్స=మేలు, మాకున్ హితవు= మాకు సమ్మతము, ప్రార్థ్యతరము = మిక్కిలి కోరఁదగినది, వజ్రధరుఁడు = ఇంద్రుఁడు. 21. తలిర్పన్=చిగురింపఁగా, అద్రిభేది=ఇంద్రుఁడు. 22. ఆత్మసంశుద్ధి=ఆత్మపరిశుద్ధి, పరమసంయమి = గొప్ప మునియైన గౌతముఁడు, బాహావిక్రమము = భుజపరాక్రమము, భుజ...పోక=గరుత్మంతుని యీఁక రాలుట, సునాసీరుఁడు = ఇంద్రుఁడు, అహంకారగరిమ = గొప్ప ఆత్మాభి మానము, నెలవు = నివాసము, తాపసు...దండ = దుర్వాసుఁ డిచ్చిన పారి

జాతపుష్పమాల, పడసెదవు = పొందెదవు, వాసిగలఁడు = ఆధిక్యమున్న వాఁడు. 23. అత్యంతధీరోదాత్తుండు = మిక్కిలి ధైర్యోదాత్తగుణములు కలవాఁడు, వృద్ధశ్రవుండు = ఇంద్రుఁడు. 24. గురుతనయుఁడు = అశ్వత్థామ, పరిమార్చునట్టి = నశింపఁజేయునట్టి, సత్త్వము = బలము, పురుహూతా = ఇంద్రుఁడా. 25. సవ్యసాచి = అర్జునుఁడు. 26. అనిర్భేద్యబలులు = భేదింపరాని బలము కలవారు. ద్రౌణి = అశ్వత్థామ, సమరము= యుద్ధము. 27. తత్ప్రసాదంబు = అతని యనుగ్రహము. 28. ధనంజయుఁడు = అర్జునుఁడు, అభవుఁడు = శివుఁడు. 29. భసితో...యవుఁడు= విభూతిచేఁ బూయఁబడిన పరిశుభ్రములగు అవయవములు కలవాఁడు, శివ...ధాత = శివుని ధ్యానమును గూర్చువాఁడు, మసృణ...పీఠుండు = దట్టమైనునుపుగానున్న పులిచర్మమను బొంతయే ఆస్తరణగా కలవాఁడు,అసమస్థేమన్ =సాటిలేని స్థైర్యమున్, పాశుపతదీక్షారంభము = శివునిఁగూర్చిన పాశుపత వ్రతదీక్షాప్రారంభము. 30. ప్రశమ...పాటి=తొలిసంజకెంజాయతో సమానమైన, పంక...కములు = తామరమొగ్గలు, కందువాఱిన = వివర్ణమగు - మలినమైన, విధుమండలము=చంద్రమండలము, తరమైన వేఁబోక=బాగుగఁ దెల్లవాఱుట, తఱపి వెన్నెల = కొంచెపు వెన్నెల, దివి=ఆకాశము, మత్రిల్లి= మదించి, అత్తమిల్లన్ = ఒరఁగియుండఁగా, మృదులు...శయ్య = మెత్తని విభూతియొక్క దుమ్ము కల పడక, పర్ణ...రమునన్=పర్ణశాలలోపల. 31. కపికేతుఁడు = అర్జునుఁడు, ప్రపాత...స్నాతుండు = చఱియనుండి పడుచుండు ప్రవాహమున స్నానముచేసినవాఁడు, తపనోదయము = సూర్యోదయము, వ్యాళధరుఁడు = శివుఁడు. 32. అవధానంబునన్ = హెచ్చరికతో, పాక...సుతుండు = అర్జునుఁడు, అర్ధేందుకోటీరుఁడు = శివుఁడు, సంగవకాలంబు = ఉదయ మధ్యాహ్నముల నడిమికాలము, సర్జము=మద్ది. 33. మంచుం...కొడుకు = శివుఁడు, నిర్జర...నుఁడు = అర్జునుఁడు, సదాధ్యాసితన్ = ఎల్లపుడు అధిష్ఠించియుండుటచే. 34. వైయాఘ్రాజినము = పులి

తోలు, తేవన్ = ఒప్పిదముగా, బిల్వద్రుమము = మారేడుచెట్టు. 35. అంచితభక్తి = ఒప్పిదమైన భక్తి, సమర్చనావిధి = పూజావిధి, కాంచనకోరకంబులు = సంపంగిమొగ్గలు. కాంచన...ముఖంబులు = బంగారు గుహా గుహాద్వారములు, సంస్కృతార్థుఁడు=సంస్కరింపఁబడిన వస్తువులు కలవాఁడు. 36. కాలకంధరుఁడు = శివుఁడు. 37. గిరి...భాగంబు = కొండ కొమ్ము పైభాగము, లతాతరుప్రతతులు=తీఁగలయొక్కయు, వృక్షములయొక్కయు సమూహములు, కోరకముల్ = మొగ్గలు, కుర్కురప్రకరము = కుక్కల గుంపు, బౌబౌమహారావముల్ = బౌబౌ - అను పెద్దధ్వనులు. 38. చాయగోసులు = చిఱుతపులులు, జల్లుకొని = గుంపుగాఁగూడి, సారమేయ యూథములు = కుక్కలగుంపులు, వేదమయమూర్తులు = వేదస్వరూపములు- (నాల్గువేదములే కుక్కలుగా మాఱినవని భావము). 39. ప్రచయంబులవరుస= అనుదాత్తస్వరవిశేషముల క్రమము. 40. శృంఖలలు=గొలుసులు, త్రయి = వేదములు, సూరెలన్=పార్శ్వములందు, లీలావనచరులు=మాయాకిరాతులు, కపటవైహారికుఁడు=మాయాకిరాతుఁడు. 41. వికట...భారంబు=ఎచ్చుతగ్గులుగా నున్న ఎఱ్ఱనిజడలకిరీటము, కఱకైన = మోటైన, జుంజుఱు సెఱులు= చింపిరిజుట్టు, సుధా...సంబు=చంద్రకళ యను శిరోభూషణము, పీఁకె=కేల, కనుచిచ్చు=అగ్నిరూపమగు మూఁడవకన్ను, గైరిక...కంబు=జేగురురసమునఁ బెట్టినబొట్టు, క్రాలు=ప్రకాశించు, గురిజ...సరులు=గురిగింజలతో చేయఁబడిన మాలలు, అగజ=పార్వతి, వివ్వచ్చుఁడు=అర్జునుఁడు. 43. జలధరము=మేఘము, యుగళి = రెండు, దంష్ట్రలు = కోఱలు, భిదురము = వజ్రాయుధము, పోత్రము = ముట్టె, ఫుల్ల...ములు = వికసించిన నల్ల కలువరేకులకాంతిగల చెవులు, పాటల = ఎఱ్ఱని, వర్తుల = గుండ్రని. 44. మహీప్రభవంబులు = నేలపైఁ బుట్టినవి, పెన్ పుట్టలు=పెద్ద పుట్టలను, గ్రొచ్చివైచుచును = పెల్లగించి వేయుచు, భూరుహషండము = చెట్లగుంపు, వెళ్లఁగ్రాయుచున్=వెళ్లఁగ్రక్కుచు. 45. పురందరనందనుఁడు = అర్జునుఁడు, నిశాకరధరుఁడు =

శివుఁడు, దండడి = అధికమైనది, గొరిజలు = గిట్టలు, కందుకములు=బంతులు, శిలలు = రాళ్లు, గరువాఱంగన్=గర్వాటుచెందఁగా. 46. వాసవసూతి= అర్జునుఁడు, గాడిపాఱన్ = నాటుకొని, దూసికొనిపోఁగా, శర...వేదనన్= బాణముల దెబ్బలవలని బాధచే. 47. అభవుఁడు=శివుఁడు, వ్యథ = బాధ, సంక్షుభితము = క్షోభపడినది, విలయ...క్రియన్ = ప్రళయకాలమున, ఆకాశమునఁ దిరుగు వర్షకాలపు కాఱుమబ్బు విధమున. 48. హర... వ్యథ=శివునియొక్కయు, అర్జునునియొక్కయు బాణములనెడి పిడుగులు పడుటవలనఁ గలిగిన గొప్పబాధ, అంతర్ఘూర్ణమానము = లోపల కలగుండు పడుచున్నది, క్రోడము = పంది. 49. పురారి = శివుఁడు, వలకేలు = కుడి చేయి, వాలమ్ము = ఆయుధము, జగజెట్టి = మహావీరుఁడు, ప్రావృషే... గంభీరంబు = వర్షాకాలపుటుఱుమువలె గంభీరమైనది, సాటోపంబుగాన్ = ఆర్భాటముతో, సావష్టంభముగాన్=ఔద్ధత్యముతో. 50. బాహుదర్పంబు= భుజబలము, వనచరసార్వభౌముఁడు = ఆటవికులకు ప్రభువు. 51. వేఁట వెళ్లి = వేఁటకుఁబోయి, నిశితాస్త్రపాతము=వాఁడియైన అస్త్రము ప్రయోగించుట, కిటి = పంది, వాక్ప్రతిజ్ఞానియమంబు = మాటపట్టింపు - శపథము నియమము, వెనుకజాడ = వెనువెంబడి, 52. ఏటలవి = బాణముతోఁ గొట్టుటకుఁ దగినదూరము, ఓటమిపెట్టన్ కడంగి = ఓడింప సిద్ధపడి, కొఱంతిడి = అవమానించి, చీటంబునన్ = ఆటగా. 53. ధనువు = విల్లు, సత్త్వహింస = జంతుహింస. 54.బలునారసము=వాఁడియైన బాణము, శరము నిగుడింపన్= బాణమువేయఁగా. 55. తబిసి = ముని, వేఁటపంతమా = వేఁటయందలి నియమమా - నియమము నతిక్రమించుటకాదా? (ఒకరుకొట్టిన మృగమును వేఱొకరు కొట్ట రాదని వేఁటయందలి కట్టుబాటు.) అబుసరపుం దెఱంగునన్= తొందరపాటున - పరా...హతంబు = వేఱొక వేఁటకానియొక్క పెద్ద వింటినుండి వెలువడిన గొప్ప బాణముచేఁ గొట్టఁబడినది, వనేచరజంతువు = అడవిమృగము, సబము = శవము, నిశాతశిలీముఖము = వాఁడి బాణము.

56. ఆటవికచక్రవర్తి = కిరాతరాజు. 57. చేవెరవు = హస్తలాఘవము, నెగ్గు = తప్పు; వక్రభాషణంబులు = వంకరమాటలు, శబరుఁడు = కిరాతుఁడు. 58. అపేక్షించెదవో = కోరెదవో, కందువుగాక = పొందుదువుగాక. 59. డాయంగనయ్యెడున్ = సమీపించుచున్నది, ఏకాంత......బడున్ = తగినసమయమైయున్నది, విడు = విడువుము, ధన్వి=విలుకాఁడు. 60. జోటి = యువతి-భార్య, కుర్కురకోటి = కుక్కలగుంపు, ధాటి పరిశ్రమము = వేఁటాడుపని. 61. గజ్జులాఁడు = గర్వము కలవాఁడు, మోఱకంబు = మూర్ఖత్వము, వేఁటపంతంబు = వేఁటయందలి నియమము. 62. భుజాయుగంబు = రెండు భుజములు, జ్యాకిణాంకితము = వింటినారివలని మాంసపుకాయచేఁ జిహ్నితమైనది, తపసితనము = యోగము. 63. చాపమందున్ ఆసమైన్=వింటియందలి యాశతో-బాణప్రయోగేచ్ఛచే, భామాసన్నిధి = నాభార్యయెదుట, ఉబ్బుచున్నయది = పొంగుచున్నది, నిస్సీమంబేన్ = అవధిలేనిదైనచో - అధికమైనదయినచో, ఉజ్జృంభించి = విజృంభించి, నిగుడింపుమా=ప్రసరింపఁజేయుమా, నిశిత...చముల్ = వాఁడియైన పెక్కువిధముల క్రూరబాణములు. 64. వంచింపకు = తిరస్కరింపకుము, సంగ్రామము = యుద్ధము, సేబాసందున్ = మెచ్చుకొందును. 65. తపస్విత్వమ్ము = తపస్సు, వ్యవధానంబు = ఆలస్యము, సైఁచవాకో = ఓర్వఁజాలవా, అవార్యంబుగన్=అడ్డులేకుండునట్లు. 66. ప్రదర...వోయుము= బాణమును సంధింపుము. ఏయుము = కొట్టుము, ప్రాక్ ప్రకారము = వెనుకటివిధము, ఘోర...వములు = భయంకరములగు వీరుల యుద్ధములు. 67. క్రీడాకిరాతుండు = మాయాకిరాతుఁడు, జలధరధ్వానము=ఉఱుము, సిళ్ళ చూపినన్=అంకుశమును చూపిన, గంధద్విపంబు = మహాగజము, అంబరంబు= ఆకాశము, భల్లంబులు = బాణములు. 68. ప్రవిముక్త = విడువఁబడిన, నిష్ఠుర = వాడియైన, కాండప్రకాండంబులు = బాణముల సమూహములు, కందర్పవిద్వేషి = శివుఁడు, భుజా...కృతి = దండములవంటి భుజములశ

శాత = వాఁడియైన, నారాచములు = బాణములు. 69. తృణప్రాయంబు= గడ్డిపోచలవిధము, క్షురప్రరాజి = ఘోరసమూహము, హేలాగతిన్ = విలాసముగా - శ్రమలేకుండ, విజయాస్త్రవ్రాతము=అర్జునుని బాణములగుంపు. 70. శితికంఠుఁడు = శివుఁడు, ప్రతిహతములు = నశింపఁజేయఁబడినవి. 71. అస్త్ర...భ్రము = అస్త్రసమూహముచే దట్టమైనది. 72. నభఃకటాహము= పెద్దపెనమువంటి యాకాశము, కపికేతుఁడు = అర్జునుఁడు. 73. ఓహరిసాహరి = ఎడతెగకుండునట్లు. 74. శరధులు=అమ్ములపొదులు, సముద్రములు, శరశూన్యంబులు = బాణములు లేనివి, సురపతిసూతి = అర్జునుఁడు, సమరాగ్రము = యుద్ధపూర్వభాగము. 75. తెలివి...యుండెన్ = స్ఫురణకు రాకుండెను, శార...ఘంబు = కృప, ద్రోణుల యుపదేశము, వృథ = వ్యర్థము, నాంతర...సంబు = ఎడతెగక చేసిన యభ్యాసము, మాయారూపమైన వక్రభావమునందలి నేర్పు. 76. నిటలవిలోచనుఁడు = శివుఁడు, కుటిలముగన్ = వక్రముగా, కటకటఁబడఁదొడఁగెన్ = కష్టపడసాగెను, కరము = మిక్కిలి. 77. కాండక్షీణత = బాణములు లేకుండుట, ఇషుచ్ఛటలు = అమ్ములపొదులు, చిట్రలోఁగాక = ఆశ్చర్యముకదా! మయిమైన్ = చెక్కుచెదరక, గంగాధరుఁడు=శివుఁడు. 78. మృడుఁడు=శివుఁడు, అదవందొడంగెన్=కొట్టసాగెనో, ఉడుగక=విడువక, పొదమెడు=కలిగిన, వదఁకుం..కుమారి=పార్వతి. 79. పఱచు=ప్రవహించుచున్న, అవతంసము=శిరోభూషణము, శశిరేఖ = చంద్రరేఖ, నెట్టియంబు=తలపాగ, పెనుఁబాము = పెద్దపాము, అలిక...కిత్తి=నొసటికన్నుగునగ్ని, ఆరజ్యమానము = మండుచున్నది. అగజ=పార్వతి, శృంగాటకంబు=నడిమిప్రదేశము, తాడింపన్ = కొట్టఁగా 80. ఘన...కలిత=గొప్పదై అడ్డుగడియవలెనున్న=చేతిలోనున్న, ఖండపరశువు=శివుఁడు, పిండుకట్టి=గుమిగాఁజేసి, తరఁగదండు=అలలగుంపు. 81. జెట్టివిరుదు = ఆవీరునిపరాక్రమము, శూలపాణి = శివుఁడు, సంభావనములు = గౌరవములు. 82. ఉపజాత=కలిగిన, నియుద్ధము = బాహుయుద్ధము, ఉప

తాయి = మల్లబంధ విశేషము. 83. తోరహత్తంబు = మల్లబంధవిశేషము, కడిమి=బలము, సరభసమునన్ = తొందరగా, సీసానన్=సీసమనుబంధమున, నిశ్వాసపవనము=నిట్టూర్పుగాలి. 84. కంఠమూలము=పీఁక, డొక్కరము = మల్లబంధ విశేషము, ఇఱికెన్=ఇఱుకునట్లు చేసెను, ప్రకోష్ఠపీడన=ముంజేతిని బాధించుట, మిక్కిలికను=మూఁడవకన్ను, వెలికినుఱికి=పైకుబికి. 85. తాఁచుచున్ = తన్నుచు, ఏఁచుచున్ = బాధించుచు, ప్రాచీపతిసుతుఁడు=ఇంద్రపుత్త్రుఁడు-అర్జునుఁడు, బాహాబాహి=భుజములతోను భుజములతోను చేయఁబడిన యుద్ధము.86.నిష్టంకించి=మార్కొని,శశాంకశేఖరుఁడు=శివుఁడు, భుజావష్టంభంబులు=భుజగర్వంబులు, కైవారంబు గావింపఁగాన్=కొనియాడఁగా, దిష్టాం...మూర్తులు=మరణములవలె క్రూరస్వరూపులు, సాదృశ్యం...శ్యంబుగాన్=సాటిలేకుండునట్లు,ముష్టీముష్టి=పరస్పరము పిడికిళ్లతోఁ బొడుచుకొనునట్లు.87.బొడుగఱచుట=పెదవికఱచుట-లేక-పండ్లునొఱుకుట. 88. తాటించెన్=ఆస్ఫోటించెను,పేరణము=మల్లబంధవిశేషము, ఆస్ఫోటించెన్=తన్నెను, వృషాంకుఁడు=శివుఁడు, అఱక=విడువక. 89. చంద్రకళాధరుండు=శివుఁడు, నిజ...శ్రాంతుండు=తన బాహువులయొక్క గొప్ప బాధవలన,అలసినవాఁడు, కృపావంతుండు=దయకలవాఁడు, అహిరాజు=సర్పరాజు, స్వర్వాహినీవేణి=ఆకాశగంగాప్రవాహము,దంతిత్వక్పరిధానపల్లవము=సన్నని గజచర్మవస్త్రము. 90. భూతములు = అణిమాదులగు అష్టభూతములు, నిజాకృతిన్ మించిరి = స్వస్వరూపములతోఁ బ్రత్యక్షమైరి, నభముమీఁదన్=ఆకాశముపై, లలా...నించి=నొసటచేతులు దోయిలించి, వినీతి=వినయము. 91. విశ్వకద్రూత్వము=వేఁటకుక్కలుగా నుండుట, చంద్రార్ధమౌళి = శివుఁడు. 92. రోమాంచ...లాంగుఁడు=గగుర్పాటుపొందిన సమస్తావయవములు కలవాఁడు, కేలుదోయి=రెండు హస్తములు. 94. మంటిన్=జీవించితిని. 96. వాచా...త్యుఁడు = మాటలకును అందని వివేకమునందలి దిట్టతనముకలవాఁడు, అర్థిన్=ప్రీతితో,

96. క్రొత్తవిరులు=అప్పుడే వికసించిన పూవులు; వేదండచర్మాంబరుఁడు = గజచర్మమును ధరించినవాఁడు - శివుఁడు. 97. సాటి = ఈడు, నిశాట భూషుఁడు=చంద్రుఁడు నగాఁ గలవాఁడు-శివుఁడు, కైటభారాతి=విష్ణువు, హాటకగర్భుఁడు=బ్రహ్మ, కరటి=గజము. 98. పాయక=విడువక, అనువు = ఉపాయము, అజుఁడు=బ్రహ్మ, తోయజనేత్రుఁడు=విష్ణువు. 99. కామాంత కుఁడు=మన్మథుని నశింపఁజేసినవాఁడు - శివుఁడు, చక్షుశ్శ్రవః కుండలుఁడు= పాములు కుండలములుగాఁ గలవాఁడు-శివుఁడు. 100. కొండకిరాతుఁడు= కొండలపైఁదిరుగు వేఁటకాఁడు, కయికోక = లెక్కింపక; అసంగత భాషణం బులు=అసంబద్ధపుమాటలు, ముష్టిఘట్టన=పిడికిటిపోటు, క్రచ్చుఱ=గట్టిగా, మౌళి=శిరస్సు. 101. ఖండపరశుండు=శివుఁడు. 102. ఈప్సితంబు=కోరఁ బడినది; దివ్యబాణము=దివ్యాస్త్రము. 103. శాంభవి=పార్వతి, వాసరావసా నము=సాయంకాలము, కూటపాకలజ్వరము=ఏనుఁగులకువచ్చు నొక విధమగు జ్వరము, జల...రంబు = మేఘములగుంపునకు పెనుగాలియైనది, ప్రద్యోత నుఁడు=సూర్యుఁడు, శార్దూల...వాహంబు = వ్యాఘ్రాసురుఁ డను అడవికి కార్చిచ్చయినది, సంప్రయోగంబు=ప్రయోగించుపద్ధతి, ఉపసంహారము=వెను కకుఁదీసికొను పద్ధతి, కీలకంబు=మర్మము, అక్షయ...రంబులు=ఎడతెగని బాణ ములు కల అమ్ములపొదులు, దండధరుండు=యముఁడు, పాశపాణి=వరుణుఁడు. 104. బలవిరోధి=ఇంద్రుఁడు, ఆపోనికూర్మి=తనివితీఱని ప్రేమ, సమ్మదాశ్రు కణంబులు=ఆనందబాష్పబిందువులు. 106. అశ్రమము=శ్రమలేకుండగనే, పన్నగకంకణుఁడు = శివుఁడు, యోగ్యతఁజేసి = యోగ్యతవలన, విశ్వ... ధరంబు=సమస్తలోకములకు నుపకారముచేయుట యను నొకే సౌభాగ్యమున నాఁటితేఱినది, కురురాజు=దుర్యోధనుఁడు, నిజరాజ్యలక్ష్మి=తన రాజ్యసంపద. 107. త్రివిష్టపంబు = స్వర్గము, పెక్కుతోయములు = చాల పర్యాయ ములు, దైతేయులు = రాక్షసులు, రాజ్యలుబ్ధులు = రాజ్యముపై నాశపడిన

వారు, నాకంబు=స్వర్గంబు, ఆపాదించుట = కలిగించుట, పరిమార్చి=చంపి, అపనయించి = పోఁగొట్టి, మధ్యమలోకంబు = భూలోకము, మాతలి సారథికంబు=మాతలి సారథిగాఁ గలది, తత్కాల సన్నిహితుండు = ఆసమయమున దగ్గఱనున్నవాఁడు. 108. వృక్షంబుక్రీనీడ=చెట్టుక్రిందినీడ, ఖేదమోక్షము=శ్రమను పోఁగొట్టుకొనుట. 109. మౌళిన్=తలపై, కోహళి...క్రియన్=ఆలవట్టము (ఉల్లడ) పట్టినవిధమున, కాళంబు=వాఁడియైనది, ప్రాలేయాహితుఁడు=సూర్యుఁడు, ఆర్కోపలము = సూర్యకాంతము, జటాలజాంగలము=మఱ్ఱిచెట్లయడవిప్రదేశము, వాచాల=అఱచుచున్న, కోయష్టి=గ్రుడ్డికొంగ. 110. ఆయితంబై=సిద్ధపడి. 111. పావన...హంబు=పవిత్రమైన ఆకాశగంగాప్రవాహము, కసటువోన్=మురికిపోవునట్లుగా, తెలినీరు=పరిశుద్ధమైన జలము, ఈటార్చిన=తడియార్చిన, సలిల...లము=నీరుకావినారచీర, అలఁది=పూసి, దామములు=మాలలు, పులికళాసంబు=పులితోలు,సొరిదిన్=క్రమముగా. 112. దేహయాత్ర నడపి=భోజనముచేసి, విశ్రాంతుండు=శ్రమతీర్చుకొన్నవాఁడు. పొడసూపినన్=కానరాఁగా, సబహుమానంబుగాన్ = మర్యాదతో, పురందరాదేశంబు = ఇంద్రునియానతి, స్యందనంబు=రథంబు. 113. ఆవహస్కంధము=వాయుస్కంధభేదము, తారకావీథి=నక్షత్రముల వరుస, శింశుమారము=మత్స్యము, భాస్వంతుఁడు=సూర్యుఁడు, ఇరువాడ=రెండువరుసలు, ఇందుభార్యలు=చంద్రుని భార్యలు, సుధాకరుండు=చంద్రుఁడు, కెలఁకులు=ప్రక్కలు. 114. జంభా...జుఁడు=ఇంద్రపుత్రుఁడు - అర్జునుఁడు, సావిత్రవర్త్మ=ఆకాశము, సంభి...రంబులు=పొట్టవిచ్చిన-(వికసించిన) బంగరు పద్మముల పరిమళవస్తువులుకలవి,సోఁడుముట్టన్=బ్రహ్మరంధ్రము ముట్టఁగా,సవిధము=సమీపము, స్వర్లోకకల్లోలిని = ఆకాశగంగ, వాతూలముల్ = వాయువులు. 115. పొలిచెన్=వ్యాపించెను, పథ్యంతరమునన్=మార్గమధ్యమున, అభ్ర....ంబు=ఆకాశగంగయొక్క తరఁగలమీఁదనుండి వచ్చువాయువు, నవలతాంత

ములు=క్రొన్ననలు, సౌరభాసారము = పరిమళవర్షము, లహరి=ప్రవాహము. 116. ఒఱసికొనుచుఁ = రాచుకొనుచు, దివ్యాం...గ్యుండు = దివ్యస్త్రీల క్రేగంటిచూపులచేఁ గౌఁగిలింపఁబడిన చక్కఁదనము కలవాఁడు-వారిచూపుల నాకర్షించినవాఁ డనుట, అర్ధాసనంబు=సింహాసనమునందు సగభాగము. 117. వీడుపట్టు=బస, మందారవిపినవీథి=మందారవృక్షముల తోఁటలవరుస, ప్రతిష్ఠఁ జేసి=నిలిపి, ఆఖండలుండు=ఇంద్రుఁడు. 119. త్రిదశాంగనలు=అచ్చరలు, నీర...కాండంబు=విష్ణువుతోడ, ఉద్భవంబు = పుట్టుక, అంభోనిధానంబు = సముద్రము, ఆపోశనముగొన్న=పుడిసిటఁబట్టిన, కలశసంభవుఁడు=అగస్త్యుఁడు, వసుధ=భూమి, ప్రాణవల్లభ = ప్రియురాలు, కట్టి=విలువైనచీరకట్టి, తొడి = నగలుధరించి, పూసి=చందనాదుల నలఁదుకొని, కై సేసి = అలంకరించుకొని, కొస=కొంగు, నీలిపుట్టంబు = నల్లనివస్త్రము, అర్జునావాసము=అర్జునుని బస. 120. సుధాంశు...వేదిక = చంద్రకాంతమణులతో నిర్మితమైన తిన్నె, సుఖ...కము = సుఖమైన గాఢనిద్ర, మొగిడ్చి = మూసి, అంబుజాక్షుభావమునఁ=విష్ణునిరీతిని, పార్థుఁడు=అర్జునుఁడు. 121. ఇందుబింబాస్య=చంద్రబింబమువంటి ముఖముకలది-ఊర్వశి, ప్రమద...ధీరుఁడు=సుఖముగా నిద్రించువాఁడు; పంకేరుహంబులు=పద్మములు. 122. అభివాదనంబు సేసి=నమస్కరించి, వినయ...మాంగుఁడై = వినయముతో వంచఁబడిన తల గలవాఁడు. 123. నడికిరేయి=అర్ధరాత్రి, విచ్చేసియుండు = కూరుచుండుము. 124. ఎల్లి=రేపు, రేపాడి=ఉదయము, చంద్ర...యొనర్చి=శివుని పూజించి, ఉపాయనంబు=కానుక, చూచుచునుండఁగఁ=తలఁచుచుండఁగా, ప్రాగ్భవంబునఁ= పూర్వజన్మమునందు. 125. మత్తా...ఖుండు=మదించిన శత్రువులను నశింపఁజేసినవాఁడు, శీతాం...సంబు = చంద్రవంశపురాజులలో నుత్తముఁడు, తోయా...పతి = సముద్రము మొలనూలుగాఁగలభూమికి భర్త, ముత్తవు = ముత్తయిదువవు; మోహంబు=ప్రేమ-వాత్సల్య మనుట. 126. ఊరువు =

తోడ. 127.నీరుదప్పి=నీరు కోరెడు దాహము, మచ్చెకంటి=చేపకనులవంటి కనులు గలది-అందకత్తె, చేతోభవుఁడు = మన్మథుఁడు. 128. నీడఁబడ్డ = మఱుగుపడిన, వావులు = బంధుత్వములు, గుద్దలింపఁగ=త్రవ్వఁగా. 129. వాసవుఁడు = ఇంద్రుఁడు అంగజసన్నిభుఁడు = మన్మథునితో సమానుఁడు, పుష్పబాణాసనుఁడు = పువ్విలుకాఁడు-మన్మథుఁడు, నివహమ్ములు=సమూహములు, ఆస=కోరిక. 130. ప్రమదము=సంతోషము, ఎసలారఁగ = అధికము కాఁగా, భామ...త్యంబు=స్త్రీల విషయమున చేసిన ప్రతిజ్ఞ, పాడి=ధర్మము-ఆచరణీయము. 131. తగులము = అనురాగము, తెగువ = సాహసము, ఊమముఁగ పొందంగఁగ = వ్యర్థముకాఁగా. 132. ప్రశ్రత = అధికమైన, నిశాత=వాఁడియైన, నిష్కృప=దయలేని, కృపాణ=కత్తిచే, విదారితదేహులు=నఱుకఁబడిన శరీరములు కలవారు-యుద్ధమున మరణించినవారనుట. ఐదుపది సేయక = నమస్కరింపక - ప్రార్థింపకయే, ఏఁచెదవు=బాధించెదవు. 133. వేసాలఁబోకు=ఇష్టముండియు లేనట్లు నటించి సాకులుచెప్పకుము, పులియుట=బిగియుట, బింకముతో నుండుట. 134. అచ్చరలేమ = అప్సరస, అపాంగంబు = క్రేగంటిచూపు, తొంగలింపఁగ = వ్యాపింపఁగా, తోరంబుగాఁగ= అధికముకాఁగా, కెంగే...లంబు = ఎఱ్ఱనిహస్తమునందలి విలాసపద్మము, త్రసరేణు విసరంబులు = కంటికి గోచరము లగు అణువుల సమూహములు, ధారాస్యందంబు = ధారల స్రావము, చిందఁగ = కాఱఁగా, పురందరనందనుఁడు = అర్జునుఁడు, వ్రేసెఁగ = కొట్టెను, చిత్త...ణంబు = మన్మథుని సమ్మోహనాస్త్రపుదెబ్బ, కిరీటి = అర్జునుఁడు, మిసిమంతుండు = చలించినవాఁడు, ఏపా...రాక = కలఁతపాటుపొందక, రాకాచంద్రబింబంబు = పున్నమనాఁటి చంద్రబింబము, చిక్కని = దృఢమైన అనుట, మనంబు పక్కు = మనస్సుమార్పు, కానక...వెన్నెల = అడవిలోఁ గాసిన వెన్నెల, మిన్నక = ఊరక, పొలివోయినఁగ = వ్యర్థముకాఁగా, నరుఁడు = అర్జునుఁడు, నాన=సిగ్గు, గంటువెట్టుకొని = ముడుచుకొని, అరి

ష్టము=కీడు, హిమగభస్తి = చంద్రుఁడు, విరహ...మానస = విరహవ్యథ-మిక్కిలి బాధపడుచున్న మనస్సు కలది, మైత్రావరుణజనయిత్రి = ఊర్వశి విభావరి = రాత్రి, త్రిభాగావశేషంబు = మూఁడవవంతు మిగిలినది రాత్రిలో నాల్గవజాము ప్రారంభము. 135. పల్లవంబులు=చిగుళ్లు, పుంస్కోకిలములు=మగకోకిలలు, కంధరా...టిక = మెడలోని హారమందలి బంగారగంట, వేల్పుటేనిక = ఐరావతము, ఉషర్విధి = ప్రాతఃకాలవిధులు - ఉఃయమున చేయవలసినపనులు, నీలాలకములు=నల్లని ముంగురులు, ఆమ్నాయఘోషము = వేదపారాయణధ్వని, పంచితిలంచుక్ = మూత్రము విసర్జించుచు, గోవులు చేఁపువచ్చునపుడు మూత్రించి దూడలకై యఱచుట స్వభావసిద్ధము, విబుధలోకంబు = స్వర్గలోకము, వేఁగుఁబోక = తెల్లవాఱుజాము. 136. వజ్రి = ఇంద్రుఁడు, విభావరి = రాత్రి. 137 మాటుగాక్ = చాటుగా, మాంజిష్ఠతెర = పచ్చ పట్టువలువతెర, పంజామంచము = మణిమయమైన పడకమంచము, మొకరిమట్టెలు = ధ్వనిచేయు మట్టెలు, కన...గాలు = బంగారుగుబ్బలు గల పావుకోళ్లు, వేనలి ముడ్చి = జుట్టు ముడివేసి, అలసభావము = మందత్వము, అలవోక = అలక్ష్యము నికేతనాభ్యంతరములు=ఇండ్ల లోపలిభాగములు. 138. అమ...శనుల్ = అమరావతి దేవతలు, ప్రథమ సంధ్యావేళ=ప్రాతస్సంధ్యాకాలము, మధ్యమలోకంబు=భూలోకము, దివ్యదంశువులు = ప్రకాశించు కిరణములు, నీహారప్రతానంబు = మంచుమొత్తము, మిన్నుఁబ్రాఁకెక్ = ఆకాశముపై వ్యాపించెను, ఉదయగ్రావము = తూర్పుకొండ. 139. పౌలోమి = శచీదేవి కోకము=చక్రవాకము, అలఁతియారెండ = కొంచెపు లేఁతయెండ, అఱ్ఱు=మెడ, తుఱఁగలింపక్ = అధికము కాఁగా, పూర్వదిశ = తూర్పు, కరకర=తీవ్రముగా, ప్రొద్దుపొడిచెక్=సూర్యుఁ డుదయించెను. 141. కాల్యాచారములు = ఉదయమునఁ జేయవలసినవిధులు, కడఁక = పూనిక, కౌరవ్య

శార్దూలుఁడు = కౌరవవంశమున నుత్తముఁడు. అర్జునుఁడు, భ్రాజిష్ణుఁడు = ప్రకాశించువాఁడు. 142. బలవ...నత = బలవంతులగు శత్రువుల సమూహముయొక్క గొప్ప బలమును నశింపఁజేయఁగల భుజబలమున ఒప్పిద మగు విలాసప్రకాశము, బలసూదనుఁడు = ఇంద్రుఁడు. 143. ఫల్గునుఁడు = అర్జునుఁడు, అఫల్గువాత్సల్యము = పోలివోని ప్రేమ, గూహనము = ఆలింగనము, జంభభేది = ఇంద్రుఁడు. 144. ఈశానుఁడు = శివుఁడు, ఇమ్మడిగాఁగన్ = ద్విగుణమగునట్లుగా, పురవైరి=శివుఁడు, నిర్జరులు = దేవతలు, అధికరించితివి=సంపాదించితివి, అస్మదాచార్యకంబునన్ = నాగురుత్వమున, కుంభజుఁడు=ద్రోణుఁడు, నైజంబుగాన్=స్వాభావికముగా, చాపనైపుణంబు= విలువిద్యయందలి నేర్పు, చంక్రమము = తిరుగుట, గరిమ = గొప్పతనము. 145. వేరీ=ఎవ రున్నారు, సాహసిక్యము = సాహసము. 146. అని = యుద్ధము, విశ్వంబు=సమస్తప్రపంచము, వదలకు=విడువకుము. 147. ఏపు= బలము, ప్రాఁపు=ఆశ్రయము, సుపర్వులు = దేవతలు, నాపనిచిన పంపు (= పనుపు)=నే నాజ్ఞాపించిన యానతి. 148. ఘోరదానవుల్ = క్రూరరాక్షసులు, జలనిధిగొంది=సముద్రమందలి మఱుఁగుచోటు, కుండలి = నాగులు, కలంగెడున్=కలఁతపడుచుండును. 149. అసమానబలుల్=సాటిలేని బలము కలవారు, సుర...కుల్=దేవతలకు విరోధులు, అవధ్యులు=చంపఁదగనివారు, నిర్జరాళి = దేవతలగుంపు, ఏద్రై...యంగన్ = సామర్థ్య మతిశయింపఁగా. 150. సునాసీరుండు=ఇంద్రుఁడు, సమారాధనంబు = గౌరవము. 151. తొడిన=తొడిగిన-ధరించిన, దాఁచి=భద్రపఱచి, కడంకన్ = పూనికతో. 152. అనూరుసవర్ణములు = అనూరునితో సమానములైనవి, అయుతంబు= పదివేలు, అయదము = శుభమును కలిగించునది. 153. అసురలోకంబు = రాక్షసుల సమూహము, ఎదలోనన్ = మనస్సులో, అడరుపెంపునన్ = మిక్కిలి ఆధిక్యమున, నిర్జరులు = దేవతలు. 154. శుంభ...ద్ధత్యుఁడు =

ప్రకాశించు గొప్ప గర్వము కలవాఁడు, శతాంగము = రథము, బర్హిర్ముఖేం ద్రుఁడు = దేవేంద్రుఁడు, ఆజినిస్తంద్రుఁడు = యుద్ధమున ఆలస్యములేని వాఁడు, అరదంబు=రథము, ఎగిచెన్=తఱిమెను, గోత్రవిభేది = ఇంద్రుఁడు, పరి...బలుఁడు, = శత్రువు లనెడి పెద్దమేఘములకు వాయువైనవాఁడు, మాయించెన్=నశింపఁజేసెను, పాకదైతేయుఁడు=పాకుఁ డనెడి రాక్షసుఁడు, స్యందనంబు = రథము, ఏపు=బలము, మాపెన్=నశింపఁజేసెను, నముచి... శ్రేణి = నముచి మున్నగు రాక్షసులగుంపు, అమరవిభుఁడు = దేవేంద్రుఁడు, ఓర్వము=ఓడింపుము. 155. అతిరభసంబునన్=మిక్కిలి వేగముగా, కరి... భరితంబు=కరి మకరముల శక్తిమంతమగు ఫూత్కారమువలని సీటితుంపురుల సమూహముచే నింపఁబడిన భూనభోంతరాళమున ఎడతెగని-అకాలసంభవమైన చుక్కలగుం పనెడి భ్రాంతి కల్గించునది,ఘన...మాన=గొప్ప వర్షకాలపుమేఘముచే త్రాగఁబడిన, ఆవర్త=సుడిగుండము, మంథానకుధర=మంథరపర్వతము, అమల=నిర్మలమగు, డిండీరపిండ=నురుఁగుముద్ద,అఖండ=ఎడతెగని,పాండుర్య= తెల్లఁదనము, సాంద్రచంద్రికా=దట్టమైన వెన్నెల, వితత=ఎక్కువైన, విద్రుమ లతానికుంజ=పగడపుతీగలపొద, సమభిరంజిత = బాగుగా రంగుపూయఁబడిన, చరమసంధ్యా=సాయంసంధ్య, రాగంబు=ఎఱుపురంగు కలది,కమఠ=తాఁబేలు, ఝష=చేఁప, కుళీర=ఎండ్రి, సంపాత=పడుట, విలీన=అణఁగిపోయిన, నిఖిల... వంబు=సమస్తప్రాణుల ధ్వనులు కలది, తట=ఒడ్డు, వికిరత్ = చెదరిన, కుసుమ మంజరీ=పూలగుత్తి, లతాలాస్యవిభవంబు=నాట్యసంపదకలది, పక్షభూభృత్ = ఱెక్కలుగల పర్వతము-మైనాకముయొక్క,అవి...ణంబు=ఎక్కువైన ప్రచారముచే భయంకరమైనది, అమేయవాహినీ=లెక్కలేని నదులు, డగ్గఱి=సమీపించి, ఉదరము=లోభాగము. 156. అనర్ఘ...ధము=విలువైన రత్నములు తాపిన బంగరుసౌధములు కలది, అసాధ్య...సాలము = అనన్యసాధ్యమగు శిల్పము కల గొప్పప్రాకారము కలది, విశాలతరాట్టము=మిక్కిలి విశాలమగు

అట్టడి కలది, ఉద్భ...ర్జనము=ఉద్ధతులగు శత్రువులకు భయంకరమైనది, సుర ద్విషదుజ్జ్వలితంబు=రాక్షసులచే బ్రకాశించునది. 157. ఆకంపించెన్ = మిక్కిలి వణఁకెను, యాదోనిధుల్=సముద్రములు, డిందెన్=తొట్రుపడెను, సురేంద్రలోకములు = దేవలోకములు, వినియోగంబులు=ఉపయోగంబులు, వ్రీలెన్=బద్దలయ్యెను. 158. యుగవిగమసమయ=ప్రళయకాలము, ఘన ఘనాఘనము=వర్ష కాలపు గొప్ప మేఘము, నిర్ఘాత=పిడుగు, భైరవంబు=భయంకరము, కనలి=కోపించి, హల=నాఁగలి, ముసల=రోఁకలి, దండ=కఱ్ఱ, కోదండ =విల్లు, కుంత=బల్లెము, కులిశ=వజ్రాయుధము, భల్ల=బాణము, కర్తరీ=కత్తెర, కఠార=బాఁకు, కుఠార=గొడ్డలి, లవిత్ర = కొడవలి, తోమర=ఇనుపగుదియ, ఖట్వాంగ=మంచపుకోడు, చంద్రహాస=కత్తి, తదీయస్యందనంబు = అర్జునుని రథము. 159. వనధుల్=సముద్రములు, ఘూర్ణిలన్=ఘోషింపఁగా, వాసవి= అర్జునుఁడు. 160. వాలిక...దూపులు = వాఁడియై మెఱయు బాణములు, నాళీ...ఱఁది=శ్రీకృష్ణునిమఱఁదియగు అర్జునుఁడు, నలి = మిక్కిలిగా, కంకపత్రములు=ఒకవిధమైన బాణములు. 161. అలుక=కోపము, ఒక్క యుమ్మడిన్=ఒక్క పెట్టున, కలహక్షోణి=యుద్ధరంగము, కాండప్రకాండంబులు= బాణముల గుంపులు, సమాకంపింపన్=మిక్కిలి చలింపఁగా, భూతావళుల్= ప్రాణులసమూహములు. 162. త్రిదశసారథి = మాతలి, ధృతి = ధైర్యము, తాన=తానే-అర్జునుఁడే, పరిమార్చెన్=చంపెను. 163. దుర్జయవిక్రమము= ఇతరులు జయింపలేని పరాక్రమము, సమరదోహలత = యుద్ధమునందలి యుత్సాహము, దోఃఖర్జూరభరంబు = ఎక్కువైన భుజములతీఁట, సార... త్యము=రథము గడపుటలోని ఆసక్తి-నేర్పు. 164. ఉద్ధతి=దర్పము, ఉద్దండించి=వ్యాపించి-విజృంభించి, ఏచి=చెలరేఁగి, పఱపించిరి = వ్యాపింపఁజేసిరి, అవఘళించు=ప్రతిఘటించునట్టి-ఎదిరించు, శుక్రశిష్యులు=రాక్షసులు. 166. జంభారిప్రభవుఁడు = అర్జునుఁడు, జ్యారావగంభీరసంరంభ = వింటినారిధ్వని

యొక్క యార్భాటము, భ్రామిత=త్రిప్పఁబడిన, ప్రసరత్=వ్యాపించుచున్న,
కుంభద్రోణములట్లు = ఎడతెగక-కడవలతో ముంచినట్లు, బిట్టు=అధికముగా.
167. విద్యావైయాత్యము=మాయావిద్యయందలి నేర్పు, వర్షాస్త్రంబుల్ =
వర్షము కురియునస్త్రములు. 168. వడువు = విధము, ముసరి = వ్యాపించి,
వార్వాహంబుల్ =వారివాహములు-మేఘములు, వెడవెలుపు=ఎడతెఱపి. 169.
మారుతాస్త్రంబు=వాయవ్యాస్త్రము, జలవాహంబులు=మేఘములు, అక్షయ్య
ప్రతాపంబు=క్షీణింపని పరాక్రమము, అశ్మములు=రాళ్లు, ఉగ్రస్వాంతులు=
కోపించినవారు, కులిశాస్త్రము = వజ్రాస్త్రము. 170. అనల...స్త్రములు=
ఆగ్నేయ, వాయవ్యాస్త్రములు, బెరసి=కూడి, విస్ఫులింగముల్ = అగ్నికణ
ములు, క్రాలన్=ప్రకాశింపఁగా, పావక శిఖల్ = అగ్నిజ్వాలలు, వెసన్ =
వేగముగా, మహాశుగంబులు = గొప్ప బాణములు. 171. తెమలెన్ =
నశించెను, దిశావివేకము = ఇది యేదిక్కు-అనెడి జ్ఞానము, సురేంద్ర
సారథి = మాతలి, ప్రతోదము = కొరడా. 172. రథ్యములు = అశ్వ
ములు, మిథ్యాభిమతంబులు = కోరిక నెఱవేఱనివి, సమిద్రథ్యుఁడు =
యుద్ధమునందు రథికుఁడగువాఁడు, ధనంజయుఁడు = అర్జునుఁడు. 173.
భయో...న్యంబు = ఎక్కువ భయము గల్గించునవి, జన్యంబులు = యుద్ధ
ములు, వర...తులు = వరమువలనఁ గల్గిన పరాక్రమముచే గర్వించినవారు,
సంప్రహారంబు = యుద్ధము, ఫల్గునుండు = అర్జునుఁడు. 174. జంభధ్వంసి=
ఇంద్రుఁడు, మహాసారము=గొప్ప బలము కలది, తమస్సంభారంబు = కటిక
చీఁకటి, వైశద్యంబు = వెలుఁగు, దితిజుల్ = రాక్షసులు. 175. జవము =
వేగము, దైత్యతనువుల్=రాక్షసుల దేహములు, సర్వంసహాపీఠి=భూభాగము,
ధనుఃప్రకాండ=గొప్ప విల్లు, అవనీధ్రంబులు=పర్వతములు, నింగి=ఆకాశము,
అద్రువన్=అదరఁగా. 176. నిరవశేషులు=మిగతలేనివారు. 177. హాట్ట
...తము = మేడలతోను, తిన్నెలతోను ప్రకాశించునది, సిద్ధవిభుండు =
ఇంద్రుఁడు. 178. త్రిదశ...సారథి=మాతలి, నిర్జరేశ్వరుండు=ఇంద్రుఁడు,

వనరాశి=సముద్రము, సృజియించెను=నిర్మించెను, దేవావలి = దేవతల గుంపు, ఉండక=ఉండుటకు, దనుసూనులు = రాక్షసులు, రాజీవభవుఁడు=బ్రహ్మ. 179. ఇంద్రా...వరులు = ఇంద్రుఁడు మున్నగు నుత్తమ దేవతలు, పెనఁకువ=పోరాటము, క్రిందుపడకుండక=అపజయము పొందకుండ, అఖిల...త్సుతక=సమస్తలోకములను నశింపఁజేయునాసక్తితో. 180. వాసవుండు=ఇంద్రుఁడు, కొలఁది=అవధి, ప్రస్తుతించి=కొనియాడి, క్రమ్మఱించెక=మళ్లించెను, భవ్య...త్ముండు=గొప్ప తేజస్సుచే చూడశక్యముకానివాఁడు. 181. పొలుపు=అందము, ఉజ్జ్వలంబులు = ప్రకాశించుచున్నవి. 182. ఘనతపోవిపినంబు=గొప్ప తపోవనము, విస్మయంబు = ఆశ్చర్యము. 183. అత్యుగ్రనియమంబు=మిక్కిలి ఘోరమైన నియమము, పద్మగర్భుఁడు = బ్రహ్మ, కామగమనంబు = కోరినట్లు పోవునది, దనుసుతులు = రాక్షసులు, ఆహవంబు = యుద్ధము, త్రిదశులు=దేవతలు, తేరువఱపుము=రథము నడపింపుము. 184. సంవర్త...శ్వమ్ము=ప్రళయకాలమందలి వాయువులను, మనస్సును జయించు వేగమునఁ బరుగులిడు నశ్వములు కలది, నేమిఘోషంబు=రథచక్రపుటంచు యొక్క ధ్వని కలది. ఉప్పరవీథి = ఆకాశమార్గము, వెస=వేగము, శతాంగములు=రథములు, షష్టిసహస్రకంబు=అఱువదివేలు, బెరసి=కూడి, అనుబుద్ధి=అనెడి యభిప్రాయము, అశ్మం...బులు=ఱాళ్లను వృక్షములను పుట్టించునవి, తద్రథాళి=రాక్షసుల రథ సమూహము, గతినిరోధంబు = మార్గమున కాటంకము. 185. అంతరిక్షంబు = ఆకాశము, ఎగసినక =ఎగురఁగా, నిశిత...తంబు=వాఁడిబాణముల పంజరము ప్రయోగించుట, ఊర్ధ్వగతినిరోధంబు=మీఁదుగాఁబోవుట నడ్డగించుట, అన్య ప్రకారంబున=వేఱువిధమున. 186. భావించి=ఊహించి, తొడి=తొడిగి, త్రిదశ శత్రువులు=దేవతలవిరోధులు-రాక్షసులు. 187. తరక్షు=సివంగి, కుంజర = ఏనుఁగు, ద్యుచర=ఖేచరులు, గ్రసించెక=మ్రింగెను, సురారివీరులు = రాక్షసవీరులు. 188. గిటుపంచి=

చంపి. 189. తద్దయున్ = మిక్కిలి, త్వరితపడుచున్నవారలు=తొందరపడుచున్నవారు. 190. కదనము = యుద్ధము, ప్రతి = సాటి. 191. ద్రోణసుతుండు=అశ్వత్థామ, రణక్షోణి = యుద్ధభూమి, భవదిషుప్రహతి=మీ బాణములదెబ్బ, అత్రాణులు = రక్షణలేనివారు, దురంబు = యుద్ధము. 192. అవనీభువనంబు=భూలోకము, అగ్రజులు=అన్నలు, ప్రణమిల్లి=నమస్కరించి, ఉపలాలించి=ఊఱడించి. 193. అగ్రజన్ముఁడు=అన్న, ప్రమదము=సంతోషము, పాలింపించెన్=పాలించునట్లుచేసెను. 195. వ్యాపారి...వాయ = గొప్ప వర్తకులవంశమునఁ బుట్టినవాఁడా, తర్పిత = తృప్తిపొందింపఁబడిన. 196. అర్థి...ప్రద=యాచకుల సమూహము కోరిన కోరికల నిచ్చువాఁడా, సార్థవహ = వర్తకుఁడు, యశోవర్ధనార్థ = కీర్తిని వృద్ధిపొందించు సంపదకలవాఁడా. 197. అచల = పర్వతము, ఖచర=దేవతలు, ప్రమోది = సంతోషించువాఁడు.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1966—2000 కాపీలు.